ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
15-1-2023 ఆదివారం సంపుటి : 28 సంచిక : 346, పేజీలు : 10+6 వెల : 8.00

శబరిమలలో మకర జ్యోతి దర్శనం 2లో

జోడో యాత్రలో విషాదం కాంగ్రెస్ ఎంపి మృతి 5లో

## శుభాకాంక్షలు



మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా మా పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు.

**-డా॥ గిరీష్ కుమార్ సంఘీ**
'వార్త' చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

### సెలవు

పండుగ సందర్భంగా ఆదివారం 'వార్త' కార్యాలయానికి సెలవు. సోమవారం సంచిక వెలువడదు. పునర్దర్శనం 17వ తేదీ మంగళవారం.

# సంబరాల సంక్రాంతి



సంక్రాంతి వేడుకల్లో హరిదాసుకు బిక్షవేస్తున్న సిఎం జగన్ దంపతులు

## కుటుంబ సమేతంగా వేడుకల్లో పాల్గొన్న సిఎం జగన్

### రైతులకు పూర్తి స్థాయిలో ప్రభుత్వ సాయం లభిస్తుందన్న సిఎం

### తెలుగు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి

**విజయవాడ,జనవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** రైతుల జీవితాల్లో ప్రతినిత్యం సంక్రాంతులను నిలిపేదిశలో రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.వారి సంక్షేమ కోసం పలు పథకాలను అందిస్తోందన్నారు. వ్యవసాయరంగానికి అత్యంత ప్రాధాన్యతినిస్తున్న ప్రభుత్వం పలు అభివృద్ధి పనులను చేపట్టిందన్నారు. వ్యవసాయ ఉత్పత్తులకు మంచి ధరలు లభించినప్పుడే వారి శ్రమకు తగిన ఫలితం దక్కుతుందన్నారు.గతంలో వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు రంగంలో దళారీతనం అధికంగా ఉండేదన్నారు. రైతులను నిలువునా దోపిడి చేసే ఆ వ్యవస్థకు ప్రభుత్వం చెక్‌పెట్టిందన్నారు.రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధరను ప్రకటించి,తదనుగుణంగా కొనుగోళ్లు జరిగే విధంగా ప్రభుత్వమే చర్యలు తీసుకుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. సంక్రాంతి పండుగ వ్యవసాయంపై ఆధారపడ్డ అన్నదాతలకు అత్యంత ముఖ్యమైనదన్నారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నివాసంలోని గోశాల ప్రాంగణంలో సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిఎం జగన్ తన భార్యతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేయడం ద్వారా ఈ ఉత్సవాలను ప్రారంభించారు.ఈ వేడుకల్లో సిఎం వైఎస్ జగన్ దంపతులు పాల్గొన్నారు. పంచెకట్టుతో సంప్రదాయ దుస్తుల్లో వేడుకలకు సిఎం హాజరయ్యారు. వేడుకల్లో ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ.ప్రభుత్వచీఫ్‌విప్ చెవిరెడ్డి భాస్కరరెడ్డి, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను,మంత్రి జోగి రమేష్, టిటిడి చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి,

≫2



## నేటి నుంచి వందే భారత్

### తెలుగు రాష్ట్రాల్లో పరుగులు తీయనున్న హైస్పీడ్ ఎక్స్‌ప్రెస్

**గుంతకల్లు రైల్వే, జనవరి 14 ప్రభాతవార్త :** ప్రస్తుత ఆంగ్ల నూతన సంవత్సరంలో తెలుగు వారి తొలి పండుగ అయిన సంక్రాంతి పండుగ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని రైల్వే శాఖ, అత్యాధునిక యాంత్రిక, సాంకేతిక పరిజ్ఞానంతో 130 కిలోమీటర్ల గరిష్ట వేగంతో తిరిగే వందే భారత్ హైస్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను, ఈ నెల 15న వర్చువల్ ద్వారా జరిగే

≫2

## ప్రతి మూడోవారంలో ఉద్యోగ ప్రకటన

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్, జనవరి 14 ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా మోడి సర్కారు పనిచేస్తుందని, ఇందులో భాగంగా 10లక్షల ఉద్యోగాల భర్తీనిలక్ష్యంగా పెట్టుకుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న తాము 10లక్షల ఉద్యోగాల భర్తీని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ప్రతి నెల లక్షల ఉద్యోగాల భర్తీ కోసం మూడో వారంలో ఉద్యోగ ప్రకటన ఇస్తున్నామన్నారు. ఇప్పటికే రెండు దఫాలుగా ఉద్యోగాలు భర్తీ చేసినట్లు చెప్పారు. ఈనెల 20న మరికొందరికి అపాయింట్‌మెంట్ లెటర్లు అందజేస్తామని అన్నారు. ప్రజారోగ్యానికి కేంద్రం పెద్దపీట వేస్తోందని కిషన్‌రెడ్డి చెప్పారు. ఆయుష్మాన్ భారత్ పథకం కింద దేశవ్యాప్తంగా లక్షా 50వేల వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటు చేశామన్నారు. వెల్‌నెస్ సెంటర్లలో అన్ని రకాల వైద్య సదుపాయాలు కల్పిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. గతంలో దేశవ్యాప్తంగా 387 మెడికల్ కాలేజీలు ఉంటే ప్రస్తుతం ఆ సంఖ్య 606కు పెరిగిందన్నారు. ఏడు ఎయిమ్స్ ఆసుపత్రుల స్థానంలో ఇప్పుడు 22కు

≫2

# వెనక్కి తగ్గని 'కోళ్లు'



### కృష్ణా, గుంటూరు, ఉభయగోదావరి జిల్లాల్లో జోరుగా సాగుతున్న పందాలు

### పోటీలను నియంత్రించలేక చేతులెత్తేసిన పోలీసులు

**విజయవాడ, జనవరి 14, ప్రభాతవార్త ప్రతినిధి:** సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటుతున్నాయి.,ప్రభుత్వ ఆదేశాలను, ఉత్తర్వులను బేఖాతరు చేస్తూ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కోడిపందాలు జోరుగా సాగుతున్నాయి. పోలీసు హెచ్చరికలను సైతం పట్టించుకోకుండా ఆ పార్టీ,ఈ పార్టీ అని లేకుండా కోడిపందాల బరులు రాజకీయ నాయకుల ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. విద్య, వృత్తి నిమిత్తం సుదూర ప్రాంతాలకు వెళ్లిన వారంతా పండుగ సందర్భంగా సొంతూళ్లకు చేరుకున్నారు. ఉభయగోదావరి జిల్లాల్లోని పలు కీలక ప్రాంతాల్లో కోడిపందాల సందడి నెలకుంది. కోవిడ్‌ను సైతం లెక్కించకుండా పందాలు కాస్తున్నారు. ఈ సందర్భంగా ఆయా బరుల సమీపంలో వేసిన డేరాల్లో ల్యాప్‌టాప్‌ల నుంచి ఆన్‌లైన్‌లోంచి బరుల్లో పందాలు చేస్తూ బెట్టింగ్‌కు పాల్పడుతున్న బ్యాచ్‌లున్నారు. అంతే కాకుండా బరిలో జరుగుతున్న పందాలను స్క్రీన్‌లపై కొన్ని శిబిరాల్లో ప్రదర్శిస్తూ పోటీలు నిర్వహించారు. ఉమ్మడి పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల శివారుల్లో నదీతీరంలోని లంకల్లో సాగుతున్న కోడి పందాలకు వివిధ రాష్ట్రాల నుంచి భారీగా పందాలు చూసేందుకు తరలివస్తున్నారు. పలు బరుల వద్ద పోటీలను నియంత్రించలేక పోలీసులు చేతులు ఎత్తేసారు. అనేక బరులను అధికార,విపక్షాల నాయకులు కలిసికట్టుగా నిర్వహిస్తున్నారు.బరులకు తోడు చక్రజూదం.పేకాట.మూజువాణి ఆటలు, ఇతర కార్యక్రమాలకు కొదవ లేదు.జనం కోవిడ్‌ను లెక్కించని పరిస్థితి.దీంతో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది.

తెలుగు వారి పెద్ద పండుగలో మొదటిదైన భోగి పర్వదినాన్ని పురస్కరించుకుని తెల్లవారుజాము నుంచే చిన్నా పెద్ద అంతా భోగి వేడుకల్లో పాల్గొన్నారు. గంగిరెద్దులు, హరిదాసులు, మేలాల నడుమ రంగవల్లులపై గొబ్బెమ్మలు ఉంచి భోగి మంటలు వేశారు. వాటి చుట్టూ ప్రదక్షిణలు చేసి సందడి చేశారు. కరోనా చేదు జ్ఞాపకాలను భోగిమంటల్లో వేసి.. తీపి గురుతులతో సంక్రాంతికి ఆహ్వానం పలుకుదామని రాష్ట్ర దేవాదాయశాఖ నిర్వహిస్తున్న ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ప్రజలకు పిలుపునిచ్చారు. కుటుంబ సభ్యులతో కలిసి భోగి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలోని ప్రతి ఒక్కరి జీవితంపై ప్రభావం చూపిన కరోనాతో పాటు, మనిషిలోని చెడును తగులబెట్టి మన చుట్టూ మంచిని విస్మరించడమే ఈ భోగి మంటల అంతరార్థగా మంత్రి పేర్కొన్నారు. పాడిపంటలుచేతికొచ్చే సమయంలో చేసుకునే సంక్రాంతి

≫2



నెల్లూరులో శనివారం భోగి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు, కుటుంబ సభ్యులు

## ఢిల్లీ డిప్యూటీ సిఎం సిసోడియా ఇల్లు సోదా

### లిక్కర్ స్కాం కేసు దర్యాప్తు

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఢిల్లీ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియా ఇల్లు, కార్యాలయంలో సిబిఐ అధికారులు శనివారం నాడు సోదాలు చేబట్టారు. ఇంతకు ముందు పలుమార్లు ఆయన ఇంటితో పాటు ఢిల్లీలోని ఢిల్లీ సచివాలయంలో గల సిసోడియా కార్యాలయంలో తనిఖీలు చేబట్టిన సిబిఐ అధికారులు మరోసారి రెండు చోట్ల సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిసోడియా కార్యాలయంలోని ఫైళ్లను పరిశీలించిన సిబిఐ అధికారులు ఆయన ఇంట్లోని లాకర్లను తెరిపించి అందులోని పత్రాలను పరిశీలించారు. గంటన్నర పాటు సిబిఐ అధికారులు రెండు చోట్ల తనిఖీలు చేబట్టారు. కాగా సిబిఐ అ ధికారులు తన ఇంటితో పాటు కార్యాలయంపై దాడులు నిర్వహించిన విషయమై సిసోడియా ట్విట్ చేస్తూ సిబిఐ ఎన్నిసార్లు దాడులు నిర్వహించినా ఆ విభాగం అధికారులకు ఏమీ దొరకదని తెలిపారు. లిక్కర్ స్కాంలో ఏమీ జరగలేదని, ఇందులో తాను నిర్దోషినని ఆయన తెలిపారు. తాను ఎలాంటి తప్పు చేయలేదని, అలాంటప్పుడు సిబిఐ కానీ ఏ విభాగం దాడులు చేసినా ఏమీ లభించదని ఆయన వ్యంగంగా తెలిపారు. కాగా ఈ స్కాంలో మనీష్ సిసోడియా పేరును ఎఫ్ఐఆర్‌లో చేర్చిన సిబిఐ అధికారులు ఛార్జిషీట్‌లో మాత్రం ఆయన పేరును ఎక్కడా ప్రస్తావించక పోవడం గమనార్హం.




జిఒ-1 ప్రతులు భోగిమంటల్లో వేసిన చంద్రబాబు
ప్రభుత్వ వైఖరిపై తీవ్ర నిరసన 3లో



శనివారం యర్రాతివారిపల్లెలో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి

## రాష్ట్రానికి మంచిరోజులు

### మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**సదుం, జనవరి 14 ప్రభాతవార్త:** వైఎస్ జగన్‌మెహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన 2019వ సంవత్సరం నుంచే రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయని రాష్ట్ర విద్యుత్ అటవీ, పర్యావరణ, భూగర్భగనుల మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం ఆయన యర్రాతివారిపల్లెలో విలేకరులతో మాట్లాడుతూ నారావారి పల్లెకు వచ్చిన చంద్రబాబునాయుడు శుభమా అని పండుగ చేసుకోకుండా తనను తలచుకుంటూ జిఒ నెంబరు 1ని దహనం చేస్తు ఏడుస్తున్నాడన్నారు.గతంలో వైఎస్ రాజశేఖరరెడ్డి ఉన్నపుడు ఇదేవిదంగా ఏడిచాడని ఇప్పుడు జగన్‌ను, మంత్రి వర్గాన్ని చూసి ఏడుస్తున్నాడన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు వస్తాయని 2024 తర్వాత రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయనిచంద్రబాబు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. జిల్లా వాసులు ముఖ్యమంత్రులుగా పని చేసినా ఈజిల్లాకు ఏమి చేసింది లేదన్నారు. తాను కాంగ్రెస్‌లో ఉన్నప్పటి నుంచి జిల్లాలో చంద్రబాబు ఎక్కడా మెజారిటి సాధించలేదని చెప్పారు. టిడిపి రౌడీలను, గూండాలను పుంగనూరులో తిప్పుతూ ప్రజలకు నష్టాలు కలిగిస్తుంటే వారిపై కేసులు పెట్టకూడదని చెప్పడం సిగ్గుచేటన్నారు. మీకార్యకర్తలు అరాచకాలు చేస్తుంటే చూస్తూ వదిలేయాలా అని ప్రశ్నించారు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు అనవసరంగా మిధున్‌రెడ్డిని జైలులో పెట్టించలేదా అని నిలదీశారు. మద్యంతర ఎన్నికలు వస్తాయని చంద్రబాబు అనుకుంటున్నాడని, ఆఎ న్నికలు కాదు ఏ ఎన్నికలు వచ్చినా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తప్పకుండా సిఎం అవుతాడని చెప్పారు. ఆరోజు కూడా ఈరోజు ఏడ్చినట్లే ఏడుస్తావని జిల్లాలో ముఖ్యమంత్రిగా ఉండి ఏమి చేశావో చెప్పాలన్నారు. నువ్వు చేయలేని పనులు జగన్‌మోహన్‌రెడ్డి చేశాడన్నారు. అప్పట్లో పేదలకు ఇళ్లు ఇచ్చి

≫2





గుజరాత్‌లోని ఓ దేవాలయంలో గోమాతకు హారతి ఇస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

# నేటి నుంచి వందే భారత్

≫ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆదివారంఉదయం 10:30 గంటలకు సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లే నెం.02844 తొలి వందే భారత్ హైస్పీడ్ రైలు ప్రత్యేక సర్వీసును ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పచ్చ జెండా ఊపి ప్రారంభిస్తారని రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రారంభం రోజున సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 02844వ వందేభారత్‌ప్రత్యేక రైలు సర్వీసును ఆదివారం ఉదయం 10:30 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి విశాఖపట్నంకు రాత్రి 8:45 గంటలకు చేరుకుంటుంది. ప్రజల సందర్శనార్థంప్రారంభం రోజున మార్గ మధ్యంలో, చెర్లపల్లి, భువనగిరి, జనగాం, ఖాజీపేట, వరంగల్లు, మహబూబాబాద్, డోర్నకల్, ఖమ్మం, మధిర, కొండపల్లి, విజయవాడ, నూజివీడు, ఏలూరు, తాడేపల్లి గూడెం, నిడదవోలు, రాజమండ్రి, ద్వారపుడి, సామర్లకోట, తుని, అనకాపల్లి, దువ్వాడ రైల్వే స్టేషన్లలో నిలుస్తోంది. ఇదిలా ఉండగా, ఈ నెల 16 సోమవారం నుంచి శనివారం వరకు (ఆదివారం మినహా) విశాఖ-సికింద్రాబాద్-విశాఖ మధ్య ప్రతిరోజూ తిరిగే నెంబర్ 20833/34 వందేభారత్ హైస్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల రాకపోకల వివరాలను రైల్వే బోర్డు కోచింగ్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ వివేక్‌కుమార్ సిన్హా విడుదల చేశారు. విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 20833 వందే భారత్ హై స్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైలు విశాఖ నుంచి ప్రతిరోజు ఉదయం 5:45 గంటలకు బయల్దేరి, రాజమండ్రి 07:55/57, విజయవాడ 10:00/05, ఖమ్మం 11:00/01, వరంగల్లు 12:05/06, సికింద్రాబాద్‌కు మధ్యాహ్నం 2:15 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 20834 వందేభారత్ హైస్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైలు సోమవారం నుంచి శనివారం ప్రతి రోజు మధ్యాహ్నం 3:00 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి, వరంగల్లుకు సాయంత్రం 4:35/36, ఖమ్మం 05:45/46, విజయవాడ 07:00/05, రాజమండ్రి 08:58/9:00 విశాఖపట్నంకు రాత్రి 11:30 గంటలకు చేరుకుంటుంది. ప్రయాణంలో 25శాతంనుంచి 45శాతంమేర సమయం ఆదా అవుతుందని ఆయన పేర్కొన్నారు.

# మూడోవారంలో ఉద్యోగ ప్రకటన

≫ అందుబాటులోకి వచ్చాయన్నారు. 2024లో మరో తొమ్మిది ఎయిమ్స్ ఆసుపత్రులు ప్రజలకు అందుబాటులోకి వస్తాయన్నారు. మంత్రి కెటిఆర్ చదువుకున్న అజ్ఞాని అని అన్నారు. ఇటీవల మంత్రి పదేపదే వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారన్నారు. కోవిడ్ సమయంలో తాను చేసిన సేవా కార్యక్రమాలను కించపరిచేలా మాట్లాడటం సరికాదన్నారు. అనాథ పిల్లలకు కుర్‌కురే ప్యాకెట్లు పంచిపెడితే తప్పుబట్టడం ఎంత వరకు కరెక్టు అన్నారు. సిఎం కెసిఆర్ కంటే మంత్రి కెటిఆర్ దిగజారి మాట్లాడుతున్నారన్నారు. బిజెపిలో కష్టపడి సామాన్య కార్యకర్త నుంచి కేంద్ర మంత్రి స్థాయికి ఎదిగానని అన్నారు. తండ్రిని అడ్డుపెట్టుకుని కెటిఆర్‌లాగా మంత్రి కాలేదన్నారు. కరోనా సమయంలో గాంధీఆసుపత్రికి వెళ్లి బాధితులకు ఎన్నిసార్లు పరామర్శించానో ప్రజలకు తెలుసునన్నారు.

## శబరిమలలో మకర జ్యోతి దర్శనం

**శబరిమల, జనవరి 14:** హరిహర క్షేత్రం శబరిమల 'స్వామియే' శరణం అయ్యప్ప అంటూ మార్మోగింది. మకర సంక్రాంతి సందర్భంగా జ్యోతి దర్శనంతో లక్షలాది భక్తులు పులకించి పోయారు. భక్తుల సుదీర్ఘ దీక్ష, నిరీక్షణకు తెరదీస్తూ శబరిమల ఆలయానికి ఈశాన్యదిశలో పొన్నాంబలం మేడు పర్వతశ్రేణుల నుంచి వెలుగులీనుతూ జ్యోతి దర్శనమిచ్చింది. దాంతో, భక్తులు పరవశించిపోయి స్వామియే శరణం అయ్యప్ప అంటూ శరణు ఘోషలు పెట్టగా శబరిగిరులు ప్రతిధ్వనించాయి. మకర సంక్రాంతి రోజున జ్యోతిని దర్శించుకునేందుకు సాక్షాత్తు అయ్యప్ప స్వామిని చూసినట్లేనని భక్తులు భావిస్తారు. అందుకే జ్యోతి దర్శనం రోజున భక్తులు పెద్ద సంఖ్యలో శబరిమలకు చేరుకుంటారు. మకర సంక్రాంతి రోజున పొన్నాంబలంమేడు పర్వత శ్రేణుల నుంచి జ్యోతి దర్శనమవుతుంది.



శనివారం విజయవాడలో సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు, కళాకారులతో సిఎం జగన్ దంపతులు

# సంబరాల సంక్రాంతి

≫ ఎంపి నందిగం సురేష్ తదితరులుపాల్గొన్నారు. సంబరాల్లో గోదాదేవి కల్యాణం, సంప్రదాయక గంగిరెద్దులు, హరిదాసులు, కనకతప్పెట్లు, ఇతర మేళతాళాలుతో సందడి వాతావరణం చోటు చేసుకుంది. తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలో చిన్నారులతో సిఎం జగన్ సరదాగా కాసేపు ముచ్చటించారు. గంగిరెద్దులను ముద్దాడారు. నవజాత శిశువు ఒక తల్లి సీఎం జగన్ వద్దకు తీసుకుని రాగా సంప్రదాయసిద్ధంగా నామకరణం చేసారు. హరిదాసులకు సీఎం జగన్ దంపతలు బిక్షవేసారు. మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి అని పేర్కొన్నారు. ప్రతి ఇంట ఆనందాలు వెల్లి విరియాలని సిఎం జగన్ ఆకాక్షించారు. రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భోగి పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు. 'మన సంస్కృతి సంప్రదాయాలకు, సొంత గ్రామాలపై మమకారానికి, వ్యవసాయానికి, రైతులకు మనమంతా ఇచ్చే గౌరవానికి ప్రతీక సంక్రాంతి, భోగిమంటలు, రంగవల్లులు, పండుగ తెచ్చే సంబరాలతో ప్రతి ఇంటా ఆనందాలు వెల్లివిరియాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. ప్రజలందరికి భోగి, మకర సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి సందర్భంగా వ్యవసాయ రంగానికి చెందిన అధికారులు, సిఎంఒ అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. వారికి పలు మార్గదర్శకాలు జారీ చేసారు. వ్యవసాయరంగానికి చెందిన పలుఅంశాలకు సంబంధించి వ్యవసాయరంగానికి అనుహ్యారీతిలో మనం భారీగా నిధుల కేటాయిస్తున్నామన్నారు, పట్టుబడిసహాయం కోసం రైతుభరోసా ద్వారా ఏడాదికి రూ.13500లను మూడు విడుతలుగా ఒకొక్కక్క రైతుఖాతాకు జమ చేస్తున్నామన్నారు. తద్వారా రైతులు ఆర్థికంగా పటిష్టంగా ఉండేం దుకు ప్రభుత్వం కృషిచేస్తుందని వెల్లడించారు. ప్రభుత్వం చేసే ప్రతి పని రైతులకు మేలు చేసేదిగా ఉంటుందన్నారు. రైతుభరోసా కేంద్రాలు, పంటలకు పగటిపూట 9గంటలు నిరంతరాయ ఉచిత విద్యుత్తు, మల్టీపర్పస్ సెంటర్లుద్వారా అనేక సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. పండించిన ధరకు గిట్టుబాటురాదనే దిగులు రైతుల్లో ఉండకూడదన్నారు. కనీస మద్దతు ధర అందక రైతు నష్టపోకూడదన్నారు. రైతుల ఉత్పత్తులకు గ్రామాల్లో కుడా మార్కెటింగ్ సదుపాయాన్ని కల్పించడానికి జనతా బజారుల వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. రైతుల ఉత్పత్తులకు మంచి మార్కెటింగ్ కోసం ఇప్పటికే ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకున్న రిలయెన్స్, ఐటీసీ, పీఅండ్‌జీ, హిందుస్తాన్ లీవరు వంటి సంస్థలు కుడా జనతా బజారుల్లోకి రావాలన్నారు. ఈ-మార్కెటింగ్ ఫ్లాట్‌ఫారం మీద మరింత దృష్టి కేంద్రీకరించడంతో పాటుగా బహిరంగమార్కెట్‌లో ధాన్యం, ఇతర వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలుదారుల ఇవరాలను డేటా ఆ ఫ్లాట్‌ఫారంకు అనుసంధానం చేయాలని అధికారులను సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు. ఈ సీజన్‌లో కూడా దాదాపు రూ.5వేల కోట్లుమేరకు వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు జరగాలన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల విషయంలో మార్కెట్ ఇంటిలిజెన్స్ వ్యవస్థ క్రియాశీలకంగా వ్యవహరించాలన్నారు. మార్కెట్లో పోటీ పెరగాలన్నారు. ఇందుకుగాను రైతులకు ప్రభుత్వం అండగా నిలవాలన్నారు. రైతన్నకు మనం మెరుగైన ధరను ఇస్తే, మార్కెట్లో మరింతగా రేటు వచ్చే అవకాశం ఉందన్నారు. మార్కెట్లో వ్యవసాయ ఉత్పత్తులకు గిరాకి పెంచేందుకు ప్రభుత్వమే ఉత్పత్తులను కొని మార్కెట్లో పోటీ పెంచుతుందన్నారు. క్షేత్ర స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ ఉత్పత్తుల విషయంలో చేపట్టిన చర్యలను కచ్చితంగా వారికి వివరించాలన్నారు. ముఖ్యంగా వ్యవసాయ సహయకులు అన్ని విధాలుగా రైతులకు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు. వ్యవసాయ ఉత్పత్తులు కూడదని అధికారులకు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మొత్తం 24 పంటలకు గాను మద్దతుధరలను ప్రకటించిన విషయం రైతులందరికి అవగాహన కావాలన్నారు. దేశచరిత్రలోనే ఎన్నడులేని రీతిలో పసుపు పంటకు క్వింటాకు రూ.6850 మద్దతు ధరను నిర్ణయించినట్లు తెలిపారు. మిర్చి పంటకు క్వింటాకు రూ.7000లకుపైగా మద్దతుధరను నిర్ణయించామన్నారు. ధాన్యం గ్రేడ్‌కి క్వింటాకు రూ,1888లకు, ధాన్యం సాధారణ రకాలకు క్వింటాలుకు రూ.1868లు గిట్టుబాటు ధర ప్రకటించినట్లు తెలిపారు. కొర్రలు, అండు కొర్రలు, అరికెలు, వరిగలు, ఊదలు, సామలు వంటి చిరుధాన్యాలకు క్వింటా ఒక్కింటికి రూ.2500లు గిట్టుబాటు ధరను ప్రకటించారు. సంకరజాతి జొన్న వంగడాలుకు క్వింటా ఒక్కింటికి రూ.2620ని గిట్టుబాటు ధరగా ప్రకటించారు. పశువుల దాణాగా వినియోగించే జొన్నలకు క్వింటా ఒక్కింటికి రూ.1850గా గిట్టుబాటు ధరలను ప్రకటించారు. జొన్నల్లో మాల్‌దండి రకానికి క్వింటాకి రూ.2640లు, సజ్జలు క్వింటాలుకు 2150, రాగులకు క్వింటాలు రూ.3295లు, మొక్క జొన్నకు క్వింటా ఒక్కింటికి రూ.1850లు గిట్టుబాటు ధరలను ప్రకటించారు.. కందులు క్వింటా ఒక్కింటికి రూ.6000గిట్టుబాటు ధరను ప్రకటించారు. పెసలుకు క్వింటా ఒక్కింటికి రూ.7,196ను గిట్టుబాటు ధరగా ప్రకటించారు. ఖరీఫ్‌లో అక్టోబరు నుంచి డిసెంబరు వరకు రబీలో ఫిబ్రవరి నుంచి ఏప్రిల్ వరకు కొనుగోళ్లను సాగిస్తారు. మినుములకు క్వింటా ఒక్కింటికి రూ.6000 గిట్టుబాటు ధరను ప్రకటించారువేరుశనగకు క్వింటా ఒక్కింటికి రూ.5275 గిట్టుబాటు ధరనుప్రకటించారు. కొబ్బరి(మర)కు క్వింటాఒక్కింటికి రూ.9960, కొబ్బరి బాల్‌కు రూ.10300లు గిట్టుబాటు ధరను ప్రకటించారు. పత్తి(పొట్టిపింజ)కు క్వింటా ఒక్కింటికి రూ.5,515, పత్తి(పొడవు పింజకు)కు కి ్వంటా ఒక్కింటికి రూ.5825 మద్దతు ధరను ప్రకటించారు. బతాయి, చినీ(మొసంబీ)లకు క్వింటా ఒక్కింటికి రూ.1400లు గిట్టుబాటు ధరను ప్రకటించారు. శనగలుకు క్వింటా ఒక్కింటికి రూ.5100లు గిట్టుబాటు ధరను ప్రకటించారు. సోయాబీన్ క్వింటా ఒక్కింటికి రూ.3880లు గిట్టుబాటు ధర ప్రకటించామన్నారు. పొద్దుతిరుగుడు క్వింటా ఒక్కింటికి రూ.5885లు గిట్టుబాటు ధరను ప్రకటించారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వం రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులతో పాటుగా, మార్కెటింగ్ అవసరాలకు అనుగుణంగా పంటల ఎంపిక, వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరల కల్పనతో పాటు మార్కెటింగ్ తదితర సదుపాయాలను అందుబాటులోకి తీసుకుని వచ్చింది. వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలను ప్రకటిస్తూ ప్రభుత్వం ప్రచురించిన పోస్టరు ప్రతి రైతుభరోసా కేంద్రంలోను, గ్రామ సచివాలయంలో ప్రకటించాలని అధికారులకు సూచించారు, చిన్న, మధ్య తరహా రైతులకు 1.5లక్షల పంప్‌సెట్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు.

**SINGAM KUIL WHITE SATURDAY**
DrawDate on:14/01/23

DAY - SINGAM SERIES Dr No:169
1st Prize Rs.100000/- 372597
2nd Prize Rs.7000/- 63863
3rd Prize Rs.3500/-
11129 15100 37729 40419 41850
68350 86466 91513 93161 93676
4th Prize Rs.200/-
0960 1592 3763 4441 5197 5685 6625
8613 9057 9882
5th Prize Rs.100/-
1582 1606 2033 2951 3606 4469 6502
6640 7426 7606
6th Prize Rs.50/-
0080 1326 2972 4049 6172 7654 9030
0126 1430 3027 4095 6499 7724 9103
0348 1587 3087 4184 6710 7821 9339
0395 1641 3112 4478 6800 7851 9349
0405 1645 3246 4485 6828 7886 9479
0415 1785 3314 4601 6927 7894 9566
0417 2037 3352 4632 7009 8094 9595
0614 2127 3605 4882 7054 8199 9680
0633 2297 3666 4976 7089 8242 9826
0640 2306 3714 5050 7098 8273 9909
0647 2309 3801 5248 7163 8286
0868 2370 3831 5375 7268 8612
0974 2416 3885 5680 7325 8627
1046 2771 3890 5744 7381 8634
1199 2913 3900 5959 7626 8962

DAY - KUIL SERIES Dr No:169
1st Prize Rs.100000/- 197273
2nd Prize Rs.7000/- 69848
3rd Prize Rs.3500/-
03554 28541 47089 49982 57236
59075 62175 64791 79908 95405
4th Prize Rs.200/-
0971 1309 1373 3015 3031 4826 5082
6228 7225 8738
5th Prize Rs.100/-
0207 1521 3968 4975 6638 6681 7226
8256 8950 9816
6th Prize Rs.50/-
0257 1623 3140 4201 5170 6945 8419
0329 1647 3251 4234 5555 7246 8503
0403 1863 3323 4291 5674 7377 8533
0418 1997 3440 4390 5837 7648 8639
0458 2033 3644 4394 5941 7677 8712
0625 2113 3752 4462 5999 7783 8840
0768 2115 3828 4557 6103 7822 8993
0780 2249 3928 4921 6156 7882 9062
0826 2426 3973 4929 6309 7960 9229
0858 2543 3979 4943 6357 8097 9424
1091 2727 3981 5003 6599 8115
1423 2769 4113 5005 6650 8159
1427 3091 4123 5070 6760 8186
1437 3096 4167 5129 6858 8247
1605 3108 4196 5144 6915 8362

**ROSA DEER DIAMOND SATURDAY**
DrawDate on:14/01/23

DAY - ROSA SERIES Dr No:169
1st Prize Rs.100000/- 874851
2nd Prize Rs.7000/- 71466
3rd Prize Rs.3500/-
10186 21945 31837 32145 42921
53382 54246 87087 87515 91225
4th Prize Rs.200/-
0392 0622 0814 1482 1889 1946 5346
7637 8265 8955
5th Prize Rs.100/-
0930 2627 5684 5993 6296 6733 7402
7961 8319 8909
6th Prize Rs.50/-
0012 1341 2452 3855 5728 7272 9170
0091 1499 2510 3965 5866 7417 9230
0258 1705 2689 3982 6122 7446 9347
0489 1902 2733 4024 6249 7497 9399
0499 1916 2963 4350 6251 7567 9477
0646 1956 2981 4567 6471 7731 9500
0766 2050 3144 4592 6656 8133 9695
0802 2117 3167 4653 6855 8527 9745
0852 2136 3325 4775 6936 8589 9789
0888 2150 3479 4978 6970 8632 9829
0915 2242 3671 5262 7083 8737
1153 2256 3721 5327 7085 8768
1169 2318 3795 5458 7141 8792
1303 2395 3801 5467 7145 8961
1307 2421 3845 5607 7246 9017

DAY - DEER SERIES Dr No:169
1st Prize Rs.100000/- 917182
2nd Prize Rs.7000/- 74142
3rd Prize Rs.3500/-
15146 17093 25805 51858 59164
66037 75847 76188 83981 85446
4th Prize Rs.200/-
1335 1975 2090 2740 2860 4728 5770
7040 8400 9716
5th Prize Rs.100/-
4178 4318 5488 6932 7479 8230 8469
8725 9619 9650
6th Prize Rs.50/-
0257 1687 3105 4330 5967 7358 9307
0260 1726 3243 4517 6022 7394 9387
0355 1797 3484 4551 6085 7498 9507
0448 1906 3540 4572 6086 7741 9511
0488 1958 3575 4657 6170 7832 9635
0738 2050 3582 4773 6303 7985 9697
0834 2140 3706 5027 6327 8048 9711
0843 2247 3721 5061 6438 8611 9842
0951 2256 3741 5094 6525 8870 9889
0982 2572 3780 5266 6568 8889 9961
1402 2777 3813 5395 6743 9120
1405 2856 3957 5477 7172 9139
1426 2889 4024 5766 7197 9158
1483 3059 4065 5779 7222 9169
1627 3090 4099 5965 7353 9177

**THANGAM VAIRAM SKILL SATURDAY**
DrawDate on:14/01/23

DAY - THANGAM SERIES Dr No:169
1st Prize Rs.100000/- 721469
2nd Prize Rs.7000/- 82671
3rd Prize Rs.3500/-
00360 25788 27058 35489 57607
62607 68388 71814 72291 86624
4th Prize Rs.200/-
0260 1482 1818 2527 3585 4353 5286
7073 9554 9578
5th Prize Rs.100/-
1717 2029 2325 4683 4929 5140 6759
6815 8300 8934
6th Prize Rs.50/-
0230 1072 2853 4398 6287 7568 9061
0283 1435 2938 4525 6289 7803 9132
0346 1486 2977 4528 6429 8124 9406
0357 1532 3107 4560 6430 8211 9494
0422 1635 3189 4674 6641 8213 9529
0488 1780 3204 5241 6690 8294 9588
0586 1921 3257 5387 6715 8359 9641
0621 1985 3493 5402 6960 8392 9753
0633 2036 3517 5412 7019 8420 9776
0641 2125 3522 5561 7024 8446 9870
0783 2469 3660 5563 7116 8498
0904 2517 3829 5636 7269 8614
1012 2650 3832 5724 7283 8657
1036 2700 4168 5780 7411 8695
1069 2760 4234 5946 7445 8724

DAY - VAIRAM SERIES Dr No:28
1st Prize Rs.50000/- 523456
2nd Prize Rs.7000/- 21651
3rd Prize Rs.3500/-
04722 06858 36680 50788 51846
63227 81363 88990 97037 99857
4th Prize Rs.200/-
0620 2385 2751 6289 8531 8727 8877
9441 9566 9694
5th Prize Rs.100/-
1923 3505 4628 6060 6179 6295 6447
8852 9535 9966
6th Prize Rs.50/-
0022 1140 2645 4379 6338 7775 9284
0054 1141 3267 4406 6341 7840 9309
0094 1178 3281 4538 6413 8011 9399
0136 1327 3333 4863 6429 8018 9466
0318 1588 3356 4892 6521 8110 9596
0390 1598 3437 5191 6790 8233 9638
0492 1760 3579 5298 6965 8243 9671
0507 1862 3689 5461 7051 8498 9901
0843 1929 3994 5739 7078 8750 9986
0955 2154 4067 5848 7232 8823 9999
0997 2157 4178 5875 7497 8885
1035 2340 4182 6088 7605 9070
1039 2483 4186 6130 7678 9150
1088 2511 4227 6145 7695 9245
1102 2562 4360 6199 7719 9278

**NALLANERAM MANI SKILL SATURDAY**
DrawDate on:14/01/23

DAY - NALLANERAM SERIES Dr No:169
1st Prize Rs.50000/- 927601
2nd Prize Rs.7000/- 11363
3rd Prize Rs.3500/-
06317 08687 12906 21094 50419
51644 51903 55674 75078 90887
4th Prize Rs.200/-
2047 2836 4412 4493 6179 7093 7461
8160 8545 9106
5th Prize Rs.100/-
1111 1769 2166 3625 4502 6205 6432
7105 9457 9510
6th Prize Rs.50/-
0028 1301 3717 5315 6499 7581 8751
0124 1329 3726 5454 6544 7737 8757
0138 1648 3779 5562 6754 7755 8852
0194 1855 3801 5573 6756 7764 9161
0209 2109 3884 5829 6818 7822 9203
0212 2305 3913 5959 6868 7852 9295
0245 2351 3922 6033 6897 8078 9514
0343 2829 4219 6124 6970 8209 9635
0682 3072 4649 6150 6989 8237 9651
0779 3344 4687 6155 7095 8242 9658
0820 3372 4879 6355 7104 8291
0857 3379 5019 6389 7168 8311
0990 3398 5032 6449 7239 8497
1141 3627 5260 6458 7275 8726
1216 3634 5306 6484 7338 8741

DAY - MANI SERIES Dr No:28
1st Prize Rs.50000/- 543709
2nd Prize Rs.7000/- 83494
3rd Prize Rs.3500/-
00602 00851 20852 21159 26100
40388 40619 48946 59219 71103
4th Prize Rs.200/-
0092 0613 3596 3762 4907 5437 5575
8639 8930 9711
5th Prize Rs.100/-
0113 0319 2659 3084 3086 3224 4101
5047 8118 9570
6th Prize Rs.50/-
0138 1589 3159 4645 6190 7847 8715
0148 1671 3323 4700 6290 7973 8794
0481 1766 3390 4788 6442 8103 8878
0547 1873 3628 5154 6534 8137 8912
0582 1950 3659 5273 6554 8272 9013
0614 1958 3696 5486 6631 8382 9368
0748 2050 3759 5527 6690 8415 9474
0876 2112 3801 5563 6887 8424 9730
0910 2222 4312 5609 6968 8451 9736
0983 2479 4343 5785 6976 8468 9797
1148 2638 4382 5882 7413 8513
1249 2684 4417 5900 7477 8553
1292 2694 4504 5916 7613 8633
1401 2732 4569 5982 7629 8677
1571 2987 4600 6019 7778 8683

**KUMARAN VISHNU WAVE SATURDAY**
DrawDate on:14/01/23

DAY - KUMARAN SERIES Dr No:169
1st Prize Rs.50000/- 233478
2nd Prize Rs.7000/- 22217
3rd Prize Rs.3500/-
09657 09702 17408 29218 31732
34757 41869 72631 76658 80506
4th Prize Rs.200/-
2005 2486 2836 2947 3363 4844 5516
5712 7197 9733
5th Prize Rs.100/-
1854 2878 2999 3153 5791 6108 6620
6787 7426 9685
6th Prize Rs.50/-
0055 1149 2208 3244 5179 6521 8429
0073 1235 2221 3392 5197 6800 8505
0396 1441 2227 3460 5414 6877 8509
0451 1481 2301 3534 5628 6901 8561
0466 1568 2365 3622 5689 7022 8565
0511 1612 2425 3697 5724 7047 8566
0518 1728 2507 3732 5817 7151 8772
0523 1751 2612 3746 5845 7241 8836
0575 1768 2849 3851 5979 7527 9052
0676 1774 2924 3884 6125 7586 9085
0769 1919 3013 4256 6232 7660
0889 1937 3014 4263 6388 7745
0976 2125 3017 4822 6404 7823
1059 2152 3201 4929 6451 7867
1135 2207 3223 5167 6502 7917

DAY - VISHNU SERIES Dr No:169
1st Prize Rs.50000/- 435749
2nd Prize Rs.7000/- 53343
3rd Prize Rs.3500/-
32598 33572 49290 57488 71645
71851 75323 91009 91401 96976
4th Prize Rs.200/-
0703 3228 3281 5320 7445 8499 8522
8925 9452 9971
5th Prize Rs.100/-
0870 1831 3326 3431 4110 6362 7238
8069 8497 9522
6th Prize Rs.50/-
0096 0969 2286 3840 5014 7236 8997
0144 0997 2439 3845 5502 7302 9034
0157 1101 2489 3867 5707 7334 9257
0212 1146 2562 3919 5934 7447 9416
0273 1212 2729 3934 6198 7531 9419
0347 1435 2850 3999 6282 7620 9443
0376 1459 2954 4011 6430 8124 9779
0515 1510 3053 4028 6553 8244 9793
0589 1596 3065 4036 6817 8299 9864
0674 1726 3101 4262 6846 8405 9952
0685 1769 3151 4366 6865 8551
0745 1820 3567 4482 7129 8781
0855 2051 3771 4631 7170 8830
0878 2236 3774 4658 7208 8898
0905 2240 3819 4677 7227 8964

**SWARNALAXMI LION GOLD SATURDAY**
DrawDate on:14/01/23

SWARNALAXMI SERIES Dr No:169
1st Prize Rs.50000/- 153926
2nd Prize Rs.7000/- 75331
3rd Prize Rs.3500/-
18610 29200 29977 31148 42586
53332 64423 75722 86519 97609
4th Prize Rs.200/-
1349 1390 1546 4096 4840 5425 6200
6531 7679 8850
5th Prize Rs.100/-
0334 0916 1590 2003 2727 4246 4709
6823 7530 7798
6th Prize Rs.50/-
0108 1294 2595 4145 5451 7232 8722
0123 1310 2639 4202 5600 7237 8832
0167 1401 2717 4242 5621 7250 8978
0202 1560 2797 4291 5709 7326 9003
0259 1597 2980 4508 5897 7683 9007
0341 1630 3149 4562 6423 8077 9251
0485 1655 3235 4750 6464 8080 9399
0508 1675 3250 4877 6482 8249 9434
0680 1696 3491 5044 6534 8250 9495
0777 1737 3553 5067 6603 8308 9906
0930 1800 3665 5237 6627 8354
0972 1943 3667 5255 6679 8540
1061 1975 3779 5277 6901 8550
1125 1977 4074 5362 6902 8557
1158 2276 4144 5396 7153 8667

DAY - LION SERIES Dr No:28
1st Prize Rs.50000/- 728859
2nd Prize Rs.7000/- 52118
3rd Prize Rs.3500/-
17270 28474 39312 39913 41510
52864 63694 74839 85510 96992
4th Prize Rs.200/-
0591 1781 2945 4937 5424 6064 6955
7090 8604 9616
5th Prize Rs.100/-
0353 0868 3069 3162 4905 5732 7665
9452 9688 9860
6th Prize Rs.50/-
0027 1694 3034 4666 6425 7500 8922
0051 1782 3057 4782 6436 7549 9322
0070 1864 3111 4848 6575 7567 9529
0100 1883 3156 4851 6576 7624 9717
0103 2046 3209 4916 6608 7690 9729
0214 2052 3248 5019 6773 7761 9758
0257 2214 3327 5554 6867 7949 9806
0431 2216 3647 5599 6945 8168 9851
0848 2232 3727 5661 7066 8312 9868
1131 2254 3760 5755 7108 8335 9981
1196 2284 4130 5816 7194 8489
1225 2521 4224 6014 7197 8788
1331 2702 4360 6040 7259 8864
1363 2741 4450 6055 7292 8866
1466 2959 4646 6413 7413 8871

# వెనక్కి తగ్గని 'కోళ్లు'

≫ పండుగను ప్రతి ఒక్కరు ఆనందోత్సాహాల నడుమ నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. విజయవాడ ఇంద్రకీలాద్రిపై వెలసిన దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు సంక్రాంతి పండుగ సంబరాలు సంప్రదాయబద్ధంగా ప్రారంభమయ్యాయి. అనంతరం భోగి చుట్టూ ప్రదక్షిణలు చేసి సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు. మహామండపం పెద్ద రాజగోపురం ఎదురుగా బొమ్మల కొలువు ఏర్పాటు చేశారు. భోగి సందర్భంగా అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులు భోగి మంటలు, బొమ్మల కొలువును చూసి ఆనందించారు. సాయంత్రం బొమ్మల కొలువు వద్ద ఏర్పాటు చేసిన ఉత్సవ మూర్తుల వద్ద చిన్న పిల్లలకు భోగి పళ్లు పోస్తామని ఇఒ భ్రమరాంబ తెలిపారు. సంక్రమణ మహాపర్వానికి ముందురోజు చేసుకునే భోగి పండుగను ఆధ్యాత్మిక నగరి తిరుమలలో ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. శ్రీవారిఆలయం మహాద్వారం ముందు వేకువజామున భోగి మంటలు వేశారు. శ్రీవారి సేవకులు, భక్తులు వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం స్వామివారికి ధనుర్మాస కైంకర్యాలు, నిత్య కైంకర్యాలు నిర్వహించి భక్తులనుదర్శనానికి అనుమతించారు. కృష్ణా-గుంటూరు నదితీరంలో అశ్లీలనృత్య ప్రదర్శనలు జరిగాయి. ఒక దశలో ఈ ప్రదర్శనల్లో దుస్తులు లేకుండా డ్యాన్స్‌లు చేసినట్లు సమాచారం.

# మంచిరోజులు

≫ ఉంటే ఇప్పుడు కుప్పంలో 20వేల ఇళ్లు ఇవ్వాల్సి వచ్చేదా అన్నారు. అప్పట్లో కుప్పంకు తాగునీరు తీసుకు వెళ్లి ఉంటే ఇప్పుడు తమ ప్రభుత్వం హంద్రీనీవా కాలువ ద్వారా నీరు ఇచ్చేదా అనిచెప్పారు. అదేవిధంగా కుప్పంను రెవెన్యూ డివిజన్ చేయమని పెద్దమనిషిగా నువ్వు ముఖ్యమంత్రిని కోరడంతో రెవెన్యూడివిజన్ చేశామన్నారు. అదేవిధంగా కుప్పం మునిసిపాలిటీగా తామే ఏర్పాటు చేశామన్నారు. ఇలా తాము చేసినవి తప్ప చంద్రబాబు చేసినవి ఏమి లేవన్నారు. జిల్లాకు చంద్రబాబు భారమైపోయాడని, వచ్చే ఎన్నికల్లో కుప్పంలో చంద్రబాబు ఓడిపోయి ఇంటికి పోవడం వచ్చే పండుగను అక్కడే జరుపుకోవడం జరుగుతుందన్నారు. అభివృద్ధిలోకి వస్తున్న వంగవీటి రంగాను హత్య చేయించింది నువ్వుకాదా, పుష్కరాలలో 29 మంది చనిపోవడానికి, కందుకూరు గుంటూరులలో 11 మంది చనిపోవడానికి కారణం నువ్వు కాదా, నీపై హత్య కేసులు ఎందుకు పెట్టకూడదన్నారు. వచ్చే ఎన్నికలకు ఇప్పటి నుంచే తాము ఏమి చేశామో ప్రజలకు గడప గడపకు వెళ్లి చెబుతున్నామని ఈసారికూడా జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయంఅనిచెప్పారు. సమావేశంలో చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప, జడ్పీ చైర్మెన్ శ్రీనివాసులు, జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు పెద్దిరెడ్డి, పుంగనూరు వైకాపా ఇన్‌చార్జి జింకా వెంకటాచలపతి, దృశ్య, హస్తకళల చైర్మెన్ కొండవీటి నాగబూషణం, పుంగనూరు ఎంపీపీ భాస్కరరెడ్డి, నాగరాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మకరవేడుకల తొక్కిసలాటలో ఒకరి మృతి

కటక్, జనవరి 14: ఒడిశాలోని కటక్‌జిల్లాలోవనివారం జరిగిన మకర వేడుకల్లో జరిగిన తొక్కిసలాటకు ఒకరు చనిపోగా 20 మంది గాయాలపాలయ్యారు. వీరిలో నలుగురిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. బాదంబా గోపీనాథ్‌పూర్ టిబ్రిడ్జివద్ద భారీ సంఖ్యలోజనం గుమికూడారు. మకరమేళా సందర్భంగా భారీ ఎత్తున జనం దూసుకుని తోసుకుని వచ్చినట్లుపోలీసులు తెలిపారు. బాదంబా నరసింగ్‌పూర్‌ఎమ్మెల్యే మాజీ మంత్రి దేబిప్రసాద్‌మిశ్రా మాట్లాడుతూ ఒకమహిళ 45 ఏళ్ల అంజనా స్వైయిన్ తొక్కిసలాటలో చనిపోయింది. చమరో నలుగురు తీవ్ర గాయాలపాలయితే వారిని కటక్‌లోని ఎస్‌సిబి వైద్యకళాశాల ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మిశ్రా మాట్లాడుతూ ఇతరులను బదంబాలోని కమ్యూనిటీ హెల్త్‌సెంటర్‌లోచేర్చారు. భక్తులు ఒక్కసారిగా తోసుకురావడంతో ఈసంఘటన జరిగిందని తెలిపారు.

## వారం - వర్జ్యం

**15-1-2023 ఆదివారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
పుష్య మాసం, కృష్ణ పక్షం, కార్తి ఉత్తరాషాఢ
అష్టమి మ.02-19; చిత్త మ.02-36
వర్జ్యం రా.08-12 ల 09-48
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వారం - వర్జ్యం

**16-1-2023 సోమవారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
పుష్య మాసం, కృష్ణ పక్షం, కార్తి ఉత్తరాషాఢ
నవమి మ.01-47; స్వాతి మ.02-40
వర్జ్యం రా.08-10 ల 09-44
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** వృత్తి కళాకారులకు ఆర్థికంగా బాగుంటుంది. ప్రయాణం లాభిస్తుంది.

**వృషభం:** విలువైన వస్తువులు కొనుగోలు. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**మిథునం:** సోదరుల మధ్య మనస్పర్థలు తొలగిపోతాయి. చర్చలు ఫలిస్తాయి.

**కర్కాటకం:** క్రయ-విక్రయాలు సామాన్యం. కళాకారులకు లాభం.

**సింహం:** అనాథలకు ఆశ్రయం కల్పిస్తారు. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**కన్య:** ధర్మ రక్షణకై పాటుపడతారు. దేవాలయాలు సందర్శిస్తారు.

**తుల:** విశేష వస్తువులు సమకూర్చుకుంటారు. ఉద్యోగులకు ఆశాజనకం.

**వృశ్చికం:** ఆర్థికంగా బాగుంటుంది. వృత్తి కళాకారులకు ఆర్థిక లాభం.

**ధనుస్సు:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఊహించని ప్రయాణం చేస్తారు.

**మకరం:** తీర్థ యాత్రలు చేస్తారు. ఆలోచనలు ఫలించే సూచనలున్నాయి.

**కుంభం:** ఆహార, ఆరోగ్య సలహాలు-సూచనలు పాటించండి. చర్చలు వాయిదా.

**మీనం:** ముఖ్యమైన నిర్ణయాలు అమలు. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి లాభం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## వార్తాఫలం

**మేషం:** స్త్రీలకు శుభ యోగం. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**వృషభం:** సాహస నిర్ణయాలు అమలు. ఉద్యోగులకు స్థాన చలన సూచనలు.

**మిథునం:** ప్రయాణాల్లో విలువైన వస్తువుల పట్ల అప్రమత్తత అవసరం.

**కర్కాటకం:** వ్యాపారులకు పోటీ ఎదురైనా ఎవరి లాభాలు వారికి ఉంటాయి.

**సింహం:** తాహతుకు మించిన రుణాలు చేయడం ఏమాత్రం మంచిది కాదు.

**కన్య:** అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయిగా ఉంటుంది. శత్రువులు మిత్రులవుతారు.

**తుల:** ఉత్సాహంగా గడుస్తుంది. శుభ వార్తలు వింటారు. ప్రయాణం లాభిస్తుంది.

**వృశ్చికం:** ఉద్యోగులకు పనివత్తిడి అధికం. ప్రముఖులతో పరిచయం ఏర్పడుతుంది.

**ధనుస్సు:** విలువైన వస్తువులు కొనుగోలు. వృత్తి వ్యాపారులకు లాభం.

**మకరం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. గృహ రుణాలు తీరుస్తారు.

**కుంభం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. శత్రువులు మిత్రులవుతారు.

**మీనం:** అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరించండి. ఉద్యోగం లభిస్తుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# 28న మినీ బ్రహ్మోత్సవం

## రథసప్తమిన ఒకేరోజు సప్తవాహనసేవలు

## అన్ని ఆర్జితసేవలు, విఐపి బ్రేక్ దర్శనాలురద్దు





**తిరుమల, జనవరి 14ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగవైకుంఠం ఏడుకొండలపై ఏడాదికొకసారి కన్యామాసంలో తొమ్మిదిరోజులపాటు అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు జరగడం పరిపాటి. ఇదే రీతిలో మాఘమాసంలో వచ్చే సప్తమి తిథిన సూర్యజయంతి సందర్భంగా ఒకేరోజు ఉదయం నుంచి రాత్రి వరకు ఏడువాహనాలపై సప్తగిరీశుడు ఊరేగి భక్తులకు దర్శనమివ్వడాన్ని "మినీబ్రహ్మోత్సవం"(రథసప్తమి)గా పిలుస్తారు.

రథసప్తమి రోజు వరుసగా ఏడు వాహనాలు తొలివాహనంగా సూర్య ప్రభ, చిన్నశేష,గరుడ, చక్రస్నానం, హనుమంత, కల్పవృక్ష, సర్వభూపాల వాహనాలతో బాటు చివరగా రాత్రి 7గంటలకు చంద్రప్రభ వాహనంపై మలయప్ప స్వామి దర్శనమివ్వనున్నారు. బ్రహ్మోత్సవాల తరహాలోనే మినీ బ్రహ్మోత్సవాన వాహనసేవల వీక్షణకు భక్తులు అశేషసంఖ్యలో తిరుమలకు చేరుకో నున్నారు. ఆ రోజు అందునా శనివారం రావడంతో మరీ పెద్దసంఖ్యలో భక్తులు తరలి వచ్చే వీలుందని టిటిడి భావిస్తోంది. ఆలయ మాఢ వీధుల్లో దాదాపు 1.50లక్షలమంది భక్తులు కూర్చుని వాహనసేవలు వీక్షించేందుకు వీలుగా గ్యాలరీలు ఏర్పాటు, భక్తులకు ఉదయంనుంచి రాత్రి వరకు అల్పాహారం, అన్నప్రసాదాలు, తాగునీరు. కాఫీ, పాలు, టీ నిరంతరాయంగా పంపిణీ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. 3లక్షల లడ్డూలను ముందస్తుగా తయారుచేసి నిల్వచేయ నున్నారు.

**ఉదయం 5గంటలకే తొలిగా సూర్యవాహనం:**
ఏడుకొండల్లో కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామికి నిత్యం ఎన్నో ఉత్సవాలు వైఖానస ఆగమ శాస్త్రోక్తంగా ఆచరింపబడుతున్నాయి. దేశంలోనే మరే ఆలయంలోనూ,ఏ దేవునికి జరగని విధంగా పచ్చనితోరణాలతో..భక్తజనులగోవిందనామ స్మరణలతో నిత్యకల్యాణం అత్యంత వైభవంగా జరుపబడుతోంది. ఇదిగాక తెల్లవారుజామున సుప్ర భాత సేవ మొదలు అర్ధరాత్రి ఏకాంత సేవ వరకు జరిగే ఉత్సవాలు ,వారోత్సవాలు ఆగమోక్తంగా అర్చకులు నిర్వహిస్తున్నారు. సూర్య జయంతిన మినీ బ్రహ్మోత్సవం రోజున తొలివాహనంగా సూర్య ప్రభ వాహనసేవతో మొదలవుతుంది. ఉదయం 5గంటలకే మలయప్పస్వామి ఉభయనాంచారులతో కలసి వాహనమండపం నుంచి సూర్యప్రభ వాహనాన్ని అధిరోహించి ఊరేగుతారు. ఆ తరు వాత వరుసగా గంట తేడా సమయంలో మిగిలిన ఆరువాహన సేవలు, మధ్యాహ్నం చక్రస్నానం నిర్వ హిస్తారు. ప్రతి వాహనంలోనూ శ్రీవేంకటేశ్వరుని ఉత్సవ మూర్తులు శ్రీదేవి భూదేవి సమేత శ్రీమల యప్ప స్వామివారు ఒక్కో వాహనంపై ఒక్కో విశిష్ట తతో ఊరేగి భక్తులను కటాక్షించడం ప్రత్యేకత. సూర్య జయంతిన జరిగేమినీబ్రహ్మోత్సవం వాహనసేవలను వీక్షించి తరించడానికి భక్తులు సంబరపడి పోతుంటారు.

వేంకటాచలంలో కొలువైన శ్రీవేంకటేశ్వర స్వామికి జరిగే వాహనసేవల్లో ఒక్కోవాహనసేవకు ఎంతో విశిష్టత ఉంది. ఈ వాహనాలపై పలు రకాల అలంకారాల్లో కొలువుదీరే ఏడుకొండలదేవుడు తన చెంతకు వచ్చిన భక్తులను కటాక్షించి వారి కష్టాలను తొలగిస్తాడనేది కోట్లాదిమంది భక్తుల విశ్వాసం. వార్షిక బ్రహ్మోత్సవాల తరహాలోనే ఒకేరోజు మినీ బ్రహ్మోత్సవాన ఏడువాహనాలపై ఏడుకొండల దేవుడు ఊరేగడం విశిష్టత. ఈ సందర్భంగా 28వ తేదీశనివారం ఆలయంలో అన్ని సేవలు రద్దు చేశారు. విఐపి బ్రేక్ దర్శనాలు కూడా రద్దయ్యాయి. పూర్తిగా సర్వదర్శనంలోనే భక్తులు మూలవిరాట్టును దర్శించుకోవాల్సి ఉంది.



# అయ్యప్పకు ప్రత్యేకాభిషేకాలు

**శ్రీకాళహస్తి,జనవరి 14 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనివారం మకర జ్యోతి సందర్భంగా అయ్యప్ప స్వామికి ప్రత్యేకాభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. శబరిమలలో అయ్యప్ప గుడి తెరచినప్పటి నుంచి శ్రీకాళహస్తీశ్వరాలయంలో అయ్యప్ప మాల ధరించేభక్తుల సౌకర్యార్థం 16కాళ్ల మండపంలో అయ్యప్ప విగ్రహాన్ని ఏర్పాటు చేసి నిత్యం పూజలు నిర్వహించే వారు. అంతేకాక 16మెట్లను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించటం ఆనవాయితి. అంతేకాక ఆలయ నిర్మాణం సందర్భంగా భక్తకన్నప్ప విగ్రహం పక్కనే స్థంబాలపై అయ్యప్ప బైఠాయించి దర్శనం ఇస్తున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులు అయ్యప్పను దర్శించుకుంటూ పూజలు జరుపుతారు. ఈ నేపథ్యంలో శనివారం మకర జ్యోతి దర్శనం సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరాలయంలోని 16 కాళ్ళ మండపం వద్ద అయ్యప్ప స్వామి విగ్రహానికి షోడషాభిషేకాలు నిర్వహించారు. కలశం ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు హోమాలు నిర్వహించారు. స్వామి విగ్రహానికి పాలుపెరుగు,నెయ్యి,చందం,నాకేళ్ళ జలాలతో అభిషేకాలు నిర్వహించారు. తరువాత చక్కగా ఆలంకారాలు జరిపారు.ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ శ్రీకాళహస్తీశ్వరాలయం ఆధ్యాత్మిక నిలయం అన్నారు. ఇక్కడి ఆలయంలో అడుగుపెడితే ముక్కోటి దేవతలకు దర్శించుకున్నట్లు ఉంటుందన్నారు. అంతేకాక అయ్యప్ప స్వామికి అక్టోబర్ నుంచి జనవరి వరకు పూజలు నిర్వహించుటకు 16కాళ్ళ మండపంలో ఏర్పాట్లు చేసామన్నారు. శనివారం మకరజ్యోతి సందర్భంగా ఏర్పాటు చేసిన పూజలకు అయ్యప్ప భక్తులు వందలాది మంది పాల్గొనటం విశేషం అన్నారు.ఏర్పాట్లను ఆలయ ఎఇఓ సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్, వేదపండితులు అర్ధగిరి, అర్చకులు గోవింద్‌శర్మ పాల్గొన్నారు.



## ముగిసిన తిరుప్పావై ప్రవచనాలు

### వేడుకగా గోదా కల్యాణం

**తిరుమల, జనవరి 14ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన ధనుర్మాసం ముగింపు సందర్భంగా శనివారం ఉదయం తిరుపతిలోని అన్నమాచార్య కళా మందిరంలో గోదా కల్యాణం వేడుకగా జరిగింది. ధనుర్మాసంలో టిటిడి ఆళ్వారు దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా 250 కేంద్రాల్లో నెలరోజుల పాటు ప్రముఖ పండితులతో తిరుప్పావై ప్రవచనాలు నిర్వహించారు. ముందుగా గోదాదేవి(ఆండాళ్), రంగనాథస్వామి ఉత్సవర్లను కొలువుతీర్చారు. అనంతరం శాస్త్రోక్తంగా కల్యాణ ఘట్టం నిర్వహించారు. వేద పారాయణదారుల వేదపఠనం, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు గాత్రసంగీతంతో స్వామి అమ్మవార్ల కల్యాణం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో టిటిడి ఎస్‌ఎసిఎఓ బాలాజీ, శ్వేత సంచాలకురాలు ప్రశాంతి, ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ పురుషోత్తం, ప్రోగ్రామ్ అసిస్టెంట్ కోకిల, భక్తులు పాల్గొన్నారు.

# అన్నవరంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

## పల్లె సంప్రదాయాలు ఉట్టిపడే పలు సాంస్కృతిక కార్యక్రమాలు



**విశాఖపట్నం, జనవరి 14, ప్రభాతవార్త :** కాకినాడ జిల్లా అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి వారి సన్నిధిలో సంక్రాంతి సంబరాలు సాంప్రదాయంగా ఘనంగా నిర్వహించారు. వేద పండితులు, ఆలయ ప్రధాన అర్చకుడు కోట శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు శ్రీస్వామి అమ్మవారిని మంగళ వాయిద్యాల నడుమ తోడుకొని వచ్చి కళామందిరం వద్ద ఉన్న సింహాసనంపై ఆశీనులు గావించి తపోవనం స్వామిజీ వేదపండితులు ఆలయ అర్చకులు స్వామి అమ్మవార్లకు విగ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించి తదుపర పూజా కార్యక్రమాలు నిర్వహించి తదుపరి ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు పర్వత పూర్ణచంద్రప్రసాద్ తపోవనం స్వామిజీ, దేవస్థానం కార్యనిర్వహణాధికారి సత్యనారాయణమూర్తి, చేతుల మీదుగా భోగిమండలను వెలగించి సంక్రాంతి సంబరాలు ప్రారంభించారు. ముందుగా శ్రీ సత్యదేవుని సన్నిధికి విచ్చేసిన తపోవనం స్వామీజీ, కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శాసనసభ ్యులు పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ వీరిని ఆలయ ఇఒ సత్యనారాయణమూర్తి దేవస్థానం పిఆర్ఓ దమోర వెంకటకృష్ణారావు ఆలయ అర్చకులు ఆలయ ఈవో సత్యనారాయణ మూర్తి, దేవస్థానం పిఆర్ఓ దామోర వెంకట కృష్ణారావు, ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.

అనంతరం ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ ప్రతి సంవత్సరం శ్రీ స్వామి వారి సన్నిధిలో పల్లె వాతావరణ ఉట్టిపడేలా సాంప్రదాయాలను అనుగుణంగా హరిదాసులు, ఎడ్ల బండి, గంగిరెద్దులు, జంగమదేవరలు, వరినాట్లు, తాటి చెట్లు, కోడిపుంజలు, కుమ్మరినావ, ధాన్యం రాశి, పూరిగుడిసె, కొండపల్లి బొమ్మలు కోలాటం, ఇవన్నీ చూస్తుంటే సంక్రాంతి సెలవులు కావడంతో భక్తులు, గ్రామస్థులు, అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకుని రామాలయం ఎదురుగా ఉన్న సంక్రాంతి సంబరాలను తిలకించి భక్తులు మాట్లాడుతూ ఈ సంక్రాంతి సంబరాలను ఎప్పుడు మా ఊర్లో తిలకిస్తూ ఉంటాం కానీ విచ్చన భక్తులకు సాంప్రదాయాలను పల్లెటూరు వాతావరణం, గుర్తుండి పోయేలా ఏర్పాటు చేసిన దేవస్థాన అధికారులకు,సిబ్బందికి, మా ధన్యవాదాలు అంటూ సంతోషం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు, దేవస్థానం అధికారుల, ఎఇఒ దామోర కృష్ణరావు, టెంపుల్ సూపర్డెంట్ రమణ, పిర్వో ఆఫీస్ పర్యవేక్షకులు పోల్నాటి లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.



# భోగిమంటల వేడుకల్లో చంద్రబాబు

## మంటల్లో వేసిన జిఒ నంబర్ 1 ప్రతులు

## మంత్రి పెద్దిరెడ్డికి చంద్రబాబు హెచ్చరిక

**చంద్రగిరి, జనవరి 14 ప్రభాతవార్త:** సంక్రాంతి సంబరాలలో భోగిమంటల వేడుకలలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. తిరుపతి జిల్లా, చంద్రబాబు సొంతూరు నారావారిపల్లిలోని తన ఇంటి ఆవరణలో భోగిమంటలు వెలిగించి కుటుంబ సభ్యులతో పాటు నందమూరి కుటుంబ సభ్యులతో కలసి సంబరాలు జరుపుకున్నారు. ఈ క్రమంలో చంద్రబాబు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరశిస్తూ ప్రభుత్వం అక్రమంగా విడుదల చేసిన జిఒ నంబర్ 1 ప్రతులను భోగిమంటల్లో తగులబట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్తూరు జిల్లా, పుంగనూరులో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు వైసిపి ప్రభుత్వం పెట్టిన తప్పుడు కేసులతో పండుగ రోజుల్లో జైల్లో వున్నారని ఆవేదన చెందారు. వచ్చే ఏడాది సంక్రాంతికి నువెక్కడ వుంటావో చూసుకో అంటూ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. అందరి లెక్కలు రాస్తున్నా ఏ ఒక్కరినీ క్షమించే ప్రసక్తే లేదంటూ విరుచుకు పడ్డారు. తెలుగు రాష్ట్రాల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.



## టిటిడికి కూరగాయల లారీలు విరాళం

**తిరుమల, జనవరి 14ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానానికి టివిఎస్ సంస్థ ఏసి సౌకర్యం ఉన్న రెండు కూరగాయల లారీలను విరాళంగా అందజేశారు. భోగి పర్వదినం పురస్కరించుకుని శనివారం ఉదయం 80లక్షల రూపాయలు విలువైన రెండు లారీలను టివిఎస్ సంస్థ వైస్‌ప్రెసిడెంట్ చెన్నైకి చెందిన సెల్వం తిరుమలకు తీసుకువచ్చారు.

ఈ లారీలకు ఆలయం ముందు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం దాత సెల్వం వాహనాల తాళాలను టిటిడి ఇఓ ఏవిధర్మారెడ్డికి అందించారు. అన్నప్రసాద కార్యకలాపాలకు కూరగాయలను తీసుకెళ్ళేందుకు ఏసితో ఉన్నఈ వాహనాలను ప్రత్యేకంగా రూపొందించినట్లు తెలిపారు. దాతలకు శ్రీవారి ఆశీస్సులు మెండూగా ఉండాలని ఆకాంక్షించారు.

# ఇంద్రకీలాద్రిపై సంక్రాంతి సంబరాల శోభ



భోగి మంటలు ప్రజ్వలనలో ఇఒతో ఆలయ వైదిక కమిటీ, సిబ్బంది

**ఇంద్రకీలాద్రి, జనవరి 14, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రిపై శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానములో ప్రారంభమైన సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఆలయ వైదిక కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమములు నిర్వహించి మంత్రోచ్చారణల నడుమ సాంప్రదాయబద్ధముగా రంగవల్లుల నడుమ గొబ్బెమ్మలను పూలతో అలంకరించి హరిదాసు కీర్తనలు, మంగళ వాయిధ్యములతో వైభవంగా భోగి మంటలు వేసి ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, వైదిక కమిటీ సభ్యులు ఆలయ అధికారులు, సిబ్బంది మరియు భక్తులు ప్రదక్షిణలు చేశారు. శ్రీ స్వామి అమ్మవార్ల కృపాకటాక్షములు అందరికి ఉండాలని ఆలయ ఈవో భక్తులకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి సందర్భంగా రాజగోపురం ఎదురుగా బొమ్మల కొలువు ఏర్పాటు చేశారు. రంగవల్లులు, గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసు కీర్తనలు భక్తులను పరవశింపచేశాయి. చిన్న పిల్లలకు సాయంత్రం 5 గంటలకు ఆశీర్వచనాలతో భోగిపళ్లు పోశారు. కార్యక్రమంలో శ్రీ విష్ణుభట్ల శివప్రసాద శర్మ, వైదిక కమిటీ సభ్యులు శ్రీనివాస శాస్త్రి, ఆలయ ఏఈవో పి.సుధారాణి, పి.చంద్రశేఖర్, ఎన్.రమేష్, పర్యవేక్షకులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

**నిత్యన్నదాన విరాళ దాతలు :**
శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానములో నిత్యము నిర్వహించే అన్నదాన పథక మునకు విజయవాడకు చెందిన అప్పారి సత్యనారాయణ, నాగలక్ష్మి దంపతులు కుటుంబసభ్యులతోసహా ఆలయ అధికారులకు రూ.1,00,116/-లు విరాళమును అందచేశారు. వారికి స్వామిఅమ్మవార్ల దర్శనానంతరం వేదపండితుల ఆశీర్వచనం చేసి అమ్మవారి చిత్రపటము, ప్రసాదము, శేష వస్త్రము అందచేశారు.

# ఉత్సాహంగా సాగిన రాష్ట్ర స్థాయి ఎడ్ల పోటీలు

## కనివిని ఎరుగని రీతిలో35 ఎడ్ల జట్లు హాజరు

**కోవూరు (నెల్లూరు),జనవరి 14 ప్రభాతవార్త** కోవూరులోని కొత్తూరురోడ్డు ప్రాంతంలో అరవింద రైసుమిల్లు సమీపంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎడ్ల పోటీలు ఉత్సాహంగా పాల్గొన్నాయి. మొత్తం 35 జట్లు ఈ పోటీలో పాల్గొన్నాయి. ఈ పోటీలను తిలకించేందుకు రాష్టం నలుమూలల నుంచి అధిక సంఖ్యలో అభిమానులు ఈ ప్రాంతానికి చేరుకొన్నారు. యువత కేరింతలు, రైతు హుషారు మధ్య ఈ పోటీలు ఆధ్యాంతం ప్రతి ఒక్కర్ని కనువిందు చేశాయి. మూడు కిలోమీటర్ల దూరాన్ని ఏ జట్టు అయితే తక్కువ సమయంలో వస్తుందో దీనికి ప్రథమ బహుమతి, వెండి కప్పు నగదు పారితోషకం ఉండటంతో దీనిని సాధించేందుకు ఎడ్ల జట్టు నిర్వాహకులు పోటీలు పడ్డారు. చెట్ల మీద, ఎక్కడ చూసిన అభిమానులే దర్శనమిచ్చారు. గత 35 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో ఎడ్ల పోటీలను నిర్వహిస్తున్నారు.

ప్రతి సంవత్సరం బోగి పండుగ సందర్భం గానే ఈ పోటీల్ని నిర్వహించడం ఆనవాయితీగా పెట్టుకొన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కోవూరు సీఐ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సైలు డి. వెంకటేశ్వరరావు, సుబ్బారావు, ఏఎస్సై సత్యనారాయణ, పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# నేడు తెలుగు రాష్ట్రాల మీదుగా శబరిమలైకి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, జనవరి 14 ప్రభాతవార్త:** కేరళ రాష్ట్రంలోని శబరిమలైలో వెలిసిన శ్రీ అయ్యప్పస్వాముల వారి దర్శనానికి వెళ్లే భక్తుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే జోన్ ఉభయ తెలుగు రాష్ట్రాల మీదుగా శబరిమలైకు ఆది, సోమ వారాల్లో ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. సికింద్రాబాద్ నుంచి కొల్లాం వెళ్లే నెంబర్ 07123 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసు నేడు(ఆదివారం) ఉదయం సికింద్రాబాద్ నుంచి 6:40 గంటలకు బయల్దేరి, సోమవారం మధ్యాహ్నం 12:55 గంటలకు కొల్లాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొల్లాం నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07124 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 16 సోమవారం మధ్యాహ్నం 3:00 గంటలకు కొల్లాం నుంచి బయల్దేరి మంగళవారం అర్ధరాత్రి 12:30 (బుధవారం తెల్లవారుజామున) సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈరైళ్లు బేగంపేట, లింగంపల్లి, వికారాబాద్, తాండూరు, సేరం, మల్ఖాయిడ్ రోడ్, సూలేహళ్లి, యాద్గీర్, రాయచూరు మంత్రాలయం, ఆధోని,గుంతకల్లు గుత్తి తాడిపత్రి కొండాపురం, ఎర్రగుంట్ల కమలాపురం, కడప రాజంపేట కోడూరు రేణిగుంట కాట్పాడి, జోలారుపేట, సేలం, ఈరోడ్,తిరుప్పూర్, కోయంబత్తూరు, ఎర్నాకులం, కొట్టాయం, చెంగనసేరి, తిరువళ్ల, చెంగనూరు రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

## చిరుధాన్యాల పంటలపై

# రైతులకు అవగాహన

## 2023 చిరుధాన్యాల సంవత్సరం

## వ్యవసాయ ఎడిఎ భాస్కరయ్య

**తిరుపతి,జనవరి 14 ప్రభాతవార్త ప్రతినిధి:** వాతావరణ పరిస్థితులను తట్టుకుని,రైతాంగానికి స్థిరమైన దిగుబడులను ఇవ్వగలిగిన చిరుధాన్యాల పంటలసాగుకు రైతులు చొరవచూపాలని తిరుపతి వ్యవసాయ జిల్లా వనరులకేంద్రం ఎడిఎ మెరుగు భాస్కరయ్య పిలుపు నిచ్చారు. సమాజంలో వస్తున్న మార్పులకనుగుణంగా, ప్రబలుతున్న జీవనశైలి వ్యాధుల నుంచి రక్షణకు కీలకపాత్ర పోషించగల చిరుధాన్యాల సాగు, వినియోగంపై ప్రజలు అవగాహన పెంచుకోవాలన్నారు 2023 సంవత్సరాన్ని ఐక్యరాజ్యసమితి "అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం"గా ప్రకటించిందన్నారు. శాస్త్ర సాంకేతిక, విద్య, వ్యవసాయ రంగాల్లో మనదేశం గణనీయమైన ప్రగతి సాధించిందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు, జీవనశైలి, ఆహార అలవాట్లలో విపరీతమైన మార్పులు వచ్చాయని, సంప్రదాయ ఆహారపు అలవాట్లు మరుగున పడుతూన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పర్యవసానంగా అనేక రకాల రుగ్మతలు పెరిగిపోతున్నాయన్నారు. ఈ వ్యాధుల నుండి తప్పించుకునేందుకు వైద్యులు, నిపుణులు ఆహారపు అలవాట్లలో మార్పులు అవసరమని సూచిస్తున్నారన్నారు. శరీరానికి కేలరీలు పెంచే ఆహారపదార్థాలు తగ్గించి, పీచు, ఖనిజలవణాలు, మాంసకృత్తులు అధికంగా కలిగి కొవ్వుపదార్థాలు తక్కువ ఉన్న చిరుధాన్యాలతో చేసిన ఆహారాన్ని స్వీకరించాలన్నారు. సంప్రదాయంగా వర్షాధార ప్రాంతాల్లో సాగుచేసే జొన్న, రాగి, సజ్జ, కొర్ర తదితర చిరుధాన్యాల సాగు ఆశాజనకంగా,అత్యవసరంగా కనిపిస్తోందన్నారు. వాతావరణంలో మార్పులు,ప్రజల్లో ప్రబలుతున్న జీవనశైలి వ్యాధులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు చిరుధాన్యాల ఆహారపదార్థాలను స్వీకరించాలని సూచించారు. కరువుప్రాంతాల కల్పతరువులుగా, తక్కువ పెట్టుబడితో స్థిరమైన దిగుబడులు, పోషకబాండాగారాలుగా, జీవనశైలి వ్యాధులకు దివ్యౌషధంగా చిరుధాన్యాలు మారాయన్నారు. ప్రస్తుతం గ్రామీణప్రాంత రైతులు కూడా చిరుధాన్యాల పంటలపై ఆసక్తిచూపుతున్నారని, ఈ పంటలు పండించే శాతం పెరగాలని వ్యవసాయ ఎడిఎ భాస్కరయ్య సూచించారు.

# భక్తులతో కిట కిట, అతిధులతో కళ కళ



**శ్రీకాళహస్తి,జనవరి 14 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. వారం రోజులుగా భక్తుల్లేకుండా వెల వెల బోయిన ఆలయం శనివారం ఒక్కసారిగా రద్దీ పెరగటంతో కళ కళ లాడింది. ఓ వైపు భక్తులు మరో వైపు అతిధులతో కిటకిట లాడింది.భోగి పండగ అయినా అధికారులు ఊహించని రీతిలో భక్తులు వచ్చారు.

అలాగే అతిధులు ఉన్నతాధికారులు, రాజకీయ నాయకులు విచ్చేశారు. వచ్చిన అతిధులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దర్శనాల్ని ఏర్పాటు చేయటంలో ఎసి మల్లికార్జున్ ప్రసాద్, ఎఇఓ సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్‌పెక్టర్లు హరి యాదవ్, వెంకటమునిలు చక్కగా పర్యవేక్షించారు. వచ్చిన వారికి ఆలయ మర్యాదలతో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ధర్మకర్తల మండలి సభ్యులు స్వాగతం పలికారు. విఐపిలకు సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద వేదపండితునితో రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్నారు.

**ఎటుచూసినా భక్తజనమే.**
శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం సాధారణంగానే భక్తులతో కిటకిటలాడుతుంది. రాహుకేతుదోష నివారణపూజలు, అభిషేకాలకు అధికప్రాధాన్యత ఉంటుంది. అలాంటిది శనివారం భోగిపండగ రావటంతో తిరుమలేశుని దర్శనానికి వచ్చిన అతిదులు ఇక్కడకు రావటంతో అతిదులతో ఆలయం కిట కిటలాడింది. ఎటుచూసినా భక్తజనమే శివనామ స్మరణే అన్నట్లు మారింది. వచ్చిన అతిధులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారధ్యంలో ఏర్పాట్లు పర్యవేక్షించారు. ముఖ్యంగా తెలుగురాష్ట్రాల నుంచి తండోపతండాలుగా అతిధులురావటంతో ఏర్పాట్లలో అధికారులు సిబ్బంది సతమతమయ్యారు.

**పురవీధుల్లో గౌరమ్మ దర్శనం:**
శ్రీకాళహస్తీశ్వరాలయంలో ధనుర్మాసం సందర్భంగా ప్రతి రోజూ అమ్మవారు గొబ్బెమ్మగా పట్టణ భక్తులకు దర్శనం ఇవ్వటం ఆనవాయితి.ఈ నేపథ్యంలో శనివారం ఉదయం ఆలయ ఇన్స్పెక్టర్ హరి యాదవ్ పర్యవేక్షణలో గ్రామోత్సవం జరిపారు. నాలుగుమాడావీధుల్లో గొబ్బెమ్మ దర్శనమిచ్చి, స్థానికుల నుంచి హారతు లందుకున్నారు.

15-1Pg4 :Layout 1 1/15/23 12:38 AM Page 1



# కాంగ్రెస్‌లో ఐకమత్యం కలేనా?

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర పేరుతో దేశ వ్యాప్తంగా యాత్రచేపట్టారు. మరోవైపు జనవరి 26 నుంచి హాత్ సే హాత్ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ చేపట్టిన యాత్రకు అనూహ్య స్పందన వస్తుంది. రాష్ట్రంలో సైతం రాహుల్‌గాంధీ చేపట్టిన యాత్రకు భారీ స్పందన వచ్చింది. కలిసికట్టుగా ముందుకు సాగాలంటూ రాహుల్‌గాంధీ యాత్ర సమయంలో నేతలకు నిర్దేశనంచేశారు. కానీ ఫలితం మాత్రం కనిపించడం లేదు. రాహుల్‌యాత్ర ఉన్నంతకాలం సద్దుమణిగాయి. రాహుల్ రాష్ట్ర బార్డర్ దాటడమే ఆలస్యం నేతల్లో మళ్లీ అదే పరిస్థితి వచ్చింది. ఇలాంటి పరిస్థితుల్లో వచ్చే ఎన్నికలలో నేతల మధ్య సయోధ్యలేకపోతే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కనుమరుగు అవ్వడం ఖాయమన్న వాదన వినిపిస్తుంది. మరోవైపు



కిందిస్థాయి కేడర్‌లో భరోసా కల్పించేవారు కరవయ్యారు. దీంతో రాష్ట్రంలో ఈసారి అధికారంలోకి రాకపోతే, గతంలో వెలుగు వెలిగిన నేతలతోపాటు కిందిస్థాయి కేడర్‌కు సైతం కష్టమే అన్నవాదన వినిపిస్తుంది. రాష్ట్ర కాంగ్రెస్‌లో ఐకమత్యం కలగానే మిగిలేపరిస్థితులు కనిపిస్తున్నాయి. కొంతకాలం సీనియర్లు వర్సెస్ జూనియర్లు, ఒరిజినల్ వర్సెస్ వలసలు అంటూ ఒకరికొకరు ఆరోపణలు చేసుకుంటున్నారు. అధికారంలోకి వచ్చేందుకు అందరు కలిసికట్టుగా ముందుకు పోవాలని, అధిష్టానం ఆదేశిస్తూనే ఉంది. కానీ క్షేత్రస్థాయిలో అందుకు భిన్నంగా పరిస్థితులు కనిపిస్తున్నాయి. రానున్న రోజుల్లో ఇదే పరిస్థితి కొనసాగితే అధికారం కాదు కదా పార్టీ అధ్వాన్న స్థితికి చేరే అవకాశం ఉంది.

**తిరుమలరావు**

తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది. కానీ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కనుమరుగయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రధాన కారణం నేతల మధ్య సయోధ్య కుదరకం లేదు. రోజుకు ఒక నేత, ఒక సమస్యను లేవనెత్తుతూ పార్టీ పరువు తీస్తున్నారంటూ ఆరోపణలు తీవ్ర స్థాయిలో వెల్లువెత్తున్నాయి. సయోధ్యగా ఉండి, పార్టీని అధికారంలోకి తేవాలన్న లక్ష్యం ఏ ఒక్క నేతలోనూ కనిపించడం లేదు. క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్టం లేకపోతే వచ్చే ఎన్నికల్లో గెలవడం కష్టమే. దీంతో పార్టీకోసం కింది స్థాయిలో భరోసా కల్పించేవారు ఎవరు అనేప్రశ్నార్థకంగా మారింది. తెలంగాణ రాష్ట్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు నేతలు సయోధ్యగా ఉంటూ,ఏకతాటిపై నిర్ణయాలు తీసుకున్న దాఖలాలు కనిపించవు. రాష్ట్రస్థాయిలో వ్యవహారం ప్రతిసారి అధిష్టానానికి తలనొప్పిగా మారుతూనే ఉంది. ఏ నిర్ణయం తీసుకున్నా నేతలు ఢిల్లీకి వెళ్లడం ఫిర్యాదులు చేసుకోవడం ఆనవాయితీగా మారుతూనే ఉంది. దీంతో కొన్నిసార్లు ఢిల్లీకి రావొద్దంటూ ఆదేశాలు సైతం ఇవ్వాల్సొచ్చింది. పరిస్థితులు ఎంత దారుణంగా ఉన్నాయో అర్థంచేసుకోవచ్చు. కలిసికట్టుగా ఉండాలంటూ అధిష్టానంలోని అగ్రనేతలు ఆగ్రహానికి గురై ఆదేశించిన పరిస్థితులు సద్దుమణగడం లేదు. సీనియర్ నేతలు కలిసికట్టుగా ఉండాలని, కిందిస్థాయి నేతలకు భరోసా ఇవ్వాలని కేడర్‌ను కాపాడుకోవాలంటూ ఎన్ని రకాలుగా సూచించిన ఫలితం మాత్రం శూన్యం. అధిష్టానం ఆదేశించినప్పుడు ఓ వారం పదిరోజులు సద్దుమణిగినట్లు కనిపించడం ఆ తరువాత యధావిధిగా ఉంటున్నాయి. గత కొంత కాలంగా కాంగ్రెస్‌లో పరిస్థితులు దారుణంగా కనిపిస్తున్నాయి. ఈసారి ఏకంగా పరిస్థితులను చక్కదిద్దలేక రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్‌నే మార్చాల్సి వచ్చింది. కొత్త ఇంఛార్జ్ వచ్చి కలిసికట్టుగా ఉండాలని సూచించారు. ఎంతమేర ఉంటారన్నది సైతం ప్రశ్నార్థకంగా మారింది. టిపిసిసి అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి వచ్చినప్పటి నుంచి సీనియర్లు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. అప్పటి నుంచి ఇప్పటివరకు తమ నిరసన వ్యక్తం చేస్తూనే ఉన్నారు. ఒక్కొక్కరు ఒక్కో విధంగా తమ నిరసనను వ్యక్తం చేస్తూనే ఉన్నారు. ఈ విషయంలో ఒరిజినల్ వర్సెస్ వలస అంటూ రెండుగా చీలిపోయారు. కొంత కాలం సీనియర్ వర్సెస్ జూనియర్లు, మరికొంత కాలం ఒరిజినల్ వర్సెస్ వలస పేరుతో కాంగ్రెస్‌లో నేతల మధ్య సయోధ్య కరవైంది.నేతల మధ్య సయోధ్యలేకపోవడంతోనే తెలంగాణలో ఏ ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ ఓటమి పాలౌతూనే ఉన్నది. ఉపఎన్నికలలో కనీసం డిపాజిట్ కూడా దక్కించుకోలేకపోయాయి. మరోవైపు కాంగ్రెస్ పార్టీలో గెలిచి అధికార పార్టీలోకి



వెళ్లారు.ఒక్కొక్కరుగా నేతలు చే'జారుతూనే ఉన్నారు. ఒకవైపు నిరసనలు,మరొకవైపు నేతలు పార్టీని వదిలి వెళ్లిపోవడంఅన్ని కలిసి కాంగ్రెస్ అధిష్టానానికి తలనొప్పిగా మారుతూనే ఉంది. గత కొంతకాలంగా క్రితం అధిష్టానం వేసినకమిటీ వ్యవహారం కూడా రచ్చరచ్చ అయింది. తెలుగుదేశం పార్టీ నుంచి వచ్చిన వారికే పదవులు ఇచ్చారని సీనియర్ నేతలు ఆరోపిస్తున్న నేపథ్యంలో ఆ 13మంది నేతలు తమ పదవులకు రాజీనామ చేసిన సంగతి తెలిసిందే. గత రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ మణికం ఠాగూర్ 2020 సెప్టెంబరు నుంచి గత కొద్ది రోజుల వరకు నేతల మధ్య సయోధ్య కుదిర్చేందుకు ఎన్నో ప్రయత్నాలు చేశారు. కానీ ఫలితం మాత్రం శూన్యం. ఇటీవల నేతల మధ్య ముదురుతున్న ఆధిపత్య పోరును నివారించేందుకుపలు రకాలుగా ప్రయత్నాలను చేశారు.కానీ నేతల మధ్య సయోధ్య కుదిరినట్లే కుదిరి,మళ్లీ రచ్చకెక్కుతున్నారు.మరోవైపు దుబ్బాక, హుజురాబాద్, మునుగోడు ఉప ఎన్నికల విషయంలో నేతలు కలిసికట్టుగా పనిచేయాలంటూ దిశా నిర్దేశనం చేసినా, క్షేత్ర స్థాయిలో మాత్రం నేతలు దృష్టిసారించకపోవడంతో దారుణంగా ఓటమి పాలవ్వడం, డిపాజిట్ కూడా దక్కించుకునే స్థితిలో లేకపోవడం కాంగ్రెస్ దయనీయ స్థితికి అద్దం పడుతుంది. రాష్ట్ర కాంగ్రెస్‌లో పరిస్థితులు సయోధ్య కుదిరే పరిస్థితి కనిపించడంలో రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్‌మణికం ఠాగూర్ తప్పుకున్నారు.దీంతో కొత్త ఇంఛార్జ్ మాణిక్‌రావు ఠాక్రేను అధిష్టానం నియమించింది. గతవారం హైదరాబాద్ వచ్చిన ఠాక్రే సీనియర్ నేతలతో భేటి అయ్యారు. ఒక్కొక్కరితో ప్రత్యేకంగా భేటి అయ్యారు. నేతలు చెప్పినవి కూలంకషంగా విన్నానని, పూర్తి వివరాలు అధిష్టానానికి వివరించనున్నట్లు తెలిపారు. అయితే పలువురు సీనియర్ నేతలుమాత్రం కొత్త ఇంఛార్జ్‌తో భేటి అయ్యేందుకు ఆసక్తి చూపలేదు. భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కొత్త ఇంఛార్జ్ ఉన్న సమయంలో బాహాటంగా వ్యాఖ్యలుచేశారు. తాను ఓడిపోయే వారితో కూర్చునేది లేదని పేర్కొన్నారు. పలువురు నేతలు కోమటిరెడ్డితో మాట్లాడి సయోధ్య కుదిరించేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు. మరో అడుగు ముందుకేసి తనకు ఇచ్చిన షోకాజ్ నోటీసు చెత్తబుట్టలోకి చేరిందన్నారు. అంతేకా కుండా ఆయన పలువురు నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. ఇలాంటి పరిస్థితుల్లో కొత్త ఇంఛార్జ్ మొదటిరోజు నుంచే తలనొప్పి మొదలైందని చెప్పొచ్చు. భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విషయంలో అధిష్టానం వ్యవహరించే తీరుపై పలువురు నేతలకు మింగుడుపడటం లేదు. ఎన్ని రకాలుగా వ్యాఖ్యలు చేసినా ఎందుకు కఠినంగా వ్యవహరిం చడం లేదు అంటూ ప్రశ్నించారు. మరోవైపు కలిసికట్టుగా ఉంటూ తెలంగాణలో అధికారంలోకి రావాలంటూ అదిష్టానం నేతలు దిశానిర్దేశనం చేస్తున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర పేరుతో దేశ వ్యాప్తంగా యాత్రచేపట్టారు. మరోవైపు జనవరి 26 నుంచి హాత్ సే హాత్ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. దేశ వ్యాప్తంగా రాహుల్ గాంధీ చేపట్టిన యాత్రకు అనూహ్య స్పందన వస్తుంది. రాష్ట్రంలో సైతం రాహుల్‌గాంధీ చేపట్టిన యాత్రకు భారీ స్పందన వచ్చింది. కలిసికట్టుగా ముందుకు సాగాలంటూ రాహుల్‌గాంధీ యాత్ర సమయంలో నేతలకు నిర్దేశనంచేశారు. కానీ ఫలితం మాత్రం కనిపించడం లేదు. రాహుల్‌యాత్ర ఉన్నంతకాలం సద్దుమణిగాయి. రాహుల్ రాష్ట్ర బార్డర్ దాటడమే ఆలస్యం నేతల్లో మళ్లీ అదే పరిస్థితి వచ్చింది. ఇలాంటి పరిస్థితుల్లో వచ్చే ఎన్నికలలో నేతల మధ్య సయోధ్యలేకపోతే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కనుమరుగు అవ్వడం ఖాయమన్న వాదన వినిపిస్తుంది.మరోవైపు కిందిస్థాయి కేడర్‌లో భరోసా కల్పించేవారు కరవయ్యారు. దీంతో రాష్ట్రంలో ఈసారి అధికారంలోకి రాకపోతే, గతంలో వెలుగు వెలిగిన నేతలతో పాటు కిందిస్థాయి కేడర్‌కు సైతం కష్టమే అన్న వాదన వినిపిస్తుంది. రాష్ట్ర కాంగ్రెస్‌లో ఐకమత్యం కలగానే మిగిలేపరిస్థితులు కనిపిస్తున్నాయి. కొంత కాలం సీనియర్లు వర్సెస్ జూనియర్లు, ఒరిజినల్ వర్సెస్ వలసలు అంటూ ఒకరికొకరు ఆరోపణలు చేసుకుంటున్నారు. అధికారంలోకి వచ్చేందుకు అందరు కలిసికట్టుగా ముందుకు పోవాలని, అధిష్టానం ఆదేశిస్తూనే ఉంది. కానీ క్షేత్రస్థాయిలో అందుకు భిన్నంగా పరిస్థితులు కనిపిస్తున్నాయి. రానున్న రోజుల్లో ఇదే పరిస్థితి కొనసాగితే అధికారం కాదు కదా పార్టీ అధ్వాన్న స్థితికి చేరే అవకాశం ఉంది. గతంలో వెలుగులు వెలిగిన నేతలతోపాటు కిందిస్థాయిలో ఉన్న కేడర్ సైతం పార్టీ మారే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. రాష్ట్రానికి కొత్త ఇంఛార్జ్‌ని ఇచ్చిన అధిష్టానం, ఇంఛార్జ్ కంటే కూడా నేతల మధ్య సయోధ్య కుదిర్చి పార్టీని బలోపేతం చేయడంపై దృష్టి సారిస్తే ఎంతో మంచిదన్న వాదన వినిపిస్తుంది. సయోధ్య లేకపోతే కాంగ్రెస్ మనుగడ కష్టమే. పార్టీ పూర్తి స్థాయిలో కనుమరుగు అయ్యే ప్రమాదం ఉంది. ●

---

# ఎందుకీ రగడ!

తమిళనాడు

**ఎ.వి.వి ప్రసాద్**

అసెంబ్లీలలో అవాంఛనీయ ఘటనలు కనిపించడం, వినిపించడం కొంతకాలం నుంచి అలవాటయిపోయినా, గత వారం తమిళ అసెంబ్లీలో జరిగిన ఘటనలు అందరిలో మరింత దిగ్భ్రాంతిని కలిగించాయి. ఔరా! అనిపించాయి. అదే గవర్నర్ అసెంబ్లీ నుంచి వాకౌట్ చేయడం. ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ చేయడం సాధారణంగా జరుగుతుంటుంది. అధికారపక్ష సభ్యులు చేసినా అదీ ఆశ్చర్యపోవలసిన అంశంకాదు. కానీ రాజ్యపాలకుడైన, చట్టసభలకు అధిపతి అయిన గవర్నర్ స్వయంగా వాకౌట్ చేయడమంటే అది అసెంబ్లీ చరిత్రలోనే అపూర్వం. గవర్నర్‌కు, పాలనా వ్యవస్థ నాయకుడైన ముఖ్యమంత్రికి మధ్య విభేదాలు ఇప్పుడు చాలా రాష్ట్రాలలోనే కనిపిస్తున్నా, అసెంబ్లీ జరుగుతుండగా, అక్కడి ఘటనలకు నిరసన వ్యక్తం చేస్తూ గవర్నర్ వాకౌట్ చేయడం ఆశ్చర్యకరమనే చెప్పాలి. గవర్నర్ ఆ విధంగా తన నిరసనను ప్రకటించడానికి ఆయన కారణాలు ఆయనకు ఉండవచ్చు. కానీ ఆ ఉదంతం చరిత్రలోరికార్డవుతుంది. గవర్నర్ వ్యవహారశైలినే అది ప్రశ్నిస్తుంది. అసెంబ్లీల తీరు తెన్నులకు అది ఒక మచ్చగా మిగులుతుంది. గవర్నర్ అయినా,ముఖ్యమంత్రయినా,ఇతర సభ్యులైనా తాము ఏదైనా అనే ముందు, చేసేముందు ఈ అంశాలు తప్పక పరిగణనలోకి తీసుకోవాలి. గత సోమవారం (9,జనవరి) గవర్నర్ ఆర్.ఎస్.రవి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కాగానే తొలి ప్రసంగం చేస్తూ తనకు నచ్చినట్లుగా, అసెంబ్లీలో చదవడానికి ప్రభుత్వం ముద్రించిన ప్రతిలో లేని విషయాలు చదవడంతో తర్వాత జరిగిన గలభా ఆయన వాకౌట్ చేయడానికి దారితీసింది. అయితే అది హఠాత్తుగా జరిగిన ఘటన కాదనీ,అందుకు ప్రేరేపించిన అంశాలు మరికొన్నికూడా ఉన్నాయనీ జాగ్రత్తగా పరిశీలిస్తే అర్థమవుతుంది. అయితే అటువంటివి ఎన్నిఉన్నా, గవర్నర్ వాకౌట్ చేయవచ్చునా? అనేదే ఇప్పుడు అందరిలో కలుగుతున్నసందేహం. బిజెపియేతర రాష్ట్రాలు, రాజ్‌భవన్‌ల మధ్య నడుస్తున్న వివాదాన్ని ఆయన పరాకాష్ఠకు తీసుకువెళ్లారనే విమర్శలు దీనితో మొదలయ్యాయి.

అసెంబ్లీలో గవర్నర్ చర్యకు నిరసనగా, 'గవర్నర్ గెటౌట్' అనే నినాదంతో మర్నాడే వీధివీధిలో పోస్టర్లు వెలిసాయి.దీనితో ప్రభుత్వం రాజ్‌భవన్ వ్యవస్థమధ్య రగిలిన చిచ్చు తారస్థాయికి చేరింది. దానికి ముందు జరిగిన ఘటనల్లో రాజ్‌భవన్ ముద్రించిన ఆహ్వాన పత్రికను ప్రధానంగా చెప్పవచ్చు.పొంగల్ (సంక్రాంతి) తమిళనాట చాలా పెద్దఎత్తున జరుపుకొనే పండుగ. ఈపండుగకు రాజ్‌భవన్ తరపున ముద్రించిన ఆహ్వాన పత్రికలలో రాష్ట్ర ప్రభుత్వ అధికార చిహ్నాన్ని ప్రచురించడం విస్మరించారు. పైగా దానిలో తమిళ నాడు అని కాకుండా 'తమిళగం'అని ముద్రించి రాష్ట్రం పేరును మార్చి వేశారు.ఇది పెద్ద ఎత్తునే చాలా మందిలో ఆగ్రహ జ్వాలలు రగిలించింది.



ఆర్.ఎన్.రవి

ద్రవిడ ఉద్యమం ప్రాతి పదికగా రాజకీయం నడుపుతూఅధికారంలో పలుమార్లు కొనసాగుతున్న డిఎంకె పార్టీకి ఇది అసలే రుచించదు గనుక ముఖ్యమంత్రి స్టాలిన్‌సహా చాలా మంది గవర్నర్ తీరుపై ముందే అభ్యంతరాలను వ్యక్తంచేశారు. నిజానికి దానికి చాలా నెలల ముందు నుండే వారిమధ్య విభేదాలు విజృంభించాయి.గవర్నర్ తాజా చర్యతో అవి మిన్నుముట్టాయి. ఈ వివాదం సంచలనం సృష్టిస్తుండగా అసెంబ్లీ సమావేశాలు మొదలయ్యాయి. అసెంబ్లీలో ఆయన తన ప్రసంగాన్ని ప్రభుత్వం ముద్రించి ఇచ్చినట్లుగాక తనకు నచ్చినట్లుగా చదవడంతో ఆగ్రహజ్వాలలు మరింతగా పెల్లుబికాయి.'అసెంబ్లీ నుంచి ఎంతవేగంగా బయటకు వెళ్లిపోయారో అంత వేగంగా రాష్ట్రంనుంచి కూడా వెళ్లిపోండి' అంటూ డిఎంకె నేతలు గట్టిగా డిమాండ్ చేయడంతోపాటు చెన్నైలో ప్రతిచోటాపోస్టర్లు అతికించడంతో ఇప్పుడీ వివాదం పరాకాష్టకు చేరుతోంది. పుదుక్కోటై, కోయంబత్తూరు వంటి చోట్ల ఘర్షణలు కూడా చెలరేగినట్లు సమాచారం. డిఎంకె పోస్టర్లకు వ్యతిరేకంగా బిజెపి కూడా పోస్టర్లు అతికించడంతో అది 'పోస్టర్ వార్'గా కూడా మారింది. వారి పోస్టర్లను వీరు,వీరి పోస్టర్లను వారు చించివేయడంతో అక్కడక్కడ ఘర్షణలు చెలరేగాయి.తమిళనాడు,ద్రవిడ అనేపదాలు వచ్చినచోట ఆయన ప్రత్యామ్నాయ పదాలు పలకడం, ద్రావిడ సిద్ధాంతకర్త పెరియార్, డిఎంకె వ్యవస్థాపకుడు అన్నాదురై, అగ్రనేత కరుణానిధి, అలాగే అంబేద్కర్ పేరును కూడా వదిలేసి, ఆ పేర్లున్న పేరాలన్నిటినీ తీసివేసి గవర్నర్ ప్రసంగం కొనసాగించడంతో అసెంబ్లీలోనే డిఎంకె సభ్యులుతమ నిరసనలు ప్రకటించారు. ఇక్కడ గమనించవలసిన విషయం మరొకటి కూడాఉంది.ముందుగా గవర్నర్‌కు చూపించి,ఆయన ఆమోదించిన తర్వాతనే ప్రసంగాన్ని పుస్తకాలుగా ముద్రించిఇస్తారు.అలా తాము ముందుగా ఇచ్చిన ప్రతినే ముద్రించామనీ, అప్పుడు ఆమోదించిన గవర్నర్‌ఇప్పుడు వ్యతిరేకించడమేమిటని సిఎంస్టాలిన్, మిగిలిన నేతలు ప్రశ్నిస్తున్నారు. వారి వాదాన్ని అంగీకరించవలసిందే.గవర్నర్ తన అభ్యంతరాలను ముందే చెప్పి ఉండవలసింది. కానీ సభలో రచ్చకు కారణం కావడం, వాకౌట్ వరకు వెళ్లడం, తర్వాత పోస్టర్‌వార్ మొదలవడం అన్నీ అవాంఛనీయ ఘటనలే. మరో నాలుగైదు రాష్ట్రాలలో గవర్నర్– ప్రభుత్వ వివాదాలు ఉన్నా, తమిళనాట గవర్నర్ తీరు అందుకే అందరిలో మరింత ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. సంప్రదాయంగా వస్తున్న విధానాలకు విరుద్ధంగాగవర్నర్ ఇష్టానుసారం అసెంబ్లీలో మాట్లాడడం ఎంతవరకు సబబు? అనేది ప్రస్తుతం జాతీయ చర్చగా మారింది. ఇటువంటివి మరింత ముదరకుండారాష్ట్రప్రభుత్వం, రాజ్‌భవన్ ఒక సయోధ్యమార్గం అనుసరించడం చాలాఅవసరం. అధినేతలు ఇలారోడ్డెక్కడాన్ని రాష్ట్రపతి సీరియస్‌గా తీసుకొని, ఇటువంటివి పునరావృతం కాకుండా చర్యలను తీసుకోవాలి. రాష్ట్రం మర్యాదను గవర్నర్ కాపాడాలి, గవర్నర్ మర్యాదను రాష్ట్ర ప్రభుత్వమూ కాపాడాలి.●

---

# ప్రపంచం వద్దంటున్నా ఆగని 'ఉరి'శిక్షలు

ఇరాన్

**గన్ని మోహన్**

ప్రపంచదేశాల్లో ప్రజాస్వామిక వాదులు, అభ్యుదయ వాదులు ఉరిశిక్ష లేదా మరణశిక్షలను అమలు చేయడం నిలిపివేయాలని కోరుతుంటే ఇరాన్ మాత్రం తన విధానాలను కొనసాగిస్తోంది. ప్రపంచదేశాలన్నీ తీవ్రంగా వ్యతిరేకించి, ఆక్షేపణలు అభ్యంతరాలు వ్యక్తంచేసినా లక్ష్యపెట్టని ఇరాన్ తన రక్షణ మంత్రిత్వశాఖలో అత్యున్నత స్థానంలోపనిచేసిన అధికారినే దేశద్రోహ కార్యకలాపాలకు పాల్పడుతున్నాడన్న అభియోగాలపై ఏకంగా ఉరిశిక్షను అమలుచేసింది. మొండిగా నిరంకుశ వైఖరితో ఇరాన్ ఈశిక్షను అమలుచేయడంతో దేశవ్యాప్తంగా ఇపుడు భారీ ఎత్తున నిరసనలు వ్యక్తం అయ్యాయి.ఆలిరెజా అక్బరీ ఇరాన్‌లోని అత్యున్నత స్థాయి రక్షణ అధికారి ఆలిశంఖానికి అత్యంత సన్నిహితుడుగా మసలిన వ్యక్తిగాపేరుంది. దైవపరిపాలనతో నడుస్తున్న ఇరాన్‌లోని అంతర్యుద్ధంలోనే ఆలీరెజాకు మరణశిక్షను అమలుచేసారని తెలుస్తోంది. ఇరాన్‌లో బురఖాలపై నిషేధాన్ని వ్యతిరేకిస్తూ చేసిన నిరసనల్లో సివిల్‌పోలీస్‌దుస్తుల్లోని అధికారులు ఆమెపై దాడిచేసి హింసించడంతో మెహసాఅమిని అనేయువతి చనిపోయింది. ఆమెమృతికి నిరసనగా దేశవ్యాప్త నిరసనలను కట్టడిచేయడంలో ఇరాన్ అధికారులు విఫలం అయ్యారన్న భావన ఈ దైవపాలకుల్లోఉంది. 1979 నాటి ఇరాన్‌లో వెల్లువెత్తిన ఇస్లామిక్ విప్లవాన్ని తలపించేలా ఇటీవలికాలంలో ఈ నిరసనలుమిన్నంటాయి. ఈ వైఫల్యాలను కప్పిపుచ్చుకోడానికి, ప్రపంచదేశాలకు ఇరాన్ తనసత్తాను చాటుకునేందుకే ఈ ఉరితీయడం ద్వారా మరణ శిక్షను అమలుచేస్తున్నట్లు తెలుస్తోంది. గూఢచర్యం చేస్తున్నాడన్న ఆరోపణలపైనే ఆలిరెజాకు ఉరిశిక్షను అమలుచేసింది. ఇరాన్‌బ్రిటన్ జాతీయునిగా అత్యున్నతస్థాయిలో ఉన్న రెజా పాశ్చాత్యదేశాలకు అనుకూలంగా దేశద్రోహ కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు ఇరాన్ అనుమానాలను పెంచుకుంది. బ్రిటన్‌లో అత్యంత శక్తివంతమైన నిఘావ్యవస్థ ఎం16గా ప్రసిద్ధి పొందిన సీక్రెట్ ఏజెన్సీ సర్వీసెస్‌కు అక్బరీకీలక వ్యక్తిగా పనిచేసారని ఆధారాలు లేకుండానే ఇరాన్ అభియోగాలు నమోదుచేసింది. అక్బరీ ఎం16కి సమాచారం చేరవేసినందుకు లండన్‌లో పెద్దమొత్తం డబ్బు, అతనికి బ్రిటన్‌పౌరసత్వం ఇతరత్రా భారీఎత్తున సహాయ సహకారాలు అందినట్లు ఆరోపించింది. విదేశాలకువెళ్లేవారు పాశ్చాత్యసంబంధాలను కలిగి ఉన్న వారు గూఢచర్యం చేస్తున్నారని ఇరాన్ చాలాకాలంగా ఆరోపణలుచేస్తూనే ఉంది.తదనంతరం చర్చల్లో వారితో బేరసారాలుచేస్తూ వారినితరచూ వినియోగించుకుంటూ వస్తోంది. ప్రైవేటు మేధోమధనం గ్రూపును నిర్వహిస్తున్న అక్బరీని 2019లోనే ఇరాన్ అరెస్టు చేసింది. గూఢచర్యం, జాతీయభద్రతకు సంబంధించిన వివిధ అభియోగాలపై అతడిని అరెస్టుచేసినట్లు ఇరాన్ మీడియాలోప్రముఖంగా వార్తలురావడమేకానీ ప్రభుత్వం నుంచి ఇతిమిద్ధమైన వివరణ కానీ, స్పష్టతకానీ లేదు.సహజంగానే ఇరాన్‌లో ఈఆరోపణలున్నవారిని



ఆలిరెజా అక్బరీ

రహస్యంగా విచారణచేస్తారు. పౌరహక్కులసంఘాలు, నాయకులకు ఇక్కడ ఎంతమాత్రం ఆస్కారం ఉండదు. వారి న్యాయవాదులను కూడా అనుమతించరు. భౌతికంగాను, మానసిక వేధింపులద్వారా తనను పిచ్చివాడిగా మార్చారని, నాస్వేచ్ఛను విచ్ఛిన్నంచేసారని అలీరెజా అక్బరీ చేసిన విడియోఒకటి బయటకు రావడంతో మొత్తం వ్యవహారం వెలుగుచూసింది. అయినా కూడా అధికారికంగా ఇరాన్ ఎక్కడా వ్యాఖ్యలు చేయలేదు. అలీరెజాను ఉరితీయడం అనేది రాజకీయంగా ప్రేరిపిత చర్యగానే ఐక్యరాజ్యసమితివంటి అంతర్జాతీయ సంస్థలు పేర్కొన్నాయి. అక్బరీకి మాదకద్రవ్యాలు ఇచ్చారని,కస్టడీలో చిత్రహింసలకు గురిచేసి వేలగంటలు విచారణచేసారని, అభియోగాలు ఒప్పుకోవాలని నిర్బంధంగా వేధించారని పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. ఇప్పటికీ ప్రపంచదేశాల్లో ఉరిశిక్షను అమలుచేస్తున్న దేశాల్లో ఇరాన్ పేరుప్రముఖంగా వినిపిస్తుంది. 1984లో సోవియట్ యూనియన్ కోసం గూఢచర్యంచేసారన్న ఆరోపణలపై ఇరాన్ నావికాదళ చీఫ్ అడ్మిన్ బహరమ్ అఫ్జాలీని తొమ్మిది మంది సైనికులతోపాటు ఉరితీసింది. సెప్టెంబరులో యువతి అమ్మిని ఇరాన్ నైతికత పోలీసులు నిర్బంధించిన తర్వాత ఇస్లామిక్‌రిపబ్లిక్‌దేశంలో అశాంతినెలకొన్నదని చెప్పాలి. అదే దారిలో విదేశాలు కూడా ఇపుడు ఇస్లామిక్ రిపబ్లిక్‌లో అశాంతికి ప్రస్తుత పాలకులే కారణమన్న వాదనను లేవనెత్తాయి. ఇరాన్ అనుసరిస్తున్న అణ్వాయుధ విధానాలపై అగ్రరాజ్యాలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్న సంగతి తెలిసిందే. అమెరికా ఇందుకు సంబంధించి ఇజ్రాయిల్ మద్దతుతో దాడులకు సైతం తెగబడుతోందని ఇరాన్ ఆరోపిస్తోంది. 2020లో ఇరాన్ అణుశాస్త్రవేత్త హత్య ఇందుకు బీజి వేసింది. ఇజ్రాయిల్‌సహకారంతోనే అమెరికా ఈ హత్యచేసిందని ఇరాన్ ఆరోపణలుచేసింది. విదేశీ నిఘా ఏజెన్సీలు దేశంలోకి ప్రవేశించాయని ఇక్కడి నుంచే ఇరాన్‌ప్రచారం ప్రారంభించింది. ఇరానీ బ్రిటన్‌దేశస్తునిగా అత్యంత శక్తివంతమైన సీక్రెట్ అధికారిగా పేరున్న ఆలిరెజా అక్బరీని ఎలా తన దారికి తెచ్చుకోవాలో తెలియని ఇరాన్ చివరకు అతడిని తొలగించుకుంటేనే తమదేశ రహస్యాలు బయటికి పొక్కవన్న భావనతోనే ఇలా ఉరిశిక్షను అమలుచేసిందని ఇపుడు ప్రపంచవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. అక్బరీ గతంలో ఇరాన్ ఇరాక్‌మధ్య ఎనిమిదేళ్ల యుద్ధం తర్వాత 1988లో కాల్పుల విరమణ అమలును పర్యవేక్షించాడు. ఐక్యరాజ్యసమితి పరిశీలకులతో కలిసి పనిచేసారు. సంస్కరణల వాద అధ్యక్షుడు మహ్మద్ హయాంలో అతడు శంఖానీ ఆధ్వర్యంలో డిప్యూటి రక్షణమంత్రిగా కూడా పనిచేసాడు. తనమాట వినని, నిష్పాక్షిక వైఖరిని ప్రదర్శించే అధికారులకు ఈ దైవపాలనలో మరణశిక్షలే ఉంటాయనడానికి అలీరెజా ఉరి ఒక ఉదాహరణ అని చెప్పవచ్చు. ●

---

# కష్టాల కడలి నుండి కర్షకులు గట్టెక్కేదెప్పుడు?



తండ సదానందం

జై జవాన్, జై కిసాన్ అంటూ నినదిస్తూ దేశ రక్షణ కోసం ప్రాణాలను అర్పించడానికి సిద్ధపడి విధులను నిర్వర్తిస్తున్న సైనికుడు మట్టి పొత్తిళ్ల నుండి తన చెమట చుక్కలను చిందించి ఆహారాన్ని అందిస్తున్న రైతును కీర్తిస్తూ చెప్పిన లాల్ బహుదూర్ శాస్త్రి నినాదం ఎప్పటికీ అజరామారం. కానీ నేటి పాలకుల మాటలు కోటలు దాటుతున్నాయి. కానీ చేతలు గడప దాటడం లేదు. దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించడానికి సిద్ధపడి సైన్యంలో చేరుదామంటే ఆ సైన్యంలోని ఖాళీలను కూడా అగ్నిపథ్ పేరిట తాత్కాలిక ప్రాతిపదికన నియమించుకుంటున్నారు. మరోవైపు తాను పస్తులు ఉండి, వాననక, ఎండనకా, చలి అనక ఆరుగాలం శ్రమించి ఆహారాన్ని అందిస్తున్న రైతన్నను 2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసి రాజును చేస్తామని ఎన్నికల ప్రచారంలో ప్రకటించి గద్దెనెక్కిన తర్వాత పాలకులు వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించేందుకు ఆఘమేఘాల మీద, దేశమంతా కరోనా విపత్కర పరిస్థితుల్లో మునిగితేలుతుండగా మూడు నల్ల చట్టాలను తీసుకురావడంతో, దేశవ్యాప్తంగా రైతున్నలు ఏకతాటిపైకి వచ్చి సంవత్సరం పాటు పోరాడి,700 మందిపైగా రైతుల బలిదానాల తర్వాత ప్రభుత్వం దిగివచ్చి చట్టాల అమలును రద్దు చేసి వెనక్కి తీసుకుంటున్నామని ప్రకటించి రైతుల సంక్షేమం కోసం పాటుపడతామని రైతులు పండించే ప్రధాన పంటలకు కనీస మద్దతుధర చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చి సంవత్సరం గడిచినప్పటికీ, అమలుపరచకపోగా వ్యవసాయ రంగానికి ప్రభుత్వ నిధులు, సబ్సిడీలు, బ్యాంకుల ద్వారా అందించే అప్పులు తగ్గించబడ్డాయి. మరోవైపు ఎరువుల సబ్సిడీలు ఎత్తివేయడంతో ఎరువుల ధరల పెరుగుదల, చమురు ధరలు విపరీతంగా పెరగడం,విద్యుత్‌సబ్సిడీలు తగ్గించడంతో విత్తనాల, పురుగు మందుల, ఇతర వ్యవసాయ ఉత్పాదక ధరలు విపరీతంగా పెరగడంతో వ్యవసాయ సాగు ఖర్చులు బాగా పెరిగి రైతుల ఆదాయంపై ప్రభావం చూపడంతో అప్పుల పాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. పంటల ధరలు పడిపోవడం, వరి గోధుమలకు తప్ప మిగతా ప్రధాన పంటలకు కనీస మద్దతు ధర కల్పించడం లేదు. రైతులు పండించిన పంటలలో సగం మాత్రమే ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నది. 91శాతం వరి ఉత్పత్తిదారులు, 83శాతం గోధుమ ఉత్పత్తిదారులు తమ ఉత్పత్తులను కనీస మద్దతు ధర కంటే తక్కువకు అమ్ముకుంటున్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులప్రకారం కనీసమద్దతు ధర నిర్ణయించేందుకు ప్రభుత్వం నిరాకరిస్తున్నది. 2022 నాటికి భారతదేశంలోని రైతులందరికీ ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని సాక్షాత్తు ప్రధాన మంత్రి 2016 ఫిబ్రవరి 28న ఉత్తరప్రదేశ్‌లోని బరేలిలో జరిగిన రైతు ర్యాలీలో హామీ ఇచ్చారు. 2022 ముగిసి 2023లోకి అడుగు పెట్టడం జరిగింది. కానీ రైతుల ఆదాయం రెట్టింపు ఏమో గాని రైతుల ఆదాయం క్షీణించడం ప్రారంభమైంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రైతుల ఆదాయం రెట్టింపు అవ్వాలని ఆ లక్ష్యంతోనే తమ ప్రభుత్వం పనిచేస్తుందని చెబుతూనే మరోవైపు వ్యవసాయం నిర్వీర్యం అయ్యే చర్యలు చేపడుతుండడం ఆశ్చర్యకరం. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత సంవత్సరాలు మారుతున్నప్పటికీ పాలక ప్రభుత్వాలు ఎన్ని మారినను వ్యవసాయరంగ అభివృద్ధితోపాటు రైతుల సంక్షేమం, అభివృద్ధి శూన్యం. రోజురోజుకు పెట్టుబడి వ్యయం పెరగడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అప్పులు పెరిగిపోతున్నాయి. 2018-2019 సంవత్సరంలో దేశంలో సగటున ఒక్కో కుటుంబంపై 74,121 రుణభారం ఉందని కేంద్ర ప్రభుత్వం నివేదికల ద్వారా బహిర్గతం చేసింది. దీంతోపాటు రైతుల ఆత్మహత్యల పరంపర కూడా కొనసాగుతూనే ఉంది. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ప్రధాన మంత్రి ప్రకటన తర్వాత దేశంలో 28,572 మంది రైతులు ఆత్మార్పణ చేసుకున్నారు. దీన్ని బట్టి అర్థంచేసుకోవచ్చు. రైతుల ఆదాయాన్ని



రెట్టింపు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదా? లేదా వ్యవసాయరంగాన్ని కార్పొరేట్లకు ధారాదత్తం చేసే దిశగా పయనిస్తున్నదా? ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం 2022-2023లో 11వ విడతలో 10కోట్ల 45లక్షల 59వేల 905మంది రైతులకు వర్తిస్తే ఈ సంవత్సరం 12వ విడతలో 8కోట్ల 42 లక్షల 14వేల 408 మంది రైతులకు మాత్రమే వర్తింపచేశారు. రెండు కోట్ల మూడు లక్షల 45వేల 497 మంది రైతులు తొలగింపబడ్డారు. ఫలితంగా 5108 కోట్లు ప్రభుత్వం ఆదా చేసుకుంటుంది. రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రైతుల ఆదాయం రెట్టింపు చేసే సత్వరచర్యలు చేపట్టవలసిందిపోయి గతంలో ఆర్థిక సహాయం అందే ప్రధానమంత్రి కిసాన్ సమాన్ నిధి నుంచి రైతులను తొలగించడం ఇబ్బందికరం. 2020నుండి కరోనా సంక్షోభం ప్రజలను, రైతులను అనేక ఇబ్బందులకు గురి చేస్తూ ఉండడం, అదే సమయాన కేంద్రప్రభుత్వం అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు పెరుగుతాయి అన్ననెపంతో ఎరువుల,సబ్సిడీలకుమంగళం పాడుతూ, ఎరువుల ధరలపై నియంత్రణ కోల్పోవడంతో, ఎరువుల తయారీదారులు ఇష్టానుసారం ధరలు పెంచడం వలన రైతులు భరించలేక, వ్యవసాయాన్ని వదిలిపెట్టలేక కొట్టుమిట్టాడుతూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఎరువుల ధరలు పెరిగినా మూడు సరుకులకు తగ్గట్టు సబ్సిడీ నిర్వహించకుండా ఎంతోకొంత నిర్ణయించి చేతులు దులుపుకుంటున్న వైనం కనిపిస్తుంది. ఎరువుల ధరలు 30 నుంచి 40 శాతం వరకు పెరిగాయి. రైతులకు కావలసిన ఎరువుల ధరలు అందుబాటులో లేకపోవడం, సరఫరాలో ఇబ్బందుల వల్ల కృత్రిమకొరతని సృష్టిస్తుండడంతో నానాటికి పెరుగుతున్న ఎరువుల ధరలను భరించలేక రైతాంగం ఆందోళన చెందుతుంది. రైతుల ఆదాయా న్ని రెట్టింపు చేస్తామన్న ప్రభుత్వం ఎరువుల సబ్సిడీని సగానికి సగం తగ్గించి వేసింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఆహారం ఎరువుల సబ్సిడీ వ్యయాన్ని 3.7 లక్షల కోట్లకు కుదించుకోవాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. తెలంగాణలో కస్టమర్ సర్వీస్ ఛార్జీలు రైతాంగం మెడకు చుట్టుకుంటున్నాయి. కస్టమర్ సర్వీస్ ఛార్జీలు చెల్లించడం లేదని వ్యవసాయ పంప్ సెట్లకు తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు కరెంటు సరఫరాను నిలిపివేస్తున్నాయి. దీంతో మోటార్లు నడవక సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సర్వీస్ ఛార్జీలు పాత బకాయిలతో సహా చెల్లించలేకపోతే వచ్చే కరెంటు బిల్లుకు లింక్ చేసి బలవంతంగా వసూలు చేస్తున్నారు. వ్యవసాయానికి 24 గంటలు ఉచితంగా కరెంటు సరఫరా చేస్తున్నట్లు ప్రకటిస్తూ మరోవైపు వివిధ ఛార్జీలతో రైతులపై అదనపు భారాలు మోపు తున్నారు. తెలంగాణలోని ఎన్పీడీసీఎల్ పరిధిలో మొత్తం 27.13 లక్షల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. లెక్క ప్రకారం 360 రూపాయలు వసూలు చేయాల్సి ఉండగా, పలు జిల్లాల్లో ఇష్టారాజ్యంగా ఒక మండలంలో 500రూపాయలు, మరో మండలంలో ఆరువందలు, మరికొన్ని మండలాల్లో 700 చొప్పున వసూలు చేస్తున్నారు. రైతే రాజు, రైతే దేశానికి వెన్నెముక అని అందమైన నినాదాలతో ప్రకటన చేస్తూ చేతల్లో మాత్రమే రైతుల జీవితాలను బలిపెట్టే విధంగా పాలకుల చర్యలు ఉండటం విచారకరం. ప్రతిరోజూ రైతుల ఆత్మహత్యలతో కూడిన వార్తలు లేని పత్రిక లేదు. కార్పొరేట్లకు అప్పనంగా 19 లక్షల కోట్ల రుణాలు మాఫీ చేసిన కేంద్ర ప్రభుత్వం రైతుల రుణమాఫీ చేయకపోవడం, రైతులకు మేలు చేసే సబ్సిడీలలో భారీగా కోతలు విధించడం విడ్డూరం. కరోనా కాలంలో కూడా కార్పొరేట్ల ఆదాయం వందల రెట్లు పెరగగా, రైతుల, సామాన్య ప్రజల ఆదా యం పూర్తిగా తగ్గిపోయింది. ప్రపంచమంతటా ఆర్థిక మాంద్యం కమ్ముకొస్తున్న పరిస్థితులలో ఆహార భద్రతకు ఏర్పాట్లు చేసుకోవాల్సి ఉండగా, వ్యవసాయరంగాన్ని నిర్మూలించేదిగా ప్రభుత్వాల పనితీరు ఉండటం ఇబ్బందికరం. ఆత్మహత్యల ఆర్తనాదాలతో, ఆకలి కేకలతో, ఉపాధి లేక అల్లాడుతుంటే దేశం వెలిగిపోతుంది, ప్రగతి పథంలో దూసుకుపోతోంది, ఐదు ట్రిలియన్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థను అధిగమిస్తుందని సన్నాయి నొక్కులు నొక్కుకోవడం హాస్యాస్పదం. అన్నదాతల ఆత్మహత్యలు, ఆక్రందనలు నిలువరించినప్పుడే దేశాభివృద్ధి సాధ్యం. ఆ దిశగా పాలకులు చర్యలు చేపట్టాలి. ●

15-1Pg5:Layout 1 1/15/23 12:40 AM Page 1





## సరిహద్దుపై చైనా భూటాన్ మళ్లీ భేటీ
## మూడంచెల వ్యవస్థలతో సమస్యలు పరిష్కారం

**న్యూఢిల్లీ, జనవరి 14:** చైనాభూటాన్‌లమధ్య నెలకొన్న సరిహద్దు వివాదాన్ని సంప్రదింపులద్వారానే పరి ష్కరించుకునేందుకు రెండుదేశాలు ఏకాభిప్రాయానికి వచచ్చాయి. సరిహద్దులపై జరిగిన ఒప్పందాలకు కట్టుబడి ఉండి వివాదాలను మూడంచెల వ్యవస్థలో పరిష్కరించుకునేందుకు నిర్ణయించాయి. 11వ నిపుణుల బృందం సమావేశం చైనా భూటాన్ సరిహద్దు వివాదాలపై ఈనెల 10నుంచి 13వ తేదీవరకూ జరిగింది. భూటాన్‌కు 477 కిలోమీటర్ల మేర చైనాతో సరిహద్దు ఉంది. ఈ వివాదంపరిష్కరించుకునేందుకు రెండుదేశాలు 24 పర్యాయాలు సమావేశం అయ్యాయి. ఈరెండుదేశాలమధ్య దౌత్యపరమైన సంబంధాలు లేకపోయినా తరచూ రెండుదేశాల ప్రతినిదులు పరస్పరం పర్యటనలు చేస్తున్నారు. భూటాన్‌తోపాటు భారత్‌కు కూడా చైనాతో సరిహద్దుసమస్యలున్నాయి. చైనా మాత్రం ఇతర 12 దేశాలతో తనకు ఉన్న సరిహద్దు వివాదాలను పరిష్కరించుకున్నది. 11వ ఇజిఎంలో సామరస్య వాతావరణంలో చర్చలుజరిగాయని, మరింత లోతుగా చర్చల్లోపరస్పర అభిప్రాయాలు ప్రస్తావించారని, అంతేకాకుండా మూడంచెల రోడ్‌మ్యాప్‌ను చైనాభూటాన్ సరిహద్దు సంప్రదింపులపై ఏర్పాటు చేస్తున్నట్లు తేలింది. మరో విడత అంటే 25వ సారి చైనాభూటాన్ సరిహద్దు చర్చలు నిర్ణయించుకునేందుకు తేదీలు కూడా నిర్ణయించుకున్నట్లు సంయుక్త ప్రకటన వెలువరించాయి. స్నేహపూర్వక వైఖరిని చెపుతున్న చైనా ఒక బ్యాచ్ ఉత్పత్తులను సరఫరా చేసింది. భూటాన్‌వైపు నుంచి ఇందుకు అభినందనలు వెల్లువెత్తాయి. 2021నుంచి ఈరెండు దేశాల సరిహద్దు వివాదంపై చర్చలు జరుగుతున్నాయి. చైనా సహాయ విదేశాంగ మంత్రి వూ జియాంఘో ఈ ఒప్పందంపై సంతకాలు చేసారు.

## గుజరాత్‌లో పెరుగుతున్న కార్మికుల ఆత్మహత్యలు
## రాజ్యసభలో కేంద్రమంత్రి నిత్యానంద్‌రాయ్

**అమ్మదాబాద్, జనవరి 14:** అభివృద్ధిచెందిన గుజరాత్ రాష్ట్రంలోకూడా ఉపాధికోసం సతమతం అవుతూ దినసరి కూలీల ఆత్మహత్యలు పెరిగాయి. రోజువారీకూలీల ఆత్మ హత్యలు గడచిన ఐదేళ్లలో 50.44శాతంపెరిగినట్లు తేలింది. ప్రతిరోజు రాష్ట్రంలో తొమ్మిది మంది దినసరి కూలీలు ఆత్మహత్యలుచేసుకుంటున్నట్లు సర్వేలు చెపుతున్నాయి. గడచిన ఐదేళ్లలో ఆత్మహత్యలు మరింతగాపెరిగినట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్‌రాయ్ రాజ్యసభలో చెప్పారు. 2017లో 2131 మంది కాగా సగటున ఆరుగురుచనిపోయినట్లు రికార్డు అయిందన్నారు. 2018లో ఈ సంఖ్య 2522కి పెరిగింది. ఒక్కఏడాదిలోనే 18.34 శాతం ఆత్మహత్యలుపెరిగాయి. 2019లో 2649, 2020లో 2754, 2021లో 3206మంది దినసరికూలీలు ఆత్మహత్యలుచేసుకున్నట్లు తేలింది. కేవలం చాలీచాలని రోజువారిభత్యం చెల్లింపులే వీరి ఆత్మహత్యలకు కారణం అవుతున్నట్లు ఆర్థికవేత్తలుపేర్కొంటున్నారు. ద్రవ్యోల్బణం సమయంలో వారు బతుకుభారంగా ముందుకెళుతున్నట్లు తేలింది. ఆర్థికవేత్త ఇందిరా హిర్వే మాట్లాడుతూ రోజువారి కూలీలకు గుజరాత్‌లో భారత్‌లోని ఇతర అన్నిప్రాంతాలకంటే తక్కువగా ఉంది. రోజుకు 295.9రూపాయలుగా వస్తోంది. అదే కేరళలో 837.7రూపాయలుగా ఉంది. తమిళనాడులో 478.6గా ఉంది. జమ్ముకాశ్మీర్‌లో 519, హిమాచల్‌ప్రదేశ్‌లో 462రూపాయలుగా ఉంది. బీహార్‌లో 328.3, ఒడిశాలో 313.8 రూపాయలుగా ఉంది. గుజరాత్‌లో అసంఘటిత రంగ కార్మికులసంఖ్య ఇతర రాష్ట్రాలకంటే ఎక్కువగా ఉంది. మహారాష్ట్ర, కర్ణాటక, పంజాబ్, హర్యానా ఇతర రాష్ట్రాలతోపోలిస్తే గుజరాత్‌లోనే ఎక్కువమంది ఉన్నారు. ఇతరరాష్ట్రాల్లో వలే కార్మికులకు ఇక్కడ భద్రత రక్షణ లేదని తేలింది. ప్రభుత్వం ఇటీవలే వార్షిక ఆదాయపరిమితిని నిరుపేదలుగా అంచనావేసేందుకు ఎనిమిది లక్షలుగాప్రకటించింది. ఆర్థికంగా వెనుకబడిన తరగతులుగా వీరిని అంచనావేసింది. ఈ పద్ధతిలో నైపుణ్యంలేని, పాక్షిక నైపుణ్యకార్మికులు గుజరాత్‌లో నిరుపేదల కేటగిరికిందకే వస్తారు. ప్రభుత్వ ప్రమాణాలప్రకారమే వీరంతా ఇపుడు తక్కువ వేతనాలతో పేదరికంలో ఉన్నారని తేలింది. నిరుద్యోగం, తక్కువ వేతనాలు, సామాజికభద్రత కొరవడటం వంటి వాటివల్లనే కార్మికులు ఎక్కువ ఆత్మహత్యలుచేసుకుంటున్నారని నిర్మాణరంగ కార్మికసంఘం కార్యదర్శి విపుల్‌పాండ్య తెలిపారు. గుజరాత్ ఉద్యోగాల్లో నాణ్యతాప్రమాణాలు తక్కువని, కార్మికులకు ప్రతిరోజూ పనులు ఇవ్వరని, గుజరాత్‌లో 85శాతం కార్మికులు అసంఘటిత రంగంలోనే ఉంటున్నారని, వారందరికీ శాశ్వతపనులు లేవని తెలిపారు. కొవిడ్‌కాలంలోప్రభుత్వం కార్మికులకు వెయ్యిరూపాయలు ఇస్తామని ప్రకటించిందని, వెల్ఫేర్‌ఫండ్‌నుంచి ఇవ్వాల్సి ఉందని, ఇప్పటికీ మూడు లక్షలమందికి ఈసొమ్ము అందలేదని వెల్లడించారు. పేదరికంనుంచి బయటపడలేకనే జీవనభృతి కొరవడుతుండటంతో వారు ఇలాంటి కఠిన నిర్ణయాలు తీసుకని ఆత్మహత్యలుచేసుకుంటున్నారని తెలిపారు. ఎంఎన్‌రేగా కింద భారీగా ఉపాధి లభిస్తున్నదన్న వాదనను కార్మికులసంఘాలుకొట్టివేస్తున్నాయి. గుజరాత్ లేబర్‌పంచాయత్ నేతలు మాట్లాడుతూ ఎంఎన్‌రేగా కిందప్రభుత్వం భారీగా లెక్కలు చెపుతోందని, ఎక్కువమందికి ఇప్పటికీ ఎంఎన్‌రేగాగురించి తెలియనే తెలియదని సంఘ కార్యదర్శి జయంతి పంచల్ తెలిపారు. ప్రభుత్వ వైఫల్యం వల్లనే గుజరాత్‌లోకార్మికులు ఎక్కువమంది ఆత్మహత్యలుచేసుకుంటున్నారని తెలిపారు.



## కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని చంపుతామంటూ బెదరింపులు
## దావుద్ పేరుతో ఫోన్లు

**న్యూఢిల్లీ, జనవరి 14:** కేంద్ర రవాణా శాఖ మంత్రి, బిజెపి సీనియర్ నేత నితిన్ గడ్కరికి హత్య చేస్తామంటూ బెదిరింపులు వచ్చాయి. నాగ్‌పూర్‌లోని గడ్కరి కార్యాలయానికి కాల్ చేసిన గుర్తు తెలియని దుండగులు చంపుతామంటూ బెదిరింపులకు పాల్పడ్డారు. నాగ్‌పూర్‌లోని మంత్రి కార్యాలయానికి బెదిరింపు కాల్స్ రెండుసార్లు వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. గడ్కరీ కార్యాలయానికి దావూద్ పేరుతో బెదిరింపు కాల్స్ వచ్చాయని, దుండగులు 100 కోట్లు ఇవ్వాలని కోరినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. డబ్బులు ఇవ్వకుంటే చంపేస్తామని బెదిరించినట్లు తెలుస్తున్నది. బెదిరింపుకాల్స్ నేపథ్యంలో గడ్కరి కార్యాలయానికి భద్రత పెంచారు. సమాచారం అందిన వెంటనే నాగ్‌పూర్ పోలీసులు అప్రమత్తమై దర్యాప్తు ప్రారంభించారు. నాగ్‌పూర్‌లోని కేంద్ర మంత్రి కార్యాలయం వెలుపల నాలుగు ఫోన్ నెంబర్లు ఉంచారు. ఈ నంబర్లకు ఉదయం నుంచి మూడు సార్లు ఫోన్లు వచ్చాయి. స్థానిక పోలీసులతో పాటు ఎటిఎస్ బృందం గడ్కరీ కార్యాలయానికి చేరుకుంది. ఇందుకు సంబంధించిన యాంటీ టెర్రరిజం స్క్వాడ్ బృందం పలు వివరాలను సేకరించింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. ఎవరైనా ఆకతాయిలు ఫోన్ చేశారా. లేక దీని వెనుక ఉగ్రవాదులున్నారా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రపంచదేశాల్లో 67.10 కోట్లకు పెరిగిన కరోనా కేసులు
## 67.29 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, జనవరి 14:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతూనే ఉన్నాయి. కొత్తగా వెల్లువెత్తుతున్న ఉపవేరియంట్లతోనే చిక్కులన్నీ వస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా శనివారం నాటికి 67.10 కోట్లమందికి కరోనాసోకి 67.29 లక్షలమంది చనిపోయారు. మరో 45,903 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 64.21కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.22 కోట్లమందిపరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు తేలింది. యూరోప్ దేశాల్లో మొత్తం 24.39 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.94 లక్షలమందిచనిపోయారు. మరో 7233 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.90 కోట్లకుపైగా నమోదుకాగామరో 29.49 లక్షలమంది ఇప్పటికీ ఆందోళనకరపరిస్థితుల్లోనే ఉన్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.24 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.87 లక్షలమంది చనిపోయారు. మరో 10,032 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.71 కోట్లకుపైగా నమోదు కాగా మరో 37.92 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 21.06 కోట్లకుపైగా ఉంటే వారిలో 15.20 లక్షలమందిచనిపోయారు. మరో 17,353 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 19.52 కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 1.38 కోట్ల మందికిపైగా ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతూనే ఉన్నట్లు ఆదేశాలుప్రకటించాయి. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 6.74 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 13.44 లక్షలమందిచనిపోయారు. మరో 10,314 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 5.51 కోట్లకుపైగా ఉంటే మరో 8.88 లక్షలమందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 2.58 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా ఉంటే వారిలో 4.48 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నట్లు తెలుస్తోంది. 19 ద్వీపకల్ప దేశాలపరంగాచూస్తే 1.38 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 24.168 మందిచనిపోయారు. రికవరీలు 1.35 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 2.04 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నట్లు ఆదేశాల నివేదికలు స్పష్టంచేస్తున్నాయి.



## రష్యా ఆక్రమణలోకి ఉక్రెయిన్ కీలక నగరం సోలెడార్

**మాస్కో, జనవరి 14:** తూర్పు ఉక్రెయిన్‌లోని ఉప్పు గనుల పట్టణం సోలెడార్‌ను పూర్తిగా తమ నియంత్రణలోకి తీసుకున్నట్లు రష్యా ప్రకటించింది. ఆ నగరం కోసం ఇరు పక్షాల మధ్య నెలల తరబడి యుద్ధం సాగింది. ఎట్టకేలకు రష్యా సేనలు ఓ కీలక పట్టణాన్ని చేజిక్కించుకున్నాయి. డొనెట్స్క్‌వైపు తమ పురోగమనానికి ఈ విజయం కీలక ముందడుగుగా రష్యా సైన్యం ప్రకటించింది. సమీపంలోని పెద్ద నగరం బాఖ్ముత్‌లోని ఉక్రెయిన్ దళాలను దెబ్బతీయడానికి ఇది తోడ్పడుతుందని పేర్కొంది. అయితే, రష్యా ప్రకటనను ఉక్రెయిన్ తోసిపుచ్చింది. సోలెడార్‌లో తమ బల గాలు ఇంకా పోరాడుతున్నాయని ఉక్రెయిన్ అంటోంది. జనవరి 12 సాయంత్రమే తాము సోలెడార్‌ను పూర్తిగా స్వాధీనంలోకి తీసుకున్నామని రష్యా రక్షణశాఖ అధికార ప్రతినిధి లెఫ్టినెంట్ జనరల్ ఇగార్ కోనాషెంకోవ్ తెలిపారు.

## ఒక్కనెలలోనే చైనాలో కొవిడ్‌తో 60 వేల మంది మృతి
## అధికారికంగా వెల్లడించిన బీజింగ్ ప్రభుత్వం

**బీజింగ్,జనవరి 14:** దేశవ్యాప్తంగాచైనాలో ఒక్కనెలరోజుల్లోనే 60వేలకుపైగా కరోనా సంబంధిత మరణాలు సంభవించినట్లు దేశ వైద్య యంత్రాంగం వెల్లడించింది. చైనా ప్రభుత్వం మొట్టమొదటిసారిగా భారీ సంఖ్యలోమరణాలు సంభవించాయని ప్రకటించింది. గడచిన డిసెంబరునుంచి పరిస్థితులు క్షీణిస్తున్నా నోరువిప్పని చైనా ఇపుడు ఏకంగా ఒకేనెలలో 59,938 మంది చనిపోయినట్లుప్రకటించింది. గత ఏడాది డిసెంబరు 8నుంచి ఈఏడాది జనవరి 12వరకూ ఈ మరణాలు సంభవించాయని వైద్యపరిపాలనా బ్యూరో అధిపతి జియావో యాహ్యూ వెల్లడించారు. ఈ గణాంకాలు కేవలం వైద్యసదుపాయాలున్న కేంద్రాల్లో మృతుల వివరాలేనని, ఈ మొత్తం మరింతగాపెరిగే అవకావం కూడా లేకపోలేదన్నారు. 5503 మంది శ్వాసకోసవ్యాధులవల్ల మృతిచెందారు. కరోనా వైరస్‌కారణంగా వారికి శ్వాస నిలిచిందని తేలింది. 54,435 మరణాలు కొవిడ్‌తో ఇతర వైరస్‌లు సోకి మరణించారని జియావో వెల్లడించారు. ఇప్పటికే ప్రపంచదేశాలు చైనాను మృతులసంఖ్య, బాధితులసంఖ్య తక్కువచేసి చూపిస్తున్నదన్న విమర్శలు చేస్తున్నాయి. ఈనేపథ్యంలో ఒకేసారి భారీ సంఖ్యను చైనా ప్రకటించింది. కేవలం శ్వాసకోససంబంధిత వైరస్, ఊపిరితిత్తుల సమస్యలతోచనిపోయిన వారిని కొవిడ్ సంబంధిత వ్యాధులున్నవారిని వేరువేరుచేసి వివిధ కేటగిరీల్లోచూపిస్తున్నా వీరంతా కొవిడ్‌సోకడం వల్ల చనిపోయినవారుగానే భావించాల్సి ఉంటుందని విదేశీ నిపుణులుచెపుతున్నారు. ప్రపంచ ఆరోగ్యసంస్థ చీఫ్ టెడ్రోస్ అతనామ్ గాబ్రియేసస్ చైనా మరింతగా వేగవంతమైన చికిత్సలు అందచేయాలని, మరణాలనుకట్టడిచేయాలని సహేతుకమైన గణాంకాలుప్రకటించాలనిసూచించారు. శనివారం చైనా అధికారులు కొవిడ్‌మరణాలపై నివేదిక ఇస్తూ కరోనాసోకి మరణిస్తున్నవారి సగటు వయసు 80.3 ఏళ్లుగా ఉంది. 90శాతం మరణాలు 65ఏళ్లకుపైబడి ఉన్నాయి. ఎక్కువమంది కొవిడ్‌తోపాటు ఇతరత్రా సమస్యలున్నవారే కావడం విశేషం. అలాగే 60ఏళ్లకుపైబడిన మిలియన్లకొద్దీజనాభాకు ఇప్పటికీ కరోనా వ్యాక్సినేషన్‌జరగలేదు.



## భారత్ అమెరికన్లు జనాభాలో ఒక్క శాతమే
## 6 శాతం పన్నులు వారివే
### కాంగ్రెస్ సభ్యుడు మెక్ కార్మిక్

**వాషింగ్టన్, జనవరి 14:** అమెరికా జనాభాలో భారత మూలాలున్నవారు ఒక్క శాతమే ఉన్నా దాదాపు 6 శాతం పన్నులు చెల్లిస్తున్నారని ఆ దేశ కాంగ్రెస్(ప్రతినిధుల సభ) సభ్యుడు రిచ్ మెక్‌కార్మిక్ అన్నారు. భారత అమెరికన్లు సమస్యలు సృష్టించరని, చట్టాలను అనుసరిస్తారని ఆయన ప్రశంసించారు. రిపబ్లికన్ అయిన మెక్ కార్మిక్ జార్జియా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. జార్జియాలో దాదాపు లక్షమంది భారతీయులున్నారు. తన ప్రాంతంలో ఉన్న ప్రతి ఐదుగురు వైద్యుల్లో ఒకరు భారత్‌కు చెందినవారని ఆయన పేర్కొన్నారు. భారత అమెరికన్లు గొప్ప దేశ భక్తులని, ఉన్నతమైన పౌరులు, మంచి స్నేహితులని ఆయన కొనియాడారు. దేశ ఉత్పాదకతలో వారిది కీలక స్థానమని ఆయన అన్నారు. అమెరికాకు వలస వచ్చి స్థిరపడాలనుకునే భారత్‌కు చెందిన వారికి వలస విధానాన్ని మరింత సులభతరం చేయడానికి ప్రయత్నిస్తున్నామని ఆయన తెలిపారు. భారత రాయబారిని కలిసి మాట్లాడేందుకు ఎదురు చూస్తున్నానని మెక్‌కార్మిక్ తెలిపారు.

## అధికార లాంఛనాలతో శరద్‌యాదవ్ అంత్యక్రియలు



**భోపాల్, జనవరి 14:** సోషలిస్టునాయకుడు జెడియు మాజీ అద్యక్షుడు శరద్ యాదవ్‌కు పూర్తి అధికార లాంఛనాలతో అంత్యక్రియలు పూర్తయ్యాయి. గురుగ్రామ్‌లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శరద్‌యాదవ్ కన్నుమూసిన సంగతి తెలిసిందే. ఆయన స్వస్థలం మధ్యప్రదేశ్‌లోని నర్మదాపురం జిల్లా అంఖ్‌మౌకు శనివారం తీసుకువచ్చారు. ప్రత్యేక విమానంలో వచ్చిన ఆయన భౌతికకాయాన్ని మధ్యప్రదేశ్ సిఎం శివరాజ్‌సింగ్ చౌహాన్, కాంగ్రెస్ మాజీ సిఎం దిగ్విజయ్‌సింగ్ ఇతరప్రముఖులు ఎయిర్‌పోర్టునుంచి ప్రత్యేక వాహనంలో ఆయన స్వగ్రామానికి తరలించారు. స్వగ్రామంలో పూర్తి అధికార లాంఛనాలతో మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఆయనకు వీడ్కోలుపలికింది. కుమారుడు శంతను బుందేలా, కుమార్తె సుభాసినిలు ఆయన అంత్యక్రియల్లోపాల్గొన్నారు. శనివారం సాయంత్రం ఐదుగంటలకల్లా ఆయన క్రతువును మొత్తంపూర్తిచేసారు.

## రహస్య సమాచారం పట్ల బైడెన్ సీరియస్
## సీక్రెట్ ఫైల్స్‌పై అధ్యక్షుడిని సమర్థించిన వైట్‌హౌస్

**వాషింగ్టన్, జనవరి 14:** అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌కు చెందిన ప్రైవేట్ కార్యాలయాలు, ఇళ్లలో రహస్య పత్రాలు వెలుగు చూసిన నేపథ్యంలో వైట్‌హౌస్ స్పందించింది. రహస్య సమాచారాన్ని బైడెన్ చాలా సీరియస్‌గా తీసుకుంటారంటూ వైట్‌హౌస్ సమర్థించుకొచ్చింది. తాజాగా బయటపడ్డ పత్రాల్లో ఏముందన్నది కూడా ఆయనకు తెలియదని పేర్కొంది. వాషింగ్టన్‌లోని పెన్ బైడెన్ సెంటర్, డెలావర్‌లోని బైడెన్ ప్రైవేట్ నివాసంలో అధికారిక పత్రాలు వెలుగు చూశాయి. అవి 2009 నుంచి 2016 వరకు అమెరికా ఉపాధ్యక్షుడిగా బైడెన్ పని చేసిన కాలానికి సంబంధించినవి. ఈ రహస్య పత్రాల అంశంపై దర్యాప్తునకు రాబర్ట్ హర్ అనే న్యాయవాదిని నియమిస్తున్నట్లు అటార్నీ జనరల్ మెరిక్ గార్లండ్ ప్రకటించారు. సున్నితమైన అంశాల్లో న్యాయశాఖ స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా వ్యవహరిస్తుందనడానికి ఈ నియామకమే నిదర్శనమన్నారు. అధికారిక పత్రాలు తన ప్రాంగణాల్లో వెలుగు చూడటంపై బైడెన్ ఆశ్చర్యం వ్యక్తం చేశారని శ్వేతసౌధం మీడియా కార్యదర్శి కేరిన్ జీన్ పియర్ తెలిపారు. వాటిలో ఏమున్నదీ బైడెన్‌కు తెలియదని, వాటిని గుర్తించిన ఆయన తరఫు న్యాయవాదులు వెంటనే న్యాయశాఖను సంప్రదించారని, వాటిని నేషనల్ ఆర్కైవ్స్‌కు పంపారని జీన్ పియర్ వెల్లడించారు. ఆ పత్రాలు పొరపాటున అక్కడికి చేరాయని దర్యాప్తులో తేలుతుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్ ప్రాంగణంలోనూ ఇలాంటి పత్రాలు వెలుగు చూశాయి. ఈ నేపథ్యంలో ఇద్దరు నేతలు వ్యవహరిస్తున్నతీరుపై విశ్లేషకులు పోల్చి చూస్తున్నారు. తన ఎస్టేట్‌లో బయటపడ్డ వందలాది పత్రాల స్వాధీన ప్రక్రియకు ట్రంప్ ఎన్నో అడ్డంకులు సృష్టించారని సెనేట్ న్యాయవిభాగం చైర్‌పర్సన్ డిక్‌డర్బిన్ తెలిపారు. బైడెన్ బృందం మాత్రం వాటిని వెంటనే అధికారులకు అప్పగించారని పేర్కొన్నారు. అటార్నీ జనరల్ కూడా నిష్పక్షపాతంగా దీనిపై దర్యాప్తునకు చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు.



## ఒక్కరోజులో కరోనా కేసులు 178
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,80,936

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి14:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 178కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,80,936కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,47,983మంది కోలుకోగా 2227 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,726కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,36,915కి చేరగా,79,88,353 మంది వరకు కోలుకున్నారు.1,48,419మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 68,29,140కి చేరింది.అందులో 67,56,230మంది కోలుకున్నారు. 71,570మంది మరణించారు.

## 2024 ఎన్నికల్లో బిజెపి 50 సీట్లు కోల్పోతుంది
### ప్రతిపక్షాలకు 290 వరకూ వస్తాయి: కాంగ్రెస్ ఎంపి శశిథరూర్

**తిరువనంతపురం, జనవరి 14:** రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి 2019నాటి ఆధిక్యత రాదని, 50 స్థానాలను కోల్పోతుందని కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపి శశి థరూర్ జోస్యం చెప్పారు. బిజెపి 250 సీట్లకే పరిమితమవుతుందని, ప్రతిపక్షాలకు 290 సీట్ల వరకూ వస్తాయని ఆయన అంచనా వేశారు. అయితే, 290 సీట్లు సాధించిన ప్రతిపక్షాలు ఐక్యంగా ఉంటాయా..? లేదా..? అన్నది అనుమానాస్పదమేనని ఆయన అన్నారు. ప్రతిపక్షాల్లో ఓ పార్టీ నుంచి 10 మందిని, మరో పార్టీ నుంచి 20 మందినో తీసుకొని బిజెపి తిరిగి అధికారం చేపడుతుందా..? అనేది ఇప్పుడే చెప్పలేమన్నారు. కేరళ లిటరేచర్ ఫెస్టివల్‌లో ఇండియా 75: ఎ వాక్ థ్రో ది డెమోక్రటిక్ ఇనిస్టిట్యూషన్స్ అనే అంశంపై ప్రసంగిస్తూ థరూర్ ఈ అంచనాలు చెప్పారు.



బిజెపి ఇప్పటికే చాలా రాష్ట్రాలను కోల్పోయిందని, కేంద్రంలోనూ ప్రభుత్వాన్ని కోల్పోయే అవకాశమున్నదని థరూర్ ఆశాభావం వ్యక్తం చేశారు. 2019 ఎన్నికలకు ముందు జరిగిన పుల్వామా దాడి, బాలాకోట్ సంఘటనలాంటివి బిజెపికి కలిసి వచ్చాయని ఆయన గుర్తు చేశారు. 2024లో అలాంటి పరిస్థితి ఉండదని, బిజెపికి తగిన ఆధిక్యం రావడం సాధ్యం కాదని ఆయన స్పష్టం చేశారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి 303 స్థానాలు రాగా, కాంగ్రెస్ 52కే పరిమితమైంది.

## లక్షద్వీప్ ఎంపి ఫైజల్ లోక్‌సభ సభ్యత్వం రద్దు
## హత్యాయత్నం కేసులో ఎన్‌సిపి నేతకు పదేళ్ల జైలు

**న్యూఢిల్లీ, జనవరి 14:** లక్షద్వీప్ ఎంపి, ఎన్‌సిపి నేత మహ్మద్ ఫైజల్ లోక్‌సభ సభ్యత్వం రద్దయింది. హత్యాయత్నం కేసులో ఇటీవల కవరత్తి సెషన్స్ కోర్టు ఫైజల్‌కు పదేళ్ల జైలుశిక్ష విధించిన నేపథ్యంలో ఆయన లోక్‌సభ సభ్యత్వం రద్దయింది. లోక్‌సభ సెక్రటేరియట్ అందుకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేసింది. జనవరి 11న సెషన్స్ కోర్టు తీర్పు వెల్లడించింది. అదే రోజు నుంచి ఆయనపై అనర్హత అమలులోకి వస్తుందని లోక్‌సభ సెక్రటేరియట్ పేర్కొంది. కాంగ్రెస్ నేత, కేంద్ర మాజీమంత్రి పిఎం సయీద్ అల్లుడు పదాంత సాలిహ్‌పై మహ్మద్ ఫైజల్‌తోపాటు మరికొందరు హత్యాయత్నానికి పాల్పడినట్లు 2009లో కేసు నమోదైంది. మారణాయులతో దాడి చేయగా..బాధితుడిని వెంటనే ఆస్పత్రికి తరలించడంతో ప్రాణాలతో బయటపడ్డారు. 2009 లోక్‌సభ ఎన్నికల సమయంలో జరిగిన ఈ ఘటన వెనుక రాజకీయ కక్షలు ఉన్నాయని అభియోగాలు నమోదయ్యాయి. ఈ కేసుపై విచారణ జరిపిన సెషన్స్ కోర్టు ఎంపి ఫజల్‌తోపాటు నలుగురిని దోషులుగా తేల్చింది. వారందరికీ పదేళ్ల జైలు శిక్షతోపాటు ఒక్కొక్కరూ రూ.లక్ష చొప్పున జరిమానా చెల్లించాలని కోర్టు ఆదేశించింది. 2014 నుంచి ఫైజల్ లక్షద్వీప్ ఎంపీగా కొనసాగుతున్నారు.



## యాత్ర జరుగుతుండగా కుప్పకూలిన ఎంపి
### భారత్ జోడో యాత్రలో విషాదం - కాంగ్రెస్ ఎంపి సంతోఖ్‌సింగ్ మృతి

లూధియానా, జనవరి 14: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రలో విషాదం చోటు చేసుకుంది. శనివారం ఉదయం యాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ ఎంపి సంతోఖ్‌సింగ్ చౌదరి(76) కుప్పకూలి ప్రాణాలు కోల్పోయారు. గుండెపోటుతో ఆయన మరణించినట్లు తెలుస్తోంది. పంజాబ్‌లోని ఫిలౌర్ ప్రాంతంలో రాహుల్‌తో యాత్రలో పాల్గొన్న జలంధర్ ఎంపి సంతోఖ్‌సింగ్ ఉన్నట్టుండి కుప్పకూలిపోయారు. దాంతో, వెంటనే ఆయణ్ని లూధియానాలోని ఆస్పత్రికి తరలించారు. అయితే, ఆయన అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు. ఎంపి మరణవార్త వినగానే రాహుల్ యాత్రను నిలిపివేసి హుటాహుటిన ఆస్పత్రికి తరలివెళ్లారు. సంతోఖ్‌సింగ్ 1946 జూన్ 18న జలంధర్‌లోని ధలివాల్‌లో జన్మించారు. పంజాబ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా పని చేశారు. 2014, 2019 లోక్‌సభ ఎన్నికల్లో జలంధర్ స్థానం నుంచి పోటీ చేసి గెలిచారు. ఆయన మరణంపై రాహుల్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. సంతోఖ్ మరణం దిగ్భ్రాంతికి గురి చేసింది. ఆయన ఎంతో కష్టపడి పని చేసే నాయకుడు. కాంగ్రెస్ కుటుంబానికి బలమైన వ్యక్తి. యూత్ కాంగ్రెస్ నుంచి పార్లమెంట్ సభ్యుని వరకు తన జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేశారు. ఈ శోక సమయంలో ఆయన కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా అని రాహుల్ ట్వీట్ చేశారు. యాత్రలో సంతోఖ్‌తో కలిసి నడిచిన ఫోటోలను షేర్ చేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, పంజాబ్ సిఎం భగవంత్ మాన్, పంజాబ్ మాజీ సిఎం కెప్టెన్ అమరీందర్‌సింగ్ కూడా సంతోఖ్ మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు.



## నిబంధనలను ఉల్లంఘించిన 19 బస్సులపై కేసులు నమోదు

**రూ.38వేలు వసూలు -9 నుంచి 14 వరకు మొత్తం 124 కేసులు నమోదు -రూ.5.02 లక్షలు వసూలు -అధిక ఛార్జీలు వసూలు చేసిన బస్సులపై కేసు నమోదు -అధిక ఛార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు**



**మాధవధార, జనవరి 14 ప్రభాతవార్త**

సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రైవేటు బస్సులపై ప్రత్యేక తనిఖీలు కొనసాగింపుగా నేడు 14 తనిఖీలు నిర్వహించి వివిధ రకాల నిబంధనలను ఉల్లంఘించిన 19 బస్సులపై కేసులు నమోదు చేయడం జరిగిందని ఉప రవాణా కమిషనర్ జిసి రాజారత్నం తెలిపారు. ఈనెల 9 నుంచి 14 వరకు నిబంధనలను ఉల్లంఘించిన మొత్తం 124 బస్సులపై కేసులు నమోదు చేసి 3 బస్సులను సీజ్ చేయడం జరిగిందని అలాగే అధిక ఛార్జీలు వసూలు చేసిన బస్సులపై కేసు నమోదు చేయడం జరిగిందని ప్రతీ రోజు కూడా ప్రైవేటు బస్సులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని దీని కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని అధిక ఛార్జీలు గాని ప్రైవేటు ఆపరేటర్లు వసూలు చేస్తే రవాణా శాఖ కార్యాలయానికి ఫిర్యాదు చేయవలసిందిగా తెలిపామని ఈ తనిఖీలు కొనసాగుతాయని ఆయన తెలిపారు.

## వాహనాలకు రేడియం స్టిక్కర్లు తప్పనిసరి

**రేడియం స్టిక్కర్లు లేని 833 వాహనాలపై కేసులు -రూ.8.33లక్షల జరిమానా**

**మాధవధార, జనవరి 14 ప్రభాతవార్త**



ప్రతీ వాహనానికి రేడియం స్టిక్కర్లు తప్పనిసరిగా కలిగి ఉండాలని ఉప రవాణా కమిషనర్ జి.సి.రాజారత్నం తెలిపారు. రహదారి భద్రతలో భాగంగా ప్రతీ ఒక్కరూ కూడా వాహనానికి రేడియం స్టిక్కర్లు అమర్చుకోవాలని ఆదేశించడం జరిగిందని కాబట్టి ప్రతీ ఒక్క వాహనానికి రేడియం స్టిక్కర్ కలిగి ఉండాలని, గత ఏడాది రేడియం స్టిక్కర్లు లేని 833 వాహనాలపై కేసులు నమోదు చేసి రూ.8.33లక్షల జరిమానా విధించడం జరిగిందని, రేడియం స్టిక్కర్లు లేని వాహనాలపై ఈ నెల 20వతేదీ నుంచి ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. వాహనాలకు తప్పనిసరిగా రేడియం స్టిక్కర్లు అమర్చుకోవాలని ఆయన అన్నారు.

## అంజనాదేవి ఛారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

**జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ సూర్యచంద్ర**



**నర్సీపట్నం జనవరి 14 ప్రభాతవార్త**

అంజనాదేవి ఛారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర పేర్కొన్నారు. శనివారం ట్రస్ట్ అధ్యక్షులు పెను పోతుల నాగు, సెక్రటరీ పైడ సతీష్ ఆధ్వర్యంలో అంజనిదేవి ఛారిటబుల్ ట్రస్ట్ క్యాలెండర్‌ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ అంజనాదేవి చారిటబుల్ ట్రస్ట్ 2020 స్థాపించినప్పటి నుంచి ఇప్పటి వరకు నర్సీపట్నం నియోజకవర్గంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ మంచి గుర్తింపు పొందినారు. విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ, నిరాశ్రయులకు అన్నదాన కార్యక్రమాలు, మొక్కలు పంపిణీ వంటి కార్యక్రమాలు చేశారన్నారు. భవిష్యత్తులో ఎన్నో సేవలు చేయాలని, దీనికి తమ సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కొత్తకోట రామశేఖర్, అల్లు నరేష్, శ్రీకర్ పవర్, ప్రసాద్, శ్రావణ్, హర్ష, అఖిల్, దివాకర్, సంతోష్, గోపి, సప్పా నానాజీ, వీసం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి : గిరిజన సంఘం

**ముంచంగిపుట్టు, జనవరి 14 ప్రభాతవార్త**



ముంచంగిపుట్టు మండల కేంద్రంలో శనివారం వారపు సంతలో గిరిజన సంఘం ఆధ్వర్యంలో రైతులు పండించిన పంటలకు తూనికలో మోసాలు అరికట్టాలని, గిట్టుబాటు ధర కల్పించాలని, కాఫీ రైతులు పండించిన పార్చ్‌మెంట్ కాఫీ రూ.270, అరేబిక చెర్రీ కాఫీ రూ.135 రెబస్టా చెర్రీ కాఫీ రూ.60 పట్టికలో ఉన్నా కూడా తక్కువ రేటుతో రైతులను మోసం చేస్తున్నారని కావున అందరూ తూనికల్లో ధర పట్టిక ఏర్పాటు చేయాలని గిరిజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు ఎంఎం శ్రీను గిరిజన సంఘం మండల కార్యదర్శి, కేత్రినాధ్ లక్ష్మీపురం సర్పంచ్, పి.భీమరాజు, ఎస్ దాసరం దొర, జి నారాయణ, లైకోన్, డోమ్రు, వర్తక సంఘం ప్రెసిడెంట్ ఎస్.ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

## వృద్ధులకు, వితంతువులకు చీరలు పంపిణీ

**ముంచంగిపుట్టు, జనవరి 14 ప్రభాతవార్త**



మండలంలో గల బంగారుమెట్ట పంచాయితీ కేంద్రంలో శనివారం ఎంపీటీసీ సిహెచ్ కొండమ్మ చేతుల మీదుగా 50 మంది వృద్ధులకు, వితంతువులకు చీరలను పంపిణీ చేశారు. స్థానిక వీఆర్వో రమేష్ తల్లి చెంద లింగమ్మ జ్ఞాపకార్థం చీరల పంపిణీ కార్యక్రమం సంక్రాంతి పండుగతో నిర్వహించారు. ఈ సందర్భంగా తలారి జానకీరావు ఆర్థిక సహాయంతో చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, పండుగ రోజుల్లో మంచి పనులు చేయడం ఎంతో సంతోషాన్ని ఇస్తుందని ఎంపీటీసీ కొండమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ కన్వీనర్ చెండ జగన్నాథం, వైసీపీ నేత కృష్ణ మోహన్ పాల్గొన్నారు.


## అంగరంగ వైభవంగా గోదారంగనాథుల కళ్యాణం

**నక్కపల్లి, జనవరి 14 ప్రభాతవార్త**

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కలి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం అమ్మవారు గోదా రంగనాథుల కళ్యాణోత్సవం ఘనంగా జరిగింది. ధనుర్మాస ఉత్సవంలో భాగంగా ఆలయంలో గత 30 రోజుల నుండి జరుగుతున్న తిరుప్పావై విశేషాలు విన్నపాలు శనివారంతో ముగిసాయి. దీనిలో భాగంగా శనివారం తెల్లవారుజామున గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసి ఉన్న శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి మూలవిరాట్‌కు ఆలయ అర్చకులు సంపర్కర పల్లి రాజ గోపాల కృష్ణమాచార్యులు ప్రత్యేక అభిషేకములు విశేష ప్రసాద నివేదనలు తీర్థ గోష్టి అనంతరం భక్తులందరికీ స్వామి వారి మూలవిరాట్ దర్శన సౌకర్యం కల్పించారు. కొండ దిగువున గల ఆలయ క్షేత్రపాలకుడు వేణుగోపాల స్వామివారి సన్నిధిలోను ఉపాలయాలలోనూ ఆలయ ప్రధాన అర్చకులు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు అర్చకులు పేపాకం సాటూరి శేషాచార్యులు భాగవతం గోపాలచార్యులు నల్లని చక్రవర్తులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిత్య ఆరాధనలు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ధనుర్మాస వ్రత మహోత్సవం ముగింపులో భాగంగా శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారిని గోదాదేవి అమ్మవారు ఉత్సవ మూర్తులను స్వామివారి పుష్ప తోటలోకి తీసుకువెళ్లి ముందుగా ప్రత్యేక ఆరాధనలు విశేష ప్రసాద నివేదనలు తిరుప్పావై సేవా కాలము పూర్తి చేసిన అనంతరం వంగి కోట్ల కొండా మాదనానై కేవన్ 30వ పాశురములతో ప్రత్యేకంగా నీరాజన మంత్రపుష్పములు సమర్పించారు. అనంతరం గోదా రంగనాథుల వార్షిక కళ్యాణమును నిర్వహించారు. తర్వాత విశేష ప్రసాద నివేదనలు తీర్థ గోష్టి భక్తులందరికీ కళ్యాణ అక్షతలు ప్రసాద్ వినియోగం నిర్వహించారు. అనంతరం గోదాదేవి అమ్మవారిని రాజాధిరాజ వాహనములోను స్వామివారిని ఉత్సవమూర్తులను పుణ్యకోటి వాహనంలోను అధిష్టింపజేసి గ్రామ తిరువీధి నిర్వహించారు. అనంతరం ఆలయంలో నిత్య కార్యక్రమంలో పూర్తి చేశారు. దీనితో గత 30 రోజులుగా జరుగుతున్న గోదాదేవి అమ్మవారి వ్రతంలో భాగంగా జరుగుతున్న తిరుప్పావై విశేష పాసుర విన్నపములు గ్రామ తిరువీధి సేవలు పరిసమాప్తి అయ్యాయని అర్చకులు చెప్పారు. ఉత్తరాయణ పుణ్యకాల ప్రవేశం సందర్భంగా ఆదివారం ఉదయం శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారిని శేష వాహనంపై తిరువీధి సేవ నిర్వహించడం జరుగుతుందని అర్చకులు చెప్పారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సిబ్బంది సందీప్ గురుస్వామి బి.వెంకటేశ్వర్లు బి.నీలా మహేష్ గ్రామానికి చెందిన నండూరి వెంకట రాజగోపాలాచార్యులు, యు వి శ్రీనివాసరావు శివాలయం చైర్మన్ చెరుకూరు వెంకటేశ్వరరావు సిద్ధ బత్తుల కృష్ణ దవలసింగ్ సన్యాసిరావు, గొర్ల శ్రీనివాసరావు పలు గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

## పేకాట, కోడిపందాలపై పోలీసుల దాడి

**13 మందిపై కేసు నమోదు**




**ఎస్.రాయవరం, జనవరి 14 ప్రభాతవార్త**

మండలంలోని పెదఉప్పలం గ్రామంలో కోడిపందాలపై స్థానిక ఎస్ఐ ప్రసాదరావు తన సిబ్బందితో కలిసి దాడి చేసి 13 మందిని అదుపులోకి తీసుకున్నామని స్థానిక విలేకరులకు తెలిపారు. ఈ ఘటనలో రూ.7580 నగదును, నాలుగు కోళ్లను స్వాధీనం చేసుకున్నామని, అలాగే మండల కేంద్రమైన రాయవరం గ్రామ శివారులో పేకాట స్థావరంపై దాడి చేసి నలుగురిని అరెస్ట్ చేశామని రూ.1300 నగదు స్వాధీనం చేసుకున్నామని వీరిపై కేసు నమోదు చేశామని తెలిపారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు : ఎస్ఐ

**ఎస్.రాయవరం, జనవరి 14, ప్రభాతవార్త**



సంక్రాంతి పండుగవేళ ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో పండుగ నిర్వహించుకోవాలని, జూదం, పేకాట, కోడి పందాలు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్.రాయవరం ఎస్ఐ ప్రసాదరావు తెలిపారు. పండుగవేళ ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా గస్తీ నిర్వహిస్తున్నామని, కాబట్టి ప్రజలు అందరూ సహకరించాలని కోరారు. పండుగవేళ ఇతర గ్రామాలకు వెళ్లేవారు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనబడితే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ప్రజలందరికి సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు.

## నియంతృత్వ, నిరంకుశ పాలనకు చరమగీతం పాడండి

**తెదేపా మండల అధ్యక్షుడు పూర్ణచంద్రరావు**

**చింతపల్లి,జనవరి 14 ప్రభాతవార్త**



నియంతృత్వ నిరంకుశ పాలన సాగిస్తున్న వైకాపాకు రానున్న సార్వత్రిక ఎన్నికలలో చరమగీతం పాడాలని తెదేపా మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు అన్నారు. తెదేపా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులతో కలిసి ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి వైకాపా ప్రభుత్వ వైఫల్యాలను చేస్తున్న నియంతృత్వ, నిరంకుశ పాలనపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నవరత్నాల పేరుతో సంక్షేమం అంటూ అభివృద్ధిని గాలికి వదిలేశారన్నారు. బటన్ నొక్కి నేరుగా ప్రజలకు సొమ్ము జమ చేస్తున్నామని చెప్పుకుంటున్న వైకాపా ప్రజా ప్రతినిధులు రాష్ట్రానికి చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. ధరలను పెంచుకుంటూ పోతూ పేద, మధ్యతరగతి ప్రజల బ్రతుకులు భారంగా సాగేలా చేశారన్నారు. వైకాపా నిర్ణయాలతో ఆ పార్టీ ప్రజాప్రతినిధులే విసుగెత్తిపోయారని, ఈ ప్రభుత్వంలో సర్పంచులకు నిధులు లేక ఉత్సవ విగ్రహాల్లా ఉన్నారన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం అంటూ డబ్బులు జమ చేశామని చెప్పుకునే ఈ పాలకులు అభివృద్ధి విషయంలో చేసింది ఏమిటో చెప్పాలని ఈ సందర్భంగా ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భోగి మంటల్లో జీవో నెం.1 కాపీలు

**జి.మాడుగుల, జనవరి 14 ప్రభాతవార్త**



జి.మాడుగుల గ్రామంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు జి.ఓ.నెం.1కు వ్యతిరేకంగా వాటి ప్రతులను భోగి మంటల్లో వేసి దహనం చేస్తూ సైకో పోవాలి, సైకిల్ రావాలని నినాదాలు చేస్తూ, స్థానిక ఎం.పి.పి.కొర్ర పద్మ మాట్లాడుతూ ఉద్యోగుల కష్టాన్ని కూడా వాడుకుంటూ ఇబ్బందులు పెడుతున్నారని విమర్శించారు. సంక్రాంతి పండుగ కూడా సంతోషంగా జరుపుకోలేకపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కిముడు కళ్యాణం, యూత్ నాయకులు కె.కొండబాబు, సీనియర్ నాయకుడు వంతల గణపతి, మండల కార్యవర్గ సభ్యులు రీమలి కొండబాబు, మహిళలు పాల్గొన్నారు.

## ప్రజల దీవెనలు ప్రభుత్వాన్ని నడిపిస్తున్నాయి : ఉప ముఖ్యమంత్రి బూడి

**మాడుగుల జనవరి 14 ప్రభాతవార్త**

ప్రజలందరి చల్లని దీవెనలే ప్రభుత్వాన్ని సంక్షేమం వైపు నడిపిస్తున్నాయనీ డిప్యూటీ సిఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. ప్రభుత్వ నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం మాడుగుల నియోజకవర్గం దేవరాపల్లి మండలం ఏ.కొత్తపల్లి గ్రామ సచివాలయం పరిధిలోని ఏ. కొత్తపల్లి గ్రామ శివారు గ్రామాలైన అచియ్యపాలెం, పండురుపాలెం, చిప్పడపాలెం, సంజీవపురంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సంజీవపురంలో భోగి మంటలు వెలిగించి సంబరాలు జరుపుకున్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొత్తపల్లి సచివాలయం పరిధిలోకి గ్రామాలకు సంక్షేమ పథకాల ద్వారా సుమారు రూ.9.40 కోట్ల లబ్ధి చేకూరినట్టు చెప్పారు. సంజీవపురంలో కమ్యూనిటీ భవన నిర్మాణానికి భరోసా ఇచ్చారు. రూ.1.71 కోట్లతో సచివాలయం పరిధిలోని అన్ని గ్రామాలకు ఇంటింటి కుళాయిలు ఏర్పాటు ప్రణాళికలు పూర్తి చేశామన్నారు. అచ్చయ్యపాలెం నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణానికి స్థల పరిశీలన చేస్తున్నట్టు మంత్రి తెలిపారు. మన బడి నాడు నేడు ద్వారా ప్రాథమిక పాఠశాల నూతన భవనానికి నిర్మాణానికి ప్రతిపాదన చేస్తున్నట్టు తెలిపారు. పలువురికి నూతనంగా మంజూరైన రేషన్ కార్డుల అందజేశారు. గ్రామాలలో అంతర్గత సీసి రోడ్లకు, డ్రైనేజ్‌ల నవీకరణకు అధికారులకు అదేశాలు జారీచేశారు. జగనన్న గృహ పథకం ద్వారా 34 మందికి ఇళ్లు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. దివ్యాంగుల సమస్యల పరిష్కారం చేసి వారికి తగు సహకారం అందిస్తామన్నారు. అన్నీ గ్రామాలు కలిపి సుమారు 350 కార్డులు పరిశీలన, అన్నీ సమస్యలు ఏకకాలంలో పరిష్కారం చేస్తామన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా భోగి సంబరాలు

**చోడవరం జనవరి 14 ప్రభాతవార్త**



భోగి సంబరాలు చోడవరం మండలంలో గ్రామ గ్రామాన ఘనంగా జరిగాయి. చోడవరంతో పాటు గోవాడ అభేరిపురం వెంకన్నపాలెం లక్ష్మీపురం లక్కవరం గౌరవరం అడ్డూరు గౌరీపట్నం తదితర వివిధ గ్రామాల్లో సాంప్రదాయబద్ధంగా భోగి మంటలు వేసి ఆనందంగా గడిపారు. గోవాడలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడువాక సత్యారావు ఆధ్వర్యంలో రామాలయం వద్ద భోగి మంటలు వేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నెల రోజులుగా నిర్వహిస్తున్న మేలుకొలుపు కార్యక్రమాలు శనివారంతో ముగిశాయి. చివరి రోజు గ్రామంలో స్వామివారి చిత్రపటంతో సంకీర్తన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆధ్యాత్మిక వేత్త ఆర్‌వి నరసింహ చారిని ఘనంగా సత్కరించారు. గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మాడుగులలో ఘనంగా భోగి పండుగ



**మాడుగుల జనవరి 14 ప్రభాతవార్త**

మాడుగుల శనివారం భోగి పండుగను ప్రజలంతా సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వాడవాడలా భోగి మంటలు వేశారు. యువకులు ముందుగా సేకరించిన కలపతో సోమవారం తెల్లవారుజామున భోగి మంటలు ప్రారంభించారు. చలి తీవ్రత ఉన్నప్పటికీ యధా ప్రకారం ప్రతి ఏడాది వలె ఈ ఏడాది కూడా భోగి మంటలు వేసి చిన్నారులు పిడకలదండలను ఆ మంటలలో వేసి ఆనందంగా గడిపారు. భోగి సందర్భంగా వివిధ దేవాలయాల్లో ప్రత్యేకపూజలు అభిషేకాలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున ఆలయాలను సందర్శించారు. మాడుగుల పార్థసారథి వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో గోదాదేవి కళ్యాణ మహోత్స వాలు ఘనంగా నిర్వహించారు. పలుచోట్ల చిన్నారులకు భోగి పళ్ళు వేసే కార్యక్రమాన్ని నిర్వహిం చారు. హరిదాసులు గంగిరెడ్ల వారు గ్రామాల్లో సందడి చేశారు. మొత్తం మీద భోగి పండుగ ప్రజలంతా ఘనంగా జరుపుకున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి, మరొకరికి గాయాలు

**యలమంచిలి, జనవరి 14 ప్రభాతవార్త**

యలమంచిలి మండలం రేగుపాలెం జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొకరికి గాయాలయ్యాయి. ఈ ఘటనపై రూరల్ ఎస్సై కె.సన్నిబాబు తెలిపిన వివరాల ప్రకారం విశాఖపట్నం నుంచి తుని వైపు వెళ్తున్న స్విఫ్ట్ డిజైర్ కార్, ఎస్.రాయవరం వెంకటాపురం గ్రామం నుంచి దువ్వాడ మోహన్‌కుమార్ అనే వ్యక్తి ఎపి31టిఎన్ 1410 అనే నెంబర్ గల ఆటోలో తన స్వగ్రామమైన రజాలకు వెళ్తుండగా శనివారం ఉదయం యలమంచిలి మండలం రేగుపాలెం జాతీయ రహదారి వద్ద యూటర్న్ తీసుకుంటుండగా స్విఫ్ట్ డిజైర్ కార్ ఢీకొట్టడంతో ఆటో నడుపుతున్న దువ్వాడ మోహన్ కుమార్(35) మృతి చెందగా, ఆటోలో ప్రయాణిస్తున్న పూడి పైడికొండకు గాయాలయ్యాయని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై సన్నిబాబు తెలియజేశారు.



**పెద్ద బోదు గళ్ళలో ఆదివారం 15న ఖాదర్ వల్లి ఉరుసు పండగ అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా శనివారం మసీదులో ప్రార్థన చేశారు. దర్గాను అందంగా ముస్తాబు చేశారు. రేపు గుర్రంపై ఊరేగింపు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. (నక్కపల్లి, ప్రభాతవార్త)**

## ఘనంగా గోదాదేవి కళ్యాణం



**మాడుగుల జనవరి 14 ప్రభాతవార్త**

భోగి పండుగ సందర్భంగా శనివారం మాడుగులలో గోదాదేవి కళ్యాణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం శ్రీ పార్థసార స్వామి వారి ఆలయంలో అర్చకులు శ్రీనివాసచార్యులు ఆధ్వర్యంలో గోదాదేవి కళ్యాణ మహోత్సవం జరిగింది. గ్రామంలో గల అనేక మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనే స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది, బివి జగన్నాథ రావు, చెరుకూరి వెంకటభాస్కర్, కుక్కర్ మోదకొండ, మనివెల్, రెడ్డి దంపతులు ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే సాయంత్రం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో గోదాదేవి కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. కేజేపురం జంక్షన్‌లో గల శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కూడా శనివారం సాయంత్రం గోదాదేవి కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ధర్మశ్రీ ఆధ్వర్యంలో భోగి సంబరాలు

**చోడవరం జనవరి 14 ప్రభాతవార్త**



చోడవరం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ ఆధ్వర్యంలో శనివారం భోగి సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు. తెల్లవారుజామున ధర్మశ్రీ ఇంటి ప్రాంగణంలో ప్రత్యేకంగా భోగి మంటలు వేసి కుటుంబ సభ్యులతో ప్రదక్షిణలు నిర్వహించి పండుగను ఘనంగా జరుపు కున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు భోగి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజలందరూ సంక్రాంతి పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## ప్రారంభమైన సంక్రాంతి సంబరాలు



**మాడుగుల జనవరి 14 ప్రభాతవార్త**

మాడుగులలో శనివారం సాయంత్రం సంక్రాంతి సంబరాలు ప్రారంభమయ్యాయి. స్థానిక శతకం పట్టు వద్ద భారత నిర్మాణ సేన ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 14 నుంచి 16 వరకు ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. సందర్భంగా తొలి రోజు ముగ్గుల పోటీలు, షటిల్ పోటీలు, ఆదర్శ రైతులకు సన్మానం వంటి కార్యక్రమాలను నిర్వహించారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు, అలాగే వివిధ రకాలు నృత్య ప్రదర్శనలు కూడా చిన్నారులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఎస్ శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ దంగేటి సూర్యారావు, గ్రామ పెద్దలు పుట్ట మురళి భీమర శెట్టి పైడినాయుడు, కోడూరు కొండలరావు, వడ్డాది వరలక్ష్మి, ఉషా టీచర్, ఎం సతీష్, పాత్ర పల్లిఅప్పారావు, ఆధ్యాత్మిక వేత్త తవ్వా సన్యాసి శెట్టి తదితరులు పాల్గొన్నారు. ఆదర్శ రైతులను స్వర్గీయ మండల జయ శ్యామలరావు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు మండల వాసు సత్కరించారు. షటిల్ పోటీలకు 20 జట్లు తలపడనున్నాయి. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధులు జీ మహేష్, సిహెచ్ మధు, డి నాగు జే ఈశ్వర రావు, పి సూరిబాబు, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు దుప్పట్లు తువాళ్లు పంపిణీ



**చోడవరం జనవరి 14 ప్రభాతవార్త**

భోగి పండుగ పురస్కరించుకొని చోడవరం స్వయంభు విఘ్నేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం సాయంత్రం పేదలకు దుప్పట్లు, తువాళ్లు పంపిణీ చేశారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చోడవరం సిఐబి శ్రీనివాసరావు, దేవాదాయ శాఖ ఈవో ఎస్‌వివి సత్యనారాయణమూర్తి చేతుల మీదుగా 400 మందికి దుప్పట్లు 200 మందికి తువ్వాళ్లు పంపిణీ చేశారు. భోగి సందర్భంగా ఆలయం వద్ద తీర్థ మహోత్సవం కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి తిరువీధి ఉత్సవం నిర్వహించారు. ప్రధాన అర్చకుడు కొడమంచిలి చలపతితో పాటు ఆలయ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భోగిమంటల్లో జీవో నెం.1

**యలమంచిలి, జనవరి 14 ప్రభాతవార్త**



యలమంచిలి నియోజకవర్గం యలమంచిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయం దగ్గర నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ప్రభుత్వం తీసుకువచ్చిన చీకటి జీవో నెం.1 భోగిమంటల్లో వేశారు. ఈ రాష్ట్రానికి పట్టిన సైకోను త్వరగా పదవి నుంచి దించాలని, సైకో పోవాలి సైకిల్ రావాలి తెలుగుదేశం నాయకులందరూ స్లోగన్ చేసి పోస్టర్లు భోగిమంటల్లో వేశారు. జీవో నెం.1 కాపీలను కూడా భోగిమంటలో వేసి నిరసన తెలియజేశారు. పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్లె శివన్నారాయణ (నానాజీ) తెలుగు రైతు అధ్యక్షులు కొటారు సాంబశివరావు జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఆర్‌ఎస్ నాగేశ్వరరావు, కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, టౌన్ సెక్రెటరీ ఆడారి రమణబాబు, ఐటిడిపి పెయ్యల రామకృష్ణ క్లస్టర్ ఇన్‌చార్జ్ ఆడారి ఆదిమూర్తి, బోద్దపు శ్రీనివాసరావు యూత్ అధ్యక్షులు నమ్మి రమణ, గొర్లె బాబురావు, గుర్రాల రాము, వి.కోటిబాబు, సుబ్బయ్య నాయుడు, ఎద్దు శివ సత్తిబాబు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం

**ముఖ్య అతిథిగా యలమంచిలి పట్టణ వైసిపి అధ్యక్షుడు బొద్దపు ఎర్రయ్య దొర**



**యలమంచిలి, జనవరి 14 ప్రభాతవార్త**

యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో పెద్దపల్లి గ్రామంలో ఈ నెల 20న రామాలయం తీర్థం సందర్భం గా శ్రీ రామ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో శనివారం జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను యలమంచిలి వైఎస్సార్సీపి పట్టణ అధ్యక్షుడు ఎర్రయ్యదొర ప్రారంభించారు. ఈ కబడ్డీ పోటీల్లో జిల్లా నుండి సుమారు 26 టీములు క్రీడాకారులను ఉద్దేశించి బద్దపు ఎర్రయ్యదొర మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ఈ పోటీల్లో పాల్గొనాలని సూచించారు. పోటీల్లో గెలుపొందిన వారికి 20న జరిగే తీర్థం రోజున బహుమతి ప్రధానం జరుగుతుందని నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నుండి 26 జట్ల క్రీడాకారులు, దాసరి కుమార్, రమణబాబు, కౌన్సిలర్ అచ్యుతరావు, బొద్దపు నాగేశ్వరరావు, బోదుపు శీను, మరిసా ఈశ్వరరావు, శ్రీరామ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలియజేశారు.

## ఘనంగా ధనుర్మాస పూజలు

**భీమునిపట్నం, జనవరి 14, ప్రభాతవార్త**



భీమిలీ ఐశ్వర్య వెంకటేశ్వరస్వామి వారి దివ్యక్షేత్రంలో ధనుర్మాస పూజలలో భాగంగా శనివారం ఉదయం 10:30గం.కు గోదా రంగనాథ కళ్యాణం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమం ఆలయ ట్రస్టీస్ కలిగొట్ల శ్రీరామ చంద్రమూర్తి, కె.ఎస్.ఎన్.మూర్తి, కె.వి.భానోజీ రావు, కె.శ్రీనివాసరావు, వి.తాతాజీ వారి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు పురాణం శేషాచార్యులు, మనోజ్, విష్ణు వారి పర్యవేక్షణలో అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అశేష భక్తులు కళ్యాణం వీక్షించి తరించారు.

## భీమిలి తెదేపా కార్యాలయంలో భోగి సంబరాలు



**భీమునిపట్నం, జనవరి 14, ప్రభాతవార్త**

స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోరాడ రాజబాబు ఆధ్వర్యంలో భోగి సంబరాలను జరుపుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న మూర్ఖపు చర్యలు చీకటి జీవోల (జీవో నెం-1) ప్రతులను భోగి మంటలో వేసి ఈ సైకో పాలనను అంతమొందించాలని సైకో దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలియజేసిన భీమిలి నియోజకవర్గం టిడిపి శ్రేణులు రాష్ట్ర కార్యదర్శి గంట నూకరాజు, భీమిలి రూరల్ మండల అధ్యక్షులు పార్లమెంట్ రైతు ప్రధాన కార్యదర్శి డిఏఎన్ రాజు, మూడో వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ, ఒకటో వార్డు అధ్యక్షులు తమ్మిన సూరిబాబు, నాలుగవ వార్డ్ అధ్యక్షులు పాసి నర్సింగరావు, రెండవ వార్డ్ ఉపాధ్యక్షులు జగన్నాథం గణేష్ రెడ్డి, మూడవ వార్డ్ ఉపాధ్యక్షులు మారోజు సంజీవ్ కుమార్, యువత అధ్యక్షులు కనకల అప్పలనాయుడు కాసరాపు ఎల్లాజి సన్యాసిరావు, అప్పలరాజు, గరే సదానంద, మరుపల్లి సాయి జ్ఞానేశ్వర్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మకరజ్యోతి దర్శనం



**భీమునిపట్నం, జనవరి 14, ప్రభాతవార్త**

భీమునిపట్నం మండలం, లక్ష్మీపురం గ్రామంలో గల శ్రీ అయ్యప్పస్వామి సేవాపీఠంలో మకర సంక్రాతి పర్వదినమున శ్రీ అయ్యప్ప స్వామివారికి విశేషమైన పూజాద్రవ్యాలతో అష్టాభిషేకములు, పంచామృతాభిషేకాలు జరిపారు. సాయింత్రం 6.47ని.లకు శ్రీ అయ్యప్ప స్వామివారి మకరజ్యోతి దర్శనం, స్వామివారి ప్రసాద వితరణం జరిగింది. శ్రీ అయ్యప్ప స్వామి సేవా పీఠం ధర్మకర్త గాడు తాతినాయుడు గురుస్వాములు కరుభుక్త అప్పలనారాయణ, కనకల అప్పలరాజు, బమ్మిడి బంగారు నాయుడు, కరుభుక్త రమణ, అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.



## సింహాగిరిపై సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న ముత్తంశెట్టి మహేష్, గోగుల రామారావు

సింహాచలం, జనవరి 14, ప్రభాతవార్త

సింహాచలంలో వేలాదిమంది భక్తులతో ఘనంగా సంక్రాంతి సంబరాలు ప్రారంభమయ్యాయి. శనివారం విశిష్ట మైన పండుగ భోగి పండుగ సందర్భంగా శనివారం సింహగిరి కిక్కిరిసిపోయింది. శనివారం సింహాద్రినాధుడుకు ప్రీతికరమైన రోజు కావడం భోగి పర్వదినానికి గ్రామీణ ప్రాంతాలతో పాటు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో భీమిలి ఇన్‌చార్జి ముత్తంశెట్టి మహేష్, పవన్‌గ్రూప్ మేనేజింగ్ పర్టనర్ ఆర్యవైశ్య నాయకులు మిగతా 9లో

## ప్రశాంతి పార్క్‌లో భోగి పండుగ సంబరాల్లో కుటుంబ సమేతంగా రొంగలి






వార్త 9లో...





విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు

26

వార్త

ఆదివారం 15 జనవరి 2023




# నిలకడైన జవాబుదారీ ప్రభుత్వం జగన్ సొంతం

## రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు : ఎంపీ వి.విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, జనవరి 14, ప్రభాతవార్త

దృఢమైన, నిలకడైన, జవాబుదారీ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సారధ్యంలోని వైఎసార్ కాంగ్రెస్ పార్టీ అందిస్తుంటే అస్తవ్యస్తమైన పొత్తులతో ముఖ్యమంత్రి పదవి కోసం ప్రతిపక్షం కుర్చీలాట ఆడుతోందని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ట్విట్టర్ వేదికగా శనివారం ఆయన పలు అంశాలపై స్పందించారు. అస్థిరత, మితిమీరిన ప్రతిపక్ష పార్టీ అవినీతి రాష్ట్ర అభివృద్ధి పై ప్రభావం చూపుతోందని అన్నారు. రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాక్షాంలు తెలిపారు. రాష్ట్ర ప్రజలకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలందరికీ విజయసాయిరెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈసంక్రాంతి పండుగ ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని చక్కెర పొంగలిలాంటి తియ్యదనంతో జీవితాలు ఆనందామయం కావాలని అన్నారు. దేవుడి దయతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. భారత సంతతికి చెందిన ఉషా రెడ్డి యుఎస్ఏ సెనేటర్ గా ఎన్నిక కావడంపై ఆమెకు అభినందనలు తెలియజేస్తున్నాని అన్నారు. లభించిన పదవితో ప్రజలకు ఆమె మరింత సేవ చేయాలని కోరుకుంటున్నాని అన్నారు. భారతదేశం శీఘ్రంగా అభివృద్ధి చెందుతున్న కారణంగా దక్షిణ ఆసియా అభివృద్ధి రేటు 2023లో 5.5శాతం ఉంటుందని ప్రపంచ బ్యాంకు వెల్లడించినట్లు విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఇది 2024లో 5.8 శాతానికి పెరుగుతుందని అంచనా వేసినట్లు తెలిపారు. భారతదేశాన్ని మినహాయిస్తే దక్షిణ ఆసియా అభివృద్ధి రేటు 2023లో కేవలం 3.6శాతం మాత్రమే ఉంటుందని అన్నారు. ప్రపంచంలో యూరప్, ఉత్తర అమెరికా, దక్షిణ అమెరికా ఖండాల్లోని పెద్ద పెద్ద దేశాలు ఆర్థిక మాంద్యంతో కొట్టుమిట్టాడుతున్నప్పటికీ, భారతదేశం అభివృద్ధి రేటు అనేక దేశాల కంటే వేగంగా ఉందని ప్రపంచ బ్యాంకు నివేదిక ద్వారా స్పష్టమవుతోందని విజయసాయిరెడ్డి అన్నారు. అంతేకాక దక్షిణ ఆసియా అభివృద్ధిలో భారతదేశం కీలకం కానుందని, దేశ ఆర్థిక విధానాలు అత్యంత ప్రభావవంతమైనవని ఆయన అన్నారు.

## ఘనంగా శృంగవరపుకోట ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు



10లో

## తెలుగువారింట కాంతినింపే సంక్రాంతి

### రైతన్నల పాలిట ఆశాదీపం



మాడుగుల,జనవరి14.ప్రభాతవార్త

ఈ ఏడాదిలో వచ్చే మొట్టమొదటి పండుగ తెలుగువారి కలల కాంతినిచ్చే సంక్రాంతి పండుగను ఆదివారం వాడవాడలా నిర్వహించుకునేందుకు సిద్ధమవుతున్నారు. తెలుగువారు జరుపుకునే అతిముఖ్యమైన పెద్దపండుగల్లో సంక్రాంతి ఒకటి. ముఖ్యంగా వ్యవసాయ దారులకు నిజంగా ఇదొక పెద్దపండుగే. ఆరు కాలల పాటు శ్రమించి, పండిన పంటను సంక్రాంతి రోజుల్లో ఇంటికి తరలించి, ఆనందోత్స వాలతో ఊగిసలాడు తుంటారు. మరొక పక్క పల్లెగ్రామాలు కళలు, కళాకారులకు పుట్టినిళ్ళుగా ఉండేది. కానీ నేడు మచ్చుకైనా అవికానరావడం లేదు. అలాగే ఈ ఏడాది రైతన్నల్లో కూడా కాంతిరేఖలు కనిపించడం లేదు.సంక్రాంతి పండుగ వచ్చిందంటే నెలరోజుల ముందునుంచే గ్రామాల్లో సందడి నెలకొనేది. ఇళ్లను ఊడ్చి వెల్లవేసి రంగురంగుల ఆకృతులతో ఇంటిని తీర్చిదిద్దుతూ, పసుపు చూర్ణంతో ద్వారాలను అద్ది, కుంకుమ బొట్లు పెట్టి, మామిడి మిగతా 9లో

## మంత్రి అమర్నాథ్ ఇంట ప్రారంభమైన సంక్రాంతి సంబరాలు

### భోగి వేడుకల్లో పాల్గొన్న అమర్నాథ్ కుటుంబ సభ్యులు



విశాఖపట్నం, జనవరి 14, ప్రభాతవార్త

రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఇంట సంక్రాంతి సంబరాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా శనివారం భోగి వేడుకలను ఆయన కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భోగభాగ్యాలను ప్రసాదించే భోగి ప్రతి కుటుంబంలోనూ ఆనందోత్సాహాలను నింపాలని ఆకాంక్షించారు. తాను మంత్రిని అయిన తర్వాత జరుగుతున్న తొలి పండుగ ఇది అని అమర్నాథ్ చెబుతూ రాష్ట్రంలో పేద, గొప్ప అనే తారతమ్యం లేకుండా ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అనేక పధకాలను అందజేస్తున్నారని వీటివలన పేదరికం చాలావరకు తగ్గిందని ఆయన అన్నారు. సమృద్ధిగా వర్షాలు కురవడంతో రైతుల ఆనందంగా ఉన్నారని ఆయన చెప్పారు. మనసున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలు మరింత సుభిక్షంగా ఉంటారని మంత్రి అమర్నాథ్ ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలకు ఆయన భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజల దీవెనలు ప్రభుత్వాన్ని నడిపిస్తున్నాయి



6లో





## అంగరంగ వైభవంగా గోదారంగ నాథుల కళ్యాణం



6లో

## రోడ్డుప్రమాదంలో ఒకరు మృతి, మరొకరికి గాయాలు



వార్త 6లో

## చీకటి జిఓ నెం. 1 భోగి మంటల్లో దగ్ధం

### -సైకో పాలన పోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

### -మాజీ మంత్రి కిడారి శ్రావణ్‌కుమార్



విశాఖపట్నం, జనవరి 14, ప్రభాతవార్త

అరుకు నియోజకవర్గం హుకుంపేట మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొర్ర తులసీరావు ఆధ్వర్యంలో జరిగిన నల్ల చట్టం జి.ఓ నెంబర్ 1. ప్రతులను భోగి మంటల్లో దగ్ధం చేస్తూ ప్లకార్డులతో సైకో పోవాలి సైకిల్ రావాలి అనే నిరసన కార్యక్రమంలో అరుకు నియోజకవర్గం ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కిడారి శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని సైకో పాలన పోవాలని ప్రజలందరు కోరుకుంటున్నారని ప్రతియేటా జాబు క్యాలెండరు మోగా డిఎస్సిలు ఇస్తామని హామీలిచ్చి నిరుద్యోగులను మోసం చేయటం చాలా దురా ర్మగమని ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన నల్ల చట్టం జి.ఓ నెంబర్ 1, వైసీపీ ప్రభుత్వ తీసుకొచ్చి ప్రతిపక్ష పార్టీలను ప్రజలలోకి వెళ్ల కుండా అడ్డుకోవడం సరికాదని రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయుడు మీద వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకే చీకటి జి.ఓ నెంబర్ 1, వైసీపీ ప్రభుత్వం తెచ్చి సభలు సమావేశాలు ర్యాలీలు నిర్వహించకుండా అడ్డుకోవాలని చూస్తుందని కానీ ప్రజలుఏ గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు ఖయమని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా చేయాలని ప్రజలందరూ ఎదురు చూస్తున్నారని రాబోయే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని వైసీపీ ప్రభుత్వం మిగతా 9లో

# సింహాగిరిపై భక్తజన సంద్రం

- వేలాది మంది భక్తులతో రద్దీ
- ఘనంగా ప్రారంభమైన సంక్రాంతి సంబరాలు
- పల్లె వాతావరణంతో ఉట్టిపడిన తెలుగుతనం
- విశిష్టమైన పండుగ భోగి









సింహాచలం, ప్రభాతవార్త

సింహగిరిపై భక్త జనసంద్రం నెలకొంది. శనివారం తెల్లవారుజామునుంచే వేలాదిమంది భక్తులు సింహగిరికి తరలిరావడంతో ఎటుచూసిన భక్తులు కోలాహలమే కనిపించింది. కొండపైన కొండదిగువన వేలాది వాహనాలతో సింహగిరి కిక్కిరిసిపోయింది. శనివారం సింహాద్రినాధునికి ప్రీతికరమైన రోజు కావడం, భోగి పర్వదినానికి గ్రామీణ ప్రాంతాలతో పాటు భారీగా భక్తులు తరలిరావడంతో స్వామిని దర్శించుకోవడానికి భక్తులు గంటల తరబడి భారీగా క్యూలైన్లులో ఎదురు చూశారు. తరలివచ్చిన భక్తులను అదుపు చేయడం ఒక దశలో ఎవరి తరం కాలేదు. ఆలయ అధికారలు భక్తులకు వీలైనంత త్వరగా దర్శనం కల్పించే ఏర్పాట్లు చేశారు. సంక్రాంతి పర్వదినం నేపథ్యంలో సింహగిరిపై గ్రామిణ ప్రాంత వాతావరణం కల్పించే విధంగా ఏర్పాట్లు చేశారు. పల్లెలను తలపించే విధంగా దాన్యం, బస్తాలు వరికుప్పలు మిగతా 9లో

# అన్నవరంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

### పల్లె సాంప్రదాయాలు ఉట్టిపడే పలు సాంస్కృతిక కార్యక్రమాలు

విశాఖపట్నం, జనవరి 14, ప్రభాతవార్త

కాకినాడ జిల్లా అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి వారి సన్నిధిలో సంక్రాంతి సంబరాలు మిగతా 9లో





## భోగి మంటల్లో జిఓ నెంబర్1 జెరాక్స్ పత్రాలు

పరవాడ ప్రభాతవార్త



స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అవుతున్న ప్రజలందరూ భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తు ఉంటే వైసిపి ప్రభుత్వం మాత్రం బ్రిటీష్ కాలం నాటి చట్టాలను తీసుకువచ్చిన వైసిపి ప్రభుత్వం కు మంచి బుద్ది ప్రసాదించాలంటు మాజి మంత్రి తెలుగుదేశం సీనియర్ నాయకులు బండారు సత్యనారాయణ మూర్తి అన్నారు. శనివారం భోగి పండుగ సందర్భంగా వెన్నలపాలెంలో గల బండారు ఇంటి వద్ద ఎర్పాటు చేసిన భోగి మంటల్లో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జిఓనెంబర్1 కాపి ప్రతులను భోగిమంటల్లో వేసారు. ఈ సందర్భంగా మాజి మంత్రి బండారు మాట్లాడుతు ప్రజలను పీడిస్తున్న ఈ సైకో ప్రభుత్వం పోవాలని, మరల ప్రజా సంక్షేమ ప్రభుత్వం రావాలని తాము కోరుకుంటున్నామని అన్నారు. ఈకార్యక్రమంలో బండారు తనయుడు రాష్ట్ర టిడిపి కార్యదర్శి బండారు అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగి సర్కిల్ 12వ సిఐగా విధుల్లోకి చేరిన బాజీలాల్

రాజవొమ్మంగి, జనవరి 14, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి పోలీస్ సర్కిల్ 12 వ ఇన్‌స్పెక్టర్‌గా ఆర్.యస్.కె.బాజీలాల్ శనివారం విధుల్లోకి చేరారు. శాంతిభద్రతలు పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాలు జరిగితే నేరుగా తనకు 9440900764కు ఫోన్ చేసి తెలియజేయవచ్చునని అన్నారు. నూతనంగా భాద్యతలను స్వీకరించిన సిఐ బాజీలాల్‌ను రాజవొమ్మంగి, జెడ్డంగి ఎస్ఐలు తోర్లపాటి గోపి నరేంద్రప్రసాద్, కె.షరీఫ్‌లు పుష్పగుచ్ఛాలను ఇచ్చి పరిచయం చేసుకోవడం జరిగింది.

## మారేడుబాకలో పెద్దలను సత్కరించనున్న గిరిజన ఉద్యోగులు

రాజవొమ్మంగి, జనవరి 14, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం మారేడుబాక గ్రామంలో సంక్రాంతి సందర్భంగా అదే గ్రామానికి చెంది రెవిన్యూ, విద్యుత్, పోలీసు, ఉపాధ్యాయులుగా వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న గిరిజన ఉద్యోగులు గ్రామపెద్దలను సత్కరించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ తొంటా ఆదిరాజు తెలిపారు. గ్రామస్థులకు వస్త్రాలను పంపిణీ చేయనున్నారని ఆదిరాజు వివరించారు. ఈకార్యక్రమంలో ఉద్యోగులు తుంపాటి నాగరాజు, తొంటా సత్యనారాయణ, వీరబాబు, మంపా ఆదినారాయణ, చిట్టోజు నాగేశ్వరరావు, మంపా వెంకటలక్ష్మి, మంపా శాంతకుమారి, తొంటా వీరబాబు, బెన్నోజు అర్జులమ్మ, చదల సత్యవేణి తదితరులు పాల్గొన్నారు.

## జీఓ నెంబర్‌వన్ రద్దు చేయాలంటూ టిడిపి నాయకుల నిరసన

పాయకరావుపేట, జనవరి 14 ప్రభాతవార్త



తెలుగుదేశం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత ఆదేశాలమేరకు పాయకరావుపేటమండలపార్టీ అధ్యక్షులు పెదిరెడ్డిచిట్టిబాబు ఆధ్వర్యంలో పేట పట్టణంలో శనివారం జీఓ నెంబర్ వనరద్దుచేయాలని నిరసన వ్యక్తంచేస్తూ భోగిమంటల్లో వేసి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పెదిరెడ్డిశ్రీను. పల్లావిలియంకేరి, లెక్కలగోవిందుసూరాసుబ్రహ్మణ్యం, వేములపూడిఅప్పారావు, చిరుకూరిపేర్రాజు, బోడపాటిశ్రీనుతదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి వేళ... ట్రాఫిక్ గోల

**పేట మెయిన్‌రోడ్‌లో తరచూ తలెత్తుతున్న ట్రాఫిక్ సమస్య -గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకుంటున్న ప్రయాణికులు-ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడంతో రక్షక భటులు విఫలం**

పాయకరావుపేట, జనవరి 14 ప్రభాతవార్త



మామూలు రోజుల్లోనే పాయకరావుపేట మెయిన్ రోడ్‌లో తరచూ ప్రయాణికులు ట్రాఫిక్ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. స ంక్రాంతి పండుగరావడంతో జనం మరి ంతఎరిగి మెయిన్‌రోడ్‌పై ట్రాఫిక్‌సమస్య రెట్టింపు అయ్యింది. దీంతో పాయకరావుపేట నుంతుని వెళ్ళే ప్రయాణికులు ట్రాఫిక్ సమస్యలో చిక్కుకుని నానాఇబ్బందులు పడుతున్నారుసంక్రాంతి సందర్భంగా షాపింగ్‌కు వెళ్ళేవారి సంఖ్య పెరిగిపోయింది. దీనికితోడు కొత్తగసినిమాలు రిలీజ్‌కావడంతో తునిబ్రిడ్జినుండి వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వరకూ తరచటాఫిక్ సమస్య ఏర్పడుతుంది. పోలీస్ బందోబస్తు లేకపోవడం వల్ల ఈ ట్రాఫిక్ సమస్యమరింత ఎక్కువవుతుంది. జనసంచారం ఎక్కువగా ఉండేటప్పుడు ఒక్కసారిగా వాహనాలు ఆగిపోయి గంటల తరబడి ట్రాఫిక్‌లో ఉండిపోతున్నాయి. పోలీసులు ఉంటే ట్రాఫిక్ ఎప్పటికప్పుడక్లియరెన్సు చేస్తారు. పోలీసులు లేకపోవడంతో ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు వాహనాలుగత్తర బిత్తరగా నడుపుతూ ట్రాఫిక్‌కు కారణం అవుతున్నారు. ముఖ్యంగా ఉదయం స్కూళ్ళకు వెళ్ళేసమయంలోనూ సినిమాలు విడిచిపెట్టే సమయంలోనూ సాయంత్రం స్కూలు బస్సులవచ్చే సమయంలోనూ హెట్రోఫ్యాక్టరీ ఉద్యోగులను ఎక్కించేందుకు ఎక్కడపడితే అక్కడ ఆపివేయడంతోటాఫిక్ సమస్యలు తరచూ తలెత్తుతున్నాయి. ఇద్దరు పోలీసులు రోజంతా కాకపోయినా ఉదయస్కూలు సమయంలోనూ సాయంత్రం స్కూలు నుంచి వచ్చే సమయంలోనూ సినిమాలవదిలే సమయంలోనూ కాస్తపోలీసులు ఉంటే ట్రాఫిక్ సమస్యలు తలెత్తేఅవకాశాలు చాలతక్కువగా ఉంటాయి. ఒకవేళ ట్రాఫిక్ సమస్య తలెత్తితే పోలీసులు వెంటవెంటనే క్లియంచేస్తారు. కావున ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. సంక్రాంతి పండుగ నేపధ్యంలఈ నాలుగు రోజులు ట్రాఫిక్‌సమస్య రెట్టింపు అవుతుంది. పోలీసులు ఈ నాలుగు రోజులగౌతమ్ సెంటర్లో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూడాలని అదేవిధంగా మిగిలినరోజులకూడా రద్దీఎకు ్కవగా ఉండే సమయాలను గుర్తించి పోలీసులు ఆయాసమయాల్లో ఉంటట్రాఫిక్ సమస్య తలెత్తే ఈ అవకాశమే ఉండదని పలువురు అభిప్రాయపడుతున్నారుపోలీసులు ఈ దిశగా అడుగులు వేయాలని కోరుతున్నారు.

## వికలాంగులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన దేశం నాయకులు గొర్రెల రాజబాబు

పాయకరావుపేట, జనవరి 14 ప్రభాతవార్త



సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలుగుదేశం నాయకులు గొర్రెల రాజబాబు ప్రతిఏటా కొంతమంది నిరుపేదలకు నిత్యావసరసరుకులు పంపిణీచేస్తూ ఉంటారు. ఇందులో భాగంగా ఈ ఏడాదిముగ్గురు వికలాంగులకు ఒక్కొక్కరికీ 25 కేజీలు వంతున బియ్యం, బట్టలు, నగదు, కూరగాయలనరాజబాబు పంపిణీచేశారు. నిరుపేదలు మనలాగే పండుగ నాలుగురోజులు సుఖసంతోషాలతో ఉండాలన్నమంచి ఉద్దేశ్యంతోనే ప్రతిఏటా కొంతమంది నిరుపేదలకు తనకు ఉన్నంతలో కొంత ఆర్థికసహాయచేస్తానని రాజబాబు చెప్పారు. తాను జీవించినంతకాలం నిరుపేదలు ఇదేవిధంగా ఆదుకుంటానఅన్నారు. గతంలో నిరుపేదలకు తెలుగుదేశం ప్రభుత్వం సంక్రాంతికానుక పేరుతో నిత్యావసరసరుకులు అందించేదని అయితే ఈ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత చంద్రన్న కానుకలను తీసి పారేయడంతో పండుగసమయాల్లో నిరుపేదలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ పట్టణ శాఖ అధ్యక్షులు మజ్జూరి నారాయణరావు, భజంత్రీల శివ, గొల్లపల్లినాగు, సూరిబాబు, కోటి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద తాపీమేస్త్రీలకు వస్త్రాల పంపిణీ చేసిన సంఘం అధ్యక్షులు మజ్జూరి నారాయణరావు

పాయకరావుపేట, జనవరి 14 ప్రభాతవార్త



పాయకరావుపేట, తుని నిరుపేద తాపీమేస్త్రిల సంఘం అధ్యక్షులు మజ్జూరి నారాయణరావు సుమారు 50మందికి పైగా నిరుపేద తాపీమేస్త్రిలకు తమ సొంతనిదులతో బట్టకొనుగోలుచేసి వాటిని పంపిణీ చేశారు. ప్రతిఏడాది సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకునితుని పాయకరావుపేట శ్రీసాయి శ్యామలా తాపీమేస్త్రి సంఘంలోని కొంతమంది నిరుపేదలకప్రతి ఏడాది వస్త్రాలు పంపిణీ చేస్తూంటారు. అదేవిధంగా ఈ ఏడాది కూడా పేదలకు బట్టలు పంపిణీచేశారు ఈ ఏడాది అంతా తాపీమేస్త్రీలు కుటుంబాలు సుఖసంతోషాలతఉండాలని వారందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## జిసిఎం పౌండేషన్ ఆధ్వర్యంలో డయాలసిస్ రోగులకు నిత్యావసర సరుకుల పంపిణీ

పాయకరావుపేట, జనవరి 14 ప్రభాతవార్త



జిసిఎం పౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రాదమికవైద్యఆరోగ్యకేంద్రంలోని డయాలసిస్‌రోగులకు దుప్పట్లు పండ్లు నిత్యావసరసరుకులు శనివారం పంపిణీచేసారు. జిసిఎం పౌండేషన్ అధ్యక్షులు జిప్రవీణ్ రత్నకుమార్ సుమారు 100మంది డయాలసిసరోగులకు ఆయన చేతులమీదుగా కిట్లు అందచేసారు. ఈసంధర్భంగా ఆయన మాట్లాడుతూడయాలసిస్ రోగులకు ట్రీట్మెంటు నిమిత్తం భారీమొత్తంలో ఖర్చవుతుందని తమవంతు సహాయంగరోగులకు అందచేసామని అన్నారు. భవిష్యత్‌లో కూడా డయాలసిస్ రోగులను అన్నివిధాలసహాయసహకారాలు తమసంస్థతరుపున అందిస్థామని అన్నారు. ఈకార్యక్రమంలో సంస్థడైరెక్టర్ ఇందిరాదేవి, చరసాలయాహిత, లక్ష్మీ వాయిస్ ఆఫ్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులుశాంతిరాజు ఎస్‌మేరీ తదితరులు పాల్గొన్నారు.

## కోడిపందాలు పేకాటలు గుల్లాటలపై పోలీసుల దాడులు

**ఎనిమిది కోడిపుంజులు, నగదు స్వాధీనం**

పాయకరావుపేట రూరల్, జనవరి 14 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలంలోని కందిపూడి స్థానిక నాగరాజుపేటలోని కోడిపందాలు పేకాటలగుల్లాటలపై పోలీసులు శనివారం దాడులు నిర్వహించారు. మండలంలోని కందిపూడిలకోడిపందాలు ఆడుతున్న వారిపై దాడినిర్వహించి 8కోడిపుంజులు 13వేల900రుపాయలునగదు స్వాదీనం చేసుకున్నారు. అదేవిధంగా అదే గ్రామంలో గుల్లాటలు ఆడుతున్నవ్యక్తులపై దాడిచేసి 15వేల200నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అలాస్థానిక నాగరాజుపేటలోని నలుగురు వ్యక్తులు పేకాట ఆడుతుండగా వారిపై దాడిచేసి1210 నగదు స్వాధీనంచేసుకున్నట్లు చెప్పారు. ఈదాడులన్నీ ఎస్ఐ రమేష్, ఎస్‌జోగారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. నిందితులపై కేసులు నమోదుచేసిదర్యాప్తుసాగిస్తున్నట్లు తెలియచేసారు.

## సంక్రాంతి పండుగతో సాంప్రదాయ కళలు వృద్ది

మాకవరపాలెం జనవరి 14 ప్రభాతవార్త



సంస్కృతి సాంప్రదాయాలకు నిలయమైన సంక్రాంతి పండుగ తెలుగువారి కుటుంబాల్లో ఆనందాలు వెల్లుగా భావిస్తారని శెట్టిపాలెం సర్పంచ్ అల్లురామునాయుడు అన్నారు. ఈమేరకు శనివారం మండలంలోని శెట్టిపాలెం శివారు వెంకన్నపాలెంలో సంక్రాంతి సంభరాలు అత యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా బోగి పండుగ రోజున ప్రత్యేకంగా మహిళలతో ముగ్గుల పోటీలు నిర్వహించారు. సాంప్రదాయ పోటీల్లో మహిళలు రంగు, రంగుల రంగవల్లియలు తెలుగు తనం ఉట్టిపడేలా ముగు ్గలు వేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సర్పంచ్ నాయుడు ముఖ్యఅతిధితా పాల్గోని విజేతలకు తన స్వంత నిధులతో బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సర ్పంచ్ నాయుడు మాట్లాడుతూ ఇటువంటి సాంప్రదాయ కళలు వృద్ధిచెంది భవిషత్ తరాలకు అందించాలంటే ఇటు వంటి స్నేహపూర్వక పోటీలు ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో శెట్ట ిపాలెం చెందిన తెలుగు ఉపాధ్యాయులు కె.గంగరాజు తెలుగు పండుగల ప్రాచుర్యం భావితరాలకు ఏవిదంగా అందించాలో తెలియజేశారు. ప్రధానరంగా పూర్వికులు పండుగల పెట్టడం పట్ల వారి ఉద్దేశం దానివలన గ్రామాల్లో ఐక్యతారాగం అలవడుతుంద్న విషయం ఈ సందర్భంగా తెలియజేసారు. కార్యక్రమలో భాగంగా గ్రామపెద్దలు కొంచా ఈశ్వరరావు నూకరాజు మాష్టారు అచ్చియ్యనాయుడు అధిక సంఖ్యలో ప్రజలు మహిళలు పాల్గోన్నారు.

## తామరంలో క్రికెట్ పోటీలు ప్రారంభం

మాకవరపాలెం జనవరి 14 ప్రభాతవార్త



మండలంలోని తామరం గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈమేరకు శనివారం సంక్రాంతి సంభరాల్లో భాగంగా అల్లూరి సీతారామరాజు యూత్ అద్వర యంలో జరిగిన క్రికెట్ పోటీలను తామరం గ్రామ పెద్దలు గొంతిన హరిబాబు బ్యాటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సంక్రాంతి సంభరాల్లో భాగంగా ఇటువంటి పోటీలు నిర ్వహించడం మంచిదన్నారు. క్రికెట్ పోటీల్లో వలన యువకుల్లో శారీర దాఢుర్యంతో పాటు మానసి ఉల్లాసం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో తామరం పెద్దలు నూకినాయుడు శ్రీను సురేష్ తదితరులు పాల్గోన్నారు. పోటీల్లో గెలుపొందిన జట్టులకు సంక్రాంతి రోజు సాయింత్రం అందజేయడం జరుగుతుందని నిర్వహుకులు తెలిపారు.

## కనుచూపుమేర.. కమ్మేసిన మంచుతెర

**కొత్తదనంగా సాగిన భోగి పండగ సందడి**



కొయ్యూరు, జనవరి14, ప్రభాతవార్త

భోగిరోజైన శనివారం తెల్లారుజామున మండలకేంద్రమైన రాజేంద్రపాలెం పరిసరగ్రామాల్లో కనుచూపుమేర మంచుతెర కమ్మేయడంతో ప్రజలు ఒకింత ఇబ్బందికి, మరికొంత పులకరింతకు గురయ్యారు. సాధారణంగా మండలంలో చలితీవ్రత పెరిగినప్పటికీ మంచు రికార్డుస్థా యిలో కనిపించదు. అయితే గతరెండు ,మూడురోజులుగా మండలంలో ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోయి చలితీవ్రత విపరీతంగా పెరిగిపోయింది. దీనికితోడు శనివారం తెల్లారేసరికి మంచుతెర పూర్తిగా కమ్మేయడంతో ఆ మంచుతెరల్లోనే ప్రజలు భోగిమంటలు వేసుకుని ఆస్వాదించారు. కాగా మండలంలోని పలుగ్రామాల్లో ప్రజలు శనివారం ఉదయాన్నేలేచి భోగిమంటలువేసుకుని, సాంప్రదాయంగా భోగిస్నానాలను ఆచరించారు. ఒకరికొకరు భోగిశుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## చెడు వ్యసనాలకు దూరంగా.. సన్మార్గానికి చేరువగా..

**యువతకు వాలీబాల్ కిట్లు పంపిణీ చేసిన ఎంపి మాధవి**



కొయ్యూరు, జనవరి 14, ప్రభాతవార్త

యువత చెడువ్యసనాలకు దూరంగా ఉంటూనే తద్వారా సన్మార్గానికి చేరువవ్వాలని, సంక్రాంతిపండగ మంచివాతావరణంలో నిర్వహించుకోవాలని అరకుఎంపి గొడ్డేటిమాధవి పిలుపునిచ్చారు. శనివారం ఎంపి మాధవి, తనభర్త నేనుసైతంఛారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కె.శివప్రసాద్, జెడ్పీటిసి వారానూకరాజు, డౌనూరుఎంపిటిసి బిడిజనఅప్పారావు, చిట్టింపాడు సర్పంచ్ నేమానినూకాలమ్మ తదితరులతో కలిసి మండలంలోని మల్లవరం, గోపవరం, చిట్టింపాడు గ్రామాల్లోని యువతకు మూడు వాలీబాల్‌కిట్లను పంపిణీచేసారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ యువత క్రీడల్లో నిమగ్నమైతే యాధృచ్ఛికంగానే చెడుఅలవాట్లకు దూరంగా ఉంటారనే సదుద్దేశ్యంతో తమవంతు ప్రయత్నంగా వాలీబాల్‌కిట్లను పంపిణీచేస్తున్నట్టు వివరించారు. కార్యక్రమంలో శరభన్నపాలెంసర్పంచ్ కిముడుసత్యనారాయణ, వైసిపినేతలు ఉల్లిరామ్మూర్తి, సురేష్‌పట్నాయక్, గాంధీ, గొడ్డేటిమహేష్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా అంతకుముందు ఆమె శరభన్నపాలెంలో తనస్వగృహంవద్ద సాంప్రదాయంగా పిల్లలతో కలిసి పతంగులు ఎగురవేసి సంక్రాంతిపండగ సందడిచేసారు. ఈ సమయంలో పలువురు ఎంపిమాధవి, భర్త శివప్రసాద్‌లను కలిసి పండగ శుభాకాంక్షలు తెలియచేసారు

## జోగుంపేటలో 'అడవి బిడ్డలకు అన్నదానం'

కొయ్యూరు, జనవరి 14, ప్రభాతవార్త



మండలంలోని రాజేంద్ర పాలెంపంచాయితీ, జోగుంపేటలో శనివారం కొయ్యూరుకు చెందిన సంఘసేవకుడు దుమంతి సత్యనారాయణ అడవిబిడ్డలకు అన్నదానం పేరుతో అన్నసంతర్పణ నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుత ూ-ప్రతీనెలలో రెండు,మూడు నిరుపేద అదివాసీగ్రామాల్లో తనవంతు ఒకపూటగా అన్నదానంచేస్తు న్నట్టు గుర్తుచేసారు. ఈ కార్యక్రమంలో సాతాశివ, మోయిరిరమేష్, దుమంతికిరణ్, నరేష్, దుంపాసతీష్, వసంత్ తదితరులు పాల్గొన్నారు. అటుపై గ్రామంలోని విద్యార్థులను,వారి తల్లిదండ్రులను ఉద్ధేశించి మాట్లాడుతూ-విద్యాభ్యాసంయొక్క ప్రాముఖ్యతనుగూర్చి అవగాహన కల్పించారు.

## ప్రజా సంక్షేమం కోసం ఎంత శ్రమైనా పడతా

**- గిరిజన సంక్షేమమే ధ్యేయంగా ఎమ్మెల్యే గిరిజన గ్రామాల్లో పర్యటనలు**

**- పాడేరు నియోజకవర్గంలో గడప గడపకు మన ప్రభుత్వం**

**- విస్తృతంగా పర్యటిస్తున్న ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి**

**- పాడేరు నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో 25వేల 600 గడపలకు వెళ్లిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి**

**- అర్హులకు సంక్షేమ పథకాలు అందకపోతే వెంటనే అందేలా చర్యలు**

**- చలికి.. వర్షానికి లెక్కచేయకుండా గడప గడపకు వెలుతున్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి**







పాడేరు, జనవరి 14,ప్రభాతవార్త



ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి ఎన్ని కొండలైనా..ఎన్ని వాగులైనా..ఎన్ని వంకలైనా..ఎన్ని కాల్వలైనా దాటుకుంటూ నియోజకవర్గంలో ఉన్న ప్రతీ గడపకు వెళ్లి సమస్యలు తెలుసుకుంటూ అర్హులైన లబ్దిదారులకు ప్రభుత కవ సంక్షేమ పధకాలు అందుతాన్నాయా? లేదా ఒక వేళ అర్హులకు అందక పోతే వెంటనే సంబందిత అధికారులు దృష్టికి తీసుకువెళ్లి ప్రతీ ఒక్కరికి వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంతో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి తన దైన శైలీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎంతో శ్రమిస్తున్నారు. పాడేరు అసెంబ్లీ నియోజకవర్గంలో పాడేరు, జి.మాడుగుల, చింతపల్లి, గూడెంకొత్తవీధి, కొయ్యూరు మండలాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలను తూచా తప్పకుండా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంతో ఎంత మారుమూల గిరిజన గ్రామానికైనా వెళ్లి ప్రతీ గడపకువెళ్లి గిరిజనులతో మమేకం అవుతూ వారికి అందుతున్న సంక్షేమ పధకాలపై ఆరా తీస్తూ ఒకవేళ వారికి సంక్షేమ పధకాలు ఎవందుకు రాలేదంటూ సంబందిత ఉద్యోగులను అడిగితెలుసు కుంటూ అర్హత ఉంటే తక్షణమే ప్రభుత్వ పధకాలు మంజూరు చేయాలంటూ ఆదేశిస్తూ ముందుకు సాగుతున్నారు. ప్రతీ గడపకు వెళ్లి వారి యోగక్షేమాలతో పాటు వారి ఆధాయ వనరులు అడిగితెలుసుకుంటూ ఆర్థికంగా వెనుకబడి ఉన్న గిరిజన కుటుంబాలకు పథకాలు మంజూరు చేస్తూ నేనున్నానంటూ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి భరోసా కల్పిస్తూ గిరిజనుల్లో మనోధైర్యం నింపుతూ గడపగడపకు మన ప్రభుత్వ కార్యాక్రమాన్ని పాడేరు నియోజకవర్గంలో విస్తృతంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పర్యటిస్తున్నారు. చలికి..వర్షానికి సైతం లెక్కచేయకుండా ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వైసిపి ప్రభుత్వం పటిష్టాత్మకంగా అమలు చేస్తున్న నవరత్నాలు,ప్రభుత్వ సంక్షేమ పధకాలను ప్రజలకు వివరిస్తూ ఎంతో ఉత్సాహంగా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ముందుకు తీసుకువెళుతున్నారు. గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమానికి ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి తమ గ్రామంకు వస్తున్నారని సమాచారం తెలుసుకుంటున్న గిరిజనులు ముఖ్యంగా గిరిజన మహిళలు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి పూలదండులు వేస్తూ హారతులు పడుతూ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి పూల జల్లుతూ ధింసా నృత్యాలతో ఘన స్వాగతం పలుతూ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మిపై ఉన్న అభిమానాన్ని స్థానిక గిరిజనులు చాటుకుంటున్నారు. జు ప్రతీ గడపకు వెళ్లి చిన్నారులు ఉంటే చిన్నారులతో వృద్ధులు ఉంటే వృద్ధులతో యువతీ యువకులతో ఆ గడపలో మమేకం అవుతూ తాను మీకుటుంబంలో ఒక సభ్యురాలుగా ఆప్యాయంగా వారిని పలకరిస్తూ వారి సమస్యలు అడిగితెలుసుకుంటూ ప్రభుత్వం ఆ కుటుంబానికి ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలను ఎమ్మెల్యే అందిస్తూ ముందుకు వెళుతున్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి ఎంతగానో కలిసి వస్తుందనే చెప్పాలి. నియోజకవర్గంలో ఉన్న మారుమూల గిరిజన గ్రామాలను ఎన్నికల ప్రచారంలో కూడా వెళ్లలేని గ్రామాలను సైతం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వెళుతూ నేనున్నానంటూ ఆ గ్రామస్తులకు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి భరోసా కల్పిస్తున్నారు. అంతేకాకుండా ప్రతీ గ్రామంలో నెలకొని ఉన్న సమస్యలను తెలుసుకుంటూ ఆ సమస్యలు పరిష్కారానికి సంబందిత అధికారుల దృష్టికి తీసుకువెళుతూ గడపగడపకు మన ప్రభుత్వాన్ని విజయవంతంగా పాడేరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నారు. పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నియోజకవర్గంలో ప్రారంభించి 108 రోజులు పూర్తి చేసి, 47 గ్రామ పంచాయితీ పరిధిలో 547 గిరిజనగ్రామల్లో 43 సచివాలయాల పరిధిలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి విస్తృంగా పర్యటించారు. పాడేరు మండలంలో మినుములూరు, చింతలవీధి, దోకులూరు, గుత్తులపుట్టు, లగిశపల్లి, తుంపాడ, పాడేరు-2, వంతాడపల్లి, ఇరడాపల్లి సచివాలయాల పరిధిలో ఉన్న గ్రామాల్లోను అలాగే జి.మాడుగుల మండలంజి.మాడుగుల-1, జి.మాడుగుల-2, కె.కోడాపల్లి, పాలమామిడి, సింగర్భ, సొలభం-2, గెమ్మెలి సచివాలయాల్లో, చింతపల్లి మండలం లమ్మసింగి, చింతపల్లి-1, లోతుగెడ్డ, కొమ్మంగి, చింతపల్లి-2, చింతపల్లి-3, చౌడుపల్లి-1, చౌడుపల్లి-2, కిటుముల, కొత్తపాలెం-1, కొత్తపాలెం-2, బెన్నవరం సచివాలయాల పరిధిలో గ్రామాలను, అలాగే జికెవీధి మండలంలో సంకాడ, దేవరాపల్లి, జికెవీధి-1, జికెవీధి-2, వంచుల, సీలేరు, గుమ్మిరేవుల, మండిగెడ్డ గ్రామాల్లోనూ, అలాగే కొయ్యూరు మండలం యు.చీడిపాలెం, బంగారంపేట-2, కొయ్యూరు, డౌనూరు, కంఠారం, అంతాడ, రేవళ్ల సచివాలయం పరిధిలో ఉన్న గిరిజన గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి విస్తృతంగా పర్యటిస్తున్నారు. 108 రోజుల్లో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి పాడేరు నియోజవర్గంలో 24 వేల, 6 వందల గృహాలకు స్వయంగా వెళ్లి నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి గిరిజనతో మమేకం అయి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అలాగే ప్రభుత్వం వారికి ఇస్తున్న సంక్షేమ పథకాల వివరాలను లబ్దిదారులకు వివరిస్తూ గడప గడపకు మన ప్రభుత్వంలో రికార్డు సృష్టించారనే చెప్పవచ్చు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి అదనంగా అల్లూరి సీతారామరాజు జిల్లా వైసిపి అధ్యక్షురాలుగా, అలాగే విశ్వవిద్యాలయం పాలకవర్గ సభ్యురాలుగా అలాగే హౌస్ కమిటీ సభ్యురాలుగా నియమించినా ఆయా కార్యక్రమాలకు, మధ్య మధ్యలో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రరాంభోత్సవాలకు, శంకుస్థాపనలకు వెళుతూ క్షణం తీరిక లేకుండా పార్టీ అధిష్టాణం ఆదేశాలు.. ప్రభుత్వ పరంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలు తుచా తప్పకుండా పాటిస్తూ నియోజకవర్గం అభివృద్ధికి.. గిరిజనుల సంక్షేమానికి ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అహర్నిశలూ శ్రమిస్తూ శభాష్ అంటూ పనిచేస్తూ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ముందుకు సాగుతున్నారు.

## సర్పంచ్ పీటా సింహాచలం నేతృత్వంలో ముగ్గుల పోటీలు



కొయ్యూరు, జనవరి14, ప్రభాతవార్త

సంక్రాంతిపండగ పర్వదినాన్ని పునస్కరించుకుని శనివారం మండలంలోని రాజేంద్రసపాలెంపంచాయితీ, సూరేంద్రపాలెంగ్రామంలో సర్పంచ్ పీటాసింహాచలం నేతృత్వంలో ముగ్గులపోటీలు నిర్వహించారు. ఈ సంధర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ-గ్రామాల్లో పండగ వాతావరణాన్ని తీసుకురావడంతోపాటు చూపరులకు వినోదాన్ని, మహిళలమద్య ఆరోగ్యకరపోటీతత్వాన్ని పెంపొందించే సదుద్ధేశ్యంతో ఈ పోటీలను నిర్వహించినట్టు తెలిపారు. కాగా ఈ పోటీల్లో మొదటిబహుమతి ఒకదండగంగాభవాని, ద్వితీయబహుమతి కాకరిహేమదుర్గ, తృతీయబహుమతి ఈరోజురామలక్ష్మి సాధించగా, ఆరుగురికి కన్సలేషన్ బహుమతులుగా చీరలు అందించినట్టు ఆమె వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు మిరియాలరాజుబాబు, పెద్దలు ఎస్‌కెబిఖాన్, సవిర్లసత్యనారాయణ, కాకరచిన్నారావు తదితర గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## సింహగిరిపై సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న ముత్తంశెట్టి మహేష్, గోసుల రామారావు

7వ పేజీ తరువాయి

గోసుల రామారావు పాల్గొని అత్యంత భక్తి శ్రద్ధలతో శ్రీస్వామి వారికి విశిష్ట పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సింహాద్రి నాథుడు ప్రతినిధిగా గోవింద రాజస్వామి అమ్మవార్లకు విశేష అభిషేకాలు అర్చనలు గావించారు.

## ప్రశాంతి పార్క్‌లో భోగి పండుగ సంబరాల్లో కుటుంబ సమేతంగా రొంగలి

విశాఖపట్నం, జనవరి 14, ప్రభాతవార్త

ధనుర్మాసం సందర్భంగా శనివారం భోగి పండుగ నేపథ్యంలో విశాఖలోని మురళీనగర్ ప్రశాంతి పార్క్‌లో ఘనంగా సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యలమంచిలి నియోజకవర్గం పరిశీలకులు, వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం కుటుంబ సమేతంగా సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శృంగవరపుకోట, కొత్తవలస రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

## తెలుగువారింట కాంతినింపే సంక్రాంతి

7వ పేజీ తరువాయి

తోరణాలతో ఇళ్లను అందంగాతీర్చిదిద్దుకుని ఇష్టదైవాలను పూజించుకుంటారు. ఈక్రమంలోనే సంక్రాంతి వేడుకల్లో గ్రామాల్లో హరిదాసు, గంగిరెద్దు, కొమ్మదాసరి, జంగందేవరలు వంటి వారు సంక్రాంతి వేడుకల్లో ప్రధాన పాత్ర పోషిస్తుంటారు.అలాగే సంక్రాంతి రోజున ముఖ్యమైనప్రధాన ఘట్టం పితృదేవతలను పూజించడం. ఆరోజు సంక్రాంతి శుభగడియల్లో ఆ వంశానికి చెందిన పితృదేవతలను పూజిస్తూ, వారికి పప్పు, బియ్యం, వివిధ రకాల కూరగాయలు, ఆకులురలతో బ్రాహ్మణులకు పోత్తర్లు అందజేసి, పితృదేవతల ఆశీర్వాదాన్ని కోరుతారు. తెలుగురాష్ట్రాల్లో సంక్రాంతి రోజుల్లో ఇది ప్రధాన ఘట్టంగా చెప్పుకోవచ్చు. ఇదే సందర్భంలో ఇంటిలో ప్రతీ ఒక్కరూ నూతన వస్త్రాలు ధరించడంతో పాటు కొత్త అల్లుడితో ఇల్లని సందడి చేసుకుంటాయి. సాయంత్రం వెలుగొట్టే సంక్రాంతి సంబరాలను నిర్వహించడం ద్వారా ఆ గ్రామాల్లో శోభాయమానాన్ని తెచ్చిపెడుతుంటాయి. అయితే ఈ సంక్రాంతి రోజుల్లో ప్రధాన భూమిక పోషించే వివిధ వ్యక్తుల గురించి పరిశీలించుకుంటే హరిదాసు, ఉదయం సంంధే హరిలోరంగ హరి అంటూ శ్రీహరి గాదలు కీర్తిస్తూ, ఇంటిముందుకు వచ్చి ఆ ఇంటివారి క్షేమసమాచారాలతో దీవిస్తూ, వారందించిన ఉపయోగాలను ఆనందంగా స్వీకరిస్తూ, శ్రీహరార్పణమంటూ ఆశీర్వదనాలు అందిస్తుంటారు. అలాగే కొమ్మదాసరులు కూడా చెట్టుకొమ్మలను భుజాన వేసుకుని పాటలుపాడుతూ, అందరిని ఆనందింప చేస్తుంటారు. పూర్వపురోజుల్లో అయితే ఇలాంటి కొమ్మదాసరులు గ్రామాల్లో ఆటపట్టించేవారు. అయితే మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అంతా ఫ్యాషన్ మయం కావడంతో వారు కూడా కాలానుగుణంగా వృత్తిమారిస్తూ పోతున్నారు. అయితే తమని నెరోజులు పాటు కీర్తనల పాడుతూ, తమదంపరారస్త్వంగా వస్తున్న ఈ వృత్తిని కాపాడుతుంటున్నావాని. వేరేమయంల్లో చిన్నదిగు సామాన్యులు అమ్ముకుంటూ కాలంవెల్లదీస్తున్నామని పాలన్న అనే కొమ్మదాసరి ఆవేదన వ్యక్తంచేశారు. ఇలాంటి పరిస్థితుల్లో సర్వారూపాలు చక్కనైన జీవితాన్నిప్రసాదించాలని, ప్రజల క్షేమం కోరే తమను తమక్షేమం కోసం చర్యలు చేపట్టాలని కోరుతున్నాడు. అలాగే బుడబుక్కలవాడు సంక్రాంతి కళలారుల్లో బుడబుక్కల వాడు అత్తుఁతాఅంటూ అందుకునేవాడు. ఇతడు పారిపోయేదిలో సంచరిస్తూ, గ్రామంలో కట్టుబాట్లకు ఇబ్బంది లేకుండాదేవత్మకు చేసేవాడుకాదు, వారి పంటకు కాపాలాదారుడుగా ఉండేవాడు. అదే కోవకు చెందుతారు జంగందేవర. శివనామ స్మరణతో శివుని ఆకృతితో శంఖానాదాల శబ్దాలతో ప్రజానికానికి శుభపలుకులను, సంచరిస్తుంటారు. ఇక ముఖ్యంగా చెప్పుకోవలసింది గంగిరెద్దు వారు. ఈ గంగిరెద్దు వారు సంధ్యాసమయాల్లో ఇంటింటికి తిరుగుతూ, అమ్మగారికి దండంపెట్టు, అయ్యగారికి దండం పెట్టు అంటూ భవసన్నల వేత దండాలుపెట్టిస్తూ, ప్రజల క్షేమాన్ని కోరుతూ, సన్నాయివాయిద్యాలు వాయిస్తూ సింహాద్రుపన్నను స్తుతిస్తూ, స్వయం పాకం స్వీకరిస్తూ, ఇంటిల్లిపాదిని దీవించేవారు. ఎవరెమైన చేసినా మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతూ, ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించుతూ, అందరూ సుఖసంతోషాలతో జీవించాలన్నదే అందరి అభిమతంగా ఉంటుంది. అయితే రానురాను మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా నూతన పోకడలు చోటు చేసుకుంటుండంతో పలువోట్ల సంక్రాంతి సంబరాలు నామమాత్రంగానే సాగుతుండగా, మరికొన్నిచోట్ల సాంప్రదాయాలను కొనసాగుతున్నాయి. ఇంకా సంక్రాంతికమునకే రోజు వచ్చే కనుమపండుగ కూడా అన్ని వర్గాలు భక్తి శ్రద్ధలతోనిర్వహించుకుంటారు. కాకి కూడా కనుమరోజు స్నానమాచరిస్తుందన్నది నానుడి. కనుమరోజున కొన్ని వర్గాలు మత్స్యమాంసాలను స్వీకరిస్తూ, ఆనందంగా గడుపుతుంటారు.

## చీకటి జీవో నెం. 1 భోగి మంటల్లో దగ్ధం

7వ పేజీ తరువాయి

అవలంబిస్తున్న అసమర్థ పాలన విధానాలను తిప్పికొట్టడానికి ప్రజలందరు సిద్ధం కావాలని మాజీ మంత్రి కిడారి శ్రావణ్‌కుమార్ పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొర్రా తులసీరావు, మండల ప్రధాన కార్యదర్శి సూర్యకాంతం బాకురు సర్పంచ్ బాకురు వెంకటరమణరాజు, దారెల సర్పంచ్ పాండురంగ స్వామి, అండిభ సర్పంచ్, తమర్ల సత్యనారాయణ, స్థానిక ఎంపీటీసీ కొమ్ము రమ టీడీపీ నాయకులు సోమరెడ్డి, కొండలరావు, సురేష్, కుమార్, అరకు అసెంబ్లీ ఐటీడీపీ కోకన్వీనర్ శివ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## సింహగిరిపై భక్తజన సంద్రం

7వ పేజీ తరువాయి

ఎద్దుల బళ్లు, నివాసాలు, దూడబసవన్నలు, హరిదాసులు, బొమ్మల కొలువు, కోలాటం, తప్పెటగుళ్ళు, ఏర్పాటు చేశారు. సింహాద్రినాదుడు ఆలయం విశేష అలంకరణలతో తీర్చిదిద్దారు.

వైదికంగా విశిష్టమైన పండుగ భోగి –స్వాత్మానందేంద్ర స్వామి


సింహాచలం పుణ్యక్షేత్రంలో సంక్రాంతి సంబరాలు ప్రారంభమయ్యాయి. భోగి మంటలతో వేడుకలకు శ్రీకారం చుట్టారు. నాలుగు రోజుల పాటు సాగే సంక్రాంతి సంబరాలను విశాఖ శ్రీశారదాపీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి ప్రారంభించారు. భోగి మంటల వద్ద దేవస్థానం పండితులు పూజలు నిర్వహించారు. మంటల్లో పిడకలు వేసి సంబరాలను ప్రారంభించారు. అనంతరం వరహాలక్ష్మీ నృసింహస్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వాత్మానందేంద్ర స్వామి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సామాన్యుల పండుగగా అభివర్ణించారు. భోగి పండుగకు వైదికంగా, పౌరాణికంగా విశిష్టత ఉందని అన్నారు. పల్లె సంప్రదాయాలను పాటిస్తూ పట్టణ ప్రాంతాల్లోను వినోదాలను పండుగలను జరుపుకోవడం ఆనందదాయకమని తెలిపారు. సింహాచలం దేవస్థానం ప్రతి ఏటా సంక్రాంతి సంబరాలను నిర్వహించడం అభినందనీయం అన్నారు. భగవంతుని అనుగ్రహం, తమ గురువుల స్వరూపానందేంద్ర స్వామివారి ఆశీస్సులు ప్రతి ఒక్కరి పైనా ఉండాలని స్వాత్మానందేంద్ర స్వామి ఆకాంక్షించారు. రైతులు బాగుండాలని, పాడిపంటలతో తెలుగు రాష్ట్రాలు సస్యశ్యామలంగా కళకళలాడుతూ ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. ఆయా కార్యక్రమంలో సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు, దినేష్‌రాజ్, దొడ్డి రమణ, శ్రీదేవివర్మ, సువ్వాడ శ్రీదేవి, ప్రత్యేక ఆహ్వానితులు వందనపువడ పాల్గొన్నారు.

## అన్నవరంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

7వ పేజీ తరువాయి

సాంప్రదాయంగాఘనంగా నిర్వహించారు. వేద పండితులు, ఆలయ ప్రధాన అర్చకుడు కోట శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు శ్రీస్వామి అమ్మవారిని మంగళ వాయిద్యాల నడుమ తోడుకొని వచ్చి కళామండపం వద్ద ఉన్న సింహాసనంపై ఆసీనులు గావించి తపోవనం స్వామిజీ వేదపండితులు ఆలయ అర్చకులు స్వామి అమ్మవార్లకు విగ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించి తదుపరి పూజా కార్యక్రమాలు నిర్వహించి తదుపరి ప్రతిపాదు నియోజకవర్గ శాసనసభ్యులు వర్తన పూర్ణచంద్రప్రసాద్ తపోవనం స్వామిజీ, దేవస్థానం కార్యనిర్వాహణాధికారి సత్యనారా యణమూర్తి, చేతుల మీదుగా భోగిమండలను వెలగించి సంక్రాంతి సంబరాలు ప్రారంభించారు. ముందుగా శ్రీ సత్యదేవుని సన్నిధికి విచ్చేసిన తపోవనం స్వామిజీ, కాకినాడ జిల్లా ప్రతిపాదు నియోజకవర్గం శాసనసభ్యులు వర్తన పూర్ణచంద్ర ప్రసాద్ వీరిని ఆలయ ఈవో సత్యనారాయణమూర్తి, దేవస్థానం పిఆర్‌ఓ దామోర వెంకట కృష్ణారావు, ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే వర్తన పూర్ణచంద్ర ప్రసాద్ ప్రతి సంవత్సరం శ్రీ స్వామివారి సన్నిధిలో పల్లె వాతావరణం ఉట్టిపడేలా సాంప్రదాయాలను అనుగుణంగా హరిదాసులు, ఎద్ద బండి, గంగిరెద్దులు, జంగమదేవరలు, వరినాట్లు, తాటిదెబ్బ, కోడిపుంజులు, కుమ్మరి నావ, ధాన్యం రాశి, పూరిగుడిసె, కొండపల్లి బొమ్మలు కోలాటం, ఇమన్న చూస్తుంటే సంక్రాంతి సెలవులు కావడంతో భక్తులు, గ్రామస్థులు, అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ స్వామివారిని దర్శించుకుని రామాలయం ఎదురుగా ఉన్న సంక్రాంతి సంబరాలను తిలకించి భక్తులు మాట్లాడుతూ ఈ సంక్రాంతి సంబరాలను ఎప్పుడు మా ఊర్లోలో తిలకిస్తూ ఉంటాం కానీ విచ్చన భక్తులకు సాంప్రదాయాలను పల్లెటూరు వాతావరణం, గుర్తుండి పోయేలా ఏర్పాటు చేసిన దేవస్థాన అధికారులకు,సిబ్బందికి , మా ధన్యవాదాలు అంటూ సంతోషం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో భక్తులు , గ్రామస్తులు, దేవస్థానం అధికారుల, ఏఈవో దామోర కృష్ణరావు, టెంపుల్ సూపర్డెంట్ రమణ, పిర్వో ఆఫీస్ పర్యవేక్షకులు పోల్నాటి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నాగిరెడ్డికి పండుగ శుభాకాంక్షలు



గాజువాక, జనవరి 14, ప్రభాతవార్త

రాష్ట్ర వైసీపీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మార్టుపూడి పరదేశి ఆధ్వర్యంలో గాజువాక నియోజకవర్గ శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి, జోనల్ కమిషనర్ సింహాచలంకి భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలియజేస్తూ గాజువాక నియోజకవర్గంలో ఉన్న ప్రజలందరూ కూడా ఈ సంక్రాంతి పండుగ కుటుంభ సభ్యులతో సరదాగా గడుపుకోవాలని గాజువాకలో ఉన్న ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు ఎమ్మెల్యే తెలియజేశారు. కార్యక్రమంలో పల్లా పెంటారావు, ములకలపల్లి వెంకటేశ్, పాము రామశాస్త్రీ, భరత్ తదితరులు పాల్గొన్నారు

## వైఎస్సాఆర్ విండ్‌బాల్ టోర్నమెంట్ ప్రారంభం

గాజువాక, జనవరి 14, ప్రభాతవార్త



సంక్రాంతి సందర్భంగా గాజువాక హైస్కూల్ గ్రౌండ్స్‌లో 3 రోజుల పాటూ 14, 15, 16 తేదీల్లో వైఎస్సా ఆర్ విండ్‌బాల్ టోర్నమెంట్ వార్డు కన్వీనర్ పల్లా సురేష్ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా గాజువాక నియోజకవర్గ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, ఉమ్మడి విశాఖ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శ్రీమతి పల్లా చినతల్లి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పెబ్బిలి రవికుమార్, రాష్ట్ర మైనార్టీ సెక్రటరీ ఎండీ గౌస్, 67వ వార్డు నాయకులు చిత్రాడ అప్పారావు, పల్లా పోలిపిల్లి, అధిపాక దాలిరాజు, మురాల భైభారత్, కామినాయుడు, సత్యనారాయ, వెంకటేశ్, కనక, బాబ్జి, మధు, సోమేశ్, లక్ష్మీ, హైస్కూల్ రోడ్డు యూత్ పాల్గొన్నారు.

## జ్ఞాననికేతన్ హైస్కూల్ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

### పాఠశాలకు లక్ష రూపాయలు ఫర్నిచర్ నిమిత్తం అందజేత



విశాఖపట్నం, జనవరి 14, ప్రభాతవార్త

జ్ఞాననికేతన్ హైస్కూల్ నందు 10వ తరగతి (ఇంగ్లీషు మీడియం) ఉత్తీర్ణులంతా వి ఫ్రైడ్ హోటల్ (డాబాగార్డెన్స్)లో కలుసుకొని చంద్రునికి ఒక నూలు పోగులాగ చదవు చెప్పి ఉన్నత విద్యార్థులంతా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులని తగువిధంగా సన్మానించుకుని చిరుకానుకగా తమ పాఠశాలకు లక్ష రూపాయలు ఫర్నిచర్ నిమ్మిత్తం అందజేశారు. ఇది పాతిక సంవత్సరాలు పూర్తి అయినా పాఠశాలతో తమకి ఉన్న అనుబంధాన్ని మరియు తోటి విద్యార్థుల్లో తమపై తమకున్న స్నేహాన్ని తెలియజేశారు.

## చిన్నారులకు సామూహిక భోగిపండ్లు, బొమ్మలకొలువు

### ప్రాచీన సాంస్కృతి వారసత్వ పండుగలను కాపాడుకుందాం -పండుగలు ఐక్యతకు ప్రతిరూపాలు

విశాఖపట్నం, జనవరి 14, ప్రభాతవార్త



నెహ్రూ యువ కేంద్ర, శ్రీ గాయిత్రి వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమీ రూపాఉల విశాలాక్షి చారిటబుల్ ట్రస్ట నిర్వహణలో ప్రకృతి చికిత్సలయం మహారాణిపేట ఆవరణలో శనివారం చినా న్నరులకు భోగి సందర్భంగా సామూహిక భోగి పళ్ళు పోసే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన డాక్టర్ ఎస్ శ్రీలక్ష్మీ , మహిళలందరూ కలసి బొమ్మలకు పిల్లలకు హారతులు ఇచ్చి భోగి పళ్ళు పోసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ ప్రాచీన సంస్కృతి వారసత్వ పండుగలను ఆధునిక యుగములో కూడా నిర్వహించాలని నిర్లక్ష్యం చేయరాదని అన్నారు. సంక్రాంతి తెలుగువారికి పెద్ద పండుగ అని, అ పండుగ కోసము పట్నంప్రాంత ప్రజలు గ్రామీణ ప్రాంతాలకు చేరుకోదని మూడు రోజులపాటు భోగి, సంక్రాంతి, కనుమ ఘనంగా నిర్వహిస్తారని అన్నారు. ముఖ్యమంగా ఇది రైతుల పండుగ అని కొత్త ధాన్యముతో ధనలక్ష్మీ ని ఇంటికి ఆహ్వానించి పొంగళ్ల తోటి బంధువులకు మిత్రులకు రకరకాల పిండి వంటలతోనూ అలరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ చాతుర్య, ఆర్ రాజలక్ష్మీ, కామేశ్వరి, జె లక్ష్మి, టి గిరిజ, మంగవేణి, నళిని దేవి, జానకి, రేఖ, లలిత, అరుణ, క్షీరాబ్ధి దుతి, సాయి ఆముక్త, జ్యోతిక చంద్రిక , డాక్టర్ ఎస్ లక్ష్మీనారాయణ ఎస్ యజ్ఞ నారాయణ, రాజీవ్ గాంధీ మానవసేవ జాతీయ అవార్డు గ్రహీత రూపాకుల రవికుమార్, ఎస్ వహేష్, గేదెల శ్రీహరి, చిన్న శ్రీను, శంకర్రావు, వంశీ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## జిఒ నెం.1ని తక్షణమే రద్దు చేయాలని సిపిఐ ప్రదర్శన



జగదాంబ, జనవరి 14, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలతో విడుదల చేసిన జిఒనెం.1ని పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ విశాఖ జిల్లా సమితి ఆద్వర్యంలో శనివారం తెల్లవారుజామున జివిఎంసి మహాత్మా గాంధీ విగ్రహం వద్ద భోగిమంటలో జిఒ ప్రతులను తగులబెట్టారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు మాట్లాఉతూ ప్రతిపక్షాల ఉ సభలు, సమావేశాలు, రోడ్డుషోలు,ద్రర్శను నిర్వహించరాదన్న నెపంలతో బ్రిటిస్‌కాలం నాటి చట్టాన్నిజిఒ. నెంబర్ 1ని పేరిట విడుదల చేసిందని, ఇది అత్యంత హేయమైన చర్యగా విమర్శించారు. ఇటీవల జిఒను సవ్ చేస్తూ సిపిఐ అత్యున్నత న్యాయస్థానలో ప్రజా వ్యాజ్యం వేయగా విచారణ చేపట్టనకోర్టు జిఒ 23 వరకు నిలుపుదల చేయాలని ఆదేశించిన అంశం ప్రస్తావిస్తూ ఇఇ జగన్ ప్రభత్వానికి చెంపపెట్టని, ఇప్పటికైనా జొఒను పూర్తిగా రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి హోదాలో జగన్‌మోహన్‌రెడ్డి పరదాలు కట్టుకుని ఏప్రాంతం వెళితే ఆ ప్రాంతం ఇబ్బందులు కలిగించినా ఫరవాలేదా అని ప్రశ్నిస్తూ రాజ్యాంగం కల్పించిన హక్కులు కాలరాస్తున్నారని ఇటువంటి అప్రజాస్వామ్య ప్రజా వ్యతిరేక బిల్లును తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార వ్యవర్గ సభ్యులు ఎ.విమల, ఎస్‌కె.రెహమాన్, పి.చంద్రశేఖర్, సిఎన్‌క్షేత్రపాల్ నాయకులు ఎస్మురళీ, జి.కాసులరెడ్డి, ఎ.దేముడమ్మ, బిబి, ఎన్.నాగభూషణం, పి.గోవింద్, యు.నాగరాజు, కె.లక్ష్మణరావు, సిహెచ్ కాసుబాబు, బి.చిరంజీవి, ఎ.రవి, సందీప్,కె.ప్రసాద్, ఎన్.అప్పన్న, పిఎ రాజు, టి.వి.రావు, పి.వి.రావు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యం అందించాలి

### : జిల్లా అధ్యక్షుడు నరవపైడిరాజు

జగదాంబ, జనవరి 14, ప్రభాతవార్త



కెజిహెచ్ సూపరింటెండెంట్‌గా డాక్టర్ పట్నాల అశోక్ కుమార్‌ను విశాఖ జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ యక్షుడు నరవ పైడిరాజు, జిల్లా అధ్యక్షుడు నరవ పైడిరాజు, ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ వెంపటాపు నూకరాజు ఆధ్వర్యంలో డా.అశోక్‌కుమార్‌ను శనివారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా అధ్యక్షులు తుంపాల గణేష్ విశాఖ గౌరవ అధ్యక్షులు చల్లపల్లి అప్పలరాజు, ప్రధానకార్యదర్శి దేవగుప్తరమేష్ కోశాధికారి గోవాడ సురేష్‌కుమార్, యువజన అధ్యక్షులు కోడూరు గణపతిరావు, సిటీ కోశాధికారి పతివాడ రామకృష్ణ గులిమినారాయణరావు, మల్లువలస నారాయణరావు కెజిహెచ్ సూపరింటెండెంట్ డా.అశోక్‌కుమార్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నరవపైడిరాజు మాట్లాడుతూ భవిష్యత్‌లో ప్రజలందరికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. తప్పకుండా ప్రతిరోగికి మెరుగైన వైద్యం అందించాలన్నదే నా లక్ష్యం అని హామీ ఇచ్చారు.

## వైభవంగా త్యాగరాజు ఆరాధనోత్సవాలు

జగదాంబ, జనవరి 14, ప్రభాతవార్త




కళాభారతిలో వైభవంగా జరుగుతున్న త్యాగరాజ ఆరాధనోత్సవాలు నాలుగోరోజున యుఎస్‌ఎ, బిలాయి, బెంగుళూరు,చెన్నై, రాజమండ్రి, కాకినాడ, విశాఖపట్నం, విజయనగరం ప్రాంతాల నుంచి 198 మంది కళాకారులు పాల్గొన్నారు.ఇందులో 30 నిమిషాల సమయంలో ఆరు కచేరీలు, 15 నిమిషాల కచేరీలు3, పదినిమిషాల కచేరీలు 63, మొత్తం 72 కచేరీలు జరిగాయి. షణ్ముఖప్రియా బృందం వయోలిన్ కచేరిని కళాకారులు చిన్నవారైనా అత్యంత అద్భుతంగా వాయించి వారి ప్రతిబను తెలుపుతూ వారి గురువుకు మంచి గుర్తింపును తెచ్చారు. సాయంకాలం జరిగిన సీనియర్స్ కచేరీల్లో రాజమండ్రి నుంచి వచ్చిన అయ్యగారి సత్యప్రసాద్ వీణ కచేరి ఆద్యంతం అందరిని ఆకట్టుకుంది. వారితో పాటు వారి సతీమణి అయ్యగారు రాజయలక్ష్మీ కూడావీణపై సహకరించి వాయించి అందరిమన్ననలు పొందారు.అలాగే డాక్టర్ ద్వారం త్యాగరాజు గాత్ర కచేరి అధ్యంతం ఉన్నస్థాయిలో చేసి అందరి మెప్పు పొందాడు. సాకేత్ పంతుల అమెరికా నుంచి వచ్చి అటుగాత్రంలోనూ వయోలిన్‌కకూ ప్రతభ కలిగినీ కళాకాఉరులు ఈ రోజు రాత్రి 30 నవిషాల కచేరీలు చేసి మన కళలను అమెరికాలో కూడా ప్రాచుర్యం చేస్తూ నేడు ఇక్కడ చేసినగాత్రకచేరి అత్యంతశైభవంగా ఉండి దరి మన్ననలు పొందారు.చివరిగా డాక్టర్ పంతుల రమ గాత్రకచేరి అత్యంత ఉన్నతస్థాయిలో ఉండగా, ఇంతకుముందు గానం చేసిన సాకేత్ (అమెరికా) వయోలిన్‌పై సహకరిం శభాష్ అనిపించుకున్నాడు..రేపటి కచేరీలు యధావిధిగా ఉదయం ఏడు గంటలకే ప్రారంభమవుతాయని అందరూసమయానికికే వచ్చి పాల్గొని పొడి శ్రీరామచంద్ర ప్రభువు త్యాగరాజ స్వాములు ఆశీర్వచనం పొంది వెళ్ళాల్సిందిగా కోరారు.

## వృద్ధులపై వన్‌టౌన్ సిఐ ఔదార్యం



జగదాంబ, జనవరి 14, ప్రభాతవార్త

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని వన్‌టౌన్‌లో గల శ్రీస్వామి వివేకానంద స్వచ్ఛంద సంస్థలో ఉన్న వృద్ధులకు వన్‌టౌన్ సిఐ రేవంతమ్మ,ఎస్ఐలు కొత్త బట్టలను, బియ్యాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆమె ఆశ్రమంలోగల వృద్ధుల ఆరోగ్య పరిస్థితుల గురించి, వారి యోగక్షేమాలను అడిగి తెల్సుకున్నారు. అనంతరం సంస్థ నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో పాల్గొని వృద్ధులకు అన్నదానం చేసారు. తాము కూడా వివేకానంద భక్తులమేనని, అవకాశం ఉన్నంతవరకు ఈ అనాధుల సేవలో పాల్గొంటామని అమె తెలిపారు. సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు వన్‌టౌన్ పోలీస్ శాఖవారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## అంబరాన్ని అంటిన భోగి సంబరాలు



పద్మనాభం, జనవరి 14 ప్రభాతవార్త

మండలంలోని ప్రతి గ్రామంలో ప్రతి పల్లెలో మండలం మొత్తం గ్రామీణ వాతావరణం కాబట్టి శనివారం వేకువజాము నుండి భోగి మంటలతో పూర్తి పండగ వాతావరణం ఏర్పడింది. ప్రతి పల్లిలో ప్రతి ఇంటి గుమ్మం ఎదుట రంగవల్లులతో అందంగా అలంకరించుకొని పల్లె సంక్రాంతి పండక్కు ముస్తాబయ్యింది. భోగి, సంక్రాంతి పండుగ పురస్కరించుకొని మండల స్థానిక ఎంపీపీ కే రాంబాబు, జెడ్పిటిసి ఎస్ గిరిబాబు, వైఎస్సార్ పార్టీ మండల అధ్యక్షుడు కే లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి అమజూరి అప్పారావు మండల ప్రజానీకానికి శుభాకాంక్షలు తెలియజేశారు. పాండ్రంగి జిల్లా పరిషత్ స్కూల్ వద్ద సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. బాల బాలికలు నృత్యాలతో గీతాలతో అందరినీ అలరించారు. తర్వాత గ్రామ పెద్దలు, నాయకులు, జెడ్పి స్కూలు ఉపాధ్యాయులు కలిసి ఆడవాళ్లకు, బాలికలకు రంగవల్లులు పోటీలు నిర్వహించారు. తర్వాత సంక్రాంతి ప్రో కబడ్డీ పేరుతో 28 గ్రామాల నుంచి వచ్చిన కబాడ్డీ జట్టుల్లో శనివారం నుంచి మూడు రోజులు పాటు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి పిఎసిఎస్ చైర్మన్ అమూజురి అప్పారావు, స్థానిక సర్పంచ్ పల్లి ఝాన్సీ మహేష్, ఇన్‌చార్జ్ ఎంపిటీసీ పిన్నింటి రమణ, ప్రశాంత్ బాబు, వైఎస్సార్ పార్టీ కన్వీనర్ పాలూరి అప్పలనాయుడు, బంక నారాయణప్పడు జడ్పీహెచ్ స్కూల్ చైర్మన్ శిడం నారాయణప్పుడు, ఎంపి యుపి స్కూల్ చైర్మన్ చందర్రావు, నాయకులు టైలరు అప్పలరాజు, పాండ్రంగి సన్యాసిరావు, కొండలరావు, జగ్గారావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చిల్లపేటలో సంక్రాంతి సంబరాలు

భీమునిపట్నం, జనవరి 14, ప్రభాతవార్త



భోగి పండుగ సందర్భంగా మాజీ మంత్రి భీమిలి శాసనసభ్యులు అవంతి శ్రీనివాస్ రావుకి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ వార్డు ప్రజలంతా ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆ దేవుని ప్రార్థించుకుంటూ రెండో వార్డ్ చిల్లపేట గ్రామంలో వార్డు ఇన్‌చార్జ్ శిల్లా కరుణాకర్ రెడ్డి, వార్డు అధ్యక్షులు, చిల్లా భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో భోగిమంట వేయడం అనంతరం మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ పోటీల్లో మొదటి స్థానంలో తాడి కావ్య (చిట్టివలస) గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు జనరల్ సెక్రెటరీ చిప్పాడా వెంకటేష్, శిల్లా వంశి రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ సరగడ శివాంజనేయరెడ్డి, సీనియర్ నాయకులు బింగి హరికరణ్ రెడ్డి, సీనియర్ నాయకులు చిల్లా బాబాయ్ రెడ్డి, విద్యార్థి విభాగ నాయకులు నమ్మి లక్ష్మణ్, మునకాల ఆదినారాయణ, జీరు శివారెడ్డి (ఎక్స్ ఆర్మీ), చిల్లా సూరినరసయ్య రెడ్డి, దెక్కత శ్రీనివాస్ రెడ్డి, చిల్లా సూరిబాబు, జీరు రాము, చిల్లా రామసూరి, చిల్లా రాము, నేదురి శ్రీను(ఎక్స్ ఆర్మీ), చిల్లా కృష్ణ (ఎక్స్ ఆర్మీ), చెట్ల శ్రీను, చిల్లా సూర్యనారాయణ, సరగడ నాగిరెడ్డి, సిరపు శ్రీరాములు, ఏరుసు అప్పారావు, పీతల రాజారావు, బోర రామారావు, చెట్ల ఎల్లాయ్య రెడ్డి, చేట్ల నర్సి, చెట్ల ఎర్రయ్య రెడ్డి, సచివాలయ సిబ్బంది, వార్డు వాలంటీర్స్ తదితర స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ : వైస్ ఎంపీపీ పాండ్రంగి శ్రీను

ఆనందపురం జనవరి 14 ప్రభాతవార్త



యువత క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆనందపురం మండల ఉపాధ్యక్షులు పాండ్రంకి శ్రీను పేర్కొన్నారు. శనివారం గిడిజాల పంచాయితీ దిబ్బడిపాలెం గ్రామంలో తన సొంత నిధులతో లక్ష యాభై వేలు రూపాయలు ఖర్చు చేసి క్రీడా మైదానాన్ని తయారు చేశారు. ఈ మైదానంలో క్రికెట్ పోటీలను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా యువకులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ క్రీడల ద్వారా శారీరిక మానసిక ఆరోగ్యం కలుగుతుందన్నారు. విద్యార్థి దశలో విద్యతో పాటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవా లన్నారు. యువత క్రీడల్లో రాణిస్తే ఆరోగ్యంతో పాటు ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా మంచి పనులపై దృష్టి పెట్టాలన్నారు. క్రీడల అభి వృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. సంక్రాంతి సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. వైఎస్ఆర్‌సిపి మండల పార్టీ ఉపాధ్యక్షులు కోరాడ ముసలి నాయుడు సర్పంచ్ శినగం అప్పలరాజు గ్రామ నాయకులు యువకులు పాల్గొన్నారు.

## జీవో నెం.1 రద్దు చేయాలి: సిఐటియు

భీమునిపట్నం, జనవరి 14, ప్రభాతవార్త



భీమిలి సిఐటియు జోన్ కమిటీ ఆధ్వర్యంలో సేవ్ విశాఖ స్టీల్ ప్లాంట్ జీవో నెం.1 రద్దు చేయాలని, రవాణా టాక్స్ రద్దు చేయాలి, ముఖ్యంగా విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ వెంటనే ఆపాలని, ప్రతి ఒక్కరూ నివేదించాలని, విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కుని ట్విట్టర్ ఫేస్బుక్ వాట్సాప్‌లో ప్రజలందరూ భాగస్వామి అవ్వాలని ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాలని, ప్రభుత్వ రంగ సంస్థలు ఉంటేనే భవిష్యత్తు తరాలకి మనుగడ ఉంటుందని, పలు జీవోలను భోగిమంట సందర్భంగా తగరపువలస సిఐటియు ఆఫీసు వద్ద దగ్నం చేశారు. ఈ కార్యక్రమం సిఐటియు భీమిలి జోన్ అధ్యక్ష కార్యదర్శులు ఆర్ఎస్ఎన్ మూర్తి, రవ్వ నర్సింగరావు ఆధ్వర్యంలో జరిగింది. భీమిలి జోన్ సిఐటియు నాయకులు ఎస్. అప్పలనాయుడు, భాగం లక్ష్మి, సిహెచ్ అప్పారావు, కర్రి రాము, అన్న బత్తుల నర్సింగరావు, కృష్ణ, కెవిపిఎస్ నాయకులు సోం వెంకట్ చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీఅయ్యప్ప స్వామి వారి విగ్రహం ఏర్పాటుకు విరాళం



పాడేరు, జనవరి14,ప్రభాతవార్త


శ్రీ అయ్యప్ప స్వామి పవిత్ర మకరజ్యోతి దర్శనం నాడు అయ్యప్ప స్వామివారి దివ్యాశీసులతో అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంలో పాడేరులో కొలువైయున్న శ్రీ ఉమానీలకంటేశ్వరస్వామివారి దేవాలయంలో అయ్యప్ప స్వామివారి విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి విగ్రహ ఏర్పాటుకు ముందుకు వచ్చిన భక్తులు సాధనాల గోపినాయుడు, ఈశ్వరమ్మ దంపతులు చేతులమీదుగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి దంపతులు రూ.20,000 విరాళం అందించారు. ఆలయ ప్రధాన అర్చకులు రామం పంతులు, ఆలయధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు, రమాదేవి దంపతులు, ఆధ్యాత్మిక సేవబృంద, ఆలయ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటరత్నం, ఉపాధ్యక్షులు కొట్టగుల్లి రామారావు, కొట్టగుల్లి రమేష్ నాయుడు, శోభా అప్పన్న దొర, దేశిది బాబురావు, కోశాధికారి పాలసీ బాలన్న మాస్టర్ సత్యవరపు సోమిరాజు, సంయుక్త కార్యదర్శులు సిద్దనాటి కొండలరావు, కొట్టగుల్లి పోతురాజు, దాసరి నాగు, జవ్వాది శ్రీను భక్తులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని ఆటో ఢీ... ఇరువురికి తీవ్ర గాయాలు

నక్కపల్లి, జనవరి 14 ప్రభాతవార్త



మండలంలోని ఉపమాక గ్రామానికి వెళ్లే దారిలో గుర్తు తెలియని ఆటో ఢీకొట్టిన సంఘటనలో ఇరువురు తీవ్రంగా గాయపడ్డారు. శనివారం మధ్యాహ్నం మండలంలోని జానకయ్యపేటకు చెందిన మొల్లి సత్తిబాబు, అప్పలరాజులు బైకుపై గ్రామానికి వెళుతుండగా ఉపమాక వద్ద ఎదురుగా వస్తున్న ఆటో బలంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో సత్తిబాబు, అప్పలరాజుకు తీవ్రగాయాలయ్యాయి. గాయపడిన వారిని నక్కపల్లి 30 పడకల ఆసుపత్రికి తరలించగా పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో తుని ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించినట్లు ఎస్ఐ శిరీషా తెలిపారు. ప్రమాదానికి కారణమైన ఆటో కోసం గాలిస్తున్నమని తెలిపారు.



## ముగిసిన మేలు కొలుపు

నక్కపల్లి, జనవరి 14 ప్రభాతవార్త

మండలంలోని చినదొడ్డిగల్లు గ్రామంలో నెలగంట పెట్టినప్పటి నుంచి మేలుకొలుపు కార్యక్రమాన్ని భక్తులు నెల రోజులుపాటు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ప్రతీ రోజు తెల్లవారు జామున నగర సంకీర్తన, భక్తిగీతాలతో నిర్వహించారు. ఈ మేరకు శనివారం ఈ మేలుకొలుపు సందర్భంగా ఘనంగా కార్యక్రమాన్ని చిన్నారుల వేషాలతో పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. గ్రామ పెద్దలు, వివిధ సంఘాలు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో భోగి

నక్కపల్లి, జనవరి 14 ప్రభాతవార్త



భక్తి శ్రద్ధలతో భోగి పండుగను మండలంలోని పల్లెల్లో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. శనివారం తెల్లవారు జామున వీధుల్లో సందడి వాతావరణం నెలకొంది. ప్రధానంగా చిన్నారులు భోగి కర్రలను సిద్ధంచేసి, మంటలు వెలిగించి నృత్యం చేశారు.

## కొత్త ఆలోచనలకు నాంది భోగి : జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర



**ముంచంగిపుట్టు, జనవరి 14 ప్రభాతవార్త**

పాత ఆలోచనలు భోగిమంటల్లో వేసి కొత్త ఆలోచనలకు నాంది పలకడమే భోగి పండుగ ప్రధానమైన ఉద్దేశమని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. మనలో ఉన్న ప్రతికూలతలను విడిచిపెట్టి నూతన ఉత్సాహంతో కొత్త అధ్యాయానికి తెర తీయాలన్నది ఈ పండుగ సారాంశం అని చెప్పారు. భోగి, సంక్రాంతి, కనుమ ప్రజలందరూ ఘనంగా జరుపుకుంటారని ముఖ్యంగా అన్నదాతల ముఖాల్లో చిరునవ్వులు తెచ్చేది ఈ తెలుగు పండుగ భోగి, సంక్రాంతి, కనుమ అని చెప్పారు. ముంచంగిపుట్టులో సుభద్ర స్వగృహం వద్ద శనివారం పెద్ద ఎత్తున భోగిమంటలు వేసి సరదాగా కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు బంధువులతో కలిసి నృత్యాలు ఆడారు. ఆంధ్రప్రదేశ్ అన్ని విధాలుగా ప్రగతి పథంలోకి దూసుకెళ్తుందని గతంలో పడిన కోవిడ్ ఇబ్బందులు, ఆర్థిక సమస్యలను తొలగిపోయి ఈ భోగి సంక్రాంతి నుంచి రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆమె తెలిపారు. దేశంలోనే అగ్రగాముల ఆంధ్రప్రదేశ్ నిలిచేలా ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రజలందరి మద్దతు ఉండాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజలందరికి సంక్రాంతి కనుమ శుభాకాంక్షలు తెలిపారు.

## అంతర్ జిల్లా చదరంగం పోటీలు

**చోడవరం, జనవరి 14 ప్రభాతవార్త**



సాకేత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్ జిల్లా చదరంగం పోటీలు స్థానిక ప్రేమ సమాజంలో నిర్వహించారు. ఈ పోటీలలో వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలు నాకౌట్ పద్ధతిలో జరిగాయి. స్థానిక ఆడమ్ స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న హేమంత్ అనే విద్యార్థికి ప్రథమ బహుమతి లభించిందని సాకేత్ ఫౌండేషన్ సెక్రటరీ పిల్ల ప్రకాష్ తెలియజేశారు. తదనంతరం బహుమతి ప్రధానోత్సవం స్థానిక చోడవరం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస రావు చేతుల మీదుగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ బర్లింగ్ రామ్, నరేష్ ఆర్క్ ప్రసాద్ ప్రేమ సమాజం రాజు తిరుపతిరావు విశ్వనాథం పాల్గొన్నారు.

## సంక్రాంతి సందర్భంగా క్రికెట్ టీం పోటీలు



**చోడవరం, జనవరి 14 ప్రభాతవార్త**

సంక్రాంతి సంబరాల్లో భాగంగా అంబేద్కర్ కాలనీ క్రికెట్ టీంలు పోటీలో పాల్గొంటున్నాయి. కెఎస్ఎన్ఎస్ రాజు మాజీ శాసనసభ్యులు అధ్యక్షతన నడుపూరు దేవుడు మాజీ ఎంపీటీసీ అంబేరురపురం వారి ఆధ్వర్యంలో మూడు రోజులు క్రికెట్ పోటీలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పూతి కోటేశ్వరరావు రాష్ట్ర తెలుగుదేశం బీసీ సెల్ ఉపాధ్యక్షులు ఉత్తరాంధ్ర బిసి కోఆర్డినేటర్, మాజీ కాలేజీ లెక్చరర్ నడుపూరి దేముడు మాస్టారు గోవాడ హైస్కూల్ హెడ్ మాస్టర్ నంది కోళ్ల అర్జునరావు మాస్టారు నరసింగరావు మాస్టారు టీం లీడర్స్ పాల్గొన్నారు. 80 మంది క్రీడాకారులకు మాజీ ఎమ్మెల్యే కెఎస్ఎన్ రాజు టీ షర్టులు అందచేశారు.

## జీవో నెం.1 రద్దు చేయాలని సిపిఐ డిమాండ్

**చోడవరం, జనవరి 14 ప్రభాతవార్త**



కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అనకాపల్లి జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద జీవో నెం.1 రద్దు చేయాలని కాపీలను భోగి మంటలో వేసి నిరసన వ్యక్తం చేశారు. భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూని చేసే పద్ధతిలో అధికార ప్రభుత్వం తీసుకున్న జీవో నెంబర్ ఒకటి సరైన కాదని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం.1ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బ్రిటిష్ ప్రభుత్వంలో జీవో నెం.1 ఉంటే మనకు స్వతంత్రం వచ్చేదా అని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ దేవుడు పిల్లి మాణిక్యం అప్పారావు జగదీష్ శ్రీనివాసరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హైడ్రోపవర్ ప్రాజెక్ట్ అనుమతులు, జీవో నెం.1 రద్దు చేయాలి :సిఐటియు

### భోగిమంటల్లో అనుమతి, జీవో కాపీలు దగ్ధం




**అరకులోయ, జనవరి 14 ప్రభాతవార్త**

అల్లూరి జిల్లా ఏజెన్సీలో గ్రీన్ ఎనర్జీ పేరుతో 15 వేల ఎకరాల పచ్చటి అడవిని, రిజర్వ్ ఫారెస్టును కార్పొరేట్ సంస్థ అదాని, శిరిడిసాయి ఎలక్ట్రికల్ లిమిటెడ్‌కి హైడ్రోపవర్ ప్రాజెక్ట్ పేరుతో అప్పగించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ భోగి మంటల్లో అనుమతి కాపీలను దగ్ధం చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.బాలదేవ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అదానీ గ్రీన్ ఎనర్జీకి సుమారు 75 వేల ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం కట్టబెడుతుందని, ఉద్యోగం ఉపాధి కల్పిస్తామని మాయమాటలు చెబుతున్నారే తప్ప నేటికీ అదానీ కంపెనీ గత ఎనిమిదేళ్లలో రెండు లక్షల పదివేల ఎకరాల భూమిని రాష్ట్రంలో పొందినప్పటికీ నేటికీ పరిశ్రమలు ఎక్కడ ప్రారంభించలేదని, ఉపాధి కల్పించలేదని అదే పరిస్థితి నేడు ఆదివాసి గిరిజన ప్రాంతంలో వస్తుందని అన్నారు. అడవి మొత్తం ధ్వంసం చేసే విధంగా, తమ వ్యక్తిగత అవసరాలకు వాడుకునే విధంగా, అడవిని నాశనం చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కుట్రని, కార్పొరేట్ సంస్థ చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకుంటామని అన్నారు. ఐదో షెడ్యూల్ ఏరియాలో ప్రైవేట్ కార్పొరేట్ కంపెనీలకు ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టరాదని సుప్రీంకోర్టు తీర్పులున్నప్పటికీ వాటిని ధిక్కరించి హైడ్రోపవర్ ప్రాజెక్ట్‌ను కార్పొరేట్ కంపెనీలకు అప్పగిస్తూ 2022 డిసెంబర్ 20న రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించిన నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఐదో షెడ్యూల్ ఏరియాలో గ్రామసభ ఆమోదం లేకుండా, గిరిజన సలహా మండలి (టి.ఏ.సి) తీర్మానం లేకుండా కార్పొరేట్ కంపెనీలకు అప్పగిస్తూ క్యాబినెట్ ఆమోదం పొందిన నిర్ణయం చట్ట వ్యతిరేకమైనదని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఏకపక్షంగా గత రెండు సంవత్సరాల నుండి హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం దొంగచాటుగా టూరిస్ట్‌ల పేరుతో సర్వే నిర్వహించారని గిరిజన హక్కులు చట్టాలను ఐదో షెడ్యూల్ నిబంధనలను పరిశీలించకుండా ఏకపక్షంగా చాకచక్యంగా అదాని శిరిడి సాయి కంపెనీలకు హైడ్రో పవర్ ప్రాజెక్టు పేరుతో 2021 డిసెంబరు 21న ఆగమేఘాలపై అనుమతులు జారీ చేయడం, కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలియజేయడంతో ఉద్దేశపూర్వకంగానే ఆదివాసి సంపదను కొల్లగొట్టడానికి జరుగుతున్న చర్యగా భావిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవో ఎంఎస్ నెం.1 తక్షణమే రద్దు చేయాలని జాతీయ రాష్ట్ర పంచాయితీ రహదారుల్లో నిరసనలు సభలు ర్యాలీలు నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధం తీవ్రతరం చేయడం కోసం జీవో నెం.1 తీసుకొచ్చిందని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు మగ్గన్న గిరిజన సంఘం నాయకులు జగన్నాథం, గోపాల్, అర్జున్, మొంగు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ నివాళి

**పాడేరు, జనవరి14, ప్రభాతవార్త**



అరకు నియోజకవర్గం పెదబయలు మండలం పెదకొడపల్లి పంచాయితీ బురదమామిడి గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నాగేశ్వరావు తల్లి పాంగి పాల్గో గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న అరకు నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ బురదమామిడి గ్రామానికి చేరుకుని పాంగి పాల్గో పార్థివ దేహాన్ని పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపం వ్యక్తం చేశారు. ధైర్యంగా ఉండాలని ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ధైర్యంగా ఉండాలనీ మాజీ మంత్రభరోసా ఇచ్చారు. మాజీ మంత్రి వెంట దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, అరకు అసెంబ్లీ ఆర్గనైజర్ సెక్రటరీ కర్ర అచ్చిబాబు, మండల టీడిపి యువ నాయకులు తాంగుల మహేశ్వరరావు, త్రినాథ్, మురళిరాజు తదితరులు పాల్గొన్నారు.

## భోగి మంటల్లో జీవో నెం.1 కాపీలు

**పాడేరు, జనవరి14,ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెం.1కి వ్యతిరేకంగా భోగి మంటల్లో జీవో నెం.1 కాపిని తగలబెట్టాలని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం పిలుపులో భాగంగా పాడేరు నియోజకవర్గం మండల అధ్యక్షులు కుడి రాంనాయుడు ఆధ్వర్యంలో సైకో పోవాలి సైకిల్ రావాలి అని ప్లకార్డులు పట్టుకొని జీవో నెం.1 భోగిమంటల్లో తగలబెట్టారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహణ కార్యదర్శి కోడా వెంకట సురేష్ కుమార్, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి కొట్ట గుల్లి రమేష్ నాయుడు, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి గంగ పూజారి శివకుమార్ ఐటిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బుద్ధ జ్యోతి కిరణ్ మండల రైతు సంఘం అధ్యక్షులు కిలో రాధాకృష్ణన్ నాయుడు గండేరు పారిజాతం(గిరి) తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మణ కుటుంబ సభ్యులకు మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పరామర్శ



**అరకులోయ జనవరి 14 ప్రభాతవార్త**

అరకు నియోజకవర్గం అరకువేలి మండలం కొత్త బల్లుగుడ పంచాయితీ కేంద్రంలో సమర్థి లక్ష్మణ అనారోగ్యంతో బాధపడుతూ తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ కొత్తభల్లుగుడ గ్రామంలో చేరుకుని లక్ష్మణ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపి మనోధైర్యాన్ని నింపారు. ఏ సమస్య ఉన్నా తమదృష్టికి తీసుకురావాలని ధైర్యంగా ఉండాలని మాజీ మంత్రి భరోసా ఇచ్చారు. మాజీ మంత్రి వెంట దారెల సర్పంచ్ పాండురంగ స్వామి, అరకు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలు భోగ భాగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలి : ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

**అరకులోయ జనవరి 14 ప్రభాతవార్త**



ప్రజలందరూ భోగ, భాగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని అరకులోయ శాసనసభ్యులు చెట్టి పాల్గుణ అన్నా రు. శనివారం అరకులోయ నియోజకవర్గ పరిధిలోని హుకుంపేట మండలంలో భోగి సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, ఫోన్లో విలేకరులతో మాట్లాడుతూ ప్రజలందరికి భోగి, సంక్రాంతి, కనుమ, ముక్కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో గిరిజనులందరూ నిత్యం ఆనందంగా, తమ కుటుంబ సభ్యులతో గడపాలని ఆకాంక్షించారు. పండుగలను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో గిరిజన ప్రాంతం అభివృద్ధి బాట పట్టిందని, మౌళిక సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి గిరిజన నుండి విశేష స్పందన లభిస్తుందని చెప్పారు. ఏ గ్రామానికి వెళ్ళిన గిరిజనులందరూ తమకు ఘన స్వాగతం పలుకుతూ, వైసిపీ వెంటే తామున్నామని చెబుతున్నారన్నారు. రాష్ట్ర ప్రజలందరూ సంతోషంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి ఉద్దేశమని చెప్పారు.

## పండుగ సైతం కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

### పాడేరు ఐటీడీఏ పీవో రోణంకి గోపాలకృష్ణను సరెండర్ చేయాలి



**పాడేరు,జనవరి 14 ప్రభాతవార్త**

పాడేరు ఐటీడీఏ పీవో రోణంకి గోపాలకృష్ణను సరెండర్ చేయాలని, ఐటీడీఏ గేట్ ముందు రిలే నిరాహార దీక్ష 27వ రోజుకు చేరుకుంది. రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్న సందర్భంగా కన్వీనర్ కూడ రాధాకృష్ణ, కో కన్వీనర్ ప్రభుదాస్ మాట్లాడుతూ పండుగ సైతం నిరాహార దీక్షలు సాగుతున్నాయని తాము చేస్తున్న పోరాటానికి న్యాయం జరిగేంత వరకు ఉద్యమం ఆపేది లేదని విద్యార్థుల మరణాలు అరికట్టేందుకు అధికారులు రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటని, గిరిజన విద్యార్థులు చనిపోతే మాకెందుకులే అన్నంత ధీమాగా వ్యవహరిస్తున్నారని, తక్షణమే ప్రభుత్వం స్పందించి విద్యార్థుల మరణాలు అరికట్టేందుకు గిరిజన విద్యార్థుల వరస మరణాలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, తక్షణమే హెల్త్ అసిస్టెంట్ ఆశ్రమంలో నియమించాలని, గిరిజన ఆశ్రమ విద్యార్థులు మరణాలు అరికట్టేందుకు శాశ్వత పరిష్కార మార్గం చూపాలని, ప్రజా సంఘాలతో సమావేశం ఏర్పాటు చేయాలని పెదబయలు తహసీల్దార్ ఆత్మహత్యకు రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణకు ఆదేశించాలని, బాధ్యులు ఎంతటి వారైనా కఠినంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి, సంఘాలు ప్రజా సంఘాల మీడియా ప్రతినిధులను గిరిజన విద్యా సంస్థల్లో ప్రవేశాన్ని నిరాకరిస్తూ గిరిజన సంక్షేమ ముఖ్య కార్యదర్శి జారీ చేసిన సర్క్యులర్ తక్షణమే రద్దు చేయాలని, ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమం మరింత తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ప్రజా సంఘాల వేదిక కన్వీనర్ కూడ రాధాకృష్ణ, కో-కన్వీనర్ ప్రభుదాస్, నాయకులు చిన్నరావు, బత్తిరి నరేష్, కంబిడి లతకూమరి, తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో సంక్రాంతి సంబరాలు

**పీఎం పాలెం, జనవరి 14 ప్రభాతవార్త**



శిల్పారామం, విశాఖపట్నం నందు డా.ఆడమ్స్ హాస్పిటల్, ఐవిఎఫ్ సెంటర్ వారి సహకారంతో నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాలు-2023లో భాగంగా శనివారం భోగి పండుగ సందర్భంగా సాయంత్రం 6గం.కు ఆశ్రిత కూచిపూడి నాట్యనికేతన్ ఆముదాల వలస వారిచే ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారని శిల్పారామం పరిపాలనాధికారి టి.విశ్వనాథన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మకర సంక్రాంతి సందర్భంగా ఆదివారం 15న శ్రీ సిద్ధేంద్రయోగి నాట్యాలయం, విశాఖపట్నం వారిచే ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడునని తెలిపారు.

## భూసమేతుని ఆలయంలో ఘనంగా గోదాదేవి, రంగనాధుల కళ్యాణం



**మాధవధార, జనవరి 14 ప్రభాతవార్త**

విశాఖ అప్పయ్యనగర్ ఆర్ అండ్ బి కూడలి అప్పయ్యనగర్ మర్రిపాలెం ఎన్‌హెచ్-5 వద్ద గోదాదేవి రంగనాధుల కళ్యాణం శ్రీ భూ సమేత విజయ వెంకటేశ్వర స్వామి ఆలయంలో దేవా దాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా వేద మంత్రాలు నడుమ సాంప్రదాయ బద్ధంగా శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని విశేషంగా అలంకరించి విశేష పూజలు అర్చనలు పూలంగి సేవ ఘనంగా నిర్వహించారు. అనంతరం ధనుర్మాసవ్రతం ఆలయ ప్రధాన అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి ఆలయ ఆవరణలో బొమ్మల కొలువు విశేషంగా అందరినీ అలరింప చేసింది. ఆలయ కార్య నిర్వహణ అధికారి కీర్తి శ్రీనివాసరావు, ఆలయ ప్రధానార్చకులు నంబాలఅప్పల నారసింహం, వేణుగోపాలచార్యులు (గోపి), శ్రీను, చంద్రమౌళి మహిళలు భక్తులు కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

**మాధవధార, జనవరి 14 ప్రభాతవార్త**



మాధవధార కలింగ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. మాధవధార కోదండ రామాలయం ఆవరణలో మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపొందిన మహిళలకు ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ముఖ్య అతిథులుగా విచ్చేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు పేడాడ రమణకుమారి, 50వ వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్, 50వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సనపల వరప్రసాద్, 50వ వార్డు బిజెపి అధ్యక్షురాలు తమ్మినేని పద్మజ అందజేశారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు పేడాడ రమణకుమారి మాట్లాడుతూ మాధవధార ప్రాంతంలో కలింగ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. విశాఖ నగరంలో మాధవధార ప్రాంతం ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుందని అన్నారు. అటువంటి మాధవధార గ్రామానికి అసోసియేషన్ సభ్యులు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. అసోసియేషన్ అధ్యక్షులు నంబాల ఈశ్వరరావు ఆర్థిక సహాయంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. మాధవధార కళింగ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నంబాల ఈశ్వరరావు, సనపల శ్రీకాంత్, అన్నెపు తారక రవికుమార్ సనపల వెంకటరావు, సనపల భాను ప్రకాష్, సనపల హరిబాబు, పేడాడ మని, సనపల లక్ష్మీకాంత్, సనపల సీతారాం పాల్గొన్నారు.

## మాజీ మంత్రి అయ్యన్న ఇంట భోగి పండుగ





**నర్సీపట్నం జనవరి 14 ప్రభాతవార్త**

మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఇంట భోగి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా జిఒ నెం.1 కాపీలను భోగి మంటల్లో వేశారు. అనంతరం అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు, నియోజకవర్గ నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు అందరికీ భోగి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సైకో ప్రభుత్వం ఈ నూతన సంవత్సరంలో ఇంటికి సాగనంపాలని, యువతకు భరోసా కల్పించే చంద్రబాబునాయుడు అధ్వర్యంలో ప్రభుత్వాని ఏర్పాటు చేసుకోవాలని, అందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అయ్యన్న సతీమణి పద్మావతి దంపతులు, కోడలు సువర్ణ, మనుమడు, మనుమరాళ్లు, ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## భోగి వేడుకల్లో ఎమ్మెల్యే గణేష్



**నర్సీపట్నం జనవరి 14 ప్రభాతవార్త**

నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ శనివారం భోగి మంటను వెలిగించి సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు. భోగి సంబరాల్లో ఎమ్మెల్యే గణేష్ కుటుంబ సభ్యులతో కలిసి భోగి మంటలు వేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ భోగి పండుగ భోగభాగ్యాలను కలిగించాలన్నారు. నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే సతీమణి కళావతి, కుమారులు పాల్గొన్నారు.

## ఘనంగా గోదాదేవి కళ్యాణం



**కోటవురట్ల, జనవరి 14 ప్రభాతవార్త**

మండలంలోని కైలాసపట్నం గ్రామంలో రాజగోపాల స్వామి వారి ఆలయంలో వద్ద శని వారం తెల్లవారు జామున వేదమంత్రాలు నడుమ భోగి సందర్భంగా గోదాదేవి కళ్యా ణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రతీ ఏటా భోగి రోజున గోదాదేవి అమ్మవారి కళ్యాణం చుట్టుపక్కల గ్రామాల ప్రజలు నిర్వహిస్తుంటారు. ఈ మేరకు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోటవురట్ల జడ్పిటిసి ఉమాదేవి దంపతులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కళ్యాణ్ కార్యక్రమా నికి వైసిపి మండల నాయకులు సిద్దాబత్తుల సత్యనారాయణ, మాజీ సర్పంచ్ నాగేశ్వరరావు, కోటవురట్ల ఎంపీడీవో చంద్రశేఖర్ దంపతులు, ఆలయ ధర్మకర్త కక్కిరాల మణికుమారి, భక్తజనులు పాల్గొని పూజలు నిర్వహించారు.

## రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో తిమ్మాపురం క్రీడాకారులకు పతకాలు

**నక్కపల్లి, జనవరి 14 ప్రభాతవార్త**



గుంటూరు జిల్లా రేపల్లెలో జనవరి 11, 12, 13 తేదీల్లో నిర్వహించి రెండవ ఏపీ స్టేట్ టైక్వాండో కొరిగి, పూమ్సే ఛాంపియన్‌షిప్ రాష్ట్రస్థాయిలో రాణించారు. ఈ ఏడాది నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో అడ్డరోడ్ టైక్వాండో క్లబ్‌కు చెందిన తిమ్మాపురం గ్రామానికి చెందిన ఆరుగురు క్రీడాకారులు పాల్గొన్నారు. అనకాపల్లి జిల్లా టైక్వాండో ఇన్‌చార్జి జగదీష్ ఆధ్వర్యంలో ఆడారు. ఈ పోటీలో ఒకనికి బంగారు పథకం, నలుగురికి రజిత పథకాలు సాధించారు. సీనియర్ విభాగంలో రెడ్డి రామ్‌చరణ్ బంగారు పథకం సాధించగా క్యాడిట్ విభాగంలో హేమంత్, దుర్గా ప్రసాద్, జాహ్నవి, ప్రవల్లిక రజిత పథకాలు సాధించారు. వీరందరూ వచ్చే నెలలో జరగబోయే జాతీయస్థాయి టోర్నమెంట్లో పాల్గొంటారని తెలియజేశారు. రాష్ట్రస్థాయిలో రాణించేందుకు కృషిచేసిన కోచ్ డి.హేమంత్ కుమార్‌ని అభినందించారు. క్రీడాకారులందరూ జాతీయ స్థాయిలో కూడా పథకాలు సాధించాలని ఆశీర్వదించారు.

## కుందూరును సత్కరించిన గ్రామస్తులు



**నక్కపల్లి, జనవరి 14 ప్రభాతవార్త**

సంక్రాంతి సంబరాల్లో భాగంగా మండలంలోని బుచ్చిరాజుపేటలో గ్రామంలో మూడు రోజులపాటు నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను విజయ వంతంగా నిర్మించేందుకు కృషిచేసిన నక్కపల్లి ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు కుందూరు రాజును ఆ గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. మూడు రోజులు పాటు పోటీలకు న్యాయ నిర్ణేతగా రాజు వ్యవహరించారు. పీ.డీ. కుందూరు రాజును సర్పంచ్ కాళ్ల శ్రీనివాస్ గ్రామస్థులు, గ్రామ పెద్దలు ఆయన సేవలు పట్ల ఆనందం వ్యక్తం చేసి సత్కరించారు. క్రీడారంగానికి రాజు లాంటి వ్యక్తి ఉంటే ఆడాలనే కుతూహలం ప్రతి ఒక్కరిలో ఉంటుందని, అటువంటిరాజు మన ప్రాంతంలో ఉండడం మన అదృష్టమని సర్పంచ్ శ్రీను అన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడా కారులు, కోచ్‌లు, దీక్షిత్, కొర్రా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## భోగి మంటల్లో జీవో నెం.1 దగ్ధం.. పల్లెల్లో టిడిపి నేతలు నిరసన





**నక్కపల్లి, జనవరి 14 ప్రభాతవార్త**

ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కే రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిన జీవో నెం.1 తీరుపట్ల నిరసిస్తూ టిడిపి శ్రేణులు మండలంలోని పల్లెల్లో భోగి సందర్భంగా ఆ జీవో కాపీలను మంటల్లో దగ్ధం చేశారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు రాష్ట్ర పార్టీ మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత సారధ్యంలో మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో ఈ జీవో నెంబర్ వన్ కాపీలను దగ్ధం చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని డిఎల్ పురం డొంకాడ, గుడి చర్ల, దేవవరం నక్కపల్లి, పెద్ద తీనార్లతోపాటు జానకయ్య పేట, బంగారం పేట, వేంపాడులలో ఈ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, కురందాసు నూకరాజు, మెరుగు నాగేశ్వరరావు గోసల చిన్న తాతారావు, గోసాల శ్రీకాంత్, కొంద్రకాసులు, వైబోయిన వెంకటరమణ, అయినంపూడి అప్పలరాజు, పళ్ళ రాంబాబు, అల్లాడ తాతారావు, సన్యాసిరావు, రాము, మీసాల ఉమామహేశ్వరావు, అల్లు చంటి గింజల శ్రీను, తాతాలు, గండిపల్లి కాసులు, గరికన సింహాద్రి, పిక్కి గంగరాజు, కోదండరాం, తాతీలు, పిక్కి శ్రీను, మాజీ ఎంపీపీ దేవర సత్యనారాయణ, కొరిమి సూర్య గణేష్, జగదీష్, మాణిక్యంలు ఉన్నారు.

## పేదలకు నూతన వస్త్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గొల్ల బాబురావు





**ఎస్.రాయవరం, జనవరి 14, ప్రభాతవార్త**

వైకాపా సీనియర్ నాయకులు శ్రీపతిరాజు ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకుని పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు పేదలకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పండుగ ప్రతీ ఒక్కరికి ఆనందాన్ని, సుఖ సంతోషాలను కలగజేయాలని కోరుకుంటున్నామని జగనన్న పాలనలో ప్రతీ ఒక్కరు ఆనం దంగా జీవిస్తున్నారని, శ్రీపతిరాజు ఇలాంటి మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



## భీమిలిలో వేడుకగా సామూహిక భోగి

**భీమునిపట్నం, జనవరి 14, ప్రభాతవార్త**

భీమిలి బీచ్ పైలాన్ వద్ద వేడుకగా సామూహిక భోగి కార్యక్రమం నిర్వహించారు. పూర్తి సంప్రదాయ బద్ధంగా జరిగిన ఈ వేడుకల్లో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. భీమిలి ప్రెస్‌క్లబ్, ఫ్రెండ్స్ అసోసియేషన్ భీమిలి (ఫాబ్), శివాజీ సేన, హిందూ ధర్మ పరిరక్షణ సమితి, స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్, సాగర్ అసోసియేషన్ ఆఫ్ వాకర్స్, భీమిలి బంగారు వర్తక సంఘం, మిషన్ గ్రీన్ భీమిలి, భీమిలి పట్టణ ప్రముఖులతో కలసి భీమిలి భోగి నిర్వాహక కమిటీగా ఏర్పడి ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాన్ని నిర్వహించిన తరువాత యోగ చైతన్య ట్రస్ట్ గురువు వెంకటరమణ ప్రారంభోపన్యాసం చేస్తూ భోగి పండుగ గొప్పతనాన్ని ప్రజలకు వివరించారు. శుక్రవారం జరిగిన ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతులు అందించారు. భీమిలి పట్టణ పురోహితులను శాలువా కప్పి సత్కరించారు. పట్టణ ప్రముఖులు ముత్తంశెట్టి మహేష్, గంటా నూకరాజు, మైలపల్లి షణ్ముఖరావు, గాడు అప్పలనాయుడు, అనిల్ ప్రసాద్, కంటుభుక్త రామానాయుడుతో పాటు ప్రజలంతా కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

## ఘనంగా శృంగవరపుకోట ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు

**విశాఖపట్నం, జనవరి 14 ప్రభాతవార్త**

శృంగవరపు కోట నియోజకవర్గంలో శనివారం సంక్రాంతి సంబరాలను పురస్కరించుకుని శృంగవరపుకోట ప్రీమియర్ లీగ్ క్రికెట్ టూర్నమెంట్ జరిగింది. ఇందులో విన్నర్ ఎస్ఎస్ వారియర్స్ కాగా రన్నర్స్ రైల్వే స్టార్స్ నిలిచారు. బెస్ట్ బ్యాట్స్‌మెన్‌గా పిల్లా గణేష్, బెస్ట్ బౌలర్‌గా రైల్వే సాయిగా గెలుచుకున్నారు. ఈ క్రికెట్‌ను పురస్కరించుకుని ముఖ్య అతిధిగా వైఎస్సార్‌సిపి రాష్ట్ర కార్య దర్శి మురళీ యలమంచిలి నియోజకవర్గ పరిశీలకులు రొంగలి జగన్నాధం మాట్లాడుతూ నియోజకవర్గంలో క్రికెట్ జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని అందులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి క్రీడలు, యువతను ప్రోత్సహిస్తూ క్రీడాకారులకు అనేక వసతి సౌకర్యాలు కల్పిస్తూ ఈ రాష్ట్రంలోనే కాక దేశంలో కూడా మంచి పేరు రావాలని ప్రోత్సహిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు ట్రోఫీ, నగదు బహుమతి విన్నర్స్‌కి రూ.45,000, రన్నర్స్‌కి రూ.30,000, మిగిలిన క్రీడాకారులను కూడా ప్రోత్సహించే విధంగా నగదు బహుమతిని అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శృంగవరపుకోట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సింహాద్రి నాయుడు, మాజీ వైస్ ఎంపీపీ రమణ, ఇతర ముఖ్య నాయకులు, క్రీడాకారులు, క్రీడా అభిమానులు పాల్గొన్నారు.



# భోగి అంటే కొత్త ఆలోచనలకు నాంది

## సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 14:** పాత ఆలోచనలు భోగి మంటల్లో వేసి.. కొత్త ఆలోచనలకు నాంది పలకడం ఈ పండుగ ఉద్దేశమని, మనలోని ప్రతికూలతలను విడిచిపెట్టి నూతన ఉత్సాహంతో ముందుకు వెళ్దామని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను అందరం ఘనంగా జరుపుకుంటామని.. హైదరాబాద్‌లో కూడా సంక్రాంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయని తెలిపారు. శనివారం కెబిఆర్ పార్కు వద్ద భారత్ జాగృతి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్సీ కవిత సంప్రదాయంగా భోగి కార్యక్రమంలో పాల్గొని అందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ జాగృతి నుంచి భారత్ జాగృతిగా రూపాంతరం చెందాక మొదటి సంక్రాంతి వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. పల్లె వాతావరణాన్ని నగరానికి తీసుకొచ్చిన హైదరాబాద్ జాగృతి వారిని అభినందించారు. ఈ సందర్భంగా హారిదాసులు, ఇతర కళాకారులను కవిత సత్కరించారు. ఈ కార్యక్రమంలో హారిదాసులు, గంగిరెద్దులు తదితర కళారూపాలతోపాటు సంక్రాంతి పండుగ విశిష్టతను చాటిచెప్పే పలు సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

# రాష్ట్రంలో కరోనా తాజా కేసులు -1

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 14:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు బాగా తగ్గాయి. శనివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో ఒక్క పాజిటివ్ కేసు మాత్రమే నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,449పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 3527 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,83,35,966 మందికి కరోనా పరీక్షలు నిర్వ హించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,293మంది కోలుకోగా (99.51శాతం) శనివారం ముగ్గురు కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 45కు చేరింది. శనివారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో ఒక్క కరోనా పాజిటీవ్ కేసు నమోదైంది.

# యాసంగిలో ఇప్పటికే రెట్టింపైన సాగు

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త :** ప్రస్తుత యాసంగి సీజనకు సంబంధించి సాధారణ సాగు విస్తీర్ణం 47.85 లక్షల ఎకరాలు కాగా ఇప్పటి వరకూ 28.56 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు వేశారు. గత ఏడాది ఇదే సమయానికి సాగైన పంట విస్తీర్ణంతో పోలిస్తే ఈసారి రెట్టింపు కావడం విశేషం. గత ఏడాది ఇప్పటికి అన్ని పంటలూ కలిపి కేవలం 14.81 లక్షల ఎకరాల్లో మాత్రమే సాగైంది. సీజను ప్రారంభంలో అకాల వర్షాలు, వానాకాలం పంటల దిగుబడులకు సంబంధించిన కొనుగోలు కేంద్రాలు ఆలస్యంగా ప్రారంభించడం వంటి కారణాలతో యాసంగి సీజను ప్రారంభమైనప్పటి నుండి గత రెండు వారాల వరకూ నెమ్మదించగా, తదుపరి వేగం పుంజుకొంది.

# చైనా మాంజా గొంతుకు తగిలి చిన్నారికి తీవ్రగాయం

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), జనవరి 14, ప్రభాతవార్త:** ద్విచక్రవాహనంపై ఓ వ్యక్తి తన కూతురు కీర్తి(6)తో కలిసి వెళుతుండగా చైనా మాంజా ఆమె గొంతుకు తగిలి తీవ్రంగా గాయపడింది. ఈ ఘటన చైతన్యపురి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ మధుసూదన్ తెలిపిన వివరాల ప్రకారం.. వనస్థలిపురం కమలానగర్‌కు చెందిన వినయ్‌కుమార్ కూతురుతో కలసి నాగోల్ బ్రిడ్జిపై నుండి ద్విచక్రవాహనంపై వెళ్తున్నాడు. ఈ క్రమంలో బ్రిడ్జిపైన విద్యుత్ స్తంభానికి తట్టుకొని ఉన్న పతంగి మాంజా (దారం) బాలిక కీర్తి గొంతుకు బలంగా తగిలింది. ఈ క్రమంలో కీర్తి గొంతు కోసుకుపోయింది. తీవ్ర గాయాలపాలైన ఆ బాలికను స్థానిక ప్రైవేట్ ఆసుపత్రి ప్రథమ చికిత్స చేయించి తర్వాత మెరుగైన చికిత్స నిమిత్తం రెయిన్‌బో చిల్డ్రన్స్ ఆస్పత్రికి తరలించారు. కీర్తికి ఎలాంటి ప్రాణా పాయం లేదని ప్రస్తుతం ఐసీయూలో ఉందని వైద్యులు తెలిపారు. వినయ్‌కుమార్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# తెలంగాణ ఆచరిస్తే.. దేశం అనుసరిస్తుంది!

## బిఆర్ఎస్ సన్నాహక సమావేశంలో మంత్రి హరీశ్‌రావు

## ఇల్లెందు నియోజకవర్గం నుంచి 50వేల మంది జన సమీకరణ

## పండుగను వదిలి పనిచేస్తున్నాం.. బహిరంగ సభ పండుగలా ఉండాలి

**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఎనిమిదేళ్ల క్రితం ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రం పలు పథకాలు తీసుకొచ్చి ఆచరిస్తుంటే.. ఆ పథకాలకే పేర్లు మార్చి దేశంలోని పలు రాష్ట్రాలు అనుసరిస్తున్నాయని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖా మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. ఇల్లెందు మండలం బొజ్జాయిగూడెం సమీపంలోని సమ్మక్క-సారలమ్మ గద్దెల సమీపంలోని ఎస్ఎస్ గార్డెన్స్ లో శనివారం ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నిజయోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ నెల 18న ఖమ్మంలో జరిగే భారత్ రాష్ట్ర సమితి ఆవిర్భావ సభకు జన సమీకరణ కోసం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ ఉద్యమకారులతో పుట్టిన తెలంగాణ రాష్ట్ర సమితి ఇప్పుడు జాతీయ పార్టీగా ఆవిర్భవించిందన్నారు. రాష్ట్రం కాకుండా జాతీయ స్థాయిలో మనమే కీలక భూమిక పోషించే పరిస్థితి ఇప్పుడు ఏర్పడిందన్నారు. కల్యాణలక్ష్మి, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ లాంటి అద్భుత పథకాలను ఇప్పుడు దేశంలో పేర్లు మార్చి వాటిని అనుసరిస్తున్నారని తెలిపారు. చెప్పింది చేశాం. అన్ని సకాలంలో ఇచ్చామన్నారు. ఖమ్మంలో జరగబోయేది గొప్ప బహిరంగ సభ అని సంక్రాంతి పండుగ, వ్యవసాయ పనులు, క్రికెట్ మ్యాచ్‌లు ఉన్నా వాటిని వదిలి అందరం పార్టీ కోసం పని చేస్తున్నామన్నారు. 18న జరిగేది నిజమైన పండుగని అన్నారు. ఇల్లెందు ఎమ్మెల్యే 50 వేల మందికి తక్కువ లేకుండా జనసమీకరణ చేసుకోవాలని, ఎక్కువ ఉన్నా పర్వాలేదని, తక్కువ ఉండొద్దన్నారు. మన సత్తా, బలం, బలగం, ఢిల్లీదాక చాటి చెప్పాలన్నారు. పార్టీ తల్లిలాంటిదని, ఒకరిద్దరు పార్టీలో ఉంటూ పార్టీ నష్టం చేయాలని చూస్తే తల్లికి ద్రోహం చేసినట్టేనని హరీష్‌రావు అన్నారు. నాయకుడు లక్ష్యానికి పనిచేయాలని, పార్టీ ఇచ్చిన పని చేసినప్పుడే నాయకుని లక్షణాలు కనిపిస్తాయన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు స్థానం లేదని, డిపాజిట్ కూడా రాదని, ఎవరైనా బీజేపీ గురించి ఆలోచిస్తే నట్టేట మునుగుతారని అన్నారు. బొగ్గు బావుల అమ్మకానికి పెట్టిన బీజేపీకి మద్దతిస్తారా అని ప్రశ్నించారు. రాంగుండంలో ప్రధాని చెప్పిన తార్వత నాలగు గనులను అమ్ముకున్నారని విమర్శించారు. రైళ్లు, రైల్వే స్టేషన్లు, ప్రభుత్వ సంస్థలు, ఎల్ఐసీ లాంటివి కూడా ప్రవేటు పరం చేస్తున్నారని తెలిపారు. సింగరేని బచావో.. బీజేపీ హటావో నినాదంతో పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బీజేపీలోకి పోతామంటే ఆత్మహత్య చేసుకోవడమేనని స్పష్టం చేశారు. సీపీఐ, సీపీఎంలు కలిసి వస్తున్నాయని వారితో కలిసి రాష్ట్రంలో అన్ని స్థానాలు గెలవచ్చని తెలిపారు. బహిరంగ సభకు వచ్చే నాయకులు ఎవరూ కార్లలో రావొద్దని, కార్యకర్తలతో వారి వచ్చే వాహనాల్లోనే రావాలని సూచించారు. ఇల్లెందు ప్రభుత్వ ఆస్పత్రిని అప్‌గ్రేడ్ చేసి కావలసినన్ని నిధులు మంజూరీ చేయనున్నట్లు ప్రకటించారు.

**బొగ్గుట్ట బంగారు గుట్టగా తయారైంది : పువ్వాడ**

బొగ్గుట్ట ఎనిమిదేళ్ల కాలంలో బంగారు గుట్టగా తయారైందని, దానికి కారకులు కేసీఆరేనని రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. మున్సిపాలిటీకి రూ.25 కోట్లు, నియోజకవర్గంలోని 138 పంచాయతీలకు ఒక్కొక్క దానికి రూ.10 లక్షలు ముఖ్యమంత్రి అదనపు నిధులు మంజూరీ చేశారని గుర్తు చేశారు. మీ ఎమ్మెల్యే పట్టుపట్టి నిధులు తీసుకొస్తున్నారని, కొందరు పార్టీ అవకాశం ఇస్తే తల్లిలాంటి పార్టీకి ద్రోహం చేస్తున్నారని విమర్శించారు. ఉద్యమ స్ఫూర్తితో 2023లో చరిత్ర సృష్టించబోతున్నామని అన్నారు. బహిరంగ సభ ఒక గుర్తింపుగా మిగిలిపోవాలని ప్రతి కార్యకర్త గుర్తుంచుకోవాలన్నారు. బయటి పార్టీ నాయకులు, కార్యకర్తలు అవసరం లేదని, మన పార్టీ వారే ఎక్కువ అవుతారన్నారు.

**ప్రజా అవసరాలు తీర్చగల నాయకత్వం కావాలి : తుమ్మల**

దేశంలో అనేక రాజకీయ పరిణామాలు ఏర్పడుతు న్నాయని, ప్రజల అవసరాలు తీర్చగల నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. దేశ రాజకీయ చరిత్ర మలుపు తిప్పే పరిస్థితి వస్తుందని అన్నారు. దేశ ప్రజలు మనవైపే చూస్తున్నారని తుమ్మల



సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

తెలిపారు. ఇల్లెందు అభివృద్ధికి ఎంతో చేశామని, అనుగుణంగా ప్రజాస్పందన చూడాలన్నారు. అధినేతకు అండగా పనిచేయాలని తుమ్మల అన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అధ్యక్షత వహించగా, ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షుడు తాతా మధు, ఎర్రోళ్ల శ్రీనివాస్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, మహబూబాబాద్ జెడ్పీ ఛైర్మన్ ఆంగోత్ బింధు, రాయల శేషగిరిరావు, ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, వైస్ ఛైర్మన్ సయ్యద్ జానీపాషా, ఇల్లెందు మున్సిపాలిటీ, టేకులపల్లి, ఇల్లెందు మండలం, బయ్యారం, గార్ల, కామేపల్లి మండలాల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, జెడ్పీటీసీ సభ్యులు, బూత్ కమిటీ సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్లు, సోషల్ మీడియా సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అందని ఫీజురీయింబర్స్‌మెంట్

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** తెలంగాణలో స్కాలర్‌షిప్‌లు, ఫీ రీయింబర్స్‌మెంట్ సొమ్ము అందక సంక్షేమ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మూడేళ్లుగా సంక్షేమ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో 5 వేల కోట్ల రూపాయలకు పైగా బకాయిలు పేరుకుపోయాయి. దీంతో ఎస్సీ, ఎస్టీ, బిసి, ఇబిసి మైనార్టీ విద్యార్థుల చదువులు ముందుకు సాగడం లేదు. సంక్షేమ విద్యార్థులకు సంబంధించి గత రెండేళ్లకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల నిమిత్తం 2,900 కోట్ల రూపాయల మేర బకాయిలు పెండింగ్‌లో ఉన్నట్లు సంక్షేమ శాఖలకు చెందిన అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి. వీటితో పాటు, ఈ ప్రసుత్త 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇంత వరకూ ఒక్క పైసా కూడా విడుదల కాలేదు. 2020-21 నుండి ఇప్పటి వరకూ ఈ బకాయిలు దాదాపు 5 వేల కోట్ల రూపాయలకు పైగా పెండింగ్‌లో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. బకాయిలు లేకుండా పూర్తి స్థాయిలో ఫీజులు చెల్లించేందుకు అవసరమైన నిధులను వార్షిక అంచనా బడ్జెట్‌లో కేటాయించకపోవడంతో ప్రతీ ఏటా విద్యార్థులకు కష్టాలు తప్పడం లేదు. బడ్జెట్లలో కోత పెడుతుండడంతో ఏటా ఉపకారవేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెరిగి పోతున్నాయి. దీంతో కళాశాల యాజమాన్యాలు విద్యార్థులపై వత్తిళ్లు తెస్తున్నాయి. సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖల్లో ప్రత్యేక అభివృద్ధి నిధులు అందుబాటులో ఉండడంతో ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లకు పెద్దగా ఇబ్బంది ఉండడం లేదు. అయినా ఈ శాఖల్లో కూడా కోట్లాది రూపాయల మేర

> రూ.5 వేల కోట్లు దాటిన బకాయిలు
>
> మూడేళ్లుగా విడుదల కాని నిధులు
>
> యేటా పెరుగుతున్న బకాయిలు
>
> సంక్షేమ విద్యార్థులపై కళాశాలల ఒత్తిళ్లు

బకాయిలు ఉంటున్నాయి. కానీ వెనుకబడిన తరగతులు, మైనార్టీ, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు మాత్రం మరిన్ని కష్టాలు ఎదుర్కొంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 18 లక్షల మంది విద్యార్థులకు ఈ బకాయిలు చెల్లించాల్సి ఉండటంతో వాటి వసూలు కోసం సంబంధిత కళాశాల యజామాన్యలు వారికి ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వకుండా పెండింగ్ పెట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఫీజు చెల్లించకపోతే పరీక్షలకు హాజరు కానీయమని, సర్టిఫికెట్లు ఇవ్వబోమని బెదిరింపు ధోరణులకు పలు కళాశాల యాజమాన్యాలు పాల్పడుతుండడంతో విద్యార్థులు చదువులపై దృష్టి కేంద్రీకరించ లేకపోతున్నారు. మరోపక్క చదువులు పూర్తి అయి రెండేళ్లు అవుతున్నా ఫీజు రీయింబర్స్‌మెంట్ సొమ్ము విడుదల కాక పోవడంతో, వారికి కళాశాల యాజమాన్యాలు సర్టిఫి కెట్లు ఇవ్వక, పైచదువులకు వెళ్లలేక పలువురు సంక్షేమ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదు ర్కొంటున్నారు. కొందరు విద్యార్థుల తల్లిదండ్రులు గిన్నెలు, చెంబులు తాకట్టు పెట్టి బయట అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి ఫీజులు కడుతున్నారు. ఈ విధంగా తెచ్చిన అప్పులకు వడ్డీ పెరుగుతుండడంతో అది మరింత భారంగా తయారైంది.

# ఇక బాస్మతి రైస్‌కు నాణ్యతా ప్రమాణాలు

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త :** బాస్మతి బియ్యానికి కేంద్రం నాణ్యతా ప్రమాణాలను రూపొందించింది. ఇక నుండి వీటిని అమలు చేయడం తప్పనిసరి కానుంది. వినియోగదారుల నుండి వచ్చిన ఫిర్యాదుల మేరకు బాస్మతి బియ్యానికి ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నాణ్యతా ప్రమాణాలను రూపొందించింది.

> ఫిర్యాదులపై కేంద్రం నోటిఫికేషన్

ఈ ప్రమాణాలు ఈ ఏడాది అగస్టు 1వ తేదీ నుండి అమల్లోకి రానున్నాయి. దీనికి సంబంధించిఫుడ్ సేఫ్టీ అథారిటీ తాజాగా నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. వినియోగదారులకు నాణ్యమైన బాస్మతీ బియ్యం అందించేందుకు వీలుగా నియంత్రణ ప్రమాణాలు రూపొందించినట్లు సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ వెల్లడించింది.
ఒరిజినల్ బాస్మతి రకాలుగా బ్రౌన్ బాస్మతి బియ్య., మర పట్టించిన బాస్మతీ బియ్యం, మర పట్టించిన పారా బాయిల్డ్ బియ్యంను నోటిఫికేషన్‌లో పేర్కొంది. నాణ్యతా ప్రమాణాల ప్రకారం బాస్మతీ బియ్యానికి ఎలాంటి కృత్రిమ రంగులు, పాలిష్ పట్టినట్లు కనిపించేందుకు వాడే రసాయనాలు, కృత్రిమ పరిమళాలు వినియోగించ రాదని స్పష్టం చేసింది. అలాగే బాస్మతి బియ్యం గింజ 7 మిల్లీ మీటర్ల కంటే పొడవు ఉండాలని, వండిన తర్వాత అది సగటున 12 మిల్లీ మీటర్లుకు పెరగాలని పేర్కొంది. మర పట్టించిన బాస్మతి బియ్యపు గింజ పొడవు 6.61 మిల్లీ మీటర్లు ఉండి, ఉడికించిన తరువాత 12 మిల్లీ మీటర్ల కంటే పొడవు పెరగాలని నిర్దేశించింది. అంతేకాకుండా బాస్మతి బియ్యంలో తేమ, అమైలోజ్, యూరిక్ యాసిడ్ శాతం, సగం విరిగిపోయిన బియ్యం, నాన్ బాస్మతి రకాలు తదితర అంశాలను కూడా ఈ తాజా ప్రమాణాల్లో పొందుపరిచింది. ఈ ప్రమాణాల ప్రకారం ఇక నుండి వ్యాపారులు బాస్మతీ బియ్యానిన విక్రయించాల్సి ఉంటుంది.

# కొనసాగుతున్న చలి తీవ్రత

## 3 నుంచి 5 డిగ్రీల మేర పడిపోయిన ఉష్ణోగ్రతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 14:** ఉత్తరాది నుంచి వీస్తున్న చల్లని గాలులతో రాష్ట్రంలో తెలంగాణ వ్యాప్తంగా చలి తీవ్రత రోజురోజుకు పెరుగుతోంది. పల్లె,పట్టణాల్లో పొద్దుపోయే వరకు చలి వీడటం లేదు. మధ్యాహ్నం ఎండ కాస్తున్నా వణుకు పడుతున్న పరిస్థితులు నెలకొన్నాయి. సాయంత్రం 6 గంటల నుంచి ఉదయం 9 గంటల వరకు బయటకు రావాలంటే జనం గజగజ వణికిపోతున్నారు. వేకువ జామున రహదారులపై మంచుకురుస్తుండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రానున్న మూడు రోజుల పాటు తెలంగాణ వ్యాప్తంగా పొడి వాతావరణం ఉంటుందని వాతావరణ శాఖ ప్రకటించింది. రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా 3 నుంచి 5 డిగ్రీల మేర తగ్గనున్నాయని పేర్కొంది. ఆదిలాబాద్, కుమురంభీం, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, వికారాబాద్, రంగారెడ్డి,సంగారెడ్డి జిల్లాలకు ఎల్లో అలర్ట్‌ను జారీ చేసింది. ఈ జిల్లాల్లో చలిగాలులు మరింత పెరగనున్నాయని హెచ్చరించింది. ఈశాన్య దిశ నుంచి గాలులు గంటకు 4 నుంచి 6 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశం ఉందని పేర్కొంది. గడిచిన 24 గంటల్లో రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్‌లో 10.5 డిగ్రీలు,మెదక్‌లో 12.4 డిగ్రీలు,రామగుండం 14.8 డిగ్రీలు, హాకీంపేట, నల్లగొండ, హన్మకొండలో 15.8 డిగ్రీలు కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

# మాదకద్రవ్యాలకు కేరాఫ్‌గా మారుతున్న శివారు పారిశ్రామికవాడలు



**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** హైదరాబాద్ శివార్లలో గల పారిశ్రామికవాడలు రసా యన మాదక ద్రవ్యాలతో పాటు కల్తీ కల్తీ తయారీకి వాడే అల్ప్రాజోలం ఉ త్పత్తికి కేరాఫ్‌గా మారుతున్నాయి. శివార్లలోని ఘట్‌కేసర్‌లో గల పారిశ్రామికవాడలో కోటి రూపాయల విలువచేసే కెమికల్ డ్రగ్స్‌ను డైరక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డిఆర్ఐ) అధికారులు ఇటీవలే పట్టుకోవడం తెలిసిందే. ఈ ఘటనలో నిర్వాహకులు అరెస్టవ్వగా ఇందులో కెమిస్టులు (ఔషధాల తయారీ పరిశ్రమలో ఔషధాల రూపక ల్పనలో కీలకంగా వ్యవహరించే చిన్నపాటి శాస్త్రవేత్తలు) వుండడం సంచలనం రేపింది. అంతకు ముందు ఇదే తరహాలో మెదక్‌లోని జిన్నారంలో ఎపిడ్రిన్, కెటమైన్, మెఫిడ్రిన్ రకం మాదకద్రవ్యాలు తయారవుతుండగా డిఆర్ఐ అధికారులు పట్టుకున్నారు. ఇక్కడ వంద కోట్ల రూపాయల డ్రగ్స్‌ను పట్టుకోవడం సంచలనం రేపింది. ర సాయన డ్రగ్స్ తయారీ విషయం అలావుంచితే కల్తీ కల్లు తయారీకి అవసరం అయ్యే అల్ప్రాజోలం, డైజోఫాంలు కూడా పారిశ్రామికవాడలోని కొన్నిచోట్ల తయారవుతు ండడం విశేషం. శివార్లలోని పారిశ్రామికవాడల్లో రట్టవుతున్న డ్రగ్స్ తయారీపై సర్కారీ విభాగాలకు కనీస సమాచారం లేక పోవడం చెప్పుకోదగ్గ అంశం.

మాదకద్రవ్యాలు అంటే గంజాయి, కొకైన్, ఓపియం, ఎల్‌సిడి, హెరాయిన్, వంటివే అని అందరికి తెలిసిందే. అయితే వీటి తయారీ, రవాణా కష్టంగా మారడంతో కొందరు నేరగాళ్లు రసాయన డ్రగ్స్ వైపు మళ్లారు. వీటినే సింథటిక్ డ్రగ్స్‌గా పిలుస్తుంటారు. చాటుమాటుగా పారిశ్రామిక వాడల్లో మూతపడ్డ పరిశ్రమలలో వీటిని త యారు చేస్తుండడం గమనార్హం. ఎపిడ్రిన్, కెటమైన్, మెఫిడ్రిన్, ఎండిఎంఎ వంటి ఘాటైన, గంటల తరబడి మనిషిని నిషాలో వుంచగల డ్రగ్స్ ఇక్కడ తయారవుతుం టాయి. సాధారణంగా గంజాయి, ఓపియం (నల్లమందు) దేశంలోనే అనేకచోట్ల లభిస్తుంది. గంజాయి పంట గురించి తెలిసిందే. ఈ పంట నుంచి నాణ్యమైన సరుకును వేరుచేసి, దాన్ని మరింత నాణ్యతగా మారిస్తే తయారయ్యేది నల్లమందు. ఈ నల్లమందులో ఇంకొంత ఘాటైనది హెరాయిన్‌గా చెప్పాలి. దీంతో పాటు గసగసాల నుం చి హెరాయిన్ తయారు చేస్తుంటటారు. ఇదే సమయంలో కొకైన్, ఎల్ఎస్‌డి వంటివి కూడా వున్నా ఇవి ఇక్కడ లభించవు. ఇవన్నీ విదేశాల నుంచి రావాల్సిందే. ఇవి కూడా నాణ్యమైన గంజాయి, గసగసాల పంటల నుంచి తయారయ్యేవే. ఇవి కూడా మన దేశంలో సాగులో లేవని చెప్పాలి. అయితే గడచిన కొన్నేళ్లుగా డ్రగ్స్ మాఫి యాపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉక్కుపాదం మోపడంతో కొకైన్, ఎల్ఎస్‌డి, హెరాయిన్ వంటివి గతంలో లభించినంతగా లభించడం లేదని చెప్పాలి. అయితే గంజా యి సరఫరా మాత్రం ఆగడం లేదు. ఇదే క్రమంలో కొన్ని పారిశ్రామికవాడల్లో కొందరు చిన్నపాటి శాస్త్రవేత్తలు ఇంకొందరు ఫార్మసిస్టులతో కలిసి ఎపిడ్రిన్, కెటమైన్, మె ఫిడ్రిన్ వంటి డ్రగ్స్‌ను తయారు చేయసాగారు. కొన్ని రకాల జబ్బులకు వాడే కొన్ని రసాయనాలను కలిపితే తయారయ్యేవే ఈ మూడు రకాల మాదకద్రవ్యాలుగా చెప్పాలి. ఉదాహరణకు నిద్రపోవడానికి వాడే ఒక రకం మాత్రలు అధికమొత్తంలో వాడితే ప్రమాదం, ఈ మాత్రల్లో కొన్ని రకాల రసాయనాలు కలిపితే కొత్తరకం మాదక ద్రవ్యం తయారవుతుంది. ఈ క్రమంలో తయారవుతున్నవే ఎపిడ్రిన్, కెటమైన్, మెఫిడ్రిన్ వంటి మాదకద్రవ్యాలుగా

> కెమిస్టులు డ్రగ్స్ ఉత్పత్తిదారులుగా మారుతున్న వైనం
>
> రసాయన డ్రగ్స్ మొదలుకొని, కల్తీ కల్లు తయారీకి వాడే
>
> అల్ప్రాజోలం, డైజోఫాం వరకు అన్నీ ఇక్కడే ఉత్పత్తి

చెప్పాలి. వీటి తయారీని కేంద్రం చాలా కాలం క్రిత మే నిషేధించింది. అయినప్పటికీ కొందరు చిన్నపాటి సైంటిస్టులు, ఫార్మసిస్టులు కలిసి వీటిని అక్రమంగా తయారు చేస్తూ యువతను మత్తులో జోగేలా చేయసాగారు. ఈ రకం మాదకద్రవ్యాలను తీసుకోవడం వల్ల మొదట్లో కొంత హుషారుగా, మత్తుగా అనిపించినా ఆ తరువాత నీరసంగా మారిపోతుంటారు. దీర్ఘకాలంలో దీర్ఘకాలం లో అనేకరకాల జబ్బులకు గురవుతారు. చివరగా వున్నట్లుండి మరణాలు కూడా సంభవిస్తుం టాయి. కొకైన్, ఓపియం, హెరాయిన్‌తో పోలిస్తే రసాయన డ్రగ్స్ ధరలు కొంత తక్కువగానే వుండడం వల్ల కొందరు బానిసలుగా మారుతూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు.

**మూతపడ్డ పరిశ్రమలే సింథటిక్ డ్రగ్స్ తయారీ కేంద్రాలు**

ఇక రసాయన డ్రగ్స్‌తోపాటు కల్తీ కల్లు తయారీకి వాడే రసాయనాల తయారీకి పెద్ద కార్ఖానాలు కావాల్సిన అవసరం లేదు. శివార్లలోని పారిశ్రామికవాడల్లో మూతప డ్డ పరిశ్రమలు, ఎవరికి అనుమానం రాకుండా వుండే ప్రాంతాలు స్థావరాలుగా వుంటున్నాయి. ఈ కార్ఖానాలకు ఎలాంటి బోర్డులు వుండవు. ఆఖరుకు ఇక్కడ ఓ పరిశ్రమ వుందనే విషయం కూడా ఎవరికి తెలియదు. ఏదో ఓ చిన్నపాటి పరిశ్రమ పనిచేస్తుంది..అంటే చేస్తుంది... అనేలా వుంటుంది వ్యవహారం. పైన పటారం లోన లొటారం అన్నట్లుగా ఈ పరిశ్రమల్లో అంతా గుట్టుగా సాగిపోతుంటుంది. ఎవరికి అనుమానం రాకుండా రహస్యంగా ఔషధాల్లో వాడే రసాయనాలను దిగుమతి చేసుకుని, వాటిని మరింత రహస్యంగా మూడో కంటికి తెలియకుండా నిషిద్ధ సింథటిక్ డ్రగ్స్, కల్తీ కల్లుకు కావాల్సిన రసాయనాలను తయారు చేస్తున్నారు. వీటిని తయారు చేశాకా దేశ వ్యాప్తంగా అన్ని నగరాలతో పాటు ఆఖరుకు విదేశాలకు కూడా పలురకాల పేర్లతో ఎగుమతులు చేస్తున్నారు. తక్కువ ధరలతో తయారవుతున్న ఈ రసాయన డ్రగ్స్ వ ల్ల కొందరు స్మగ్లర్లు మన్యం పులి సినిమాలో విలన్ తరహాలో స్వల్ప వ్యవధిలో కుబేరులవుతున్నారు. అయితే వీరి వల్ల ఎందరో జీవితాలు నాశనం అవుతున్నాయి. ఈ తరహా పరిశ్రమలపై సర్కారీ విభాగాల నిఘా కొరవడడం శోచనీయంగా చెప్పాలి. జిన్నారం, ఘట్‌కేసర్ ఘటనల నేపథ్యంలో ఈ తరహా పరిశ్రమలపై ఆయా ప్రాం తాల పోలీసులతో పాటు సర్కారీ విభాగాలు మరింత కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం వుంది.

# విద్య విషయంలో సర్కారు విధానం ఏమిటి?

## పిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** తెలంగాణలో గడిచిన మూడు సంవత్సరాలుగా ఫీజు రీయంబర్స్‌మెంట్ ఇవ్వకపోతే పేద విద్యార్థులు ఎలా చదువుకుంటాని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి ప్రశ్నించారు. రూ.5300కోట్ల రూపాయల బకాయిలు ఇవ్వకుండా చదువు అయిపోయిన విద్యార్థులకు సర్టిఫికెటక్లు ఇవ్వకుంటే వారి భవిష్యత్తు ఏమిటన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ విద్యా విధానం పేదలకు విద్యను దూరం చేయడమేనా అంటూప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలతో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఉన్న ఫీజు రీయంబర్‌మెంట్ పథకాన్ని నీరు కారుస్తున్నారన్నారు. టిఆర్ఎస్ నుంచి బిఆర్ఎస్ అని పెట్టుకుని ఖమ్మంలో సభ పెడుతున్న కెసిఆర్ పేదల విద్య గురించి, ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిల గురించి ఏమి చెప్తారన్నారు. మూడు సంవత్సరాలుగా ఫీజు రీయంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు బకాయిలు ఉండ టం అంటే ఈ సర్కారుకు అసలు విద్య పట్ల చిత్తశుద్ధి ఉందా అంటూ ప్రశ్నించారు. తెలంగాణలో చేస్తున్న విద్యావిధానమే బిఆర్ఎస్ పెట్టి దేశమంతా అమలుచేస్తారా అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎన్నో త్యాగాలు చేసిన విద్యార్థులకు ప్రభుత్వంపై పోరాటం చేయడం పెద్దకష్టం కాదన్నారు.

# వారంలో గురుకుల నోటిఫికేషన్

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త :** సంక్షేమ గురుకులాల్లోని ఖాళీల భర్తీకి వచ్చే వారం నోటిఫికేషన్ విడుదల కానుంది. ఈ మేరకు దీనికి సంబంధించి తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్ రిక్రూట్‌మెంట్ బోర్డు కసరత్తును పూర్తి చేసింది. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ శాఖల గురుకులాల్లో ఖాళీలను గుర్తించిన ఆయా శాఖల అధికారులు మొత్తంగా 9,096 పోస్టులకు సంబంధించిన ప్రతిపాదనలు పంపించారు. వాటికి ఇప్పటికే ఆర్థిక శాఖ ఆమోదం తెలిపింది. తదుపరి అదనంగా 33 బిసి గురుకుల పాఠశాలు, 15 గురుకుల డిగ్రీ కళాశాలలు మంజూరు కావడంతో వాటికిగాను మరో 2,591 పోస్టులను కేటాయించింది. ఈ పోస్టులకు కూడా ఇటీవల ఆర్థిక శాఖ ఆమోదం తెలిపింది. మొత్తంగా ఈ 11,687 పోస్టుల భర్తీకిగాను సంక్రాంతి తర్వాత నోటిఫికేషన్‌కు ఇచ్చేందుకు రిక్రూట్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేస్తోంది.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త
ఆదివారం, 15 జనవరి 2023

# ఒమిక్రాన్ బీఎఫ్ 7తో జాగ్రత్త : డిప్యూటీ సీఎం



సాలూరు, జనవరి 14 ప్రభాతవార్త : కోవిడ్ 19 వేరియంట్ బీఎఫ్ 7 రాకుండా ప్రజలందరూ ముందు జాగ్రత్తలు పాటించాలని డిప్యూటీ సీఎం పీడిక. రాజన్నదొర పిలుపునిచ్చారు. శనివారం ఉదయం పట్ట ణ వైకాపా నాయకులు, గ్రీన్ వరల్డ్ సభ్యులు డిప్యూటీ సీఎం నివాసానికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించే ఫ్లె క్సీ లోగోను రాజన్న దొర చేతుల మీదగా ఆవిష్కరించా రు. అనంతరం డిప్యూ టీ సీఎం మాట్లాడుత ఒమిక్రాన్ బీఫ్ 7 నుండి రక్షణ పొందడానికి మన వంతు బాధ్యతగా మాస్కులు దరించాలని, శానిటైజర్ని వాడాలని, ప్రతి ఒక్కరూ బూస్టర్ డోసు వేసుకోవాలన్నారు. బయటికెళ్లేటప్పుడు గుంపులుగా ఉండకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. నియోజకవర్గ ప్రజలందరికీ ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణ వైసిపి నాయకులు పిరిడి.రామకృష్ణ, పిట్టా వాసుదేవరావు, రౌతు సురేష్, లెంక శ్రీను పాల్గొన్నారు.

# రాష్ట్రంలో బ్రిటిష్ పాలన నడుస్తోంది

## మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర్



పూసపాటిరేగ, జనవరి 14 ప్రభాతవార్త : డెంకాడ మండలంలోని అక్కివరం గ్రామంలో మాజీ ఎంపీపీ కంది చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో భోగి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో నెంబర్ ఒకటికి సంబంధించిన పత్రాలను భోగి మంటలో దహనం చేస్తూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం రానున్న ఎన్నికలలో ఓటమి భయంతో లేనిపోని జీవోలు తెచ్చి బ్రిటిష్ పరిపాలన కంటే దారుణంగా కొనసాగుతుందని విమర్శలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు జయరాం గ్రామ వైస్ సర్పంచ్ కంది సత్యనారాయణ, మండల తెలుగు యువత నాయకులు కంది సురేష్ కంది కంది వెంకట రామచంద్రరావు కంది గోవిందు, గ్రామ వార్డ్ నెంబర్లు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముగిసిన బాడ్మింటన్ పోటీలు



శృంగవరపుకోట, జనవరి 14 ప్రభాతవార్త : ఎస్.కోట ఫ్రెండ్స్ రిక్రియేషన్ క్లబ్ ఆవరణలో గత రెండు రోజులుగా జరిగిన బాడ్మింటన్ పోటీలు శనివారంతో ముగిశాయి. క్లబ్ లోనున్న శిక్షణ పొందుతన్న జూనియర్, జూనియర్, సీనియర్, సీనియర్ల మధ్య జరిగిన పోటీలలో ఉత్తమ ప్రదర్శన కనబరచి విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు శనివారం బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో డాక్టర్ సత్యశేఖర్స్, ఆనాల రమేష్, ఎస్.కోట ఫైర్ ఎస్ఐ షేక్ మదీనా, ఆనాల మోహన్, చీఫ్ కోచ్ పి.శ్రీరాములు, కోచ్ మహమ్మద్ అస్లాం తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో భోగి సంబరాలు



గజపతినగరం, జనవరి 14 ప్రభాతవార్త : ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు ఆధ్వర్యంలో శనివారం పాఠశాల క్రీడా మైదానంలో భోగి సంబరాలు వేడుకగా జరిగాయి. గత 20 సంవత్సరాలుగా ప్రతి ఏటా నిర్వహిస్తూ వస్తున్న భోగి సంబరా లను ఈ ఏడాది కూడా పూర్వ విద్యా ర్థులు ఘనంగా నిర్వహించారు. వివిధ రాష్ట్రాల్లో ఉద్యోగరీత్యా ఉంటున్న సీనియర్, జూనియర్స్ పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో శనివారం నాటి భోగి సంబరాలకు హాజరయ్యారు. దీంతో గజపతినగరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో సందడి వాతావరణం నెలకొంది .ప్రతి బ్యాచ్ తమ తమ క్లాస్మేట్స్ ని ఆప్యాయంగా పలకరించుకుంటూ ఆనాటి పాఠశాల రోజులను గుర్తు చేసుకుంటూ పరవశించి పోయారు. తమ పిల్లలతో పూర్వ విద్యార్థులు భోగి మంట చుట్టూ ఆటపాటలతో ఆనందభరితుల య్యారు. అనంతరం ఆనాటి ప్రధానోపాధ్యాయులు అల్లు అప్పల స్వామి, ఉపాధ్యాయులు మర్రపు వేణులతోపాటు, క్రీడా గురువులు కర్రీ అప్పారావు, కేఎన్ఎమ్ శర్మ, ఆగురి ఆచారిలను పూర్వ విద్యార్థులు దుస్సాలువలతో ఘనంగా సత్కరించారు. వారి యొక్క అంకిత భావాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అలాగే తమకు సత్కారం చేసిన పూర్వ విద్యార్థుల గురుభక్తికి గురువులు పరవశించిపోయారు. ఆ తర్వాత క్రికెట్ కొద్దిసేపు పోటాపోటీగా ఆడుతూ చిన్న పిల్లలా మారిపోయారు.

# వైకాపా మంత్రులు తప్పుడు కూతలు మానుకోండి



గరివిడి, జనవరి 14 ప్రభాతవార్త : రాష్ట్రం అభివృద్ధికి నోచుకోలేదు అవినీతిలో అగ్రగామిగా నిలిచింది. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించలేదు అయినా వైకాపా మంత్రులు జనసేన అధినేతపై తప్పుడు కూతలు కూస్తూ కాలాన్ని వెళ్లబుచ్చుతుంటటం దారుణమని చీపురుపల్లి నియోజకవర్గ జనసేన నాయకుడు తుమ్మగుంట సూరినాయుడు ఆరోపించారు. వైకాపా నేతలపై ఆయన విరుచుకుపడ్డారు. ప్రభుత్వ ఆస్తులు అమ్మడం, ప్రజలపై యథేచ్ఛగా ధరలు దాడి చేయడం, కాలసులకు కక్కుర్తి పడి కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లింపులో జాప్యం చేయడం వంటి కార్యక్రమాలతో కాలక్షేపం చేసే వైకాపా సర్కార్ పవన్ కల్యాణ్ని విమర్శించడం దారుణమన్నారు. పరిశ్రమలు లేవు, కొత్తపురాపు, మద్యం ఏరులా పారిస్తూ అక్రమ రాబడికి పాల్పడే నాయకులు, మంత్రులు జనసేన నేతను మంత్రులతో విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. జగన్ని ప్రజలు గద్దె దింపే సమయం అసన్నమైందని తుమ్మగుంట ఆరోపించారు. జనసేన నేత పవన్ సభకు వచ్చిన జనసందోహాన్ని చూసిన వైకాపా నేతలకు నిద్ర పట్టడం లేదన్నారు. వ్యక్తిగత విమర్శలకు పాల్పడే వైకాపీయులు ముందు మీ చరిత్ర తెలుసుకోవాల న్నారు. ఎవరితో పొత్తు పెట్టుకుంటే మాకెందుకని ఆయన వైకాపీయులకు ప్రశ్నించారు.

# జీవో నెంబర్-1ని రద్దు చేసేవరకు పోరాటం ఆగదు!

## సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్ హెచ్చరిక



విజయనగరం కార్పొరేషన్, జనవరి 14 ప్రభాతవార్త : ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే జీవో నెంబర్ 1ని పూర్తిగా రద్దు చేసే వరకు పోరాటం ఆగదని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్ హెచ్చరించారు. సిపిఐ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా అమర్ భవన్ ముందు వేసిన బోగి మంటల్లో చీకటి జీవో1 ప్రతులను దగ్దం చేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా ప్రభుత్వాలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నించే గొంతుకులను నులిమేసేందుకు జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం చీకటి జీవోని తీసుకొచ్చిందన్నారు. ఈ జీవోను రద్దు చేసేందుకు పోరాటం ఆగదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.రంగరాజు, బాయి రమణమ్మ, బుగత పావని, జిల్లా సమితి సభ్యుడు పురం అప్పారావు, ఎ.ఐ.ఎస్.ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎస్.సునీల్, జిల్లా ఉపాధ్యక్షుడు గౌరీశంకర్, విశాలాంధ్ర బుక్హౌస్ ఇన్ఛార్జి సయ్యద్ ఇబ్రహీం, నియోజకవర్గ సభ్యులు ఎ.రాములు, అప్పరబోతు జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెం.1 రద్దు చేయకుంటే ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయం



బొబ్బిలి (ప్రభాత వార్త) : సభలు, సమావేశాలు, ర్యాలీలను నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జిఒ ఒకటిని రద్దు చేయాలని మాజీమంత్రి సుజయకృష్ణ రంగారావు, టిడిపి నియోజకవర్గ ఇన్ఛార్జి బేబినాయన డిమాండ్ చేశారు. జిఒ ఒకటి ప్రతులను శనివారం భోగి మంటల్లో వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వంపై రోజురోజుకు వ్యతిరేకత పెరుగుతుందన్నారు. వ్యతిరేకత పెరగడంతో ప్రజలు, కార్మికులు, రైతులు రోడ్లపైకి వస్తున్నారని చెప్పారు. టిడిపి అధినేత చంద్రబాబు సభలకు భారీగా జనం వస్తున్నారని, అది చూసి ఓర్వలేకనే వైసిపి ప్రభుత్వం జిఒ ఒకటి తీసుకొచ్చిందని దుయ్యబట్టారు. జిఒ ఒకటిని రద్దు చేయాలని, లేకుంటే ప్రజలు వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడం ఖాయమన్నారు.

# భోగి మంటల్లో జిఓ 1 ప్రతులు



నెల్లిమర్ల, జనవరి 14 ప్రభాతవార్త : మండలంలోని అన్ని గ్రామాల్లోనూ శనివారం భోగి వేడుకలు ఘనంగా జరిగాయి. వేకువజామునే ఇపి పిల్లా పాపలతో భోగి మంటలు వేసి ఆ మంటల్లో పిడకలు వేసి వేడుకలను నిర్వహించారు. ప్రధానంగా నెల్లిమర్లలో తెలుగుదేశం పార్టీ నాయకులు జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, నగర పంచాయితీ అధ్యక్షురాలు బయిరెడ్డి లీలావతి తదితరులుతో పాటు కార్యకర్తలు పార్టీ అధిష్టానం ఆదేశాలమేరకు ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన జిఓ 1 ప్రతులను బోగి మంటల్లో వేసి కాల్చారు. ఈ సందర్భంగా అప్పలనాయుడు. లీలావతి వేర్వేరుగా విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వం అడ్డగోలుగా జారీ చేసిన చీకటి జివోలను ఉపసంహరించుకునే వరకు తమ పార్టీ తరఫున నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. అలాగే బోగి పండుగలో టిడిపి జిల్లా కార్యదర్శి లెంక హైమావతి. జరజాపువే టలో అవనాపు సత్యనారాయణ, కింతాడ కళావతి తదితరులు పాల్గొని జిఓ ప్రతులను మంటల్లో వేసారు.

# క్రీడలకు సీఎం జగన్ ప్రోత్సహం!



శృంగవరపుకోట, జనవరి 14 ప్రభాతవార్త : రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహిం చేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని వైఎస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి, యలమంచిలి నియోజకవర్గ ఇన్ఛార్జి రొంగలి జగన్నాథం అన్నారు. సంక్రాంతి సంబరాలను పురస్కరించుకుని శనివారం శృంగవరపుకోటలో క్రికెట్ టోర్నమెంట నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలైన క్రీడాకారులకు ట్రోఫీ, నగదు బహుమతిని అందజేశారు. విన్నర్కి నగదు బహుమతిగా 45 వేల రూపాయలు, రన్నర్కి 30 వేల రూపాయలు నగదు బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబరుస్తున్నారని చెప్పారు. ఈ కారణంగానే రాష్ట్రంలో క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ప్రత్యేకంగా దృష్టిసారించారని ఆయన తెలిపారు. ముఖ్యంగా సంక్రాంతి పర్వదినాల్లో క్రీడలపోటీలను నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. పోటీల్లో విజేతలైన క్రీడాకారులు మరింత ప్రతిభను కనబరచాలని సూచించారు. ఈ పోటీల్లో ఓటమి చెందిన క్రీడాకారులు నిరుత్సాహం చెందాల్సిన అవసరం లేదని, తన ప్రతిభకు మరింత పదును పెట్టాలని చెప్పారు. పోటీల్లో గెలుపోటములు సహజమని అన్నారు.

# నేడు మకర సంక్రమణం

## – ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభం

విజయనగరం కార్పొరేషన్, జనవరి 14 ప్రభాతవార్త : తెలుగు ప్రజలు పెద్దపండుగగా జరుపుకునే మూడు రోజుల సంక్రాంతి పండుగలో మొదటిరోజు శనివారం భోగి పండుగను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఈ పండుగలో అత్యంత ప్రధానమైన మకరసంక్రమణం (సంక్రాంతి) ఆదివారం జరుగుతుంది. పవిత్రమైన ఉత్తరాయణ పుణ్యకాలం కూడా సంక్రాంతినాడే ప్రారంభం కావడం ఆచారంగా వస్తోంది. ఆరు నెలల పాటు కొనసాగిన దక్షిణాయనం శనివారం అర్ధరాత్రి దాటిన తరువాత ఉత్తరాయణ పుణ్యకాలం ఘడియలు ప్రారంభమవుతాయి. ఈ రోజు నుంచి ఉత్తరాయణ పుణ్యకాలం ఆరు నెలల పాటు ఉంటుంది. మన తెలుగు సంస్కృతిలో పండుగలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం ఆనవాయితీగా వస్తోంది. ముఖ్యంగా సంక్రాంతి పండుగకు తెలుగు ప్రజలు ఇచ్చే ప్రాధాన్యత, ప్రాముఖ్యత వేరే విధంగా చెప్పనవసరం లేదు. దూర ప్రాంతాల్లో ఉన్న తెలుగు ప్రజలు తమ స్వగ్రామాలకు చేరుకుని ఈ పండుగను వైభవోపేతంగా జరుపుకోవడం తరతరాల నుంచి వస్తోంది. దక్షిణాయనంలో సూర్యడు రోజురోజుకి భూమికి దక్షిణవైపుగా కొద్దికొద్దిగా దూరమవడం వలన భూమి చలి బాగా పెరుగుతోంది. ఈ చలిని తట్టుకునేందుకు ప్రజలు సెగ కోసం భగభగమండే చలిమంటలు వేసుకోవడం భోగి నాడు ఆచారంగా వస్తోంది. ఉత్తరాయణం ముందురోజు నాటికి చలి విపరీతంగా పెరగడం వలన ఈ చలిని తట్టుకునేందుకు, దక్షియాణంలో ప్రజలు తాము పడిన కష్టాలను, బాధలను అగ్నికి ఆహుతి చేస్తూ రాబోయే ఉత్తరాయిణంలో సుఖసంతోషాలను ఇవ్వాలని కోరుతూ వేసే భోగిమంటలు మన తెలుగు సంస్కృతిలో ఒక సంప్రదాయంగా వస్తోంది. ఈ సాంప్రదాయాన్ని నేటి తరం కూడా కొనసాగిస్తోంది.

## సంక్రాంతికి

# అందంగా ముస్తాబయిన పల్లెలు



విజయనగరం కలెక్టరేట్, జనవరి 14 ప్రభాతవార్త : సంక్రాంతి పర్వదినం పురస్కరించుకుని పల్లెలు, పట్టణాలు అందంగా ముస్తాబయ్యాయి. సుదూర ప్రాంతాల్లో స్థిరపడిన వారంతా తమ స్వంత ఇళ్లకు చేరుకోవడంతో తెలుగు లోగిళ్లన్నీ పిల్లాపాపలతో కళకళలాడుతున్నాయి. ముఖ్యంగా హిందూ సాంప్రదాయంలో తెలుగువారంతా ఆనందంతో జరుపుకొనే పెద్ద పండగకు అత్యంత ప్రాధాన్యత ఉంటుంది. కొత్తబట్టలతో పితృ దేవతలను పూజించి వారి ఆశీర్వాదం తీసుకోవడం ఆనవాయితీగా వస్తున్న సాంప్రదాయం. పెద్ద పెద్ద నగరాల నుంచి పట్టణాలు, పల్లెల్లో ఈ పండగను జరుపుకున్నప్పటికీ పల్లెల్లో కనిపించే సందడే వేరు. ఆ ఉత్సాహమే వేరు. గ్రామాల్లో ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికొచ్చే తరుణంలో రైతులు ఉత్సాహంతో జరుపుకొనే సంక్రాంతి పండగంటే అందరికీ ఇష్టమే. కొత్త అల్లుళ్లు, కోడి పందాలు, హరిదాసు కీర్తనలు, డూడూ బసవన్నలు, రామాలయంలో భజన కీర్తనలు, పిల్లల గాలి పటాల పోటీలు, ఇంటి ముందు మహిళలు వేసే రంగురంగుల ముగ్గులతో ఒక ఆహ్లాదకరమైన వాతావరణం కనిపిస్తుంది. పాతమిత్రులంతా కలుసుకుని చిన్ననాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకునే అవకాశం మరోసారి లభిస్తుంది. ఈ నేపథ్యంలో శనివారం పలు గ్రామాల్లో గంగిరెద్దులు, కోలాటాలు కనువిందు చేసాయి.

# పండగ పూట విషాదం



లక్కవరపుకోట (ప్రభాత వార్త) : మండలంలోని రేగ గ్రామ పంచాయతీలో శనివారం తెల్లవారు జామున సంభవించిన అగ్ని ప్రమాదంలో 13 పూరిళ్ల దగ్ధమయ్యాయి. రూ 30 లక్షలు ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధితులు తెలిపారు. 13 కుటుంబాలకు చెందిన 55 మంది కట్టు బట్టలతో మిగిలారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ఈ ఈ పమాదం జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ ఘటనలో దమ్ము అచ్చియమ్మ, బత్తిన అప్పలనరస, సిమ్మ రాము, బి.ముత్యాలమ్మ, ఎన్.ఆచారి, కె.పైడమ్మ, ఎస్.ఆదినారాయణ, ఎన్.ప్రసాద్, పి.నీలకంఠం, రావాడ జోగినాయుడు, బి.కనకరాజు, బి.బంగారమ్మలకు చెందిన ఇళ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఎంపిటిసి సభ్యుడు బొడ్డు గణపతి ఇచ్చిన సమాచారం మేరకు కొత్తవలస అగ్నిమాపక వాహనం హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని ఎస్ఎఫ్ఒ వై.అశోక్ కుమార్, సిబ్బంది మంటలను అదుపు చేశారు. స్థానిక ఎంపిపి గేదెల శ్రీనివాసరావు బాధితులకు రూ.13 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆయనతోపాటు వైసిపి మండల అధ్యక్షులు గుమ్మడి సత్యనారాయణ (సింగపూర్), తహశీల్దార్ తామరాపల్లి రామకృష్ణ రూ.10 వేలు చొప్పున ఆర్థికంగా సాయం అందించారు. ఈ సందర్భంగా ఎంపిపి శ్రీనివాసరావు మాట్లాడుతూ అగ్ని ప్రమాద బాధితులందరికీ ప్రభుత్వపరంగా ఆదుకోవాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గాడి అప్పారావు కోరారు. బాధితులందరికీ ప్రభుత్వమే పక్కా గృహాలు కట్టించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

# పోలీసుల ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు



విజయనగరం క్రైం (ప్రభాత వార్త) : జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో పోలీసు పరేడ్ గ్రౌండులో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. పోలీసు అధికారులు, సిబ్బంది వారి కుటుంబ సభ్యులను జిల్లా ఎస్పి ఎం.దీపిక భాగస్వామ్యులను చేసి, నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. కార్యక్రమానికి విశాఖపట్నం రేంజ్ డిఐజి ఎస్.హరికృష్ణ, ఆయన సతీమణి శ్వేత హరికష్ణ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్వేత హరికృష్ణ మాట్లాడుతూ సంక్రాంతి పండగను పోలీసు కుటుంబాలతో కలిసి ఒకేవేదిక మీద జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఇకపై కూడా ఇదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో మరిన్ని మంచి కార్యక్రమాలను నిర్వహించుకోవాలన్నారు. ఎస్పి ఎం.దీపిక మాట్లాడుతూ ఐపిఎస్ ఆఫీసర్స్ వైఫ్స్ అసోసియేషను ఆధ్వర్యంలో ప్రతీ జిల్లాలో సంక్రాంతి సంబరాలను నిర్వహించాలని నిర్ణయించారన్నారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది, మహిళా సంరక్షణ పోలీసులు, హోంగార్డులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా పోలీసు కుటుంబాల మహిళలకు ప్రత్యేకంగా ముగ్గుల పోటీలను నిర్వహించారు. సంబరాల్లో హరిదాసు కీర్తనలు, బసవన్న విన్యాసాలు, కోలాటప్రదర్శన, సంగీత దర్శకులు భీష్మ ఆధ్వర్యంలో బృందం ఆలపించిన సంక్రాంతి గీతాలు అందరిని ఎంతగానో అలరించాయి. పోలీసు పిల్లలు గాలి పటాలు ఎగురవేసి, స్కై లాంతర్లు వెలిగించారు. ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. సంబరాల్లో ఎస్ఇబి అదనపు ఎస్పి అస్మా ఫర్దీన్, ఎఆర్ అదనపు ఎస్పి ఎం.ఎం.సోల్మన్, డిఎస్పిలు, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# గడ్డివాము దగ్ధం



మక్కువ, జనవరి 15 ప్రభాతవార్త: కోన పంచాయితీ గోపాలపురం గ్రామంలో శనివారం నాడు సబంగి తిరుపతిరావు అనే రైతు గడ్డివాము దగ్ధమైంది. అగ్నిమాపక సిబ్బంది కి సమాచారం అందించగా సాలూరు అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

# సంక్రాంతి సాంప్రదాయాలను బావితరాలకు అందించాలి

## – ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ



నెల్లిమర్ల, జనవరి 14 ప్రభాతవార్త : సంక్రాంతి పండుగ సాంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందజేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ అన్నారు. నగర పంచాయితీ పరిధిలోని జరజాపుపేట్లలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని వెంకటేశ్వర కళ్యాణ మండపంలో అవనాపు మురళీ కృష్ణ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు, చిన్నారులకు గాలి పతంగుల పోటీలు నిర్వహించారు. కళ్యాణ మండపం ఆవరణలో శనివారం విజేతలకు ఎమ్మెల్సీ రఘువర్మ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని పోటీలు నిర్వహించిన మురళీకృష్ణను అభినందించారు. తెలుగు వారి ప్రధాన పండుగల్లో సంక్రాంతి పండుగ ఒకటని అన్నారు. పట్టణాల్లో కన్నా పల్లె ప్రాంతాల్లో ఈ పండుగ సందడిగా జరుగుతుందని అన్నారు. గాలిపతంగుల పోటీలను, ముగ్గుల పోటీలను మరింత ప్రోత్సాహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అవనాపు మురళిశ్రీకృష్ణతో పాటు టిడిపి నాయకుడు అవనాపు సత్యనారాయణ, గరివిడి ఎంఇఓ పోలుబోతు రామారావు, డాక్టర్ అవనాపు భానుప్రకాష్, మద్దిల వాసు, డెంకాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల తెలుగు లెక్చరర్ మొయిద హనుమంతరావు, డైట్ లెక్చిరర్ మాత రామకృష్ణ, తుమ్మ వెంకటరమణ, మద్దెల రాజు, డొంక కృష్ణ, సుంకర ముత్యాలనాయుడు, సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
శ్రీ గణేష్ బేకరీ
మయూరి జంక్షన్, విజయనగరం. సెల్ : 08922 276323
శ్రీ గణేష్ స్వీట్స్
మూడులాంతర్ల జంక్షన్, విజయనగరం. సెల్ : 08922 224932
మీ అర్డర్పై రుచికరమైన
హోమ్ ఫుడ్స్
తయారు చేసి సకాలంలో
అందజేయబడును

సమగ్ర శిక్షా - విజయనగరం
అభివృద్ధి కార్యక్రమాలు
1.మన బడి నాడు నేడు ఫేజ్ I లో 841 ప్రభుత్వ పాఠశాలలో 219.5 కోట్లతో అభివృద్ధి పనులు చేయడం జరిగింది.
2.నాడు నేడు ఫేజ్ II లో భాగంగా జిల్లాలో 722 ప్రభుత్వ పాఠశాలలు, 17 జూనియర్ కాలేజీలు 232 కోట్లతో 10 రకాల కంపోనేంట్స్ తో అభివృద్ధికి రూపకల్పన.
3.2021 - 22 లో ప్రవేశపెట్టిన Super 60 ద్వారా 10వ తరగతి పరీక్షలలో రాష్ట్రంలోనే జిల్లా KGBV లకు ప్రథమస్థానం
4.PFMS ల ద్వారా జిల్లాలో ఉన్న అన్ని పాఠశాలలకు స్కూల్ కాంపోజిట్ గ్రాంట్స్ విడుదల
5.27 భవిత సెంటర్ ల ద్వారా 538 దివ్యాంగ విద్యార్థులకు ప్రత్యేక భోదనలు
6.27 జిల్లాలో ఉన్న 1.55 లక్షల మంది విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణి
7.జిల్లాలో 2021-22 ఏడాదిలో 1483 మంది బడి బయట పిల్లలను గుర్తించి వారికి ప్రత్యామ్నాయ పాఠశాలలో యను అందించడం జరుగుతుంది.
8.ప్రభుత్వ పాఠశాలలో అకడమిక్ డెవలప్మెంట్ కోసం SALT, TaRL, Nista 4.0 తదితర ప్రోగ్రామ్స్ పై ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణతరగతులు నిర్వహణ.
9.జిల్లా కలెక్టర్ వారి సృజునాత్మక ఆలోచన మేరకు KGBV నెల్లిమర్ల, KGBV గంట్యాడ పాఠశాలలలో పైలట్ ప్రాజెక్ట్ గా Inter విద్యార్థినిలకు BYJU's Online, Office line ద్వారా ప్రత్యేక భోదనలు.
డా॥ వి.ఎ.స్వామినాయుడు, అధనపు పథక సమన్వయకర్త, సమగ్ర శిక్షా - విజయనగరం
బి.లింగేశ్వరరావురెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి, పథక సమన్వయకర్త, సమగ్ర శిక్షా - విజయనగరం
శ్రీమతి ఎ.సూర్యకుమారి, జిల్లా కలెక్టర్ మరియు చైర్మన్, పథక సమన్వయకర్త, సమగ్ర శిక్షా - విజయనగరం

## టిడిపి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఆనంద్ కుమార్



**నెల్లిమర్ల, జనవరి 14 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ క్యాలెండర్లను ఆ పార్టీ బొబ్బిలి నియోజక వర్గ ఇన్చార్జ్, మాజీ మునిసిపల్ చైర్మన్ బేబీ నాయనతో కలిసి పార్టీ నెల్లిమర్ల మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనందకుమార్ శని వారం బొబ్బిలిలో ఆవిష్కరించారు. పార్టీ అధినే త చంద్రబాబు, నారా లోకేష్, సుజయ కృష్ణ రంగారావు, బేబీనాయన, ఆనందకుమార్ తదితరుల చిత్రపటాలతో ఈ కేలండర్ను ముద్రించార 3. ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. ప్రజలంతా సుఖ సంతో షాలతో ఆనందంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కడగల ఆనందకుమార్, బేబీ నాయనతో పాటు నాని, నెలివాడ వెంకటరావు, రవి తదితరులు పాల్గొన్నారు.

## భోగిమంటల్లో జీఓ నెం.1 దగ్ధం చేసిన ప్రజాసంఘాలు



**సాలూరు, జనవరి 14 ప్రభాతవార్త :** ర్యాలీలు సభలు రద్దు చేస్తూ ప్రభుత్వం నిర్ణయాన్ని నిరసన తెలియజేస్తూ శనివారం ఉదయం ప్రజా సంఘం నాయకులు జీఓ నెంబర్ వన్ కాపీని భోగిమంటల్లో వేసి దగ్ధం చేసారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.వై.నాయుడు మాట్లాడుతు రాష్ట్రంలో ర్యాలీలు, సభలపై ఆంక్షలు విధిస్తూ ప్రభుత్వం అక్రమంగా ఇచ్చిన అడ్డగోలు జీఓ తీసుకురావడం చాలా దారుణమన్నారు. జగన్ పాదయాత్ర చేసి ప్రజల సమస్యలు తెలుసుకుని సీఎం అయిన తర్వాత హామీలు పరిష్క రించకపోతే ర్యాలీలు సభలు పెట్టే ప్రయత్నం చేస్తే నేరం ఎలా అవుతుందని ప్రశ్నించారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కులు కాలరాయటం సరికాదని, ఇచ్చిన జీఓ రద్దు చేయాలని ప్రజాస్వామ్య హక్కులను కాపాడాలని కోరారు. సిఐటియు శంకర్రావు వెంకట్రావు,డివైఎఫ్ శ్రీను, రవి నాయకులు సభ్యులు తదితరు పాల్గొన్నారు.

## వసంత్ విహార్‌లో వాలీబాల్ పోటీలు



**కొత్తవలస, జనవరి 14 ప్రభాతవార్త :** కొత్తవలస మండల కేంద్రంలో వసంత విహార ప్రాంగణంలో వాలీబాల్ పోటీలు రసవత్తరంగా జరిగాయి. శుక్ర వారం సాఇంకాలం 5గంటలకు ప్రారంభమై శనివారం ఉదయం 3గంటల వరకు సుమారు 20టీములు పోటీ లో పాల్గొ న్నాయి, ఈ వాలీబాల్ పోటీలు లను, ముందుగా వసంత్ విహార్ బిల్డర్స్ చైర్మన్ వల్లూరి జయప్రకాష్ బాబు,రిబ్బన్ కట్ చేసి ఆటలు ప్రారంభించారు,స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ వీరజనార్దన్ బాల్ ఎగురవేశారు, ఈ సందర్భంగా వసంత విహార్ అది నేత జయప్రకాష్ బాబు మాట్లాడుతూ కొత్తవలస వసంత్ విహార్ ప్రాంగణంలో ఇంత మంచి వాలీబాల్ పోటీలు ఏర్పాటు చేసిన యూత్ కుర్రాళ్ళు అందరికీ తన తరుపునుంచి ఆనందం తెలియచేస్తూన్నానన్నారు, ఇటువంటి కార్యక్రమాలకు తను ఎల్లప్పుడూ ముందుంటానన్నారు, ఈ పోటీల్లో మొదటి బహుమతి 10వేలు గులివిందాడ, రెండవ బహుమతి 5వేలు అద్దన్నపలెం , మూడవ బహుమతి 3వే లు,గెలుచుకున్నాయి,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా విజయనగరం జిల్లా వాలీబాల్ అసోసియేషన్ పి డి కృష్ణరాజు , ఒకటవ వార్డు సభ్యులు కర్రీ సూర్య నూకరాజు విచ్చేశారు. వచ్చిన ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఆటల యొక్క గొప్పతనం వివరించారు. వాలీబాటీలకు మొదటి బహుమతి 10,000 రూపాయలు వసంత విహార్ చైర్మన్ వల్లూరి జయప్రకాష్ బాబు ఇవ్వడం జరిింది ,ఆయనకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఎఫ్‌టిపీ న్యూస్ చైర్మన్ విశ్వనాథ్ హరికుమార్ రెండవ బహుమతి 5 వేలు రూపాయలు వాలీబాల్ నెట్ అదేవిధంగా వసంత విహార యూత్ కుర్రవాళ్ళకు టిషర్ట్స్ అందజేశారు, ముఖ్యంగా ఇక్కడికి వచ్చిన క్రీడాకారులకురాత్రి భోజనాలు ఏర్పాటుచేసిన ఒకటవ వార్డు సభ్యులు కర్రీ సూర్య నూకరాజు, ఈ కార్యక్రమంలో వసంత విహార్ సారికి శంకరరావు,సంతోష్ కుమార్, చిన్న, అర్జున్, నరేష్, ఈశ్వర్, సాయి, పండు, ఉపేంద్ర, ఆనంద్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## జివో నెం.1 కాపీలను భోగి మంటల్లో దగ్ధం




**గజపతినగరం, జనవరి 14 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ ఒకటి రద్దు చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎన్.రుద్రప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసు కొచ్చిన జీవో నెంబర్ ఒకటి రద్దు చేయా లని విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ చేయవద్దని అన్నారు. లక్షలాది మంది కార్మికులకు ఉపాధిగా ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ తగదని, సొంత గనులను ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో గజపతినగరం మండల కమిటీ సభ్యులు గేణష్, చందు, రాంబాబు పాల్గొన్నారు.

## నరసింహం మృతికి ఎపిటిఎఫ్ సంతాపం



**గరివిడి, జనవరి 14 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘ వ్యవస్థాపకులు, ఉపాధ్యాయ సంక్షేమాన్ని, విద్యారంగాన్ని నిరంతరం కాంక్షించే యు.ఎ.నరసింహం మృతి చెందడంపై ఎపిటిఎఫ్ -1958 తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. ఆయన మృతికి ఎపిటి ఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు యజ్ఞపురపు సత్యం, జిల్లా గౌరివాధ్యక్షులు మీసాల వెంకటరమణ తదితరులు దిగ్భ్రాంతికి గురై నివాళులు అర్పించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. ఉపాధ్యాయ ఉద్యమ దీపం ఆరిపోయిందని, విద్యారంగ ఉద్యమానికి, ఉపాధ్యాయ సంక్షేమానికి నరసింహం మృతి తీరని లోటని వ్యాఖ్యానించారు.

## ఘనంగా భోగి పండగ



**సంతకవిటి, జనవరి 14 ప్రభాతవార్త :** మండలంలో శనివారం నాడు ఘనంగా భోగి పండుగలను ప్రజలు జరుపుకున్నారు కాకరపల్లి 300 పేట గ్రామంలో తప్ప మిగిలిన గ్రామాల్లో భోగి మంటలను వేసి సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు వ్యాపారాలు ఉపాధి కోసం ఉద్యోగరీత్యా బయట ప్రాంతాల్లో ఉన్న వారు సంక్రాంతి సంబరాలు తమ స్వయం గ్రామాలలో జరుపుకునేందుకు చేరుకున్నారు దీంతో గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొంది కొత్త వాళ్లతో ప్రజల ఆనందంగా సంక్రాంతి సంబరాల్లో తేలి ఆడుతున్నారు.

## ఎఒబిలో ఆకస్మిక తనిఖీలు



**గుమ్మలక్ష్మీపురం (ప్రభాత వార్త) :** గుమ్మలక్ష్మీ పురం మండలం, మండలం ఒడిశా సరిహద్దు గ్రామాలైన కేదారి పురం, వంగర, కేసర సరిహద్దు గ్రామాలలో ఎల్విన్ పేట పోలీసులు శని వారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఎల్విన్ పేట పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.సత్య నారాయణ, సబ్ ఇన్స్పెక్టర్ షణ్ముఖరావు సిబ్బందితో ఒడిశా సరిహద్దు ప్రాంతం నుంచి వచ్చే వాహనాలను తనిఖీలు చేశారు. అనంతరం సరిహద్దు గ్రామమైన కేదారిపురం వెళ్లి కోడిపందాలు,పేకాట నిర్వహించవద్దని ఒకవేళ నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పు అని గ్రామస్తులను హెచ్చరించారు. ఈ సందర్భంగా సచివాలయ పోలీసులతో మాట్లాడుతూ, ఎప్పటికప్పుడు సమాచారాన్ని తమకు అందించాలని ఆదేశించారు.

## సంస్కృతి సంప్రదాయాలను కాపాడాలి



**విజయనగరం కార్పొరేషన్, జనవరి 14 ప్రభాతవార్త :** మన సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని నగర మేయర్ వెంప డాపు విజయలక్ష్మి అన్నారు. భోగి పర్వ దినాన్ని పురస్కరించుకుని షాదీఖానా వద్ద పిల్లలకు గాలిపటాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ తెలుగువారి పెద్ద పండుగగా చెప్పుకునే సంక్రాంతి పండుగను సుఖసంతోషాలతో జరుపుకోవాలన్నారు. సంక్రాతి పర్వదినాల్లో అనాధగా వస్తున్న సంప్రదాయాలను పాటించాలన్నారు. వైస్సార్ సిపి నాయకుడు వెంపడాపు శ్రీనివాసరావు తన సొంత నిధులతో గాలిపటాలను సమకూర్చి పిల్లలకు అందజేశారు.

## ఉపాధ్యాయ ఉద్యమ నేత యుఎ నర్సింహం మృతి





**విజయనగరం (ప్రభాత వార్త) :** ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు, ఆపస్ రాష్ట్ర మాజీ నాయకులు యుఎ నర్సింహం శనివారం తెల్లవారుజామున విజయనగరంలోని తన నివాసంలో తుది శ్వాస విడిచారు. ఆయన వయసు 90 సంవత్సరాలు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. నర్సింహం మరణ వార్త తెలిసిన వెంటనే డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ఆయన నివాసానికి వెళ్లి భౌతిక కాయాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగా ఢ సానుభూతిని తెలియజేశారు. తన సాయి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులకు ఇచ్చే ప్రతిభ పురస్కారాలకు గాను , విద్యా కమిటీకి మాస్టారు చైర్మన్‌గా ఉంటూ ఎనలేని సేవలు అందించారని అన్నారు. మాస్టారి మరణం ఉపాధ్యాయులకే కాకుండా, తనకు వ్యక్తిగతంగా తీరని లోటు అని అన్నారు. 1932లో సింహా చలంలో జన్మించిన యుఎ నర్సింహం 1953లో ఉపా ధ్యాయ వృత్తిలో ప్రవేశించారు. నెల్లిమర్ల, ఎస్.కోట, పూసపాటిరేగ, వియ్యంపేట, రామ తీర్థాలులో పనిచేసి 1990లో ఉద్యోగ విరమణ చేశారు. ఆపస్ రాష్ట్ర నాయకుడిగా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. 1983 సెప్టెంబర్ 5న ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చేతులమీదుగా ఉత్తమ ఉపాధ్యాయునిగా విశిష్ట పురస్కారం అందుకున్నారు. 1984 సెప్టెంబర్ 5న జాతీయస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా అప్పటి రాష్ట్రపతి జ్ఞాని జైల్ సింగ్ చేతుల మీదుగా పురస్కారం అందు కున్నారు. ఉపాధ్యాయ బంధుగా పిలవబడే మాస్టారు ఎందరో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారు. ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి వాటిని పరిష్కరించడంలో వారధిగా నిలిచారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో రెండుసార్లు పోటీ చేశారు. మాస్టారు మరణ వార్త తెలియగానే నగరానికి చెందిన ప్రముఖులు, అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తరలివచ్చి ఆయనకు ఘన నివాళులర్పించారు. మాస్టారు భౌతికా యానికి దాసన్నపేట శ్మశాన వాటికలో అంత్యక్రియలు జరిగాయి.

## పేదలకు బట్టలు పంపిణీ



**గుమ్మలక్ష్మీపురం (ప్రభాత వార్త) :** రోజువారీగా గుమ్మలక్ష్మీపురంలో పరిసరాలను పరిశుభ్రం చేస్తూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతూ శ్రమ జీవులుగా బతుకుతున్న పలువురు గ్రీన్ అంబాసిడర్లకు సంక్రాంతి సందర్భంగా సర్పంచ్ బొత్తాడ గౌరీశంకరరావు, స్థానిక స్వాతి రెడీమేడ్ షాపు యజమాని కొనిస సూర్యం నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గౌరీశంకర్ మాట్లాడుతూ ఎండనకా వాననకా నిత్యం గ్రామాన్ని పారిశుధ్య వాతావరణంలో ఉంచుతూ గ్రీన్ అంబాసిడర్ల కష్టాలను గుర్తించి స్వాతి రెడీమేడ్ సభ్యులు వస్త్రాలను పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా రజక కార్పొరేషన్ డైరెక్టర్ జి.గిరిబాబు, కొనిస సూర్యం పారిశుధ్య కార్మికులకు పండగ ఖర్చుల నిమిత్తం కొంత నగదును ఆర్థిక సాయం చేశారు. దీంతో పారిశుధ్య కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గుమ్మలక్ష్మీపురం గ్రామ సచివాలయం కార్యదర్శి కిషోర్, ఉప సర్పంచ్ కొత్తకోట కిషోర్ ఉన్నారు. మండలంలోని ఎల్విన్‌పేట పంచాయతీ డోకుల గూడలో పత్తిక మాధవరావు కుటుంబానికి సర్పంచ్ సైతన్య స్రవంతి ఆధ్వర్యంలో ఎస్ఐ షణ్ముఖ రావు చేతుల మీదుగా ఆ కుటుంబానికి నూతన వస్త్రాలు, నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ, సర్పంచ్ మాట్లాడుతూ మాధవరావు పేదరికంతో ఉంటూ జీవనాన్ని సాగిస్తున్నాడన్న విషయాన్ని తెలుసుకొని కొద్దిపాటి సహాయాన్ని అందించామని అన్నారు. ఈ కార్యక్రమంలో దాతలు గంటా రాజేంద్ర, కొణిశ రాజా, తుంబలి వినోద్ తదితరులు ఉన్నారు.

## తూడి గ్రామానికి విద్యుత్ వెలుగులు

### – ఆనందంతో మురిసిపోతున్న గ్రామ ప్రజలు



**వీరఘట్టం, జనవరి 14 ప్రభాతవార్త :** మండలంలోని తూడి గ్రామానికి సంక్రాంతి శోభ వచ్చేసింది. ఎన్నో ఏళ్లుగా గ్రామ ప్రజలు కలలు కన్న కళ నెరవేరే రోజు వచ్చేసింది. ఫలితంగా సిఎస్‌పి రోడ్డు నుంచి 1.2 కిలోమీటర్ల గ్రామానికి వెళ్లే రోడ్డంతా కొత్తగా ఏర్పాటు చేసిన విద్యుత్ లైన్లు, విద్యుత్ దీపాలతో జిగు జిగేల్‌మంటూ విద్యుత్ కాంతులతో దగదగా మెరిసిపోతుంది. గ్రామానికి వెళ్లేందుకు చక్కటి బిటి రహదారి ఉంది. అయితే బస్ దిగి నడిచి వెళ్లాలంటే చీకటిలోనే ప్రయాణించాల్సి వచ్చేది. దీన్ని గమనించిన సర్పంచ్ కుద్దిగాన వెంకటరమణమూర్తి, వైస్ ఎంపిపి పత్రి విజయకుమారి కొత్తగా విద్యుత్ సౌకర్యాన్ని కల్పించాలని సంకల్పించారు. మండల ప్రజాపరిషత్ నిధుల నుంచి 3లక్షలు పంచాయతీ నిధుల నుంచి 3.05 లక్షల రూపాయలు వెచ్చించి బిటి రహదారికి ఒకవైపుగా 27 విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయించి కొత్తగా విద్యుత్ లైన్లుతో, విద్యుత్ దీపాలను అమర్చి ప్రజల హృదయాల్లో సరికొత్త వెలుగులను నింపారు. వారు సంక్రాంతికి సొంత గ్రామానికి వచ్చే వారంతా విద్యుత్ వెలుగులను చూసి ఎంతో మురిసిపోతున్నారు వారు. ఎంత రాత్రి అయినా బస్ దిగి, ఎంచక్కా విద్యుత్ వెలుగుల్లో నడిచి వెళ్లిపోతున్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన ఈ విద్యుత్‌ను స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు ఎంపిపి దమలపాటి వెంకటరమణనాయుడు. ఈయనతో పాటు పిఎసిఎస్ అధ్యక్షులు కర్రి గోవిందరావు, రేగులపాడు సర్పంచ్ మెరుగలు భవాని, సచివాలయ సిబ్బంది, విద్యుత్‌శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భోగి సంబరాలు...



**వంగర,జనవరి 14 ప్రభాతవార్త :** భోగి సంబరాలు ఘనంగా జరిగాయి. శనివారం గ్రామాల్లో వేకువ జామున 3 గంటల నుండే నాలుగు దారుల మధ్యలో భోగీ మంటలు నాలుగు మార్గాల కలిసే చోట గ్రామాల్లో ఏర్పాటు చేయటం కనిపించింది. భోగీలో వేస్తుగా ఉన్న టువంటి పనికిరానికలప,కంపలు,ఆవు పేడలతో తయారు చేసిన పిడకలు, తదితర వాటిని వేయటం కనిపించింది.వీటన్నింటిని వేసి చుట్టూ ప్రజలు ఉండి చలి కాగటం అంతటా కనిపించింది.ఈ భోగి మంటలు వద్దను ముఖ్యంగా మహిళలు చాలా గ్రామాల్లో భోగి మంటలు వద్దను ప్రత్యేకాకర్షణగా కనిపించారు. భోగి మంటలు వద్దని పాల్గొని డ్యాన్సులు చేసి ప్రత్యేక ఆకర్షణగా కనిపించింది.ఈ భోగి నుండి ఉత్తరాయణ సూర్యుడు రాబోతున్నడనే సంకేతంగాచెబుతుంటారు. దక్షిణాయంలో ఉండే నిద్ర బద్ధకంతో సహా దగ్ధం చేయాలనే సంకేతంతో చీకటితోనే భోగిమంట వేశారు.భోగి మంటలో వేసి వీటన్నిటినీ దారిద్ర్య చిహ్నాలుగా భావించి తగులబెడు తారనిప్రతీత. వేసవిలో వేడికి తగులబడే వాటిని గుర్తించాలనే మరొక సంకేతం కూడా ఇందులో దాగిఉంది. భోగిపళ్ళుసవరించు భోగిపండ్లు అంటే రేగుపండ్లు ఇది సూర్యునికిప్రీతిపాత్రమైన పండుగ, సూర్యుని రూపం, రంగు, పేరు కలిగిన రేగుపండ్లతోనాణేలను కలిపి పిల్లల తలపై పోయటం కనిపించింది. దీనివల్ల సూర్య భగవానుని అనుగ్రహం పిల్లలపై ప్రసరించి ఆరోగ్యం కలగాలనేసంకేతంతో భోగిపండ్లుపోయటం కనిపించింది.

## అగ్ని ప్రమాద బాధితులకు పలువురు చేయూత



**సీతానగరం (ప్రభాత వార్త) :** మండల కేంద్రంలో శుక్రవారం సంభవించిన అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయి రోడ్డునపడ్డ నక్కల కుటుంబాల వారికి పలువురు ముందుకు వచ్చి చేస్తున్న సహాయం మరువలేనిది. ఈ అగ్నిప్రమాదంలో చెరకుబిల్లి గంగయ్య, చెరకుబిల్లి అప్పల నరసమ్మ, చెరకుబిల్లి కవిత, చెరకుబిల్లి నరేష్ కుటుంబాలు సర్వస్వం కోల్పోయిన సంగతి తెలిసిందే. వీరితో పాటు మరో మూడు కుటుంబాలు పాక్షికంగా నష్టపోయాయి. ప్రభుత్వం తరుపున రెవెన్యూ అధికారులు బియ్యాన్ని అందజేశారు. శనివారం ఎంపిడిఒ ఎఒ ప్రసాద్ వీరికి స్టీల్ సామాగ్రి, బట్టలను అందజేసారు. వైసిపి మండల అధ్యక్షుడు బొంగు చిట్టిరాజు, అతని కుమారుడు బొంగు శ్రీకాంత్, సాహితీ ఏడుకుటుంబాలకు సరిపడే రూ.10వేల సామాగ్రిని అందజేశారు. సీతానగరం ఆర్యవైశ్యసంఘం నాయకులు మమ్ముల విశ్వేశ్వరరావు, ఆరిశెట్టి సత్యనారాయణ, గురుమూర్తి, కూర్మదాసు శ్రీనివాసరావు, సురేష్, వాసు, త్రినాథ, దేముడు, ఆరిశెట్టి గోవింద్ తదితరులు బాధిత కుటుంబాలకు పప్పులు, బియ్యం, కూర గాయలు, దుప్పట్లు, దొవతులు తదితర సామాగ్రిని అందజేశారు. స్థానికులు పలువురు పల రకాలుగా సహాయం చేస్తున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గరికయ్య, ఉప సర్పంచ్ అరవింద్, ఎంపిటిసిలు గౌరీకిరణ్, బురిడి కుసుమ సూర్యనారాయణ, సోషల్ మీడియా మండల కన్వీనర్ సురేష్, వార్డు సభ్యులు బూడి రామారావు, రైల్వే ఉద్యోగి ప్రసాద్,విఆర్ఒ సింహాచలం,వాలంటీర్లు పాండవులు, తరుణ్, విశ్వబ్రాహ్మణసంఘంనేత కష్ణ తదితరులతో పాటు గూడెంవీధి ప్రజలు పాల్గొన్నారు

**బేబినాయన చేయూత :**

అగ్నిప్రమాద బాధితులకు బొబ్బిలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి బేబి నాయనా ఒక్కొక్క కుటుంబానికి రూ.2వేల నగదు, బియ్యం, పప్పు, కూరలు, దుప్పట్లు చొప్పున అందజేశారు. బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. కార్యక్రమంలో సర్పంచ్ జొన్నాడ తేరేజమ్మ, గరికయ్య, నాయకులు సాలా హరి, బుడితి శ్రీను, సబ్బాన శ్రీను,సతీష్,సత్యనారాయణ , కష్ణ తదితరులు పాల్గొన్నారు.

**జనసేన సాయం :**

జనసేన నాయకులు కూడా బాధిత కుటుంబాలను పరామర్శించి ఒక్కొక్క కుటుంబానికి రూ.2వేలు చొప్పున నగదును జనసేననేత కొయ్యాన మోహనరావు బాధిత కుటుంబాలకు అందజేసారు. ప్రబుత్వం బాధిత కుటుంబాలను అన్ని విధాలా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గం ఐటి విభాగంనేత పైల సత్యనారాయణ, పార్వతీపురం, బలిజిపేట మండలాల పార్టీ అధ్యక్షులు ఆగూరి మని, పోలినాయుడు, అల్లు రమేష్, కె.సత్యనారాయణ, జయశంకర్, కిషోర్, సూర్యనారాయణ తదితర జనసైనికులు పాల్గొన్నారు.

## చదువుతోనే బంగారు భవిష్యత్తు



**బొబ్బిలి (ప్రభాత వార్త) :** చదువుతోనే బంగారు భవిష్యత్తు లభిస్తుందని డిఎస్‌పి మోహనరావు తెలిపారు. శనివారం స్థానిక శ్రీ సూర్య రెసిడెన్సీ లో రోటరీ క్లబ్ అధ్యక్షులు జెసి రాజు ఆధ్వర్యంలో బాలికలకు సైకిళ్లు పంపిణీచేశారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ రోటరీ చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రజోపయోగకరంగా ఉంటున్నాయన్నారు. రోటరీ అంటే సేవ అనేలా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర ఆర్థిక సంఘ మాజీ సభ్యులు తూముల భాస్కరరావు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే సేవా దృక్పథాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. ఇంటర్మీడియట్ పూర్తయి ఫార్మసీ చేయాలని ఆసక్తి ఉన్న బాలికలకు లోకబందు ఫార్మసీ విద్యాసంస్థల్లో ఉచితంగా చదువుకునే వెసులుబాటును రోటరీ ద్వారా కల్పిస్తామన్నారు. ఈ సందర్భంగా ఆపరేషన్ ఇమాజిన్‌లో భాగంగా 21 మంది బాలికలకు లక్షా 26 వేలు విలువైన 21 సైకిళ్లను డిఎస్‌పి మోహనరావు, భాస్కరరావు, తూముల కార్తిక్, జెసి రాజు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి శ్రీహరి, పోలియో చైర్ ఎస్.అప్పలరాజు, కారుణ్య ఫౌండేషన్ చీఫ్ ఆర్గనైజర్ డేవిడ్ జె విక్టర్, కార్యనిర్వాహక కార్యదర్శి కె.రామకృష్ణ, బి.లక్ష్మణరావు, శంకరరావు పాల్గొన్నారు.

## జీవో నెం.1 కాపీలు దహనం



**పార్వతీపురం (ప్రభాత వార్త) :** ప్రజల ప్రాథమిక హక్కులను హరించేలా రాష్ట్రం లో కొనసాగుతున్న సైకోపాలన అంత మైతేగానీ రాష్ట్ర కష్టాలు సుఖాంత మవ్వవని టిడిపి నాయకులు అన్నారు. మండలంతో పాటుగా పట్టణంలో పలు చోట్ల శనివారం టిడిపి నాయకులు జిఒ. 1 ప్రతులను భోగీ మంటల్లో వేసి దగ్ధం చేశారు. కార్యక్రమంలో భాగంగా మండలంలోని కృష్ణపల్లిలో మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు, మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇదే ప్రభుత్వాన్ని కొనసాగిస్తే రాజ్యాంగానికి విలువ, గౌరవం లేకపోవడమే కాకుండా, పౌరహక్కులకు తీవ్రమైన విఘాతం కలుగుతుందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న నియంతపాలన పోవాలంటే తెలుగుదేశాన్ని ప్రతిఒక్కరూ బలపరచాలని కోరారు. కార్యక్రమంలో మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు దిగ్గ మోహన్, జి.రవికుమార్, నాయకులు జి.వెంకటనాయుడు, బిచంద్రమౌళి, జాగాన రవికుమార్, కెంగువ ప్రదీప్‌కుమార్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఉగాది నాటికి స్వగృహం

### – మార్చి 22న 34,505 ఇళ్లలో గృహప్రవేశాలు



**విజయనగరం (ప్రభాత వార్త) :** తెలుగు సంవత్సరాది ఉగాది నాటికి, పేదల సొంతింటి కలను సాకారం చేయడానికి ప్రబుత్వం కృషి చేస్తోంది. వచ్చే మార్చి 22న జిల్లాలో 34,505 ఇళ్లలో గృహప్రవేశాలను నిర్వహించాలని, ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించింది. వీటిలో ఇప్పటికే 18, 320 ఇళ్ల పూర్తి కాగా, మరో 16,185 ఇళ్ల నిర్మాణం చకచకా జరుగుతోంది. ప్రభుత్వం ఇస్తున్న సంపూర్ణ సహకారంతో, తమ చిరకాల స్వప్నాన్ని నెరవేర్చుకొనే దిశగా లబ్ధిదారులు అడుగులు వేస్తున్నారు. నవరత్నాలు అమలులో భాగంగా, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి ప్రకటించిన పేదలందరికీ ఇళ్ల కార్యక్రమం ఇప్పుడు ఇళ్లలేని పేదలపాలిట ఒక వరంగా మారింది. ప్రబుత్వమే స్థలాన్ని కొని, అన్ని వసతులనూ సమకూర్చి, ఇంటి నిర్మాణానికి ఆర్థికంగా కూడా సహకారాన్ని అందిస్తుండటంతో, ఇప్పుడు లబ్దిదారులంతా ఇళ్ల నిర్మాణ పనుల్లో నిమగ్నమయ్యారు. జిల్లాలో మొత్తం 77,205 ఇళ్లు మంజూరు చేయగా, వీటిలో 651 లేఅవుట్లలో 36,631 ఇళ్లు, 40,574 వ్యక్తిగత ఇళ్లు ఉన్నాయి. ప్రభుత్వం నిర్ణయించిన ముహూర్తం మార్చి 22న ఉగాది నాడు జిల్లాలో మొత్తం 34,505 ఇళ్లలో సామూహిక గృహప్రవేశాలు చేసేందుకు సమాయత్తమవుతున్నారు. వీటిలో ఇప్పటికే 18,320 ఇళ్ల నిర్మాణం పూర్తి అయ్యింది. మరో 16,185 ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయి. ఇంకో రెండు నెలలు గడువు ఉండటంతో, ఇవన్నీ గడువులోగా పూర్తి చేయడానికి లబ్దిదారులు నిర్మాణ పనుల్లో నిమగ్నమై ఉన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న జగనన్న ఇళ్ల నిర్మాణానికి, ఒక్కో ఇంటికి రూ.లక్షా,80వేలను ప్రోత్సాహకంగా ఇవ్వడంతోపాటు, డ్వాక్రా మహిళలకు అదనంగా రూ.35వేలను రుణంగా అందజేస్తోంది. పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం అడుగడుగునా ప్రోత్సహాన్ని అందిస్తోంది. ప్రతీ లబ్దిదారుడికి సుమారు రూ.5 లక్షలు నుంచి రూ.6 లక్షలు విలువైన స్థలాన్ని ఉచితంగా ఇవ్వడంతోపాటుగా, 651 లే అవుట్లలో పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలను కల్పించడమే కాకుండా, ఇళ్లను ఎలాగైనా పూర్తి చేయాలన్న లక్ష్యంతో, నిర్మాణానికి కావాల్సిన ఇసుకను లేఅవుట్‌లోనే ఉచితంగా సరఫరా చేస్తున్నారు. సిమ్మెంటు, ఇనుము కూడా అక్కడే తక్కువ ధరకు అందజేయడం జరుగుతోంది. ఇవి కాకుండా అవసరమైన వారికి సిమ్మెంటు ద్వారబంధాలు, తలుపులు, కిటికీలు, కిటికీ రెక్కలు, ఎలక్ట్రికల్ సామాన్లు, స్టీల్ యాంగ్యులర్స్, ఒరిస్సా పాన్స్, పెయింట్స్, పైకప్పు రేకులు, టాయిలెట్ తలుపులు, వాటర్ స్టోరేజ్ ట్యాంకు, శానిటరీ ఐటమ్స్, సున్నం, వ్రిల్ ఆర్ట్స్ తదితర 13 రకాల సామగ్రిని తక్కువ ధరకు అందజేస్తున్నారు.



# కుర్రాళ్ల మతిపోగొట్టేలా ఒయ్యారం..

ప్రముఖ హీరోయిన్ కృతిసనన్... సూపర్‌స్టార్ మహేష్‌బాబుతో 'నేనొక్కడినే' మూవీతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయ్యిది.. ఆ తర్వాత కొద్దిగా సినిమాలుచేసి బాలీవుకు ఒకింతమకాం మార్చింది. అక్కడ ఈ భామ ఏడాదికి రెండు మూడు సినిమాలు చేస్తూ వస్తోంది. కాగా ఈఏడాది కూడ ఆదిపురుష్‌తో కలిసి మూడునాలుగు సినిమాలుచేస్తోంది..ఈ మూవీస్ త్వరలో బాక్సాఫీసు వద్ద సందడిచేయనున్నాయి.. ఈ భామ సోషల్‌మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటూ వస్తోంది.. తాజా గా షేర్‌చేసిన అమ్మడి ఫొటోలు తెగవైరల్‌అవుతున్నాయి.. క్లీవేజ్‌షోతో రొమాంటిక్‌గా కుర్రాళ్లకు కునుకులేకుండా చేస్తోంది.. తన అందచందాలతో మతిపోగొడుతోంది అంటూ నెటిజన్లు కామెంట్లు వచ్చిపడుతున్నాయి.. కెరీర్ పరంగాచూస్తే ప్రభాస్‌తో ఆదిపురుష్ సినిమాలో నటించింది. ఇందులో ఆమె సీతాదేవి పాత్రలో కన్పించనుంది..

# ఈ విజయంలో సమష్టి కృషి

## 'వాల్తేరు వీరయ్య' మెగామాస్ బ్లాక్‌బస్టర్ సెలబ్రేషన్స్‌లో మెగాస్టార్ చిరంజీవి

మంచి కంటెంట్ ఇస్తే ప్రేక్షకులు గొప్పగా ఆదరిస్తారని 'వాల్తేరు వీరయ్య' బ్లాక్‌బస్టర్ విజయం మరోసారి నిరూ పించిందని మెగాస్టార్ చిరంజీవి అన్నారు.. ఈ విజయం వెనుక సమష్టికృషి ఉందన్నారు.. మెగాస్టార్ చిరంజీవి, రవితేజ దర్శకుడు బాబీ మోస్ట్ అవైటెడ్ మూవీ వాల్తేరు వీరయ్య.. సంక్రాంతి కానుకగా ఈనెల13న ప్రపంచ వ్యాప్తంగా విడుదలై సంచలన విజయం సాధించిది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మించారు.. ఈ సందర్భంగా మెగామాస్ బ్లాక్‌బస్టర్ సెలబ్రేషన్స్‌ను యూనిట్ ఘనంగా నిర్వహించింది.. మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ, ఈచిత్రం కోసం టీం అందరితో





కలిసి సమష్టి కృషిచేస్తూ బ్లాక్‌బస్టర్ అయి తీరుతుందనే నమ్మకంతో పనిచేశామన్నారు.. మేం ఏదైతే అనుకు న్నామో అది నెరవేరిన తర్వాత ఒక్కసారిగా మాటలు కొరవడి పోయాయన్నారు. ఈ సమయంలో మేం మాట్లాడటం ఆపేసి ప్రేక్షకులు చెబితే వినాలను మరస్ఫూర్తిగా అన్పిస్తోంద న్నారు. ప్రేక్షకుల స్పందనే మా ఇందనం అన్నారు అదే మమ్మల్ని ముం దుకు నడిపిస్తుందన్నారు.. ఒక సినిమాఅద్భుతంగా వస్తుం దంటే దానికి కారణం ఆ సినిమాకు పనిచేసే కార్మికులు, వాల్తేరు వీరయ్య విజయం సినిమాకు పనిచేసిన కార్మికులది అని అన్నారు. ఇందులో పనిచేసినఅందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు అని అన్నారు. రవితేజ, బాబీ, దేవిశ్రీ నిర్మాతలు రవి, నవీన్ మిగతా నటీనటులు ఇలాంటి అద్భుతమైన టీమ్‌తో కలిసి పనిచేయటం ఆనందంగా ఉందన్నారు.. వాల్తేరు వీరయ్య విజయం సమష్టి కృషి అన్నారు.సినిమా ఇంతగ్రాండ్‌గా చేయటం మైత్రీ మూవీ మేకర్స్ వలనే సాధ్యమైందన్నారు.. మైత్రీ మూవీ మేకర్స్ లాంటి నిర్మాతలు దొరకటం నా అదృష్టం అన్నారు. వారితో మళ్లీ కలిసి పనిచేయాలని ఉందన్నారు. దర్శ కుడు బాబీ ఈ కథను అద్భుతంగా మలిచారన్నారు. అను భవంతో ఏదైనాసూచన చెబితే.. దాన్ని ఒక సవాల్‌గా తీసుకుని ఎక్స్ ట్రార్డినరీ వర్క్‌చేశాడని అన్నారు. ఇది అందమైన స్క్రీన్‌ప్లే, యంగ్ స్టర్స్ దీన్ని ఒక కేస్ స్టడీలా చూడాలని అన్నారు. బాబీ సినిమా మొదలైనప్పటి నుంచి ఇప్పటి వరకు సరిగా నిద్రపోలే దన్నారు. సినిమానుచాలా ప్లానింగ్‌తో పర్ఫెక్ట్‌గా తీశాడని అన్నారు. అందుకే నిర్మాతలకు ఎలాంటి భారం లేకుండా సజావుగా సాగిందన్నారు. రవితేజ మాట్లాడుతూ, ప్రీరిలీజ్ ఈవెంట్‌లో ఈచిత్రం తప్పకుండా బ్లాక్‌బస్టర్ సాధిస్తుందని చెప్పా నని, ఆ నమ్మకం ఇవాళ నిజమైంద న్నారు.. చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ సంక్రాంతి మీదే అందరికీ థాంక్స్ అని అన్నారు. దర్శకుడు బాబీ మాట్లాడుతూ, ఈచిత్రాన్ని చూసిన ప్రేక్షకులు ' మా చిరంజీవిని మాకు ఇచ్చావ్ అన్నా' అని అన్నారని అన్నారు.. ఒక అభిమాని అయిన దర్శకుడికి ఇంత కంటే గొప్ప సక్సెస్ ఏంకావాలి అన్నారు. చాలా గర్వంగా అన్పించిందన్నారు. చిరంజీవిగారికి కోట్లలో అభిమానుల్లో ఉన్నాను.. వాళ్ల రూపంలో నేను వచ్చాను.. ఆసినిమాచేసే ప్రయాణంలో ఒక దర్శకుడిగా నాకు ఎంతో ఫ్రీడమ్ ఇచ్చారన్నారు. ఆయన ఇచ్చిన ఫ్రీడమ్, ప్రేమ, భరోసా వల్లే ఈచిత్రం ఇంత అందంగా వచ్చిందన్నారు.. మైత్రీ మూవీ మేకర్స్‌కు నా కృతజ్ఞతలుఅని అన్నారు.నవీన్ యెర్నేని మాట్లా డుతూ, ఈచిత్రంతో పెద్ద బ్లాక్‌బస్టర్ కొట్టామ న్నారు. ఎంత పెద్ద బ్లాక్‌బస్టర్‌అంటే చిరంజీవి గారి కెరీర్ బెస్ట్ మూవీని చాలా పెద్ద మార్జిన్‌తో కొట్టబోతుంది అన్నారు. చాలా ఆనందంగా ఉందన్నారు.. వై.రవిశంకర్ మాట్లాడుతూ, పూనకాలు లోడింగ్ అని ఏ ముహూర్తాన పెట్టామో కానీ ఇపుడు ఎక్కడ చూసినా వీరయ్య పూనాలే పూనకాలు అన్నారు. సంగీతానికి మంచి

# యాక్షన్ థ్రిల్లర్ 'ఘోస్ట్' గీతాలు

కరుణడ చక్రవర్తి డాక్టర్ శివరాజ్ కుమార్ హీరోగా హై ఓల్టేజ్‌యాక్షన్‌థ్రిల్లర్‌గా పాన్‌ఇండియా స్థాయిలో రూపొందుతున్న చిత్రం ఘోస్ట్.. కన్నడ బీర్బల్ వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలు రూపొందించి తనకంటూ ప్రత్యేకమైన స్థానం సంపాదించుకున్న దర్శకుడు శ్రీని ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ రాజకీయనేత, నిర్మాత సందేశ్ నాగరాజ్ కతన సందేశ్ ప్రొడక్షన్స్ బ్యానర్



పై ఘోస్ట్ చిత్రాన్ని ప్రతిష్టాత్మకగా నిర్మిస్తున్నారు.. న్యూఇయర్ సందర్భంగా టీం అద్భుతంగా డిజైన్ చేసిన రెట్రో మోషన్ పోస్టర్‌కు అనూహ్య స్పందన వచ్చింది. వింటేజ్ శివరాజ్ కుమార్ స్టిల్‌తో సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ లుక్ ఘోస్ట్ చిత్రంలో కీలమైన ఫ్లాష్‌బ్యాక్‌లో రానుంది.. యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఘోస్ట్‌సెకండ్ షెడ్యూల్ ఇటీవల మైసూర్ లోపూర్తి చేసుకుంది.. మూడో షెడ్యూల్ ఫిబ్రవరి మొదటి వారంలో బెంగళూరులోవేసిన మరో భారీ సెట్‌లో ప్రారంభమవుతుంది.. ఈ షెడ్యూల్‌లో ఇంట్రడక్షన్, క్లైమాక్స్ సన్నివేశాలతో పాటూ నాలుగు యాక్షన్ సీక్వెన్స్‌లను షూట్ చేయనున్నారు.. దీంతో ఫిబ్రవరిలోనే షూటింగ్ పార్ట్ మొత్తం పూర్తవు తుంది. ప్రముఖ ఆడియో కంపెనీ ఆనంద్ ఆడియో ఘోస్ట్ మ్యూ జిక్ రైట్స్‌ను దక్కించుకుంది.. అన్ని భాషల ఆడియో హక్కులను ఆనంద్ ఆడియో సొంతం చేసు కుంది.ప్రముఖ మలయాళ నటుడు జయరామ్ ఈచిత్రంలో కీలకపాత్రలో నటిస్తున్నారు. ప్రశాంత్ నారాయణ్, అచ్యుత్‌కుమార్, దత్తన్న, అవినాష్ ఇతర ప్రధాన పాత్రల్లో కన్పిస్తారు. ఈచిత్రానికి టాప్ టెక్నీషియన్లు పనిచేస్తున్నారు.. సందేశ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మాత సందేశ్ నాగరాజ్ ఈచిత్రాన్ని ప్రొడ్యూస్ చేస్తున్నారు.

# ధనుష్ 'సార్' సెకండ్ సాంగ్ డేట్ ఫిక్స్



వెర్సటైల్ యాక్టర్ ధనుష్ హీరోగా యువ దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వంలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, శ్రీకర స్టూడి యోస్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంస్థల పై నిర్మితం అవుతున్న ప్రతిష్టాత్మక మూవీ సార్.. ద్వి భాషా చిత్రంగా రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న సార్‌లో ధనుష్ ఒక పవర్‌ఫుల్ రోల్ చేస్తున్నారు.. ఇప్పటికే ఈ మూవీ ఫస్ట్‌లుక్ టీజర్ రిలీజ్ అయ్యింది.. తమిళ్‌లో ఈ మూవీ వాతి టైటిల్‌తో రిలీజ్ కానుంది.. రిలీజ్ అయిన ఈ మూవీ ఫస్ట్‌సాంగ్‌కు కూడ మంచి స్పందన వచ్చింది.. సంక్రాంతి పండుగ సందర్భంగా జనవరి 17న ఈ మూవీ నుంచి బంజారా అనే పల్లవితో సాగే సెండ్ సాంగ్ ను రిలీజ్ చేస్తున్నట్టు ప్రకటించారు. సంయుక్తా మీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది..తెలుగు, తమిళ భాషల్లో ఫిబ్రవరి 17న విడుదల చేయనున్నారు.

# ది వాక్సిన్ వార్



దర్శకుడు వివేక్ రంజన్ అగ్నిహోత్రి కశ్మీర్ ఫైల్స్ చిత్రంతో సంచలనం సృష్టించారు.. ఈచిత్రం బారీ బ్లాక్‌బస్టర్ విజయం సాధించిచటంతో పాటు విమర్శకుల ప్రశంసలుపొందింది.. ఆస్కార్ 2023 కోసం షార్ట్ లిస్ట్ అయ్యింది.. ప్రస్తుతం విఏవక్ రంజన్ అగ్నిహోత్రి ది వాక్సి న్ వార్ చిత్రాన్ని డైరెక్టుచేస్తున్నారు.. ఈచిత్రం కోవిడ్-19, దేశంలోని వాక్సి న్ డ్రిల్స్ నేపథ్యంలో ఉండబోతోంది.. ఐయామ్ బుద్ధ ప్రొడక్షన్ పతాకంపై పల్లవి జోషీ ఈచిత్రాన్ని నిర్మించటంతోపాటు కీలకపాత్ర పోషిస్తు న్నారు.. ఈసినిమా చివరి షెడ్యూల్ లోకి అడుగుపెట్టింది.. భారత దేశం అంతటా చిత్రీకరించిన తర్వాత, ది వాక్సి న్ వార్ చివరి బ్యాటిల్ కోసం హైదరాబాద్‌కు షిఫ్ట్ అయ్యింది.. కాంతార ఫేమ్ సప్తమి గౌడ ఈ పాన్‌ఇండియా చిత్రంలో చేరారు.. హైదరాబాద్‌లో సినిమా షూటింగ్‌లో ఆమె జాయిన్ అయ్యిది.. ఈచిత్రంలో అనుపమ్ ఖేర్, నానా పటేకర్, దివ్య సేథ్ తదితరులు నటిస్తున్నారు.. ది కశ్మీర్ ఫైల్స్ కోసం వివేక్ అగ్నిహోత్రి తో కలిసి పనిచేసిన అభిషేక్ అగర్వాల్ తన అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్ ద్వారా దేశవ్యాప్తంగా ది వాకిక్సన్ వార్ ను విడుదల చేయనున్నారు. ఈ ఏడాది ఆగస్టు 15న ఈచిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకు రానున్నారు. హిందీ, ఇంగ్లీష్, గుజరాతీ, బోజ్‌పురి, బెంగాలీ, మరాఠీ, తెలుగు, తమిళ, కన్నడ, ఉర్దే , అస్సామీ భాషలతోపాటు 19 భాషల్లో విడుదల కానుంది.




# గోపీచంద్, శ్రీవాస్ హ్యాట్రిక్ కాంబినేషన్‌లో 'రామబాణం'

మ్యాచో హీరో గోపీచంద్, డైరెక్టర్ శ్రీవాస్ టాలీవుడ్‌లో సక్సెస్‌ఫుల్ కాంబినేషన్,.. లక్ష్యం, లౌక్యం వంటి సూపర్‌హిట్స్‌ను అందించారు. ఇపుడు మూడోసారి హ్యాట్రిక్ కొట్టేందుకు ఈ ఇద్దరూ కలిసి పనిచేస్తున్నారు. ఈచిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌లోటీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిభొట్ల నిర్మిస్తున్నారు. ఇందులో హీరో గోపీచంద్ సరసన డింపుల్ హయతి నటిస్తోంది.. జగపతిబాబు అన్నయ్యగా, ఖుష్బూ వదినగా ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు. గోపీచంద్ కెరీర్‌లో 30వ సినిమాగా ఇది రాబోతోంది ఈచిత్రం షూటింగ్ కార్యక్రమాలు ప్రస్తుతం ముగింపు దశలో



ఉన్నాయి. సంక్రాంతి శుభవేళ పేరును రామబాణంగా ప్రకటిస్తూ యూనిట్ ప్రచారం చిత్రాన్ని విడుదల చేసింది.. యువరత్న నందమూరి బాలకృష్ణ నిర్వహిస్తున్న అన్‌స్టాపబుల్‌కార్యక్రమం విజయవంతగా ప్రేక్షకాదరణ పొందుతోందన్న విషయం తెలిసిందే.. ఈ కార్యక్రమంలోనే యంగ్ రెబల్‌స్టార్ ప్రభాస్, గోపీచంద్‌లు పాల్గొన్న సందర్భంలో అది కూడ వెండితెరపై శ్రీరాముడు పాత్రను సమున్నత రీతిలో అద్వితీయగా పోషించిన యువరత్న బాలకృష్ణగారి ద్వారా ఈచిత్రం పేరును రామబాణంగా ప్రకటించటం తమకెంతో ఆనందాన్నికల్గించిందని దర్శకుడు శ్రీవాస్, నిర్మాతలు టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిభొట్ల తెలిపారు. ఫ్యామిలీ ఎమోషన్స్‌తోపాటు సామాజిక సందేశం కూడ మిళితమైన బలమైన కథాంశం ఉన్న చిత్రమిది.. ఈచిత్రంలో సరికొత్త గోపీచంద్‌ను చూడబో తున్నారు. ఈచిత్రంపై ఇప్పటికే అంచనాలు మొదలయ్యాయి.. ఈఏడాది వేసవి కానుకగా ఈచిత్రాన్ని విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు..

# 'దర్శకేంద్రుడు' చే 'అలా నిన్ను చేరి' ఫస్ట్‌లుక్

ఫీల్‌గుడ్ ఎంటర్‌టైనర్ సినిమాకు మంచి ఆదరణ లభిస్తోంది.. ఇలాంటి కథలకు అటు యూత్‌తో పాటు ఇటు ఫ్యామిలీ ఆడియెన్స్ నుంచి మంచి స్పందన వస్తోంది.. అదే బాటలో రాబోతున్న కొత్త సినిమా అలా నిన్నుచేరి... విజన్ మూవీమేకర్స్ బ్యానర్‌పై కొమ్మాలపాటి శ్రీధర్ సమర్పణలో ఈసినిమా రూపొందుతోంది.. ఈసినిమాతో మారేష్ శివన్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈచిత్రంలో దినేష్ తేజ్, హెబ్బాపటేల్, పాయల్ రాధాకృష్ణ హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. కొమ్మాలపాటి సాయి సుధాకర్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.. ఓవైపు షూటింగ్ చేస్తూనే మరోవైపు



ప్రమోషన్స్ చేపడుతున్న యూనిట్.తాజాగా సంక్రాంతి కానుకగా దర్శకేంద్రుడు కె.రాఘవేం ద్రరావు చేతులమీదుగా ఈసినిమా ఫస్ట్‌లుక్ గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఫస్ట్‌లుక్ లాంచ్ చేసిన అనంతరం యూనిట్‌కు ఆయన ఆల్‌ది బెస్ట్ విషెస్ తెలిపారు.. లీడ్ క్యారెక్టర్ పోషిస్తున్న పాయల్, హెబ్బా పటేల్, దినేష్ తేజ్ మధ్య భావోద్వేగాలను చూడొచ్చు.. హీరో దినేష్ తేజ్ రెండు డిఫరెంట్ గెటప్స్‌లో కన్పించి ఆకట్టుకున్నారు. అతనితో హెబ్బాప టేల్ , పాయల్ రాధాకృష్ణ రొమాంటిక్ రిలేషన్ హైలెట్ చేస్తూ ఈవీడియో కట్ చేశారు. సుభాష్ ఆనంద్ తన ఆకర్షణీయమైన బ్యాగ్రౌండ్ స్కోర్‌తో మెస్మరైజ్ చేశారు.ఫీల్‌గుడ్ లవ్ స్టోరీగా నేటితరం ఆడియెన్స్ కోరుకునే అన్ని అంశాలతో రాబోతున్న ఈసినిమా రిలీజ్ డేట్, ఇతర వివరాలను త్వరలో ప్రకటించ నున్నారు.

# గెటప్ శ్రీను 'రాజు యాదవ్' టీజర్

సాయి వరుణ్ క్రియేషన్స్ బ్యానర్‌పై గెటప్ శ్రీను హీరోగా రూపొందిన చిత్రం రాజుయాదవ్... సూడో హీరోయిజం జోనర్‌లో రూపుదిద్దుకుంటునన ఈచిత్రాన్ని ప్రశాంత్ రెడ్డి నిర్మిస్తున్నారు.. కృష్ణమాచారి దర్శకునిగా పరిచయం అవుతున్నారు. ప్రస్తుతం షూటింగ్ పూర్తిచేసుకుని పోస్ట్‌ప్రొడ క్షన్స్ కార్యక్రమాల్లో ఉన్న రాజుయాదవ్ టీజర్‌ను సంక్రాంతి కానుకగా శని వారం విడుదల చేశారు. హాస్యబ్రహ్మ బ్రహ్మానందం వాయిస్ ఓవర్‌తో మొదలైన టీజర్‌లో లవ్ కామెడీతో పాటు మంచి ఎమోషన్స్ తో ఆసక్తిక రంగా ఉంది. హీరోయిన్ అకింత ఖరత్ స్క్రీన్ ప్రజెన్స్ ఆకుట్ట కుంది.. సాయి రామ్ ఉదయ్ విజువల్స్ బ్రిలి యంట్‌గా ఉన్నాయి. టీజర్‌కు హర్షవర్ధన్ రామేశ్వర్ అందించిన నేపథ్య సంగీతం ఎక్స్‌ట్రార్డిన రీగా ఉంది.. నిర్మాణ విలువలు ఉన్నతంగా ఉన్నాయి. టీజర్ రాజు యాదవ్‌పై క్యూరియాసిటీని పెంచింది.. పోస్ట్‌ప్రొడక్షన్ కార్య క్రమాలు పూర్తిచేసుకుని మార్చిలో ఈసినిమాను విడుదల చేయటానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.



## పేదలకు పలువురు నూతన వస్త్రాలు పంపిణీ




రణస్థలం జనవరి 14 ప్రభాతవార్త

మండలంలోని పలువురు సంక్రాంతి సందర్భంగా శనివారం పేదలకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. భోగి, సంక్రాంతి ప్రఇంట సంతోషంగా జరుపుకోవాలని వారు అకాంక్షించారు.నడుకుదిటిపాలేంలోమండలంలోని బంటుపల్లి పంచాయనడుకుదిటిపాలేంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎచ్చెర్ల ఇన్‌చార్జ్ నడుకుదిటి ఈశ్వరరావు (ఎన్ఇఆర్) సంక్రాంసందర్భంగా పేదలకు, వృద్ధులకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మహాలక్ష్మి అప్పలకొండ, ఎన్ఇఆర్ స్కూలవిద్యా సంస్థల డైరెక్టర్ తేజ, ఎంపిటిసీ టొంపల సంజీవ్‌రావు, మాజీ ఎంపిటిసీ గురాల రఘునాథ్, నాయకులు జీరు గురునాద్‌రెడ్డిటొంపల అప్పలరాజు, గోపిన కృష్ణారావు, గోవిందాసు త్రినాధ్ తదితరులు పాల్గొన్నారు.రణస్థలంలోరణస్థలం గ్రామంలో రాష్ట్ర సర్పంచ్‌లసంఘఆర్గనైజింగ్ సెక్రటరీ, రణస్థలం సర్పంచ్ పిన్నింటివెంకటభానోజినాయుడు సంక్రాంతిసందర్భంగా పేదలకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ప్రతీ కుటుంబం సంక్రాంతిని సంతోషంగా జరుపుకోవాలని ఆయన ఈసందర్భంగాఆకాంక్షించారు. అలాగే సంక్రాంతి సందర్భంగా సర్పంచ్ ఆద్వర్యంలో యువతకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసీ ప్రతినిధి మజ్జి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.జెఆర్‌పురంలోమండల కేంద్రంలో జెఆర్‌పురం సర్పంచ్ బవిరి రమణ పారిశుధ్య కార్మికులకు సంక్రాంతి సందర్భంగా నూతన వస్త్రాలను పంపిణచేశారు. సంక్రాంతిని పారిశుద్య కార్మిక కుటుంబాలు సంతోషంగా జరుపుకోవాలని సర్పంచ్ ఆకాంక్షించారు. గరికిపాలేంలోమండల కేంద్రం గరికిపాలేంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కొప్పిశెట్టి లక్ష్మణరావు పేదలకు, వృద్ధులకు, పారిశుద్య కార్మికుల కుసంక్రాంతి సందర్భంగా సుమారు 500మందికి నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు డాక్టందురగాశి రామారావు, గంట్యాడ అప్పలనాయుడు, వైకుంఠరావు, గోవిందాసు రమేష్, దారపురెడ్డి సంతోష్, అప్పలరాములు, కె లక్ష్మణపి శ్రీను, తవుడు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్ధానంయూత్ క్లబ్ సేవలు అమోఘం



కవిటి,జనవరి14ప్రభాతవార్త:

ఉద్ధానంయూత్ క్లబ్ సేవలు అమోఘం అంటూ బి గొనపపుట్టుగ సర్పంచ్ బద్రి ప్రకాష్ అన్నారు.ఈమేరకు శనివారంనాడు మండలం బి గొనపపుట్టుగ గ్రామములో బొరివంక ఉద్ధానంయూత్ క్లబ్ అద్వర్యంలో బి గొనపపుట్టుగ గ్రామానికి చెందిన నిరుపేద బాధితుడు మర్లాపు మోహనరావుకు రెండునెలలకు సరిపడే నిత్యావసర సరుకులు అందించే కార్యక్రమములో పాల్గొని బాధితుడుకు సరుకులు అందించారు.ఈ సందర్భముగా సర్పంచ్ మాట్లాడుతూ ఉద్ధానంయూత్ క్లబ్ బొరివంకవారు ప్రతి నెల తీసుకుంటున్న ఇటువంటి బాధ్యత అమోఘం అంటూ కొనియాడారు.ఈ సరుకులను సోంపేటకు చెందిన ఎంపిటిసి నిత్యవెంకన్న ఆర్థిక సహాయంతో అందించడం జరిగింది.ఈ కార్యక్రమములో బొరివంక ఎంపిటిసి దుద్ది సతీష్,ఉద్ధానంయూత్‌క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు ధీనబందు,వెంకటేష్‌లు అలానే గోపి,మోహన్,ప్రదీప్,ప్రకాష్,మణికంఠలతోపాటు పలువురు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## మోహనావు కుటుంబానికి బాసటగా కాళీమాత సంఘం



కవిటి,జనవరి14ప్రభాతవార్త:

మండలం కపాస్కుద్ది గ్రామానికి చెందిన మ ర్రి మోహనరావు కుటుంబానికి బాసటగా ఇచ్ఛాపురం మండలం కేసుపురం గ్రామానికి చెందిన కాళీమాత సంక్షేమ సంఘం బాసటగా నిలిచింది.ఇటీవల కాలంలో కపాస్కుద్ది గ్రామానికి చెందిన మర్రి మోహనరావు అనారోగ్యంతో మృతిచెందాడు.ఆయనకు బార్యతోపాటు ముగ్గురు చిన్నారులు కలరు.వారి కటిక నిరుపేదలు కావడంతో సమాచారం తెలుసుకున్న కేశపురం గ్రామానికి చెందిన కాళీమాత సంక్షేమ సంఘం ప్రతినిధులు శనివారంనాడు కపాస్కుద్ది గ్రామానికి చేరి మోహనరావు కుటుంబానికి 5వేల రూపాయిలతోపాటు రెండునెలలకు సరిపడే నిత్యావసర సరుకులు స్థానిక సర ్పంచ్ కాయి భీమషేను,మాజీ పిఏసిఎస్ అధ్యకు ్షలు పులకల శ్రీరాములు చేతులమీదుగా అందించే కార ్యక్రమము చేపట్టారు.ఈ కార్యక్రమములో కేశుపురం కాళీమాత యువజనసంఘం సభ్యులతోపాటు కపాస్కుద్ది గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## ప్రకృతి సేద్య బెల్లం తయారీని సందర్శించిన ఆర్‌టిఓ హేమసుందర్

ఆమదాలవలస, జనవరి 14 ప్రభాతవార్త



ఆమదాలవలస మండలం నిమ్మతొర్లాడ మరియు చేపేనపేట గ్రామంలో ప్రకృతి సాగు విధానంలో చెరుకును పండించిన రైతుల బెల్లం తయారీ విధానాన్ని జిల్లా ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్ట్ మేనేజర్ రేవతి పర్యవేక్షణలో రాష్ట్ర ప్రకృతి వ్యవసాయ విభాగం నుంచి వచ్చిన ఆర్‌టిఓ హేమసుందర్ పరిశీలించారు. ఇందులో భాగంగా ఈయన అసలు ప్రకృతి సాగు విధానంలో చెరుకుని ఎలా పండిస్తారు అలాగే ఈ బెల్లం తయారీని పూర్తిగా ఎటువంటి ఎరువులు రసాయన మందులు బెల్లం తయారీలో వినియోగించకుండా ఎలా చేస్తున్నారు, అలాగే చెరకు వేసినప్పటి నుంచి బెల్లం తయారీ వరకు ఖర్చు ఎంత అవుతుంది, అలాగే ఆదాయంఎంత వస్తుంది అన్న దానిపై కులంకుశంగా రైతులను అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఈ ప్రకృతి సాగులో ఎటువంటి మెరుగైన పద్ధతులు ఆచరిస్తే దిగుబడి అనేది ఇంకా ఎక్కువ వస్తుంది. అలాగే రానున్న రోజుల్లో బెల్లానికి డిమాండ్ ఎంత ఉందో రైతులకు వివరిస్తూ తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## దట్టమైన పొగమంచుతో వాహన చోదకులు ఇబ్బందులు

సంతబొమ్మాళి, జనవరి 14 ప్రభాతవార్త




జిల్లా అంతటా పొగమంచు దుప్పటి లా కప్పేసింది. శనివారం తెల్లవారుజామున పొగమంచు దట్టంగా పడింది. ఇంతకు ముందెన్నడు పొగ మంచు ఇంత దట్టంగా పడిన దాఖలాలు లేవు. ఎదుట ఉన ్న వారు సైతం కనబడని విధంగా పొగమంచు కురవడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. వాహన చోదకులు మరింత ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దట్టంగా అలముకున్న ఈ మంచు వల్ల కనీసం 100 మీటర్ల దూరంలో ఉన్న వ్యక్తులు కనిపించని పరిస్థితి ఏర్పడింది. అలాగే రహదారులపై తిరిగే వాహనాలు హెడ్‌లైట్లు వెలుగులో సైతం ముందు వాహనాలు కనపడని దుస్థితి నెలకొంది. జాతీయ రహదారిపై పరిస్థితి మరింత దారుణంగా కనిపించింది. దాదాపు ఉదయం 8 గంటల వరకు ఈ మంచు దుప్పటి కప్పేయడంతో సూర్యుడు కనిపించలేదు. పొగ మంచు దట్టంగా పడడం వల్ల అపరాల పంటలు, జీడి,మామిడి తోటలకు నష్టం వాటిల్లుతుందని రైతులు అంటున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే పూత దశలో ఉన్న పంటలు, తోటలకు అపార నష్టం కలుగుతుంది.

## మంత్రి ధర్మానను కలిసిన ఆఫ్‌షోర్ నిర్వాసిత ప్రజలు

పాతపట్నం, జనవరి 14 ప్రభాతవార్త



ఆఫ్‌షోర్ నిర్వాసిత గ్రామాలైన మెళియాపుట్టి మండలం చీపురుపల్లి పంచాయతీ సమస్యలు పరిష్కరించాలని విద్యావేత్త, పాతపట్నం నియోజకవర్గ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు ఆధ్వర్యంలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావును కలిసి నిర్వాసిత గ్రామ ప్రజలు వినతిపత్రం అందజేశారు. సుమారు రెండు వందల మంది నిర్వాసిత ప్రజలు మంత్రిని కలిసి తమ సమ్యలను వివరించారు. ఈ సందర్భంగా నిర్వాసిత ప్రజలు మాట్లాడుతూ ఆఫ్‌షోర్ వలన మా గ్రామంలో వున్న భూమి ఇళ్లు సర్వము కోల్పోయామని అన్నారు. గత ప్రభుత్వం పల్లము భూమికి 2,25,000 రూపాయలు, మెట్టుభూమికి 1,80,000 రూపాయలు ప్యాకేజీ ఇచ్చారు కానీ అర్హులైన వారందరికీ ఇవ్వకుండా కొంత మందికి మాత్రమే ఇచ్చారని మంత్రికి వివరించారు. బ్రతుకు తెరువు కోసం వలస వెళ్లిన సుమారు 80 కుటుంబాలకు కూడా ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ ఇవ్వలేదని తెలియజేశారు. అలాగే సుమారు 360 మందికి ఇళ్ల స్థలం లబ్ధి కూడా పొందలేదని వారికి 5 సెంట్లు ఇళ్ల స్థలం మంజూరు చేయాలని తెలిపారు. ఆఫ్‌షోర్ పూర్తయ్యే వరకు 18 సంవత్సరాలు నిండిన వారికి జీఓ 460-4-1ఎ ప్రకారం హిరమండలం నిర్వాసితులకు ఇచ్చిన విధంగా మాకు కూడా యూత్ ప్యాకేజీ ఇవ్వాలని మంత్రిని కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లి మా సమస్యలు పరిష్కరించాలని మంత్రి ధర్మానకు విజ్ఞప్తి చేశారు. మంత్రి సానుకూలంగా స్పందించి వచ్చే నెలలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష సమావేశం ఏర్పాటు చేస్తామని, మీకు పూర్తిస్థాయిలో న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ యవ్వారి ఈశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ పిట్ట సవరయ్య, తెప్ప శ్యాంసుందరరావు, చాపర సోమేశ్వరరావు, ఎన్.కృష్ణారావు, ఎ.బాలాజీ, ఎ.కిట్టయ్య, లింగయ్య మాస్టార్, చిరంజీవులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## పెద్ద పండుగకు మార్కెట్ కిటకిట

పాతపట్నం, జనవరి 14 ప్రభాతవార్త

సంక్రాంతి సందర్భంగా పాతపట్నం మార్కెట్ భోగి రోజు కిటకిటలాడింది. గ్రామీణులు సంక్రాంతి పండుగను మూడు రోజులు జరుపుకునే పెద్ద పండుగగా పెట్టుకుంటారు. ముందు రోజైన భోగి రోజు వస్తు సామాగ్రిని కొనేందుకు పాతపట్నం మార్కెట్‌కు వచ్చి కూరగాయలు, పండుగ సామాగ్రిని కొనే క్రమంలో శనివారం పాతపట్నం మార్కెట్ జనాలతో కిటకిటలాడింది. ఇటు జనాలు, అటు వాహనాల నడుమ రద్దీగా మారింది.

## ఘనంగా భోగి పండుగ

కంచిలి, జనవరి 14 ప్రభాతవార్త

మకర సంక్రాంతి ఉత్సవాల్లో భాగంగా శనివారం భోగి పండగను మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు, పెద్దలు తారతమ్యం లేకుండా భోగి మంటలు వేసుకున్నారు. సాయంత్రం వేళ చాలా మంది గృహాల్లో చిన్నారులకు భోగిపళ్లు పోసి ఉత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం మకర సంక్రాంతి కావడంతో బజార్లు కిటకిటాలాడాయి. దుఖాణ సముదాయాల వద్ద సంక్రాంతి సామానుల కోసం బారులు తీరారు.

## జిల్లాస్థాయిలో వాలీబాల్ టోర్నమెంట్

జలుమూరు, జనవరి 14 ప్రభాతవార్త



మండలంలోని లింగంనాయుడుపేటలో గొండు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను శనివారం నుంచి నిర్వహిస్తున్నారు. ఈ పోటీలు 14, 15 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు గొండు చారిటబుల్ ట్రస్టు వారు తెలిపారు. ఈ పోటీలను గ్రామ సర్పంచ్ ధర్మాన రమణమూర్తి మొదటి బంతిని ధర్మాన రమణమూర్తి మొదటి బంతిని వేసి ప్రారంభించారు. పిఏసిఎస్ అధ్యక్షులు పొన్నాన ముసలినాయుడు, గొండు పద్మావతి, గొండు సింహచలం, కీర్తిశేషులు గొండు భాస్కరరావు, తన మనవరాలు చిరంజీవి గొండు ప్రణతి జ్ఞాపకార్థం గొండు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు నగదు రూపంలో 18వేలు, 12వేలు, 6వేలు రూపాయలు ఇస్తూ బెస్ట్ అట్సకర్, బెస్ట్ సెట్టర్, బెస్ట్ బిఫెన్డర్‌లకు చెరో రూ.500లు ఇస్తున్నట్లు నేషనల్ రిఫరీ ధర్మాన లింగన్నాయుడు తెలిపారు. ఈ పోటీలలో జిల్లా నుంచి 20 టీంలు పాల్గొంటున్నారని రిఫరీ తెలిపారు. సంక్రాంతి పండగ సందర్భంగా టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ జరుగును. బహుమతి ప్రధానంకు ముఖ్యఅతిథులుగా నరసన్నపేట ఎమ్మెల్యే ఎపి స్టేట్ ఒలింపిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ధర్మాన కృష్ణదాసు, పోలాకి జెడ్పీటిసి ధర్మాన కృష్ణచైతన్య, ఎంపిపి వాన గోపి, ఎఎంసి చైర్మన్ మొజ్జాడ శ్యామలరావు, సిసిటిఓడి ఎంహెచ్‌ఓ కెవి.నారాయణరావు తదితరులు పాల్గొంటారు.

## ఆర్మీ డాక్టర్‌కు సన్మానం



మందస, జనవరి 14 ప్రభాతవార్త

బహడపల్లి గ్రామ పంచాయతీ నల్ల బొడ్డులూరు గ్రామానికి చెందిన పందిరి తేజేశ్వరరావు విజయనగరం మహారాజ్ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ పూర్తి చేసి ఇటీవల కాలంలో ఇండియా గవర్నమెంట్ వారు ఇండియన్ ఆర్మీ డాక్టర్ పరీక్షలో 225 ర్యాంకు సాధించి ఉత్తరప్రదేశ్ లక్నో హాస్పిటల్ డాక్టర్‌గా జాయిన్ అవ్వడానికి ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చిన శుభసందర్భంగా ఎంపిపి డొక్కరి దానయ్య మరియు సర్పంచ్ బొడ్డు శాంతిప్రియ ఉదయ్‌కుమార్ సమక్షంలో బహడపల్లి పంచాయతీ తరపున డాక్టర్ పందిరి తేజేశ్వరరావుకు సన్మానం చేయడం జరిగింది. మంచి ఉన్నతస్థానంకు వెళ్లాలని భవిష్యత్తులో ప్రజలకు సేవ చేసే భాగ్యం కలగాలని కోరుకుంటూ ఈ సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సరియాపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ బత్తిని వెంకటరావు, మాజీ ఎంపిటిసి మామిడి కృష్ణారావు, ఎఎంసి డైరెక్టర్ మట్ట కూర్మారావు, దున్న బుజ్జి కొర్నాన లోకనాధం, సాలిన జోగారావు వైస్ సర్పంచ్ సాలిన రోజా పాపారావు, రేయ్యి కూర్మారావు సార బలరాం, పందిరి పూర్ణచంద్రరావు, లత, వార్డు మెంబర్లు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

ఆమదాలవలస, జనవరి 14 ప్రభాతవార్త



ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు ప్రజలకు సంతృప్తి స్థాయిలో అందుతుండటంతో నూతన సంవత్సర ఆరంభానికి ముందే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి లోగిళ్లలో సంక్రాంతి కళ సంతరించుకుందని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. భోగి మంటల వెచ్చటి వెలుగులు పరిపూర్ణమైన ఆరోగ్యాన్ని ప్రసాదించాలని మకర కాంతులతో ప్రతి ఇల్లు సంక్షేమ, సౌభాగ్యాలతో శోభాయమానంగా వెలుగొందాలని, కనుమ పూజలతో పల్లెసీమలు, పశుసంపద, వ్యవసాయ, ఉద్యాన పంటలతో సుభిక్షంగా కళకళలాడాలని ఆకాంక్షిస్తూ ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలందరికీ స్పీకర్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. వ్యవసాయాధారిత జీవనం సాగించే తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి పండుగకు ప్రత్యేకత ఉందని, కొత్త పంటలు చేతికందిన రైతులు, ఇంటి నిండా ధాన్య సిరులు, సంపదల మధ్య ఆనందంగా జరుపుకునే పండుగే ఈ సంక్రాంతి అన్నారు. సనాతన సాంప్రదాయాలను గుర్తుకు తెచ్చి అల్లుళ్ళ, బంధుమిత్రులతో సరదాగా చేసుకునే పండుగే సంక్రాంతి అన్నారు. ఈ ఏడాది ప్రకృతి అన్ని విధాలా కరుణించి జిల్లాలో సమృద్ధిగా వర్షాలు కురిసి సిరుల పంటలు పండాలని కోరారు. ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, అందరి భాగస్వామ్యంతో అభివృద్ధిలో రాష్ట్రం, జిల్లా, ఆమదాలవలస నియోజకవర్గం ముందడుగు వేయాలని ఈ సందర్భంగా ఆయన అభిలాషించారు. జిల్లా అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, వైసిపి నియోజకవర్గ మండల గ్రామస్థాయి కేడర్‌కు తమ్మినేని అభిమానులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు

## కార్మిక సెలవులు పాటించకుంటే కఠిన చర్యలు

ప్రభాతవార్త-ఇచ్ఛాపురం

ప్రస్తుత కేలండర్ సంవత్సరంలో కార్మిక శాఖ నిబంధనలు అనుసరించి కార్మిక సెలవులు పాటించకుంటేకఠిన చర్యలు తప్పవని సోంపేట అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ పి.సూర్యనారాయణ చెప్పారు. విశాఖపట్నం జాయింట్ లేబర్ కమిషనర్ ఆదేశాలు మేరకు దుఖాణాలు, సంస్థలు, ఫ్యాక్టరీల్లో పని చేసేకార్మికులు జాతీయ మరియు పండగ సెలవులను ప్రకటించారు. జనవరి 16 కనుమ, 26 రిపబ్లిక్‌డే, ఏప్రిల్ 22 రంజాన్, మే 1 మేడే, సెప్టెంబర్ 18 వినాయకచవితి, అక్టోబర్ 2 గాంధీజయంతి, నవంబర్ 1 ఆంధ్రరాష్ట్ర అవతరణ, డిసెంబర్ 25 క్రిస్మస్ సెలవుదినాలుగా పరిగణించాలని ఇచ్ఛాపురం, కంచిలి, కవిటి, సోంపేట మండలాల వారందరికీ ఈ నిబంధన వర్తిస్తుందని చెప్పారు.

## నేటితో ముగిసిన మేలుకొలుపులు

సంతబొమ్మాళి, జనవరి 14 ప్రభాతవార్త



మండలంలో నౌపడ గ్రామంలో ధనుర్మాసం ప్రారంభం నుంచి డిసెంబర్ 15వ తేదీ నుంచి జనవరి 15వ తేదీ వరకు ప్రతిరోజు వేకువజామున యువకులు మేలుకొలుపు నిర్వహించేవారు. ధనుర్మాస ప్రారంభంకు ప్రత్యేక ప్రాధాన్యం ఉండడంతో ప్రారంభం నుంచి చివరి రోజు వరకు ఇంటి ముందు కల్లాపులు రంగవల్లులు, గొబ్బెమ్మలతో మహిళలు, కన్నెపిల్లలు చేసే సందడికి భోగి పండుగ వరకు ప్రతిరోజు వివిధ భక్తిగీతాలతో చలికి గడగడ వణుకుతూ ప్రతి వీధిలో తిరుగుతూ మేలుకొలుపుతో గ్రామస్తులకు నిద్ర లేపడం పూర్వం నుంచి వస్తున్న ఆచారంగా అనుసరిస్తూ మేలుకొలుపులు ఘనంగా నిర్వహించేవారు. ధనుర్మాస వేళలో గొప్ప గుర్తింపు ఇస్తూ భజన సాంప్రదాయ గీతాలతో కొనసాగిస్తూ సంక్రాంతి ప్రత్యేకతను భక్తి గీతాలతో అవగాహన కలిగిస్తూ మేలుకొలుపులను శనివారం భోగి రోజుతో ముగించారు. ఈ మేలుకొలుపులను నౌపడ గ్రామంలో అన్ని వీధులతోపాటు సీతానగరం, మూడురోడ్ల జంక్షన్ వరకు వేకువజామున నిర్వహించేవారు. ఈ కార్యక్రమంలో కర్రి పవన్, కర్రి శ్రీనివాస్, అనపాన రాజేష్, పిట్ట రాజశేఖర్, సుగ్గు చిన్న, పుచ్చకాయల దిలీప్, కిలుగు దానయ్య, రోకళ్ల రాజేష్, మల్లేశ్వర భజన బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఆరాచక పాలన పోవాలి

కోటబొమ్మాళి, జనవరి 14 ప్రభాతవార్త



రాష్ట్రంలో కొనసాగుతున్న ఆరాచక పాలన పోవాలని టెక్కలి శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. తన స్వగ్రామం నిమ్మాడలో శనివారం సాంప్రదాయ భోగి పండుగలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిపక్షాలను లక్ష్యంగా చేసుకుని రాజకీయపార్టీల స్వేచ్ఛా హక్కులను కాలరాస్తుందన్నారు. ప్రభుత్వం జారీ చేసిన జీఓ నెంబరు 1 ప్రతులను భోగి మంటల్లో వేసి కాల్చి ఈ ఉత్తర్వులను రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే టీడీపీ కార్యకర్తలపైన అక్రమ కేసులు బనాయించిన ఎఫ్ఐఆర్ కాపీలను కూడా మంటల్లో వేసి నిరసన వ్యక్తం చేశారు. ప్లేకార్డులతో సైకో పోవాలి సైకిల్ రావాలి అనే నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు, తెలుగు యువత నాయకులు మెండ దాసునాయుడు, కింజరాపు అచ్చెన్నాయుడు (న్యాయవాది), గ్రామస్తులు పాల్గొన్నవారిలో ఉన్నారు.కురుడులో:

మండలంలోని కురుడు గ్రామంలో తెలుగుదేశం నాయకులు నాళ్ల ఆదినారాయణ (చిన్ని) ఆధ్వర్యంలో భోగి మంటల్లో జీఓ నెంబరు 1 ప్రతులను అలాగే టీడీపీ కార ్యకర్తలపై అక్రమ కేసులు బనాయించిన ఎఫ్ఐఆర్ కాపీలను భోగిమంటల్లో వేసి దహనం చేశారు. ఈ కార్యక్రమంలో జి.నర్సి ంగరావు, బోర అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.



## నూతన దుస్తులు పంపిణీ

కోటబొమ్మాళి, జనవరి 14 ప్రభాతవార్త

మండలం శ్రీజగన్నాధపురం పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి వైఎస్సా ర్ సీపీ మండల శాఖ కన్వీనర్ నూక సత్యరాజు తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం 150 మంది పేద కుటుంబాలకు సంక్రాంతి పండగ సందర్భంగా నూతన దుస్తులు పంపిణీ చేశారు.

## పేదలకు వస్త్రసదానం

కోటబొమ్మాళి, జనవరి 14 ప్రభాతవార్త



మండల కేంద్రం కోటబొమ్మాళిలో శ్రీకొత్తమ్మతల్లి ఓల్డేజ్ హోం మరియు ఆర్గనైజేషన్ (వృద్ధాశ్రమం) వ్యవస్థాపకుడు తంగుడు కృష్ణస్వామి ఆధ్వర్యంలో భోగి మరియు సంక్రాంతి సందర్భంగా శనివారం పేదలకు వస్త్రదానం, పండ్లు, కొంత నగదును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మద్ది కృష్ణారావు, మంగి రమణ, తదితరులు ఉన్నారు.



## దీక్షా కేంద్రాలను డీఎస్‌పి పరిశీలన

కోటబొమ్మాళి, జనవరి 14 ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఈనెల 22న రాయనున్న పోలీస్‌కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్ష కేంద్రాలను టెక్కలి ఇన్‌చార్జ్ డీఎస్‌పి శివరామరెడ్డి శనివారం పరిశీలించారు. వంశధార ప్రైవేటు కళాశాలలో రెండు పరీక్షా కేంద్రాలు కొత్తపేటలోని విక్టరీ ప్రైవేట్ జూనియర్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన పరిశీలించి పోలీస్‌సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ పరిశీలనలో ఈయన వెంట టెక్కలి సిఐ సూర్యచంద్రమౌళి, స్థానిక ఎస్సై షేక్ ఖాదర్‌బాషా, పోలీస్ సిబ్బంది పాల్గొన్నవారిలో ఉన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years

## క్రికెటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పేదలకు ఫుడ్‌కిట్లు అందజేత



కొత్తూరు, జనవరి 14 ప్రభాతవార్త

కొత్తూరు మండలం పారాపురం గ్రామానికి చెందిన క్రికెటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆటస్థలంలో గ్రామానికి చెందిన 25 మంది నిస్సహాయ కుటుంబాలకు సుమారు 10 రకాలతో కూడిన ఫుడ్ కిట్లు పంపిణీ చేశారు. యేటా క్రికెట్ అసోసియేషన్ తరపున పలు సామాజిక కార్యక్రమాల ద్వారా పలువురు పేదలకు సాయమందించడం పారాపురం క్రికెటర్స్ అసోసియేషన్ సభ్యులకు ఆనవాయితీగా మారడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సంక్రాంతి సందర్భంగా సామాజిక కార్యక్రమాలు చేపట్టడంతో కిట్లు అందుకున్న వారి నుంచి ప్రశంసలు వెల్లువెత్తాయి. ఆపదలో ఉన్న వారిని తోచినంత సాయం చేసేందుకు క్రికెట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎప్పుడూ ముందు వరుసలో ఉంటుందని సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో పారాపురం క్రికెటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో పాటు 25 మంది నిస్సహాయ కుటుంబాలు పాల్గొన్నాయి.

## సిఐ ఆధ్వర్యంలో కొత్తూరులో ముమ్మరంగా పోలీస్ విజిబిలిటీ



కొత్తూరు, జనవరి 14 ప్రభాతవార్త

మండల కేంద్రమైన కొత్తూరు నాలుగురోడ్ల కూడలిలో సంక్రాంతి పండగ సందర్భంగా వస్తున్న రద్దీ దృష్ట్యా కొత్తూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆర్.వేణుగోపాల్ ముందస్తు చర్యల్లో భాగంగా ట్రాఫిక్ అంతరాయం దృష్ట్యా తన సిబ్బందిని సంసిద్ధం చేశారు. శనివారం రోజంతా తానే స్వయంగా తన సిబ్బందితో నాలుగు రోడ్ల కూడలిలో ఎక్కడా విక్రయదారులకు వాహన చోదకులకు పాదచారులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు చేపట్టడంతో పాటు కూడలిలోని నాలుగు రోడ్లలో పోలీసు సైరన్‌తో హోరెత్తించారు. పోలీస్ వాహనంలో తానే స్వయంగా సిబ్బందితో తిరుగుతూ ఎక్కడికక్కడ ఎటువంటి అసౌకర్యాలు లేకుండా విక్రయదారులు సజావుగా తమ కార్యకలాపాలు జరిగేలా చేయడం నిజయంగా విశేషమనే చెప్పాలి. భోగి పండుగ పూట విక్రయదారులు పోలీసుల తీరు భేషుగ్గా ఉందని సర్వత్రా హర్షం వ్యక్తమవుతుంది.

## పారిశుధ్య కార్మికుని కుటుంబానికి వితరణ



ఇచ్ఛాపురం, జనవరి 14 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధి 23వ వార్డు బెల్లుపడ కాలనీ హరిజనవీధికి చెందిన మున్సిపల్ పారిశుధ్య కార్మికుడు బంగారు భీమో హఠాత్ మరణం పొందారు. ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉండడంతో దహన సంస్కారాల నిమిత్తం అదే వార్డుకు చెందిన కౌన్సిలర్ గువ్వాడ ప్రదీప్‌కుమార్ 5వేల రూపాయలు ఆర్థికసాయం అందజేశారు. ఈ మొత్తాన్ని గువ్వాడ దిలీప్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ముప్పన గవరయ్య, కూర్మాపు అయ్యప్ప, సంతోష్, మట్ట నర్సింహులు, గణేష్, పాలేపు దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

## భోగి మంటల్లో జీఓ ప్రతుల దహనం



ఇచ్ఛాపురం, జనవరి 14 ప్రభాతవార్త

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన రోడ్లపై సభలు, ర్యాలీలు నిషేదం జీఓ 1 ప్రతులను తెలుగుదేశం నాయకులు దహనం చేశారు. భోగి వేడుకల్లో భాగంగా భోగి మంటల్లో జీఓ ప్రతులను వేసి దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కాళ్ల జయదేవ్ యాదవ్ జన్నెల సంతోష్‌యాదవ్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అలరించిన త్యాగరాజ కీర్తనలు



ఇచ్ఛాపురం, జనవరి 14 ప్రభాతవార్త

మండలం టి.బరంపురం త్యాగరాజస్వామి 176వ ఆరాధనోత్సవాల్లో భాగంగా సీతారామ ఆలయంలో నిర్వహించిన కీర్తనలు అలరించాయి. మొదట తిరువీధి నిర్వహించారు. సత్యన్నారాయణశర్మ, తిప్పన ధనుంజయరెడ్డి బృందగానం ఏర్పాటు చేశారు. సూర్యప్రసాద్ శర్మ, గొనప లక్ష్మణమూర్తి, వినోద్‌కుమార్, చాణక్య, బత్తుల కన్నారావు, లోకనాథం, జోగారావు, దేవరాజు, మాధవరావు, రవికుమార్, మాధవరావు, తదితరుల గాత్రం ఆకట్టుకుంది. నూకరాజు, నారాయణ, వాసు, లక్ష్మణమూర్తి, సర్పంచ్ కారంగి త్రినాధరెడ్డి, పిఏసిఎస్ అధ్యక్షులునర్తు నరేంద్రయాదవ్, మనోరంజన్ సాంత్ర, ఎదేల మోహనరావు, అంకయ్య, పాతిల ధనవతి, తదితరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పండి దేవ్, దుర్గాప్రసాద్, బచ్చు జగన్, కాయ భీమసేన్, గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

15-01Pg10exHMNWJQEBPRS:Layout 1 1/15/23 12:45 AM Page 1





# తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు సంక్రాంతి కానుక

**ప్రారంభోత్సవం**

## వందే భారత్ ఎక్స్‌ప్రెస్

### సికింద్రాబాద్ నుండి విశాఖపట్నం వరకు

ప్రారంభించువారు

**నరేంద్ర మోది**
ప్రధాన మంత్రి
(వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా)

**తేది : 15 జనవరి, 2023**
**సమయం : ఉ. 9.30 గం.కు | సికింద్రాబాద్ రైల్వే స్టేషన్**



## సికింద్రాబాద్ - విశాఖపట్నం వందే భారత్ రైలు ముఖ్యాంశాలు

- భారతదేశపు 8వ వందే భారత్ ఎక్స్‌ప్రెస్, ఆత్మనిర్భర్ భారత్ క్రింద దేశీయంగా తయారు చేయబడినది.
- 700 కి.మీ. దూరం కవర్ చేసేందుకు ప్రయాణ సమయం సరాసరి 12 గంటల నుండి 8 గంటల 30 నిమిషాలకు తగ్గించబడుతుంది.
- 160 kmph గరిష్ఠ వేగంతో చేరేందుకు సమర్థవంతమైనది.
- ఇది ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ మధ్య అనుసంధానత పటిష్టపరుస్తుంది మరియు తదుపరి ఆర్థిక, సామాజిక మరియు సాంస్కృతిక అనుబంధాన్ని పెంపొందిస్తుంది.
- ఉత్తమ ప్రయాణానికి ప్రపంచ శ్రేణి లక్షణాలు అంటే – సౌకర్యవంతమైన, ఎర్గానమిక్ రిక్లైనింగ్, దివ్యాంగ్‌జన్ ఫ్రెండ్లీ సీట్లు, కవాచ్ ఎనేబుల్డ్ సేఫ్టీ, వాటంతట అవే ముడుచుకుని తెరుచుకునే ఫుట్ స్టెప్స్‌తో ఆటోమేటిక్ డోర్స్ ఉంటాయి.
- ఉత్తమ ట్రెయిన్ కంట్రోల్ మేనేజ్‌మెంట్ కొరకు లెవల్-II సేఫ్టీ ఇంటిగ్రేషన్ సర్టిఫికేషన్
- చక్కని హీట్ వెంటిలేషన్ మరియు ఎయిర్ కండీషనింగ్ కంట్రోల్
- 360° రొటేషనల్ సీట్స్ అండ్ ఇన్‌ఫోటెయిన్‌మెంట్ సిస్టమ్

| 20833 విశాఖపట్నం - సికింద్రాబాద్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ | | ↓ స్టేషన్లు ↑ | 20834 సికింద్రాబాద్ - విశాఖపట్నం వందే భారత్ ఎక్స్‌ప్రెస్ | |
|---|---|---|---|---|
| బయలుదేరుట | చేరుట | | బయలుదేరుట | చేరుట |
| 05:45 | ---- | విశాఖపట్నం | ---- | 23:30 |
| 07:55 | 07:57 | రాజమండ్రి | 20:58 | 21:00 |
| 10:00 | 10:05 | విజయవాడ | 19:00 | 19:05 |
| 11:00 | 11:01 | ఖమ్మం | 17:45 | 17:46 |
| 12:05 | 12:06 | వరంగల్ | 16:35 | 16:36 |
| ---- | 14:15 | సికింద్రాబాద్ | 15:00 | ---- |

నడిచే రోజులు : ఆరు రోజులు (ఆదివారం మినహా)

### వీరి సమక్షంలో

**డా॥ తమిళిసై సౌందర్య రాజన్**
గవర్నర్, తెలంగాణ

**కె. చంద్రశేఖర్ రావు**
ముఖ్యమంత్రి, తెలంగాణ

**అశ్వినీ వైష్ణవ్**
కేంద్ర రైల్వేలు, కమ్యూనికేషన్స్ & ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖల మంత్రి

**జి. కిషన్ రెడ్డి**
కేంద్ర సాంస్కృతిక, పర్యాటక మరియు ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ మంత్రి

మమ్మల్ని అనుసరించండి : /RailMinIndia

DD NEWS డిడి న్యూస్‌లో కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారం వీక్షించండి

**భారతీయ రైల్వేలు**
www.indianrailways.gov.in

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.